GUESS PAPER 1

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

A.P.

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **(1 × 4 = 4 మా.)**

ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే ? లెస్స ! శాంతుండవే !
నీ కంటెన్ మతిహీనులే కటకటా ! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్ !

(లేదా)

పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనఁజేసి, యన్నమున్
బెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁగొందుఁ; దరిగొండనృసింహ ! దయాపయోనిధీ !

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి, భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

"శివరాజంతట .......................... సైరింపుమీ !"

(లేదా)

వడిగొని .............................. నిండువెన్నెలన్.

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

కొత్త శతాబ్దంలో స్త్రీలందరం కలిసి చేసుకునే ఉత్సవంగా ఈ పుస్తకాన్ని తీసుకురావాలనుకున్నాం. ఫోటోలు ప్రచురించాలనే నిర్ణయం చాలా ఆలోచించే తీసుకున్నాం. వ్యక్తులను చూస్తూ, వారి గురించి తెలుసుకోవటానికీ, ముఖమైనా తెలియని వ్యక్తుల గురించి చదవటానికీ ఈ తరం వారు చూపే ఆసక్తిలో తేడా ఉంటుంది. ఈ తరం యువతకు గత చరిత్రను పరిచయం చేసేటప్పుడు వారి మనసులపై ముద్ర వేయటానికి ఫోటోలు అవసరమనిపించింది. ఆ రకంగా వాళ్ళ జ్ఞాపకాలు మనలో ఎక్కువ కాలం ఉంటాయని మా ఉద్దేశం. వంద సంవత్సరాలుగా స్త్రీలు చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ జరుపుకునే విజయోత్సవంగా ఈ పుస్తకం నిలబడుతుందనుకున్నాం.

ప్రశ్నలు :

3. పుస్తకం ఎవరి ఉత్సవం ?
4. ఫోటోలు ఎందుకు అవసరం ?
5. ఎక్కువ కాలం ఏముంటాయి ?
6. దేనిని గుర్తుచేసుకోవాలి ?

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **(4 × 1 = 4 మా.)**

| |
|---|
| ఉరుగుణవంతుఁడొడ్లుతన కొండపకారము సేయునప్పుడుం<br>బరహితమే యొనర్చు నొక పట్టున నైనను గీడుఁ జేయగా<br>నెఱుగడు; నిక్కమేకద యదెట్లనఁ గవ్వముబట్టి యెంతయున్<br>దరువగ జొచ్చినం బెరుగు తాలిమినీయదె వెన్న భాస్కరా ! |

ప్రశ్నలు :

7. పరహితాన్ని చేయునది ఎవడు ?
8. గుణవంతుడు ఏది చేయడు ?
9. పెరుగు తాలిమితో ఇచ్చేది ఏది ?
10. ఈ పద్యంలోని మకుటం ఏది ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. లేఖారచన ప్రక్రియను వివరించండి.
12. బుద్ధదేవుని బోధనలు మనకెందుకు ఇప్పుడు అవసరం ?
13. ధర్మవర్తనులను నిందించుట వలన ప్రయోజనం లేదు అనే విషయాన్ని సోదాహరణంగా వివరించండి.
14. స్త్రీలను తల్లిగా ఎందుకు భావించాలి ? వివరించండి.
15. ధనగోపాల్ ముఖర్జీ గురించి రాయండి.
16. ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మనకు నేస్తాలు అనే వాక్యంతో మీరు ఏకీభవిస్తారా ? ఎందుకు ?
17. 'భిక్ష' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబు వ్రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. సజ్జనుని లక్షణాలను పేర్కొనండి.

(లేదా)

'స్త్రీ రత్నములు పూజ్యులు' అన్న శివాజీ మాటలను మీ సొంత అనుభవాల ఆధారంగా సమర్థించండి.

19. 'చిత్రగ్రీవం' పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

(లేదా)

అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఎలాంటి కృషిచేస్తున్నది ?

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

20. మా పొలంలో బంగారం పండింది - ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**
21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

మక్కువ పళ్ళెరంబున సమాహితదాస్యమనేటి దోయిటన్.

(లేదా)

దరువగ జొచ్చినం బెరుగు తాలిమినీయదె వెన్న భాస్కరా !

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. పెద్దల స్మరణ మంచిది.
గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.
తలపు, వలపు, సలుపు.

23. పారాశర్యుడు కాశీకి వెళ్ళాడు.
గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. భానుడు తూర్పున ఉదయించాడు.
గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.
ఎ) ప్రభాకరుడు, తూర్పు, రవి. బి) రవి, కాంతి, ఆరోగ్య.
సి) భానుడు, రవి, ప్రభాకరుడు. డి) ప్రదాత, ప్రభాకరుడు, తూర్పు.

25. కరి అరణ్యంలో ప్రవేశించింది. గజం బలీయమైన జంతువు. అట్టి ఏనుగు దేవతలకు వాహనంగా ఉంది.
పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. కష్టించి ఫలం పొందాలి.
గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. పరమేశ్వరుని ఇల్లాలు పార్వతి.
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. పక్షి ఆకాశంలో ఎగిరింది.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.
పచ్చి, పక్కి, పన్ని.

29. కవి కబ్బం రాశాడు.
గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

30. అవ్వారలు ఎక్కడ ఉన్నారు ?
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. సరసపుమాట చక్కగా పలకాలి.
గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

32. చంపకవతి పట్టణము కలదు.
గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

33. క్రింది వాక్యంలో ఉపమాన పూర్వపద సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.
లక్ష్మీదేవికి కలువకన్నులు ఉన్నాయి.

# GUESS PAPER – 1 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

1. ప్రతిపదార్థాలు :

**ఆకంఠంబుగ ................................ తాపసుల్ !** **(భిక్ష – శ్రీనాథుడు)**

జ.

| | | |
|---|---|---|
| ఇప్డు | = | ఇప్పుడు |
| ఆ కంఠంబుగన్ | = | గొంతుదాకా |
| మాధుకర భిక్షాన్నంబు | = | మాధుకర రూపమైన భిక్షాన్నము |
| భక్షింపగాన్ | = | తినుటకు |
| లేకున్నన్ | = | లేకపోయినను |
| కడున్ | = | మిక్కిలియును |
| అంగలార్చెదవు | = | చిందులువేస్తూ అరుస్తున్నావు |
| మేలే | = | మంచిదా ! |
| లెస్స | = | బాగు |
| శాంతుండవే | = | శాంతస్వభావము గలవాడవేనా ! |
| కటకటా | = | అయ్యయ్యో ! |
| నీవారముష్టింపచుల్ | = | పిడికెడు వరిగింజలతో కాలం వెళ్ళబుచ్చేవారును |
| శాకాహారులు | = | కాయకూరలు తినేవారును |
| కందభోజులు | = | దుంపలు మాత్రమే తినెడివారును |
| శిల | = | కోతకోసిన వరిమళ్ళలో జారిపడిన కంకులను ఏరుకొని బ్రతుకువారును |
| ఉంఛప్రక్రముల్ | = | రోళ్ళవద్ద మిగిలిన బియ్యంతో జీవనం గడుపువారికంటె |
| తాపసుల్ | = | మునులు (తపస్సుచేసుకొనేవారు) |
| నీ కంటెన్ | = | నీ కన్నా |
| మతిహీనులే | = | తెలివితక్కువ వారా ? |

**(లేదా)**

**పట్టుగ నీశ్వరుండు .............................. దయాపయోనిధీ !** **(శతక మధురిమ – శతక కవులు)**

జ.

| | | |
|---|---|---|
| దయాపయోనిధీ | = | దయాసముద్రుడా ! (సముద్రం అంత గొప్ప దయ గలవాడా !) |
| తరిగొండ నృసింహ | = | తరిగొండ నృసింహ స్వామి ! |
| ఈశ్వరుడు | = | పరమేశ్వరుడు |
| తనపాలిట | = | తనపట్ల |
| ఉండి | = | ఉండి |
| ఇప్పుడు | = | ఈ జన్మలో (ప్రస్తుతము) |
| ఇచ్చినంతలోన్ | = | ఇచ్చినటువంటిదానిలో |
| పట్టుగన్ | = | పట్టుదలతో |
| తిట్టక | = | తిట్టకుండా |
| దీనదేహులను | = | దరిద్రులను |
| తేటగన్ | = | స్వచ్ఛముగా (ఆప్యాయంగా) |
| లాలనచేసి | = | లాలించి |
| అన్నమున్ | = | అన్నాన్ని |
| పెట్టున్ | = | పెట్టునటువంటి |
| వివేకి | = | వివేకియొక్క |
| మానసమున్ | = | తన మనస్సును |
| పెంపొనరించుచు | = | వృద్ధిపొందించుకొంటూ |
| ఊరకుండినన్ | = | ఊరకున్నా |
| లక్ష్మిన్ | = | సంపదను |
| గుట్టుగన్ | = | రహస్యంగా |
| పొందున్ | = | చేరుతుంది (పొందుతాడు) |

**2. పద్యపూరణలు - భావాలు :**

**శివరాజంతట ...................... తప్పు సైరింపుమీ !"** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** శివరాజంతట మేల్ముసుంగుc దెరలో - స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిc బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱcగc జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా ! తప్పు సైరింపుమీ !"

**భావము :** అంతలోనే మేలు ముసుగు తెరలో దట్టమైన నీలిమేఘం మాటున ఉన్న మెరుపుతీగ లాంటి యవన స్త్రీని భక్తి గౌరవాలతో చూస్తూ ఇలా అన్నాడు "స్త్రీలు శుభప్రదమైన ఈ హైందవభూమిపై సంచరించే పుణ్యదేవతలు. అమ్మా ఈ తప్పును మన్నించు".

**(లేదా)**

**వడిగొని .............................. నిండువెన్నెలన్.** **(వెన్నెల - ఎఱ్ఱన)**

**జ.** వడిగొని ఱేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పc బు
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుcగాc జెలంగి పైc
బడు నెలదేcటిదాcటులకుc బండువులై నవసౌరభంబు లు
గ్గడువుగ నుల్ల సిల్లె ఘనకైరవషండము నిండువెన్నెలన్.

**భావము :** ఆ నిండు వెన్నెలలో కలువపూల సమూహపు రేకులు వేగంగా విచ్చుకున్నాయి. వాడిపోయిన కేసరాలు చిగురించాయి. పుప్పొడిపై తేనెలు పొంగి తరంగాల్లా విజృంభించి, తమపైకి వస్తున్న తుమ్మెదల బృందానికి పండుగ చేశాయి. ఆ నిండు వెన్నెలలో క్రొత్త పరిమళాలతో పరిసరాలను కలువలు సంతోషభరితం చేశాయి.

**పరిచిత గద్యంపై ప్రశ్నలకు, జవాబులు :** **(మా ప్రయత్నం - ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**3. పుస్తకం ఎవరి ఉత్సవం ?**

**జ.** పుస్తకం స్త్రీల ఉత్సవం.

**4. ఫోటోలు ఎందుకు అవసరం ?**

**జ.** గతచరిత్రను పూర్తిగా అవగాహన చేసుకోవటానికి.

**5. ఎక్కువ కాలం ఏముంటాయి ?**

**జ.** గతచరిత్రకు చెందిన వారి జ్ఞాపకాలు.

**6. దేనిని గుర్తు చేసుకోవాలి ?**

**జ.** స్త్రీల పోరాటాలు.

**పరిచిత పద్యంపై ప్రశ్నలు, జవాబులు :** **(శతక మధురిమ - శతక కవులు)**

**7. పరహితాన్ని చేయునది ఎవడు ?**

**జ.** పరహితాన్ని కొరునది గొప్పగుణవంతుడు.

**8. గుణవంతుడు ఏది చేయడు ?**

**జ.** గుణవంతుడు కీడు చేయడు.

**9. పెరుగు తాలిమితో ఇచ్చేది ఏది ?**

**జ.** పెరుగు తాలిమితో ఇచ్చేది వెన్న.

**10. ఈ పద్యంలోని మకుటం ఏది ?**

**జ.** భాస్కరా !

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. లేఖారచన ప్రక్రియను వివరించండి.** **(జానపదుని జాబు – డా॥ బోయి భీమన్న)**

**జ.** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియల్లో 'లేఖారచన' ప్రక్రియ ముఖ్యమైనది. ఒక్కొక్కరు లేఖలను రాయడంలో తమ ప్రతిభను కనబరుస్తారు. తాము రాస్తున్న విషయాలను పూసగుచ్చినట్లు వివరిస్తారు. రచయిత తన లేఖల్లో మనసులోని భావాలను, అనుభూతులను, అందాలను, విషాదాలను వివరిస్తూ ఆత్మీయులతో పంచుకుంటూ సుదీర్ఘంగా లేఖలు రాస్తారు. ప్రసిద్ధ రచయితలు, కవులు, కళాకారులు రాసిన ఉత్తరాలు కేవలం వైయుక్తికంగా ఉండవు. ఈ లేఖల్లో సమకాలీన అంశాలు కూడా ప్రతిఫలిస్తాయి.

**12. బుద్ధదేవుని బోధనలు మనకెందుకు ఇప్పుడు అవసరం ?** **(అమరావతి – రచయితల బృందం)**

**జ.** అమరావతి చారిత్రకంగా ప్రసిద్ధి చెందిన ప్రాంతం. కృష్ణానదీ తీరాన వెలసిన పుణ్యక్షేత్రం. బుద్ధుని బోధనలతో పునీతమైన ప్రాంతం.

బుద్ధుని శాంతి వచనాలు అనాటకే కాదు ఈనాటికీ ఆదర్శంగా నిలుస్తాయి. బుద్ధుని బోధనలు మానవజాతికి శిరోధార్యంగా నిలుస్తాయి. ఆ మహనీయుని బోధనలు ప్రపంచంలో శాంతిని కల్గిస్తాయి. మానవీయ సంబంధాలను పెంచుతాయి. ఆత్మీయతానురాగాలను, త్యాగం, దయ, క్షమ వంటి ఉదార గుణాలను కలుగజేస్తాయి. జగతిని జాగృతం చేస్తాయి. అందువల్ల బుద్ధుని బోధనలు ఈనాటి తరానికి ఎంతో అవసరం అని చెప్పవచ్చు.

**13. ధర్మవర్తనులను నిందించుట వలన ప్రయోజనం లేదు అనే విషయాన్ని సోదాహరణంగా వివరించండి.**
**(శతక మధురిమ – శతక కవులు)**

**జ.** సమాజంలో ధర్మచింతనగలవారు ఎందరో ఉన్నారు. వారిని గౌరవించాలి. వారిని ఆదర్శంగా తీసుకోవాలి. కాని కొంతమంది దుర్మార్గులు, ధర్మాత్ములను అసూయతో నిందిస్తారు. అనరాని మాటలతో నిందిస్తారు. వారి గౌరవాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తారు. అంతమాత్రాన ధర్మ చింతనగలవారికి ఎలాంటి నష్టం ఉండదు. సర్వ విషయాలు తెలిసిన మహాత్ములు క్రింద కూర్చుని ఉంటే, అప్పుడు వారికంటే ఎత్తైన పీఠం మీద కూర్చున్నంత మాత్రాన, వారి పాండిత్యానికి వన్నె తగ్గుతుందా ? అరణ్యంలో సింహం, పులి వంటి పెద్ద జంతువులు చెట్టుక్రింద ఉంటాయి. ఒక చిన్న కోతి చెట్టు కొమ్మలపై విహరిస్తుంది. అంతమాత్రాన సింహాది మృగాల పరాక్రమానికి గౌరవం తగ్గదు.

**14. స్త్రీలను తల్లిగా ఎందుకు భావించాలి ? వివరించండి.** **(మాతృభావన – డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** పవిత్ర భారతదేశానికి పుణ్యభూమి అనే కీర్తి ఉంది. మన సమాజంలో స్త్రీలకు సమున్నతమైన స్థానం ఉంది. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. తోటి మహిళలను మాతృమూర్తుల్లా భావించాలి. దాంతో స్త్రీలపట్ల గౌరవ భావం కలుగుతుంది. దురాలోచనలకు తావు ఉండదు.

అందువల్ల భారతీయులందరు మహిళలను గౌరవించాలి. మహిళలను మాతృమూర్తులుగా భావించి గౌరవించాలి. వారికి తగిన ప్రాధాన్యాన్ని ఇచ్చి అన్ని రంగాల్లోను ముందుకు తీసుకొని వెళ్ళాలి. ఆరోజే మహిళాభ్యుదయం జరుగుతుంది.

**15. ధనగోపాల్ ముఖర్జీ గురించి రాయండి.** **(చిత్రగ్రీవం – ధనగోపాల్ ముఖర్జీ)**

**జ.** చిత్రగ్రీవం పాఠ్యభాగ రచయిత ధనగోపాల్ ముఖర్జీ. ఈయన ప్రముఖ కథారచయితగా గుర్తింపు పొందారు. వీరి సాహిత్యసేవ అపారమైనది.

1922లో ఆయన వ్రాసిన 'కరి ది ఎలిఫెంట్' ప్రసిద్ధమైన రచన. 1924 లో 'హరిశా ది జంగిల్ ల్యాండ్', 1928లో 'గోండ్ ది హంటర్' చాలా ప్రసిద్ధమైన రచనలు.

1928లో అమెరికన్ లైబ్రరీ అసోసియేషన్ వారు 'న్యూబెరీ మెడల్' బహుమతిని అందించారు. ఈ బహుమతిని గెల్చుకున్న భారతీయ రచయిత ధనగోపాల్ ముఖర్జీ మాత్రమే.

**16. ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే మనకు నేస్తాలు అనే వాక్యంతో మీరు ఏకీభవిస్తారా ? ఎందుకు ?**

**(గోరంత దీపాలు - పులికంటి కృష్ణారెడ్డి)**

**జ.** పుస్తకపఠనం మానవుడిని తేజోవంతుడిని చేస్తుంది. పుస్తకాలను నిరంతరం చదవడంవల్ల విషయజ్ఞానం పెరుగుతుంది. లోకానుభవం కలుగుతుంది. సంస్కారం ఏర్పడుతుంది. ఒంటరితనాన్ని పోగొడు తుంది. పుస్తకాలు మంచి మిత్రునివలె మనుషులను మంచిమార్గంలో పెడతాయి. దూరప్రయాణం చేసేటప్పుడు స్నేహితుల్లా మనకు ఉపకరిస్తాయి. మౌఖిక పఠనం అలవడుతుంది. మంచి అలవాట్లు అలవడతాయి. వివిధ విషయాలపట్ల సదవగాహన ఏర్పడుతుంది.

**17. 'భిక్ష' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.** **(భిక్ష - శ్రీనాథుడు)**

**జ.** 'భిక్ష' పాఠ్యభాగ రచయిత మహాకవి శ్రీనాథుడు. తెలుగు సాహిత్యంలో కవిసార్వభౌముడిగా కీర్తి పొందాడు. తెలుగు సాహిత్యంలో శ్రీనాథ యుగం కూడా ఉంది. శ్రీనాథుడు 1380-1470 మధ్య జీవించాడు. అనగా 15వ శతాబ్ది కవి. రాజమహేంద్రవరంలో రెడ్డిరాజుల కొలువులో ఆస్థానకవి. మారయ, భీమాంబలు శ్రీనాథుని తల్లిదండ్రులు.

'కవి సార్వభౌమ' బిరుదాంకితుడు. పెదకోమటి వేమారెడ్డి కొలువులో విద్యాధికారి. ప్రౌఢ దేవరాయల ఆస్థానంలోని గౌడడిండిమ భట్టును పాండిత్యంలో ఓడించాడు. అతని కంచుఢక్కను పగులకొట్టించాడు.

శ్రీనాథుడు చిన్నతనం నుండే కావ్యరచన ప్రారంభించాడు. మరుత్తరాట్చరిత్ర, కాశీఖండం, శృంగారనైషధం మొదలైనవి రచించాడు. చమత్కారానికీ, లోకానుశీలనకు, రసజ్ఞతకు, ఆయన జీవిత విధానానికీ అద్దంపట్టే చాటువులు చాలా ఉన్నాయి. ఆయన కవిత్వం ఉద్దండలీల, ఉభయ వాక్ప్రౌఢి, రసాభ్యుచితబంధం, సూక్తి వైచిత్రి వంటి లక్షణాలతో ఉంటుంది. సీస పద్య రచనలో ఆయనకు ఆయనే సాటి. వృద్ధాప్యంలో కష్టాలనుభవించాడు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. సజ్జనుని లక్షణాలను పేర్కొనండి.** **(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** సజ్జనులు లోకానికి ఆదర్శప్రాయులు. వీరి లక్షణాలు జనులందరికి మార్గదర్శకాలు. సజ్జనులతో సహవాసమునందు ఆసక్తి, ఇతరుల గుణాలయందు ప్రీతి, గురువులయందు అణకువ, విద్యయందు ఆసక్తి, పరమేశ్వరుని యందు భక్తి, సంపద కలిగినప్పుడు, సంపదను కోల్పోయినప్పుడు సమభావన సజ్జనుల లక్షణాలుగా పెద్దలు చెప్తారు.

సజ్జనులు ఆపదలయందు ధైర్యంగా ఉంటారు. సంపదయందు ఓర్పు కలిగి ఉంటారు. యుద్ధమునందు పరాక్రమాన్ని ప్రదర్శిస్తారు. కీర్తియందు కోరికను కలిగి ఉంటారు. సజ్జనులు ఇతరులకు ఉపకారము చేసి కూడా గొప్పలు చెప్పుకోరు. ఇంటికి వచ్చిన అతిథులకు సంతోషంగా మర్యాదలు చేస్తారు. ఎవరైనా తమకు చిన్న ఉపకారం చేసినా సభల్లో చెప్తారు. ఇతరుల గురించి పరుషంగా మాట్లాడరు. ఇది వారి స్వభావ సిద్ధమైన గుణము. అంతేకాదు సజ్జనులు నిరుపేదల కష్టాలను చూచి కరిగిపోతారు. వీరు నిండుకుండలాగా తొణకరు, బెణకరు. సూర్యుడు ఉదయించేటప్పుడు, అస్తమించేటప్పుడు ఏ రంగులో ఉంటాడో సజ్జనులు కూడా సుఖదుఃఖాలలో ఒకేవిధంగా ఉంటారు. మనస్సులో ఏముంటుందో అదే మాట్లాడుతారు. ఏమి మాట్లాడుతారో అదే చేస్తారు. వారికి మనోవాక్కాయములందు ఐక్యత ఉంటుంది. ఈ విధంగా సజ్జనుల లక్షణాలు మానవులందరికి ఆదర్శవంతంగా ఉంటాయి.

**(లేదా)**

**'స్త్రీ రత్నములు పూజ్యులు' అన్న శివాజీ మాటలను మీ సొంత అనుభవాల ఆధారంగా సమర్థించండి.**

**(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** భారతదేశానికి పుణ్యభూమి అనే కీర్తి ఉంది. ఈ పుణ్యభూమిలో స్త్రీలకు గౌరవం ఉంది. మన పూర్వీకులు స్త్రీలు గౌరవింపబడిన చోట దేవతలు సంతోషిస్తారని చెప్పారు. ఇంట్లో గృహిణిగా, కోడలుగా, ఆఫీసులో ఉద్యోగినిగా శ్రమలో శ్రామికురాలిగా స్త్రీ ఎంతో గౌరవాన్ని పొందుతున్నది. శాంతి, సహనము, ఔదార్యము మొదలైన గుణాలకు ప్రతిరూపంగా స్త్రీలు నిలుస్తారు. మన సంస్కృతీ సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తూ జాతి గౌరవాన్ని దశదిశలా చాటుతున్నారు.

నేను స్త్రీలను శివాజీ స్ఫూర్తితో గౌరవిస్తున్నాను. తరగతిలోని మా ఉపాధ్యాయినులను, తోటి విద్యార్థినులను గౌరవిస్తాను. అనాథలైన మహిళలపట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తాను. పరమత సహనాన్ని పాటిస్తూ మహిళలందరిలోను నా తల్లిని చూచుకుంటాను. వారికి ఆపదలు కలిగినప్పుడు వాటిని తొలగించటానికి సర్వదా నేను కృషిచేస్తాను.

స్త్రీలు భారతజాతికి రత్నము లాంటివారు. సదా పూజనీయులు. వారికంట కన్నీరు రాకుండా చూసుకోవాలి. వారికి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి. వికలాంగులైన కుమారుడినిగాని, కుమార్తెనుగాని ఒక మాతృమూర్తి ఎంతో అపురూపంగా చూసుకుంటుంది. ఇందిరాగాంధీ సమర్థవంతంగా దేశాన్ని పరిపాలించింది. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసింది. అట్లే ఎందరో క్రీడాకారిణిలు దేశానికి పతకాలను సాధించిపెట్టారు. శకుంతలాదేవి గణితశాస్త్రంలో అసమాన ప్రతిభను కనబరిచి ప్రపంచదృష్టిని ఆకర్షించింది. ఎంతోమంది స్వచ్ఛంద సంస్థలవారు, ప్రభుత్వ అధికారులు మహిళాభ్యుదయానికి తీవ్రంగా కృషిచేస్తున్నారు. మనమంతా కర్తవ్యంగా స్త్రీలను గౌరవించాలి. వారిపై జరిగే దాడులను ప్రతిఘటించాలి. అమానవీయ చర్యలను ఖండించాలి. అప్పుడే మనం స్త్రీలకు సముచిత గౌరవాన్ని ఇచ్చినవాళ్ళమవుతాము.

**19. 'చిత్రగ్రీవం' పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి. (చిత్రగ్రీవం – ధనగోపాల్ ముఖర్జీ)**

**జ.** కోల్‌కతా వాసులు పక్షి ప్రేమికులు. ముఖ్యంగా పావురాలను చక్కగా పోషిస్తారు. పావురాలు యజమానులకు అత్యంత విశ్వాసంగా ఉంటాయి. గుంపులు గుంపులుగా ఆకాశంలో ఎగిరినా చివరకు తమతమ యజమానుల నివాసాలకు వెళ్తాయి. వాటికి అద్భుతమైన దిశాపరిజ్ఞానం ఉంది. పావురాలు తమ పిల్లలను పెంచి పెద్ద చేస్తాయి. నడకను నేర్పుతాయి. ఎగరడాన్ని నేర్పుతాయి. చురుకుదనాన్ని, ఆత్మవిశ్వాసాన్ని తమ పిల్లల్లో నింపుతాయి.

గుడ్లను పొదిగేది తల్లిపక్షి. సరైన సందర్భాన్ని చూచుకొని తల్లిపక్షి గుడ్డును పొదిగింది. పిల్లపక్షికి జన్మను ఇచ్చింది. పక్షి ప్రపంచంలో రెండు దృశ్యాలు అతిమనోహరమైనవిగా పేర్కొనవచ్చు. గుడ్డుబద్దలు కొట్టి తల్లిపక్షి పిల్లపక్షిని ఈ ప్రపంచపు వెలుగులోకి తీసుకొనిరావడం అందులో మొదటిది. అలా వచ్చిన పిల్లపక్షి నోటికి ఆహారాన్ని అందిస్తూ తల్లిపక్షి పెంపకం కొనసాగించడం రెండవది. చిత్రగ్రీవం పెంపకం ఎంతో అనురాగంతో సాగింది. తల్లిపక్షి, తండ్రిపక్షి చిత్రగ్రీవుని పెంపకంలో శ్రద్ధ వహించారు. పుట్టిన రెండవరోజున తల్లిపక్షి చిత్రగ్రీవునికి గింజలను నోటిలో వేసింది.

చిత్రగ్రీవానికి మూడువారాల వయసు వచ్చినప్పుడు తన గూటిలోకి వచ్చిన చీమను చంపింది. ఐదువారాల్లో పావురాళ్ళ గూళ్ళ దగ్గర ఉంచిన మట్టిమూకుళ్ళలోంచి మంచినీళ్ళు త్రాగే స్థాయికి చేరుకుంది. క్రమంగా చిత్రగ్రీవం ఎగరడం నేర్చుకుంది. ఎగరడంలో తండ్రిపక్షి పాత్ర ప్రధానంగా ఉంది. చిత్రగ్రీవునికి ఆత్మవిశ్వాసాన్ని, చురుకుదనాన్ని నేర్పింది. భయపడిన సందర్భంలో తల్లిపక్షి అండగా నిలిచింది. అక్కున చేర్చుకొని ఓదార్చింది.

**(లేదా)**

**అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఎలాంటి కృషిచేస్తున్నది ? (అమరావతి – రచయితల బృందం)**

**జ.** ఆంధ్రదేశ చరిత్రలో అమరావతికి సమున్నతమైన స్థానం ఉంది. శాతవాహనుల నుండి ఎంతోమంది రాజులు అమరావతిని రాజధానిగా చేసుకొని పాలించారు. విభిన్న సంస్కృతులతో అమరావతి ఒకప్పుడు అత్యంత వైభవోపేతంగా వెలుగొందింది. శిల్పకళాసృష్టికి నిలయంగా మారింది, కళలకు కాణాచిగా కీర్తిపొందింది.

నవ్యాంధ్రప్రదేశ్‌కు రాజధానిగా మన రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని నిర్ణయించింది. మన రాష్ట్ర ప్రభుత్వం రాజధాని ఎంపికలో ఎన్నో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంది. ఎన్నో రకాల సంప్రదింపులు జరిపింది. రాష్ట్రానికి మధ్యలో ఉండడం, నీటిసౌకర్యం, చక్కని రవాణా వ్యవస్థ కారణంగా రాజధాని ఎంపిక జరిగింది.

మన ముఖ్యమంత్రి అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దటానికి అహర్నిశలు కృషిచేస్తున్నారు. దేశవిదేశాల్లో తిరిగి పారిశ్రామికవేత్తలను, విజ్ఞానవేత్తలను, ఇతర రంగాలకు చెందినవారిని ఆకర్షిస్తున్నారు. దేశవిదేశ కంపెనీలు అమరావతి చుట్టూ వెలుస్తున్నాయి.

ప్రపంచదేశాలు కూడా అమరావతి నిర్మాణంలో తమవంతు కృషిచేస్తున్నాయి. శ్రీలంక, జపాన్ వంటి దేశాలు ఇప్పటికే ముందుకు వచ్చాయి. రైతులు కూడా స్వచ్ఛందంగా తమ భూములను రాజధాని నిర్మాణానికి అందించడం గర్వించదగిన విషయం. అమరావతి చుట్టూ ఆకర్షణీయమైన నవ నగరాలను నిర్మిస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం కృషికి మనమంతా సహాయం చేయాలి. కొంత స్వార్థాన్ని వీడాలి, రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వామ్యం పొందాలి. తెలుగువారికి సాటిలేరని ప్రపంచానికి తెలియచేయాలి, మాతృభూమి రుణం తీర్చుకోవాలి, ఇది మన కర్తవ్యంగా భావించాలి.

## III. భాషాంశాలు

**20. మా పొలంలో బంగారం పండింది – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి.**

జ. ఇందులో అతిశయోక్తి అలంకారం ఉంది.

**లక్షణం :** వాస్తవంగా ఉన్నదానికంటే ఎక్కువగా చేసి చెప్పినట్లైతే అది అతిశయోక్తి అలంకారం.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**మక్కువ పళ్ళెరంబున సమాహితదాస్యమనేటి దోయిటన్.**

జ.

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| మక్కువ | పళ్ళెరం | బునస | మాహిత | దాస్యమ | నేటిదో | యిటన్ |

ఇది ఉత్పలమాల వృత్తమునకు చెందిన పద్యపాదము :

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.
2) ప్రతిపాదంలో 20 అక్షరాలు ఉంటాయి.
3) ప్రతిపాదంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు వస్తాయి.
4) 10వ అక్షరము యతి స్థానం.
5) ప్రాస నియమం ఉంటుంది.

**(లేదా)**

**దరువగ జొచ్చినం బెరుగు తాలిమినీయదె వెన్న భాస్కరా !**

జ.

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| దరువ | గజొచ్చి | నంబెరు | గుతాలి | మినీయ | దెవెన్న | భాస్కరా ! |

ఇది చంపకమాల వృత్తమునకు చెందిన పద్యపాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.
2) ప్రతిపాదంలో 21 అక్షరాలు ఉంటాయి.
3) ప్రతిపాదంలో న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలు ఉంటాయి.
4) 11వ అక్షరము యతి స్థానం.
5) ప్రాస నియమము కలదు.

**22. పెద్దల స్మరణ మంచిది.**

**గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.**

**తలపు, వలపు, సలుపు.**

జ. తలపు.

**23. పారాశర్యుడు కాశీకి వెళ్ళాడు.**

**గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

జ. వ్యాసుడు

**24.** భానుడు తూర్పున ఉదయించాడు.

గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.

ఎ) ప్రభాకరుడు, తూర్పు, రవి. బి) రవి, కాంతి, ఆరోగ్య.

సి) భానుడు, రవి, ప్రభాకరుడు. డి) ప్రదాత, ప్రభాకరుడు, తూర్పు.

**జ.** (సి) భానుడు, రవి, ప్రభాకరుడు.

**25.** కరి అరణ్యంలో ప్రవేశించింది. గజం బలీయమైన జంతువు. అట్టి ఏనుగు దేవతలకు వాహనంగా ఉంది.

పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

**జ.** కరి, గజం.

**26.** కష్టించి ఫలం పొందాలి.

గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

**జ.** పండు, ప్రయోజనం

**27.** పరమేశ్వరుని ఇల్లాలు పార్వతి.

గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

**జ.** పర్వత రాజు యొక్క కుమార్తె.

**28.** పక్షి ఆకాశంలో ఎగిరింది.

గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.

పచ్చి, పక్కి, పన్ని

**జ.** పక్కి

**29.** కవి కబ్బం రాశాడు.

గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

**జ.** పర్వం

**30.** అవ్వారలు ఎక్కడ ఉన్నారు ?

గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

**జ.** ఆ + వారలు

**31.** సరసపుమాట చక్కగా పలకాలి.

గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

**జ.** పుంప్వాదేశ సంధి

**32.** చంపకవతి పట్టణము కలదు.

గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

**జ.** సంభావనా పూర్వపదకర్మధారయము

**33.** క్రింది వాక్యంలో ఉపమాన పూర్వపద సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.

లక్ష్మీదేవికి కలువకన్నులు ఉన్నాయి.

**జ.** కలువకన్నులు

✦ ✦ ✦ ✦

**GUESS PAPER 2**

# S.S.C. PUBLIC EXAMINATION

## సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

**A.P.**

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **(1 × 4 = 4 మా.)**

తన దేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్
తన దేహాత్మల నెత్తెఱంగున సదా తానట్లు ప్రేమించి, త
ద్ఘనతా వాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా
ననువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా ! భక్త చింతామణీ !

(లేదా)

అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి, భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

పట్టుగనీశ్వరుండు .......................... దయాపయోనిధీ !

(లేదా)

తన చూ పంబుధి .............................. లంఘించుచోన్

**క్రింది పరిచిత గద్యాన్ని చదివి, నాలుగు ప్రశ్నలు తయారుచేయండి.** **(4 × 1 = 4 మా.)**

లోభము మోహమును బుట్టించును. మోహము దుఃఖము నుత్పాదించును, దుఃఖము జ్వలనము వలె స్వాశ్రయమునకు నాశము పుట్టించును కాఁబట్టి లోభమునకు బుద్ధిమంతుఁడు లోపడఁడు. తరువాత నేనక్కడ వదలకుండ చూచి చూడాకర్ణుఁడు నన్నుఁ గఱ్ఱతో విసరివ్రేసెను. ఆ వ్రేటు దైవవశము వలనఁ దప్పిపోయినది, తగిలియుండెనా యింతకు యమలోకములో బాఁతకాఁపనయి యుండనా ? అనంతరమిట్లు చింతించితిని, ఆహా ! ధనలోభము సర్వాపదలకు మూలము గదా ! తద్వర్జనముకంటె లోకమందు సుఖమేదియు లేదు. ఆశ దిగనాడినవాఁడే సత్పురుషుఁడు. వాఁడే సర్వశాస్త్రములు చదివినవాఁడు. వాఁడే సర్వధర్మము లాచరించినవాఁడు.

ప్రశ్నలు :

3.
4.
5.
6.

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **(4 × 1 = 4 మా.)**

| |
|---|
| స్థిరతర ధర్మవర్తనఁ బ్రసిద్ధికి నెక్కినవాని నొక్కము |
| ష్క రుఁ డతి నీచవాక్యములఁ గాదని పల్కిన నమ్మహాత్మuఁడుం |
| గొఱఁతవహింపఁ డయ్యెడ, నకుంఠిత పూర్ణ సుధాపయోధిలో |
| నరుగుచుఁ గాకి రెట్టయిడి నందున నేమి కొఱంత భాస్కరా ! |

ప్రశ్నలు :

7. నీతివాక్యములు పలుకునది ఎవరు ?
8. కొరత వహింపనివాడు ఎవడు ?
9. అకుంఠిత పూర్ణమైనది ఏది ?
10. ఈ పద్యంలోని మకుటం ఏది ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. మానవచరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే అనడంలో ఆంతర్యం ఏమై ఉంటుంది ?
12. చిత్రగ్రీవాన్ని గురించి మీకు ఆశ్చర్యం కలిగించిన విషయాలు ఏవి ?
13. శతక పద్యాలలోని నీతులు నిత్యజీవితంలో ఎట్లా ఉపయోగపడుతున్నాయో విశ్లేషించి రాయండి.
14. గడియారం వేంకటశేషశాస్త్రిగారిని గురించి రాయండి.
15. పీఠిక అనే ప్రక్రియను వివరించండి.
16. గోరంతదీపాలు పాఠ్యభాగ రచయిత గురించి వ్రాయండి.
17. అమరావతి శిల్పాల గొప్పతనం ఏమిటి ?

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. హనుమంతుని వ్యక్తిత్వాన్ని, బల పరాక్రమాలను వివరిస్తూ రాయండి.

(లేదా)

మాణిక్యవీణ పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

19. విద్యానగరం ఒక విద్యాలయం కదా ! దాని వాతావరణం ఎలా ఉంది ?

(లేదా)

పల్లెటూళ్ళు ప్రశాంత జీవన సౌఖ్యానికి పుట్టినిళ్ళు – దీన్ని సమర్థిస్తూ రాయండి.

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

20. మిమ్ము మాధవుడు రక్షించుగాక – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**
21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

శ్రీ తా నెన్ని యుగంబులుండఁగలదో శ్రీ కాళహస్తీశ్వరా !

(లేదా)

దక్కెనటంచు జుట్టెదను దాశరథీ ! కరుణాపయోనిధీ !

ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. **(12 × ½ = 6 మా.)**

22. యౌవనం బుద్బుదం వంటిది.

గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.

నీటి బుడగ, నీటి చుక్క, నీటి ప్రవాహం, నీటి తరంగం

23. ముష్కరుడు ప్రమాదకరమైన వ్యక్తి.

గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. పేదలపై ఆగ్రహం తగదు. ఆ ఆగ్రహం ప్రమాదకరం.

గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.

ఎ) దాంతి, ఆదారం  బి) అనుగ్రహం, క్రోధం  సి) కోపం, కినుక  డి) కనుక, శాంతి

25. నాకు స్మరణ వచ్చింది. అందరిలో మంచి ఆలోచన రావాలి. ప్రజలకు మంచి బుద్ధి కలగాలి.

పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. కాలం దాపురించింది.

గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. సన్యాసి అరణ్యానికి వెళ్ళాడు.

గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. విజ్ఞానం పొందాలి.

గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.

విన్నానం, విన్నపం, వివరం

29. పున్నెము సంపాదించుట మంచిది.

గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

30. రాణ్మణి యుద్ధంలో భంగపడదు.

గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. అందరూ నిరాశతో తిరిగి వెళ్ళారు.

గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

32. విద్యాధికులు సభను అలంకరించారు.

గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

33. క్రింది వాక్యంలో చతుర్థీ తత్పురుష సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.

వ్యాసుడు భిక్ష పాత్ర ధరించి నగరసంచారం చేశాడు.

# GUESS PAPER – 2 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. ప్రతిపదార్థాలు :**

**అ) తనదేశంబు ............................ భక్త చింతామణీ !** **(శతక మధురిమ – శతక కవులు)**

**జ.**

| | |
|---|---|
| దేవా | = ఓ పరమేశ్వరా ! |
| భక్త చింతామణీ | = భక్తులు అడిగే కోర్కెలను తీర్చే విలువైన మణి వంటివాడా ! |
| ఏ + తెఱంగువ | = ఏ విధంబుగా |
| ప్రేమించి | = అభిమానిస్తాడో |
| తన దేశంబు | = తన దేశాన్ని |
| నిజమతమున్ | = తన మతాన్ని |
| సదా | = ఎల్లప్పుడూ |
| తత్ + ఘనతా | |
| వాప్తికి | = తన దేశం, భాష, ఆచారాల గొప్పదనం వ్యాపింపచేయడానికి |
| సాధనంబులగు | = సాధనాలైన |
| చేయగా | = చేయడానికి |
| బుద్ధి | = బుద్ధిని, ఆలోచనను |
| ఒసంగుమీ | = ఇవ్వుము |
| తన దేహ + ఆత్మల | = తన శరీరాన్ని, ఆత్మను |
| తాను + అట్లు | = అదే విధంగా |
| స్వభాష | = తన మాతృభాషను |
| అస్మత్ + | |
| సదాచారములు | = తన ఆచారాలను, నియమాలను |
| ప్రేమించి | = అభిమానించి |
| సత్ + కార్యమ్ములన్ | = మంచి పనులను |
| అనువు + ఔ | = అనువైన / తగిన |
| ప్రజకు | = ప్రజలకు |

**(లేదా)**

**ఆ) అనవుడు .............................. యభీప్సితాన్నముల్** **(భిక్ష – శ్రీనాథుడు)**

**జ.**

| | |
|---|---|
| అనవుడున్ | = వేదవ్యాసుడు ఈ విధంగా పలుకగానే |
| అల్ల | = కొంచెం |
| నవ్వి | = నవ్వి |
| కమలానన | = కమలమువంటి ముఖముగల ఆ ముత్తైదువ |
| ఇట్లనున్ | = ఈ విధముగా పలికింది |
| లెస్సగాక | = మేలగునుగాక ! |
| ఓ మునివర | = ఓ మునీశ్వరుడా ! |
| నీవు | = నీవు |
| శిష్యగణం ముంగొని | = శిష్య సమూహముతో కలిసి |
| చయ్యన | = వెంటనే (వేగముగా) |
| రమ్ము | = రావలసినది |
| విశ్వనాథుని | = విశ్వనాథుని యొక్క |
| కృపపేర్మిన్ | = అతిశయమైన దయతో |
| ఎందఱు | = ఎంతమంది |
| అతిథులు | = అతిథులు |
| చనుదెంచినన్ | = వచ్చినను |
| కామధేనువుంబని | |
| గొనునట్లు | = కామధేనువును కల్గియున్నట్లు |
| అపారములైన | = అంతులేని |
| (అభీప్సితాన్నముల్) | |
| అభీప్సిత | = కోరినటువంటి |
| అన్నముల్ | = భోజనములను |
| పెట్టుదున్ | = పెడతాను |

**2. పద్యపూరణలు - భావాలు :**

**పట్టుగ నీశ్వరుండు ...................... దయాపయోనిధీ !** **(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనఁజేసి, యన్నమున్
బెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁ; దరిగొండనృసింహ ! దయాపయోనిధీ !

**భావము :** దయాసముద్రుడా ! తరిగొండ నృసింహదేవా ! వివేకి అయినవాడు తనకు భగవంతుడు ప్రసాదించిన దానిలో అనాథలకు, నిరుపేదలకు కసరుకోక ఆప్యాయతతో లాలిస్తూ అన్నం పెడతాడు. అలాంటి సహృదయుణ్ణి సంపదలకు అధిదేవత అయిన లక్ష్మి గుట్టుచప్పుడు కాకుండా వచ్చి వరిస్తుంది. దీనులకు చేసే అన్నదానానికి ఇంతటి ప్రాశస్త్యం ఉందని తాత్పర్యం.

**(లేదా)**

**తన చూ పంబుధిమీఁదఁ .......................... లంఘించుచోన్**

**(సముద్రలంఘనం - అయ్యలరాజు రామభద్రుడు)**

**జ.** తన చూ పంబుధిమీఁదఁ జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం
చిన చంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చి తోఁ
క నభోవీథికిఁ బెంచి యంఘ్రు లిఱియంగాఁ బెట్టి బిట్టూది గ్ర
క్కున నక్కొండ యడంగఁద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్

**భావము :** హనుమంతుడు సముద్రం వైపు చూసి, రెండు చెవులూ రిక్కించి, వంగి కదిలిస్తున్న చేతులను విశాలమైన నడుముకు ఆనించి, తోకను ఆకాశ వీధికి పెంచి, పాదాలు దగ్గరగా పెట్టి, గట్టిగా గాలి పీల్చి, తాను నిలబడిన కొండను ఒక్కసారిగా అణగదొక్కి పైకి కుప్పించి లంఘించాడు.

**పరిచిత గద్యంపై ప్రశ్నలు తయారుచేయడం :** **(ధన్యుడు - పరవస్తు చిన్నయసూరి)**

3. లోభ, మోహాలలో దేని నుండి ఏది పుట్టును ?
4. సర్వాపదలకు మూలమేది ?
5. యమలోకం చేరడమంటే ఏమిటి ?
6. నిజమైన శాస్త్రవేత్త ఎవరు ?

**పరిచిత పద్యంపై ప్రశ్నలు, జవాబులు :**

**7. నీతివాక్యములు పలుకునది ఎవరు ?**

**జ.** ముష్కరుడు.

**8. కొరత వహింపనివాడు ఎవడు ?**

**జ.** ప్రశస్తి చెందిన ఉత్తముడు.

**9. అకుంఠిత పూర్ణమైనది ఏది ?**

**జ.** అమృత సముద్రం

**10. ఈ పద్యంలోని మకుటం ఏది ?**

**జ.** భాస్కరా !

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. మానవచరిత్రలో అన్నీ అసాధారణ పర్వదినాలే అనడంలో ఆంతర్యం ఏమై ఉంటుంది ? (మాణిక్యవీణ - విద్వాన్ విశ్వం)**

**జ.** మానవ జీవితంలో అన్నీ అసాధారణ పర్వదినాలని కవి చెప్పాడు అది నిజమే. మానవుడు కార్యసాధకుడు. ప్రకృతిలోని రంగులను, ధ్వనులను అనుకరించడం నేర్చుకున్నాడు. చిత్రలేఖన నైపుణ్యాన్ని మెరుగుపరచుకున్నాడు. గజ్జెకట్టి చిందులు వేయడం నేర్చుకున్నాడు. అరుపులనుంచి అర్థవంతమైన మాటలను నేర్చుకున్నాడు. ఆ మాటలతో జానపదాలను అల్లుకున్నాడు. సారవంతమైన భూమినుండి భుక్తిని పండించుకున్నాడు. మానసికోల్లాసం కోసం కళను ఆవిష్కరించుకున్నాడు. మానవ జీవన చరిత్రలో అన్నీ పర్వదినాలే. వీటన్నింటితోనే మానవుడు నాగరికతను చేరుకున్నాడు. తనను తాను శాశ్వతుణ్ణి చేసుకున్నాడు.

**12. చిత్రగ్రీవాన్ని గురించి మీకు ఆశ్చర్యం కలిగించిన విషయాలు ఏవి ? (చిత్రగ్రీవం - ధనగోపాల్ ముఖర్జీ)**

**జ.** చిత్రగ్రీవం గుడ్డును పగలగొట్టుకొని బయటకు వచ్చింది. ఇది తల్లినుండి తెలివితేటలు సంపాదించుకుంది. తండ్రి నుండి వేగం, చురుకుదనం, సాహసం సంతరించుకుంది. అలా సమకూర్చుకున్న శక్తియుక్తుల కారణంగా చిత్రగ్రీవం ఎన్నోసార్లు చీమవంటి శత్రువుల నుండి ఆఖరి క్షణంలో తప్పించుకుంది. ఇది ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. చిత్రగ్రీవం చాలా మందకొడిగా ఉండేది. అయినా తల్లిపక్షి, తండ్రిపక్షుల సహకారంతో నడకను, ఎగరడాన్ని నేర్చుకుంది. నిర్భయంగా ఆకాశంలో ఎగరగలిగే సామర్థ్యం ఆశ్చర్యాన్ని కలిగించకమానదు.

**13. శతక పద్యాలలోని నీతులు నిత్యజీవితంలో ఎట్లా ఉపయోగపడుతున్నాయో విశ్లేషించి రాయండి.**
**(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** శతకపద్యాలలో గల నీతులు నేటి సమాజానికి ఎంతో అవసరము. ఎందుకంటే నేటి సమాజంలో మంచికి విలువ లేకుండా పోతోంది. దీనులు, భిక్షగాళ్ళు, పుణ్యాత్ములు, గురువులు, కవులు మొదలైనవారు అనేక విధాలయిన బాధలకు గురి అవుతున్నారు. ఈ విధంగా వారిని బాధించుట వలన హాని జరుగుతుంది కానీ మేలు జరగదు. కాబట్టి ఎవరినీ బాధించకూడదు. బాధించిన యెడల వారికి నరకము తప్పదు.

**14. గడియారం వేంకటశేషశాస్త్రిగారిని గురించి రాయండి. (మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** మాతృభావన పాఠం గడియారం వేంకటశేషశాస్త్రి గారు రచించారు. ఆయన రచించిన శ్రీ శివభారతంలోని తృతీయశ్వాసంలోనిది ప్రస్తుత పాఠ్యాంశం.

శాస్త్రిగారు కడపజిల్లాలోని జమ్మలమడుగు తాలూకాలోని నెమళ్ళ దిన్నె గ్రామానికి చెందిన వారు. వారి తల్లిదండ్రులు నరసమాంబ, రామయ్యగార్లు. శాస్త్రిగారు ప్రొద్దుటూరు మునిసిపల్ హైస్కూలులో తెలుగు పండితులుగా పనిచేశారు.

శాస్త్రిగారు శతావధాని. వీరు మరొక శతావధానియైన రాజశేఖర శతావధాని గారితో కలిసి, కావ్యనాటకాలు రచించారు.

**15. పీఠిక అనే ప్రక్రియను వివరించండి. (మా ప్రయత్నం - ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో పీఠిక ఒకటి. ఒక గ్రంథాన్ని గాని, గ్రంథ నేపథ్యాన్ని గురించి గాని పరిచయం చేస్తూ ఆ గ్రంథ రచయిత గాని, వేరే రచయిత, విమర్శకుడు గాని రాసే పరిశీలనాత్మక పరిచయ వాక్యాలను పీఠిక అని అంటారు. దీనికే ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, మున్నుడి, ఆముఖం మొదలైన పేర్లెన్నో ఉన్నాయి.

**16. గోరంతదీపాలు పాఠ్యభాగ రచయిత గురించి వ్రాయండి.**

**జ.** గోరంత దీపాలు పాఠం పులికంటి కృష్ణారెడ్డిగారు రచించారు. ఆయన 30.7.1931న చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలంలోని 'జక్కదన్న' గ్రామంలో జన్మించారు. తండ్రి గోవిందరెడ్డి, తల్లి పాపమ్మ. 18.11.2007లో తిరుపతిలో స్వర్గస్తులయ్యారు.

ఆయన రాయలసీమ కథానిక రచయిత, నటుడు, జానపద కళాకారుడు, కవి, నాటక రచయిత, బుర్రకథా కళాకారుడు. పునర్జన్మ నాటకంలో వృద్ధుని పాత్రను తొలిసారిగా ఆయన ధరించారు.

ఆంధ్రప్రభ దినపత్రికలో 'నాలుగ్గాళ్ళ మండపం' శీర్షికను 67 వారాలు నిర్వహించారు. దీనిలో గ్రామీణ రైతుల జీవితాన్ని రాయలసీమ మాండలికంలో చిత్రించారు.

2005లో నేదురుమల్లి జనార్ధన రెడ్డి పురస్కారం అందుకున్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు.

2000వ సంవత్సరంలో 'పులికంటి సాహితీ సంస్కృతి' ని పులికంటి కృష్ణారెడ్డిగారు ప్రారంభించారు. ఈ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో 18 మందిని సన్మానించారు.

**17. రాజధానిలో నవనగరాల గురించి వివరించండి.** **(అమరావతి - రచయితల బృందం)**

**జ.** పాయలన్నీ కలిసి మహానదిగా రూపొందినట్లుగా ఐదు అంచెల్లో రాజధాని మూలకేంద్ర నిర్మాణం పూర్తి చేస్తారు. మొత్తం మూడు దశలలో ముప్పైఐదు ఏళ్ళలో సంపూర్ణ అమరావతి నగరాన్ని సాక్షాత్కరింపజేసేందుకు ప్రణాళిక రూపొందింది. వంపులు తిరుగుతూ పారే కృష్ణమ్మ పరవళ్ళతో వెనిస్ నగరంలా విలసిల్లబోతోంది. సింగపూర్, జపాన్ దేశాల సృజనాత్మక భాగస్వామ్యంలో ఆకాశహర్మ్యాలు, ఉద్యానవనాలు, సరస్సులు, రహదారులతో నవనగరాలు నిర్మితంకాబోతున్నాయి. పర్యాటక నగరంగా ఉండవల్లి, ఆరోగ్య నగరంగా కృష్ణయ్యపాలెం, ఎలక్ట్రానిక్ నగరంగా బేతపూడి, విజ్ఞాననగరంగా శాఖమూరు, విద్యానగరంగా అయినవోలు, పరిపాలనా నగరంగా రాయపూడి, న్యాయ నగరంగా నేలపాడు, క్రీడానగరంగా అబ్బరాజుపాలెం, ఆర్థికనగరంగా ఉద్దండరాయపాలెం, ఆధ్యాత్మిక నగరంగా అనంతవరం పరిసరాలు అత్యాధునిక హంగులతో అభివృద్ధి చెందబోతున్నాయి. కోట్లాది మందికి నివాసాన్ని, లక్షలాది మందికి ఉపాధిని కల్పించబోతున్న నవ్యాంధ్ర రాజధాని విశ్వనగరంగా భాసిల్లాలని, అశేషాంధ్రుల హృదయాలు ఆకాంక్షిస్తున్నాయి.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. హనుమంతుని వ్యక్తిత్వాన్ని, బల పరాక్రమాలను వివరిస్తూ రాయండి.** **(సముద్రలంఘనం - అయ్యలరాజు రామభద్రుడు)**

**జ.** రామాయణంలో నాకు నచ్చిన పాత్ర ఆంజనేయుడు. ఆంజనేయునికి హనుమంతుడు, అంజనీపుత్రుడు, వాయునందనుడు, మారుతి, పవనకుమారుడు అని పేర్లు. హనుమ పుట్టుకతోనే మహాబలశాలి. గొప్ప శూరుడు. పసితనంలోనే పండు అనుకొని సూర్యుణ్ణి మింగేయడానికి ఆకాశానికి ఎగిరినవాడు.

ఆంజనేయుడు స్వామి భక్తి పరాయణుడు. తన యజమానికి ఎంతో నమ్మకంగా సేవ చేసే వ్యక్తి అని అర్థం. అతను సుగ్రీవునికి నమ్మిన బంటు, తర్వాత శ్రీరామునికి పరమభక్తుడయ్యాడు. తన మాటల నేర్పుతో రామలక్ష్మణులకు సుగ్రీవునితో మైత్రి కుదిర్చాడు. అంతటి వాక్చతురుడు హనుమంతుడు. వేదవేదాంగాలలో గొప్ప పండితుడైనా ఎప్పుడూ వినయంగానే ఉంటాడు. సీతను వెతకడానికి సమర్థుడిగా అందరిచేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అందుకే రాముడు అతనికి తన ముద్రికను ఇచ్చాడు.

వానరవీరుల ప్రేరణతో మహాసముద్రాన్ని దాటాడు. వెళ్ళిన పని సాధించుకొని వస్తానని ఆత్మవిశ్వాసం చాటాడు. సముద్రంలో మైనాకుడు ఆతిథ్యానికి ఆహ్వానించినా విశ్రాంతి తీసుకోని కార్యదక్షుడు. సింహిక అనే రాక్షసిని చంపిన వీరుడు. సీత జాడ దొరకక ఆత్మహత్యకు ప్రయత్నించి కూడా విచక్షణతో ప్రాణాలు నిలుపుకున్న తెలివిగలవాడు. లంకలో అణువణువూ వెదకి సీతమ్మను గుర్తించిన కార్యశూరుడు. సీతను చూసి రమ్మంటే ఆ పనితోపాటు లంకను కూడా కాల్చి వచ్చిన హనుమంతుడు సమయానుకూలంగా ఎట్లా ప్రవర్తించాలో తెలిసిన మహనీయుడు.

**(లేదా)**

**మాణిక్యవీణ పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.** **(మాణిక్యవీణ - విద్వాన్ విశ్వం)**

**జ.** సమాజంలో మంత్రాలకు చింతకాయలు రాలవు. అట్లే మాయమాటలతో సామాజిక సమస్యలు తొలగిపోవు. వాస్తవమైన కార్యాచరణ, నిబద్ధత, అంకితభావంతోనే సామాజిక సమస్యలు పరిష్కారమౌతాయి. సామాజిక అసమానతలనే రోగాలు కళ్ళ ముందు కన్పిస్తూ కలవరపెడుతున్నాయి. శాస్త్ర సాంకేతిక ప్రగతితో సమానంగా సామాజిక జీవనశైలి ఎదగడంలేదని, సగటుజీవి జీవనం ఇంకా పాతాళంలోనే ఉంది.

మానవుడు కళ్ళు తెరవగానే ప్రకృతి అందాలను చూచి పరవశించిపోతున్నాడు. ప్రకృతిలోని రంగుల్ని, రకరకాల ధ్వనులను అనుకరించే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రకృతితో తాదాత్మ్యం పొందుతున్నాడు. గజ్జెలుకట్టి నాట్యం చేస్తున్నాడు. పరవశించి పాటలు పాడుతున్నాడు. చక్రం కనుగొన్నరోజు, లిపిని కనుగొన్నరోజు, నిప్పును కనుగొన్నరోజు, నృత్యాలను కనుగొన్నరోజు చరిత్రలో మరువలేనిరోజులు. ఇంకా ఎన్నో గుర్తుంచుకోవలసిన రోజులు ఉన్నాయి. వాటిలో మాటలు నేర్చినరోజు, జానపదాలను అల్లిన రోజు, భూమినుండి పంటలను పండించినరోజు ముఖ్యమైనవిగా చెప్పవచ్చు. కళలు, విజ్ఞానకాంతులతో జీవన ప్రయాణంలో నేలనుండి నింగికెగిరిన చిన్న మానవుడే శాశ్వతుడయ్యాడు. మానవుడు కాలగర్భంలో కలిసినా అతని మేధస్సులోంచి ఆవిష్కృతమైన కళ, కవిత్వం, విజ్ఞానం సకల మానవాళికీ దిశానిర్దేశం చేస్తాయి. మానవుణ్ణి శాశ్వతుణ్ణి చేస్తున్నాయి.

**19. విద్యానగరం ఒక విద్యాలయం కదా ! దాని వాతావరణం ఎలా ఉంది ?** **(గోరంత దీపాలు - పులికంటి కృష్ణారెడ్డి)**

**జ.** విద్యానగరం ఒక విద్యాలయం. అక్కడి వాతావరణం ప్రశాంతంగా ఉంది. దాదాపు రెండుమూడు చదరపు మైళ్ళ విస్తీర్ణం కలిగిన ఆ ఆవరణలో వేపచెట్టు కంటే పెద్దవైన రావిచెట్లున్నాయి, మర్రి మానులున్నాయి, జువ్విచెట్లున్నాయి, రకరకాల పూల పాదులున్నాయి, కూరల తోటలున్నాయి, బంగారం కరిగించి పోసినట్లున్న ఆ సంజ వెలుగుతో తడిసిముద్దవుతున్నాయి అక్కడి చెట్లూ చేమలు ! పోటీపడ్డట్టుగా వాళ్ళిద్దరూ అనుభూతితో తడిసి ముద్దవుతున్నారు. ఈ అనుభూతిని ఆకళింపు చేసుకొన్నట్లుగా చెట్లమీది పాలపిట్టలు పరవశంతో పాడుతున్నాయి.

రాత్రి ఏడుగంటల ప్రాంతంలో గంట కొడతారు. గంట శబ్దం చెవిని పడడంతో పిల్లలందరు బిలబిలా వచ్చి గుమిగూడుతారు. ఒక్కొక్కడి చేతిలో ఓ కంచం, మంచినీళ్ళకు లోటా ఉంటాయి. అందరూ అక్కడ చేరేసరికి ఆయన ఉయ్యాలపీటమీద నుండి లేచి నిలబడతారు. ఆయన నిలబడితే పిల్లలందరు వరసగా నిలబడతారు. అందరూ కలిసి గొంతెత్తి పాడుకొంటూ ముందుకు కదులుతారు. ఒక్కొక్కరుగా ముందుకు నడుస్తుంటే ఓ చోట కంచంలో అన్నం వేస్తారు. మరోచోట పులుసు పోస్తారు. ఇంకొక చోట మజ్జిగ అన్నం వడ్డిస్తారు. చెవులకింపుగా పాడుకొంటూ ఆ పిల్లలందరు అన్నం వడ్డించుకొనే దృశ్యం - కనులపండువుగా ఉంటుంది.

**(లేదా)**

**“పల్లెటూళ్ళు ప్రశాంత జీవన సౌఖ్యానికి పుట్టినిళ్ళు” - దీన్ని సమర్థిస్తూ రాయండి.**

**(జానపదుని జాబు - డా।। బోయి భీమన్న)**

**జ.** **ప్రకృతి :** పైరు గాలులతో, పిల్ల కాలువలతో, ప్రకృతి పల్లెల్లో ఎంతో రమణీయంగా ఉంటుంది. పక్షుల కిలకిలరావాలు, పచ్చని ప్రకృతి శోభ, పెంపుడు జంతువులతో నిండిఉండే పల్లె ప్రజల జీవితం ఆహ్లాదంగా ఉంటుంది.

**పాడిపంటలు :** కళకళలాడే పచ్చని పొలాలు, చెరువుల గట్లవెంట చెట్లు మనసుకు ఆనందాన్నిస్తాయి.

**జీవితం :** ప్రతి ఒక్కరికి పొయ్యి క్రిందికి, పొయ్యి మీదకి అన్నీ లభిస్తాయి. అన్ని చేతివృత్తుల వారు కలిసిమెలిసి సోదరభావంతో ఉంటారు.

**సందడి :** పండుగ సమయాల్లో భోగిమంటలు, పెద్ద ముగ్గులు, హరిదాసులు, గంగిరెద్దులు లాంటి కళారూపాలు మనోహర దృశ్యాలు ఉల్లాసాన్నిస్తాయి. ఆయా పండుగల్లో అట్లాంటి సంబరాల వాతావరణం అక్కడ కనిపిస్తుంది.

**ఆప్యాయత - అనురాగాలు :** పల్లె ప్రజలంతా ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ అనురాగాన్ని పంచుతూ పరస్పరం సహాయం చేసుకుంటారు. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటారు. వర్గ వైషమ్యాలు ఉండవు.

**సొగసైన వాతావరణం :** చక్కని గాలి, వెలుతురు, కాలుష్యం లేని వాతావరణం, ప్రశాంత జీవనం పల్లెల్లోనే కనిపిస్తుంది.

**సంబంధాలు :** మానవీయ సంబంధాలతో పల్లె మనసుకు ఉత్సాహాన్నిస్తుంది. సహజ సుందరమైన ప్రకృతిలో పల్లె జీవితం ప్రశాంతంగా ఉంటుంది. అందుకే పల్లెటూళ్ళు ప్రశాంత జీవితానికి పుట్టినిళ్ళు అనవచ్చును.

## III. భాషాంశాలు

**20. మిమ్ము మాధవుడు రక్షించుగాక - ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి.**

**జ.** ఇందులో శ్లేషాలంకారం ఉంది.

**లక్షణం :** ఒక పదానికి నానార్థములతో కూడి యుండునట్లు చెప్పినట్లైతే అది శ్లేషాలంకారం.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**శ్రీ తా నెన్ని యుగంబులుండఁగలదో శ్రీ కాళహస్తీశ్వరా !**

**జ.**

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| శ్రీ తానె | న్ని యుగం | బులుండ | గలదో | శ్రీ కాళ | హస్తీశ్వ | రా ! |

ఇది శార్దూల వృత్తమునకు చెందిన పద్యపాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.

2) ప్రతిపాదంలో 19 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతిపాదంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలు ఉంటాయి.

4) 13వ అక్షరము యతి స్థానం.

5) ప్రాస నియమం ఉంటుంది.

**(లేదా)**

**దక్కెనటంచు జుట్టెదను దాశరథీ ! కరుణాపయోనిధీ !**

| **జ.** | భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|---|
| | U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| | దక్కెన | టంచుజు | ట్టెదను | దాశర | థీకరు | ణాపయో | నిధీ |

ఇది ఉత్పలమాల పద్యపాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.

2) ప్రతిపాదంలోను 20 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతిపాదంలోను భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు ఉంటాయి.

4) 10వ అక్షరము యతి స్థానం.

5) ప్రాస నియమము ఉంటుంది.

**22. యౌవనం బుద్బుదం వంటిది.**

**గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.**

**నీటిబుడగ, నీటి చుక్క, నీటి ప్రవాహం, నీటి తరంగం**

**జ.** నీటిబుడగ.

**23. ముష్కరుడు ప్రమాదకరమైన వ్యక్తి.**

**గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

**జ.** నీచుడు.

**24. పేదలపై ఆగ్రహం తగదు.**

**గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.**

**ఎ) దాంతి, ఆదారం  బి) అనుగ్రహం, క్రోధం  సి) కోపం, కినుక  డి) కనుక, శాంతి**

**జ.** (సి) కోపం, కినుక

**25. నాకు స్మరణ వచ్చింది. అందరిలో మంచి ఆలోచన రావాలి.**

**పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.**

**జ.** స్మరణ, ఆలోచన

**26.** **<u>కాలం</u> దాపురించింది.**

**గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.**

**జ.** సమయం, మరణం

**27.** **<u>సన్యాసి</u> అరణ్యానికి వెళ్ళాడు.**

**గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.**

**జ.** సర్వస్వమును న్యాసము చేసినవాడు.

**28.** **<u>విజ్ఞానం</u> పొందాలి.**

**గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.**

**విన్నానం, విన్నపం, వివరం**

**జ.** విన్నానం.

**29.** **<u>పున్నెము</u> సంపాదించుట మంచిది.**

**గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.**

**జ.** పుణ్యము.

**30.** **<u>రాణ్మణి</u> యుద్ధంలో భంగపడదు.**

**గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.**

**జ.** రాట్ + మణి

**31.** **అందరూ నిరాశతో తిరిగి వెళ్ళారు.**

**గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.**

**జ.** విసర్గ సంధి.

**32.** **<u>విద్యాధికులు</u> సభను అలంకరించారు.**

**గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.**

**జ.** తృతీయా తత్పురుష.

**33.** **క్రింది వాక్యంలో చతుర్థీ తత్పురుష సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.**

**వ్యాసుడు భిక్ష పాత్ర ధరించి నగరసంచారం చేశాడు.**

**జ.** భిక్షాపాత్ర.

✦ ✦ ✦ ✦

GUESS PAPER

**3**

# S.S.C. PUBLIC EXAMINATION

**సంగ్రహణాత్మక మదింపు**

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

**A.P.**

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన **(16 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **(1 × 4 = 4 మా.)**

అనలజ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారులై డాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులై పోరె ? వి
త్తనమే నిల్చునె ? ము న్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన ? మో
జననీ ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే ?

(లేదా)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యము నుత్తము గొల్చువారికిన్.

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాద భంగము లేకుండా పూరించి, భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

సురుచిర ................................ దిక్తటంబునన్

(లేదా)

తనదేశంబు ........................... భక్తచింతామణీ !

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఖాళీలను పూరించండి.** **(4 × 1 = 4 మా.)**

ఉదరముకయి పరులగోఁజక ప్రాప్తలాభమునకు సంతోషించువాఁడొక్కడు లోకమందు ధన్యుఁడు. వాఁడే సుఖి. తత్తత్కర్మానురూపముగా దేహికి దుఃఖములట్లు సుఖములు కోరికయే ప్రాప్తించుచున్నవి. అందులకయి ప్రయాసపాటు నిరర్థకము. ఈ తావు తాత ముత్తాతలు సంపాదించిన కాణాచిగాదు. భూమండలములో నింకఁ దావు దొరకదా ! ఇక్కడ నుండనేల ? ఈ చెడగరపుబోడ కట్టుమోఁదులు వడి ప్రాణములు గోలుపోనేల ? ఇంక నెక్కడనైన నొక్క విజన ప్రదేశము చేరి కాలము పుచ్చుట మంచిది.

**ఖాళీలు :**

3. మన ప్రమేయం లేకుండా ..........................., ..................... వస్తాయి.
4. దొరికిన దానితో సంతోషించువాడు ................................
5. తావు అంటే అర్థం .................................
6. లోకమందు ధన్యుడైన వాడే .................................

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

| |
|---|
| కరిరాజున్ బిసతంతు సంతతులచేఁగట్టన్ విజృంభించు వాఁ<br>డురు వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింపఁదీ<br>పు రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుం జిందు యత్నించుని<br>ద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పునెవ్వడు సుధాధారానుకారోక్తులన్ |

**ప్రశ్నలు :**

7. కరిరాజును వేటితో బంధింపవచ్చు ?
8. శిరీష పుష్పములతో దేనిని కోయవచ్చు ?
9. ఉప్పు సముద్రాన్ని దేనితో తియ్యదనంగా చేయడానికి ప్రయత్నించేవాడు ?
10. మూర్ఖులను ఎలాంటి మాటలతో సమాధానపరచలేము ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (22 మార్కులు)

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. పులికంటి కృష్ణారెడ్డిగారిని గురించి రాయండి.
12. మీ తోటి బాలికలను మీరెలా గౌరవిస్తారు ?
13. చిత్రగ్రీవం పాఠ్యభాగం ఆధారంగా చిత్రగ్రీవం, తండ్రిపక్షి, తల్లిపక్షి పాత్ర స్వభావాలను రాయండి.
14. 'అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న' అనే అంశంపై రాయండి.
15. 'పీఠిక' ప్రక్రియను వివరించండి.
16. విద్వాన్ విశ్వం గురించి కవి పరిచయం రాయండి.
17. ఏమీ పని చేయకపోవడమే బద్ధకానికి కారణం - దీనిపై మీ అభిప్రాయాన్ని తెల్పండి.

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబులు వ్రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. నైతికవిలువలు అంటే ఏమిటి ? మీరు గమనించిన విలువల్ని పేర్కొనండి.

(లేదా)

హనుమంతుణ్ణి గురించి సొంతమాటల్లో రాయండి.

19. శిశువుల పెంపకంలో పక్షులకు మానవులకు మధ్య ఉన్న సామ్యాలను సొంతమాటల్లో వివరించండి.

(లేదా)

'మా ప్రయత్నం' పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

20. అభినతేందు చంద్రికాంబోధి యఖిలంబు
నీట నిట్టలముగ నిట్టవొడిచె - ఇందులోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**

21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

తన చూపంబుధిమీద జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం

(లేదా)

మా యాజ్ఞన్ గమనింపవో ? జయ మదోన్మాదంబునన్ రేఁగి, నీ

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. (12 × ½ = 6 మా.)**

22. ఛాత్రులు పాఠం చదివారు.
గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.
గురువులు, విద్యార్థులు, దివిజులు, దంజులు

23. కులిశం విజృంభించింది.
గీతగీసిన పదములకు సరియైన అర్థమును రాయండి.

24. రాజును భక్తితో పూజించాలి, ఆ రాజు హృదయంగముడు.
గీతగీసిన పదములకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.
ఎ) నాధుడు, సతి బి) గతి, పతి సి) నృపుడు, నరుడు డి) ప్రభువు, నృపతి

25. మస్తకం శరీరంలో అగ్రభాగంలో ఉంటుంది. శీర్షంలో ఇంద్రియం ఉండాలి.
పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. ఆశ నెరవేరాలి.
గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. అతిథిని దర్శించి గౌరవించాలి.
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. విద్యార్థులు పుస్తకం చదివారు.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.
పొత్తం, పెత్తం, పత్తం

29. అందరూ ప్రతిన చేశారు.
గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

30. పూదోటలో తిరగాలి.
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. రామయ్య నగరం వెళ్ళి ఉద్యోగం చేశాడు.
గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

32. అది ఒక ప్రముఖ దినం.
గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

33. క్రింది వాక్యంలో ద్విగు సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.
శిష్యులు వస్తువుల కోసం నలుమూలలు వెతికారు.

## GUESS PAPER – 3 ✦ Answers

### I. అవగాహన - ప్రతిస్పందన

**1. ప్రతిపదార్థాలు :** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**అనలజ్యోతుల ................................ దుశ్చారిత్రముల్ సాగునే ?**

**జ.**

| | | |
|---|---|---|
| ఓ జననీ ! | = | ఓ తల్లీ (యవనదేశపు స్త్రీ) |
| అనలజ్యోతులన్ | = | అగ్నిజ్యోతుల వంటి |
| ఈ పతివ్రతలన్ | = | ఈ పతివ్రతలను |
| పాపాచారులై | = | దురాచారపరులై, పాపంచేయువారై |
| డాయు | = | సమీపించి |
| భూజనులు + ఎల్లన్ | = | ప్రజలందరు |
| నిజసంపదల్ | = | తమ సంపదలను |
| తొఱగి | = | తొలగి |
| అస్తధ్వస్తులు + ఐ | = | నాశనమై |
| పోరె | = | పోరా ! |
| విత్తనమే | = | బీజమే (వంశాంకురమే) |
| నిల్చునే | = | నిలుచునా ? |
| పులస్త్య బ్రహ్మ సంతానము | = | పులస్త్య బ్రహ్మ సంతానమైన రావణుని గూర్చి |
| మున్ను | = | పూర్వము |
| ఎఱుంగమే | = | తెలియదా ! |
| హైందవభూమి | = | హిందూ భూమిమీద |
| ఈపగిది | = | ఇటువంటి |
| దుశ్చారిత్రముల్ | = | దుశ్చర్యలు |
| సాగునే | = | కొనసాగుతాయా ! |

**(లేదా)**

**నీరము తప్తలోహమున ......................నుత్తము గొల్చువారికిన్.** **(శతక మధురిమ - శతక కవులు)**

**జ.**

| | | |
|---|---|---|
| నీరము | = | నీరు |
| తప్త | = | కాలిన |
| లోహమున | = | లోహంపై |
| నిల్చి | = | పడినదై |
| అనామకమై | = | పేరులేనిదై |
| నశించును | = | నశిస్తుంది |
| ఆనీరము | = | ఆ నీరే |
| నళినీదళ | = | తామరాకుపై |
| సుస్థితమై | = | పడినదై |
| ముత్యము + అట్లు | = | ముత్యం వలె |
| తనర్చు | = | ప్రకాశించును |
| ఆనీరమే | = | ఆ నీరే |
| శుక్తిలో | = | ముత్యపుచిప్పలో |
| పడి | = | పడినదై |
| సమంచిత ప్రభన్ | = | మిక్కిలి కాంతితో కూడినదై |
| మణిత్వము | = | మణిగా |
| కాంచు | = | కన్పించును |
| అధమ | = | నీచులను |
| మధ్యమ | = | మధ్యములను |
| ఉత్తముల్ | = | ఉత్తములను |
| కొల్చువారికి | = | సేవించేవారికి |
| పౌరుషవృత్తులు | = | పురుష సంబంధమైన వృత్తులు |
| ఇట్లు | = | ఈ విధంగానే ఉంటాయి |

**2. పద్యపూరణలు - భావాలు :**

**సురుచిర .................. పశ్చిమదిక్తటంబునన్.** **(వెన్నెల - ఎఱ్ఱన)**

**జ.** సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ
న్గరువపుసూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁజెం
దెర యన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

**భావం :** ప్రకాశించే చుక్కల పూలతో అలంకరింపబడిన ఆకాశమనే రంగస్థలం మీద, కాలమనే సూత్రధారి ప్రయత్నం వల్ల దిక్పాలక సమూహం ముందు, నిశాసతి (రాత్రి అనే స్త్రీ) సరసంగా నటిస్తూ ఉంది. ఆ సమయంలో పశ్చిమదిశా తీరంలోని క్రొత్త కాంతి ఆమెకు అడ్డుగా ఎత్తిన ఒక విధమైన ఎర్రని తెరలాగా అలరారుతూ ఉంది.

**(లేదా)**

**తనదేశంబు ...................................... భక్త చింతామణీ !** **(శతక మధురిమ – శతక కవులు)**

**జ.** తనదేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్
తనదేహాత్మల నెత్తఱంగున సదాతానట్లు ప్రేమించి, త
ద్ఘనతా వ్యాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా
అనువౌబుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా ! భక్త చింతామణీ !

**భావం :** భక్తులపాలిట చింతామణియైన ఓస్వామీ ! ఎవరైనా తన శరీరాన్ని ఆత్మను ఎట్లా అభిమానిస్తాడో, అలాగే తన దేశాన్ని, తన భాషను, తన మతాన్ని, ఆచారాన్ని కూడా అభిమానించేటట్లు, వాటి ఔన్నత్యానికి సాధనాలైన మంచి పనులు చేసేటట్లు తగిన బుద్ధిని ప్రజలకు ప్రసాదించు.

**పరిచిత గద్యంపై ఖాళీలు పూరించుట :**

3. సుఖము, దుఃఖము
4. ధన్యుడు
5. చోటు
6. సుఖి

**పరిచిత పద్యంపై ప్రశ్నలు, జవాబులు :**

**7. కరిరాజును వేటితో బంధింపవచ్చు ?**

**జ.** తామరతూడులోని దారములతో.

**8. శిరీష పుష్పములతో దేనిని కోయవచ్చు ?**

**జ.** వజ్రాన్ని.

**9. ఉప్పు సముద్రాన్ని దేనితో తియ్యదనంగా చేయదానికి ప్రయత్నించేవాడు ?**

**జ.** ఒక్క తేనె చుక్కతో.

**10. మూర్ఖులను ఎలాంటి మాటలతో సమాధానపరచలేము ?**

**జ.** అమృత తుల్యములైన మంచి మాటలతో.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. పులికంటి కృష్ణారెడ్డిగారిని గురించి రాయండి.** **(గోరంత దీపాలు – పులికంటి కృష్ణారెడ్డి)**

**జ.** గోరంత దీపాలు పాఠం పులికంటి కృష్ణారెడ్డిగారు రచించారు. ఆయన 30.7.1931న చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలంలోని 'జక్కదన్న' గ్రామంలో జన్మించారు. తండ్రి గోవిందరెడ్డి, తల్లి పాపమ్మ. 18.11.2007లో తిరుపతిలో స్వర్గస్తులయ్యారు.

ఆయన రాయలసీమ కథానిక రచయిత, నటుడు, జానపద కళాకారుడు, కవి, నాటక రచయిత, బుర్రకథా కళాకారుడు. పునర్జన్మ నాటకంలో వృద్ధుని పాత్రను తొలిసారిగా ఆయన ధరించారు.

ఆంధ్రప్రభ దినపత్రికలో 'నాలుగ్గాళ్ళ మండపం' శీర్షికను 67 వారాలు నిర్వహించారు. దీనిలో గ్రామీణ రైతుల జీవితాన్ని రాయలసీమ మాండలికంలో చిత్రించారు.

2005లో నేదురుమల్లి జనార్ధన రెడ్డి పురస్కారం అందుకున్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు.

2000వ సంవత్సరంలో 'పులికంటి సాహితీ సంస్కృతి' ని పులికంటి కృష్ణారెడ్డిగారు ప్రారంభించారు. ఈ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో 18 మందిని సన్మానించారు.

**12. మీ తోటి బాలికలను మీరెలా గౌరవిస్తారు ? (మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** శివాజీ మహారాజు మహిళల పట్ల గౌరవాన్ని ప్రదర్శించాడు. నేను కూడా శివాజీలోని స్త్రీలను గౌరవించాలనే సద్గుణాన్ని అలవరుచుకుంటాను. బాలికల పట్ల ఏనాడు అమర్యాదగా ప్రవర్తించను. వారితో కఠినంగా మాట్లాడను. తోటి బాలికలను నా సొంత అక్కచెల్లెళ్ళలాగా చూచుకుంటాను. వారికి అవసరమైన పనులను చేస్తాను. వారికి రక్షణగా నిలుస్తాను. తోటి బాలికల పట్ల అమర్యాదగా ప్రవర్తించేవారిని పోలీసులకు పట్టిస్తాను. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాను. స్త్రీలను గౌరవించడం నా ప్రధాన కర్తవ్యంగా తలచి వ్యవహరిస్తాను.

**13. చిత్రగ్రీవం పాఠ్యభాగం ఆధారంగా చిత్రగ్రీవం, తండ్రిపక్షి, తల్లిపక్షి పాత్ర స్వభావాలను రాయండి.**
**(చిత్రగ్రీవం - ధనగోపాల్ ముఖర్జీ)**

**జ.** **చిత్రగ్రీవం :** చిత్రగ్రీవం చాలా చురుకైనది. చిన్నతనంలో మందకొడిగా ఉన్నా తల్లిదండ్రుల అనురాగాన్ని, అభిమానాన్ని పొందింది. తన అందంతో అందరిని ఆకట్టుకొంది.

**తండ్రిపక్షి :** దీనికి గుడ్లను పొదగాలనే ఆత్రుత ఎక్కువ. ఇది గిరికీల మొనగాడు. వేగం, చురుకుదనం, సాహసం కలది. దీనికి తొందర ఎక్కువ. చిత్రగ్రీవానికి ఎగరడం నేర్పింది.

**తల్లిపక్షి :** ఇది తెలివైన పావురం గుడ్డులో నుండి పిల్ల బయటకు వచ్చే సమయాన్ని సరిగా అంచనా వేయగలదు. చిత్రగ్రీవాన్ని కంటికిరెప్పలా కాపాడింది. ఆహారం, భద్రత కల్పించింది. మేలుజాతి పావురాన్ని లోకానికి అందించింది.

**14. 'అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న' అనే అంశంపై రాయండి. (భిక్ష - శ్రీనాథుడు)**

**జ.** 'అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న' అని మన పెద్దలు అంటారు. అన్నంవల్లనే సకల ప్రాణులు జీవిస్తాయి. చైతన్యాన్ని, శక్తిని పొందుతాయి. ఆకలిగొన్నవారికి అన్నం పెట్టడం ద్వారా అతనిలో జీవనశక్తిని పెంపొందించవచ్చు. అన్నం పరబ్రహ్మస్వరూపం అని అంటారు. అలాంటి అన్నాన్ని కుల, మత, జాతి వివక్ష లేకుండా దానం చేయాలి. అన్నదానం వల్ల సద్గతులు కలుగుతాయి. ఆత్మవికాసం కలుగుతుంది. విశాల భావన ఏర్పడుతుంది. ఆత్మ సంతృప్తి కూడా కలుగుతుంది. అందువల్ల అందరు తమ శక్తి కొలదిగా తోటివారికి అన్నదానం చేయాలి.

**15. 'పీఠిక' ప్రక్రియను వివరించండి. (మా ప్రయత్నం - ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో పీఠిక ఒకటి. ఒక గ్రంథాన్ని గాని, గ్రంథ నేపథ్యాన్ని గురించి గాని పరిచయం చేస్తూ ఆ గ్రంథ రచయిత గాని, వేరే రచయిత, విమర్శకుడు గాని రాసే పరిశీలనాత్మక పరిచయ వాక్యాలను పీఠిక అని అంటారు. దీనికే ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, మున్నుడి, ఆముఖం మొదలైన పేర్లెన్నో ఉన్నాయి.

**16. విద్వాన్ విశ్వం గురించి కవి పరిచయం రాయండి. (మాణిక్యవీణ - విద్వాన్ విశ్వం)**

**జ.** మాణిక్యవీణ పాఠ్యభాగ రచయిత విద్వాన్ విశ్వం. వీరు అనంతపురం జిల్లాలో జన్మించారు. 1915 – 1987 మధ్య కాలంలో జన్మించారు. ఈయన సంస్కృతం, తెలుగు, ఆంగ్ల భాషల్లో పండితులు. వివిధ పత్రికల్లో పనిచేశారు.

'కాదంబరి'తో సహా అనేక సంస్కృత గ్రంథాలను తెలుగులోనికి అనువదించారు. పత్రికలలో 'అవి – ఇవి', 'తెలుపు – నలుపు', 'మాణిక్యవీణ' మొదలైన శీర్షికలతో రచనలు చేశారు. భాష, సాహిత్యం, సమాజం, నైతిక విలువలు మొదలైన అంశాలపై రాసిన విశ్వం సంపాదకీయాలు విలువైనవి. 'పెన్నేటిపాట', 'ఒకనాడు' అనే కావ్యాలను, 'ప్రేమించాను' అనే నవలను రచించారు. కళాప్రపూర్ణ, డి.లిట్ వంటి డిగ్రీలను అందుకొన్నారు.

**17. ఏమీ పని చేయకపోవడమే బద్ధకానికి కారణం – దీనిపై మీ అభిప్రాయాన్ని తెల్పండి.**

**(జానపదుని జాబు – డా॥ బోయి భీమన్న)**

**జ.** మానవుడు కార్యసాధకుడు, ఆలోచనాపరుడు. నిరంతరం కష్టపడితేనే సత్ఫలితాలను పొందగలుగుతాడు. కార్యసాధనలో బద్ధకాన్ని అలవరుచుకుంటే విజయతీరాలను చేరలేడు. కార్యసాధకుడు ఎప్పుడూ ఖాళీగా ఉండడు. ఏదో ఒకపని చేస్తూనే ఉంటాడు. విశ్రాంతిని పొందటానికి ఇష్టపడడు. మనిషికి చేయడానికి ఏ పనీ లేకపోతే అలసత్వం ఏర్పడుతుంది. దాంతో సమాజంలో గౌరవమర్యాదలను కోల్పోతాడు. అందువల్ల మానవుడు అవిశ్రాంతంగా కార్యసాధన చేయాలి. అప్పుడే విజయం మన ముంగిట నిలుస్తుంది.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. నైతికవిలువలు అంటే ఏమిటి ? మీరు గమనించిన విలువల్ని పేర్కొనండి.** **(శతక మధురిమ – శతక కవులు)**

**జ.** మన సమాజంలో నైతిక విలువలకు సమున్నతమైన ప్రాధాన్యం ఉంది. నైతిక విలువలు లోపించినవాడికి మానవ జీవిత విధానం పతనం అవుతుంది. మానవ సంబంధాలలో స్వతంత్రం, గౌరవం, నిజాయితీ ముఖ్య లక్షణాలు. సంస్కారి నిజాయితీపరుడైనప్పుడు సామాజిక ఉన్నతికి పాటుపడతాడు.

నిజాయితీగా ధనాన్ని సంపాదించడం, అధికార, అనధికార కార్యక్రమాల్లో అవినీతికి పాల్పడకపోవడం, తనకు సంబంధించిన పనుల్లో ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా అక్రమాలు జరిగితే దానికి బాధ్యతను వహించడం నైతిక విలువలుగా పేర్కొనవచ్చు. కార్యనిర్వహణలో తన కర్తవ్యాన్ని త్రికరణశుద్ధిగా వ్యవహరించడాన్ని కూడా నైతిక విలువగా చెప్పవచ్చు.

మన దేశ రాజకీయాల్లో కొంతమంది నైతిక విలువలకు కట్టుబడినవారు ఉన్నారు. వారిలో లాల్‌బహదూర్ శాస్త్రి ప్రముఖులు. రైలు ప్రమాదం జరిగినప్పుడు నైతికబాధ్యత వహిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇది ఒక సంచలన సంఘటనగా మిగిలింది. నాయకులందరికి ఆదర్శంగా నిలిచారు. రాజకీయాల్లో నైతిక విలువలు ఉండాలని ఈనాటి నాయకులకు పరోక్షంగా సూచించారు. అట్లే కేంద్ర మంత్రిగా పనిచేసిన కె.ఎల్. రావు గారు తన స్వంత రాష్ట్రానికి ప్రాధాన్యతను ఇచ్చారన్న చిన్న ఆరోపణకు స్పందించి, దానికి నైతిక బాధ్యతను వహిస్తూ రాజీనామా చేశారు. కాని ఈనాటి నాయకులు నైతిక విలువలను పూర్తిగా విస్మరించారు. ఇప్పటికైనా నాయకులేకాదు ప్రజలందరు నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అందరికీ ఆదర్శంగా నిలవాలి.

**(లేదా)**

**హనుమంతుణ్ణి గురించి సొంతమాటల్లో రాయండి.** **(సముద్రలంఘనం – అయ్యలరాజు రామభద్రుడు)**

**జ.** రామాయణంలో శ్రీరాముని తర్వాత ప్రసిద్ధమైన వ్యక్తి హనుమంతుడు. మహోన్నతమైన వ్యక్తిత్వంగలవాడు. అతని నిరుపమానశీలం, వీరకృత్యాలు అందరినీ ఆకర్షిస్తాయి. అద్భుతమైన జ్ఞాన సంపన్నుడు. సాహసానికి ప్రతీకగా నిలిచాడు. శ్రీరాముని సేవా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నాడు.

హనుమంతుడిని శివాంశగా పేర్కొంటారు. అంజనాదేవికి వాయుదేవుని అనుగ్రహంతో జన్మించాడు. ఇతనికి దేవతలందరూ ఎన్నో వరాలను అనుగ్రహించారు. హనుమంతుడు సూర్యుడిని తన గురువుగా చేసుకున్నాడు. కొద్దికాలంలోనే సకల శాస్త్రాల్లోను పండితుడు అయ్యాడు. అరణ్యవాస సమయంలో రామ లక్ష్మణులను కలుసుకున్నాడు. శ్రీరామునితో విడదీయరాని అనుబంధం ఉంది.

సీతాన్వేషణకు బయలుదేరుతాడు. దక్షిణదిక్కుగా వెళ్ళాడు. సముద్రాన్ని దాటాడు. సముద్రాన్ని లంఘించే సమయంలో ఎదురైన ఎన్నో అవాంతరాలను ధైర్యంగా ఎదుర్కొన్నాడు. లంకానగరంలో ప్రవేశించాడు. సీతను చూచాడు. అశోకవనాన్ని ధ్వంసం చేశాడు. రాక్షసవీరులను సంహరించాడు. సీతకు శ్రీరాముని ఉంగరాన్ని ఇచ్చాడు. ఆమెకు నమ్మకాన్ని కలిగించాడు. రామ, రావణ యుద్ధ సమయంలో ప్రముఖ పాత్ర వహించాడు. హిమాలయాల నుండి సంజీవిని తీసుకొని వచ్చాడు. లక్ష్మణుని ప్రాణాలను కాపాడాడు. నిరంతరం శ్రీరాముడినే సేవిస్తూ కాలం గడిపాడు. చిరంజీవిగా ఖ్యాతి పొందాడు.

**19. శిశువుల పెంపకంలో పక్షులకు మానవులకు మధ్య ఉన్న సామ్యాలను సొంతమాటల్లో వివరించండి.**

**(చిత్రగ్రీవం – ధనగోపాల్ ముఖర్జీ)**

**జ.** సామాన్యంగా శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఎన్నో సామ్యాలు ఉన్నాయి. పుట్టుక దగ్గర నుండి పెద్దయ్యేవరకు శిశువుల బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుంది. అప్పుడే పుట్టిన శిశువుకు లోకజ్ఞానం ఉండదు. ఆహారాన్ని తినడం, తిరగడం, మాట్లాడడం, ఆలోచించడం మొదలైన పనులు తెలియవు.

శిశువుల పెంపకంలో తెలివితేటలుగల మానవులు ఎట్లా ప్రవర్తిస్తారో పక్షులు కూడా అదేవిధంగా ప్రవర్తిస్తాయి. పుట్టిన శిశువులకు తల్లి పాలను ఇస్తుంది. గోరుముద్దలు తినిపిస్తుంది. శిశువు ఆపదల్లో ఉన్నప్పుడు, భయపడినప్పుడు అక్కున చేర్చుకుంటుంది. దానికి ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తుంది. తండ్రి కూడా శిశువుకు చురుకుదనాన్ని, వేగాన్ని నేర్పుతాడు. నడకను నేర్పుతాడు. లోకజ్ఞానాన్ని నేర్పుతాడు. స్వయంశక్తితో జీవించే జీవననైపుణ్యాన్ని నేర్పుతాడు.

తల్లిదండ్రులు తమ శిశువును కొంతకాలం వరకు దగ్గరే ఉండి రక్షిస్తారు. ఆపదల నుండి రక్షిస్తారు. పక్షులు కూడా తమ శిశువుల పట్ల మానవుల్లాగానే ప్రవర్తిస్తాయి. మాటలురాని పక్షులు కూడా ఒక్కో సందర్భంలో మానవులకంటే ఎక్కువగానే శిశువుల రక్షణ పట్ల శ్రద్ధ కనపరుస్తాయి. ఈ రకంగా శిశువుల పెంపకంలోను, రక్షణలోను మానవులకు, పక్షులకు మధ్య సామ్యాలు ఉన్నాయని తెలుస్తుంది.

**(లేదా)**

**'మా ప్రయత్నం' పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.**

**(మా ప్రయత్నం – ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** వివిధ రంగాల్లో కృషిచేసిన మహిళామూర్తుల సేవలను స్మరిస్తూ 'మహిళావరణం' అనే గ్రంథాన్ని కొందరు రచించారు. దీనికి ముందుమాటను ప్రముఖ వ్యాసకర్తలు రచించారు. సమాజంలో వివిధరంగాల్లో రమణీయమైన సేవలను చేసిన వారి త్యాగాలను, సాహసాలను చక్కగా వివరించారు. ఎందరో స్త్రీలు ఉద్యమాలు చేశారు. చదువులు చదివారు. రాజకీయ నాయకులైనారు. డాక్టర్లు అయ్యారు. నాటక, క్రీడ మొదలైన రంగాల్లో రాణించారు. అయినా వారికి తగిన గౌరవం చరిత్రలో దొరకలేదు. పురుషాధిక్యంతో స్త్రీల సేవలను చరిత్ర గుర్తించడం లేదు. స్త్రీలందరు అద్భుతమైన చరిత్ర నిర్మాణానికి ఎంతో మూల్యం చెల్లించారు. ఎన్నో త్యాగాలు చేశారు.

వివిధ రంగాలలో ప్రసిద్ధి చెందిన మహిళలను ఎంపిక చేసి, వారి వివరాలు, వారి ఇంటర్వ్యూలను కలిపి 'మహిళావరణం' అనే పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. ఆర్థికపరమైన భారాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక వందమంది మహిళల గురించి మాత్రమే ఇందులో ప్రస్తావించారు. వారికి సంబంధించిన వివరాలను ఈ పుస్తకంలో పొందుపరచారు. ఈ పుస్తక నిర్మాణంలో ఎందరో తమ సహాయసహకారాలను అందించారు. వారందరి సేవలు చిరస్మరణీయంగా ఉంటాయి. రచయితలు వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## III. భాషాంశాలు

**20. అభినతేందు చంద్రికాంబోధి యఖిలంబు**
**నీట నిట్టలముగ నిట్టవొడిచె – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి.**

**జ.** ఇందులో రూపకాలంకారం ఉంది.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**
**తన చూ పంబుధిమీద జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి వం**

**జ.**

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| తన చూ | పంబుధి | మీద జా | చి శ్రవ | ణద్వంద్వం | బు రిక్కిం | చి వం |

1) నాలుగు పాదములు గల వృత్తము.

2) ప్రతి పాదంలోను 20 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతి పాదము నందు స, భ, ర, న, మ, య, వ అను గణములు వరుసగా ఉండును.

4) పదునాల్గవ అక్షరము యతి స్థానము.

5) ప్రాస నియమము కలదు.

**(లేదా)**

**మా యాజ్ఞన్ గమనింపవో ? జయ మదోన్మాదంబునన్ రేఁగి, నీ**

**జ.**

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| మా యాజ్ఞన్ | గమనిం | పవోజ | యమదో | న్మాదంబు | నన్ రేఁగి | నీ |

1) నాలుగు పాదములు గల వృత్తము.

2) ప్రతి పాదంలోను 19 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతి పాదములోను మ, స, జ, స, త, త, గ అను గణములు వరుసగా ఉండును.

4) పదమూడవ అక్షరమున యతి చెల్లును.

5) ప్రాస నియమము కలదు.

**22. ఛాత్రులు పాఠం చదివారు.**

**గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.**

**గురువులు, విద్యార్థులు, దివిజులు, దంజులు**

**జ.** విద్యార్థులు.

**23. కులిశం విజృంభించింది.**

**గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

**జ.** వజ్రాయుధం

**24. రాజును భక్తితో పూజించాలి, ఆ రాజు హృదయంగముడు.**

**గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.**

**ఎ) నాథుడు, సతి  బి) గతి, పతి  సి) నృపుడు, నరుడు  డి) ప్రభువు, నృపతి**

**జ.** డి) ప్రభువు, నృపతి

**25. మస్తకం శరీరంలో అగ్రభాగంలో ఉంటుంది. శీర్షంలో ఇంద్రియం ఉండాలి.**

**పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.**

**జ.** అగ్రభాగం, శీర్షం

**26. ఆశ నెరవేరాలి.**

**గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.**

**జ.** కోరిక, దిక్కు

**27. అతిథిని దర్శించి గౌరవించాలి.**

**గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.**

**జ.** తిథి వారనక్షత్ర నియమం లేకుండా ఇంటికి భోజనానికి వచ్చువాడు.

**28.** **విద్యార్థులు పుస్తకం చదివారు.**

**గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.**

**పొత్తం, పెత్తం, పత్తం**

**జ.** పొత్తం

**29.** **అందరూ ప్రతిన చేశారు.**

**గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.**

**జ.** ప్రతిజ్ఞ

**30.** **పూదోటలో తిరగాలి.**

**గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.**

**జ.** పూవు + తోట

**31.** **రామయ్య నగరం వెళ్ళి ఉద్యోగం చేశాడు.**

**గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.**

**జ.** అత్వసంధి

**32.** **అది ఒక ప్రముఖ దినం**

**గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.**

**జ.** విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం.

**33.** **క్రింది వాక్యంలో ద్విగు సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.**

**శిష్యులు వస్తువుల కోసం నలుమూలలు వెతికారు.**

**జ.** నలుమూలలు

✦✦✦✦

GUESS PAPER **4**

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

**A.P.**

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

---

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **(1 × 4 = 4 మా.)**

సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ
న్గరువపుసూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

(లేదా)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యము నుత్తము గొల్చువారికిన్.

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాద భంగము లేకుండా పూరించి, భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

పట్టుగనీశ్వరుండు .................................. దయాపయోనిధీ !

(లేదా)

ఆ యేమీ ....................... మోర్వన్ జుమీ.

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అర్థగంటకు ముందు ఆయన పాదాలకు నమస్కరించిన కుర్రవాడు కనులముందు కదిలి ఇద్దరి మధ్య సంబంధం మనస్సులో మెదిలి అటు, ఇటు కదలలేకుండా కూర్చున్నాను.

"ఏముంది బాబు ? పదిమందిలో వాడు ఒకడయ్యాడు. అయితే పట్టుదలతో చదువుకున్నాడు. కృషికి తగిన ఫలితం. మంచి ఉద్యోగమే వచ్చింది. ఆ తరువాత ఓ ఇంటివాడిని చేశాను. ఉద్యోగంతో ఊరు వదిలిపోతూ "బాబయ్యా ! నేనెప్పుడు పుట్టానో నాకు తెలియదు. ఎవరికి పుట్టానో కూడా ఎరగను. ఎందుకు పుట్టానో ఆలోచించనవసరం లేకపోయింది. అయితే నేను పుట్టినరోజు మాత్రం ఈ విద్యానగరంలో అడుగుపెట్టినరోజు. ఆ రోజు నేనీ జీవితంలో మరువలేను. అందుకే ఆ రోజు మీరెక్కడున్నా, నేనెక్కడున్నా తమ పాదాలకు ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను."

ప్రశ్నలు :

3. కుర్రవాడు పెద్దమనిషికి ఎందుకు నమస్కరించాడు ?
4. అనాథబాలలను చేరదీస్తున్న పెద్దమనిషి దేనిని స్థాపించాడు ?
5. ఆ కుర్రవాడు ప్రతి సంవత్సరం విద్యానగరానికి ఎందుకు వెళ్తున్నాడు ?
6. పై పేరాకు తగిన ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

| |
|---|
| అస్తమింపగఁ జేరినాఁ డహిమకరుడు<br>శిష్యులేఁగాక యయుతంబు చిగురుఁబోడి<br>వ్రతము తప్పి భుజింపంగ వలనుగాదు<br>నేఁడు నిన్నటి మఱునాఁడు నిక్కువంబు |

ప్రశ్నలు :

7. అస్తమించడానికి సమీపించినది ఎవరు ?
8. ఎంత మంది శిష్యులు ఉన్నారు ?
9. ఏమి తప్పి భుజింపలేను ?
10. నిక్కువంబు అనగా అర్థం ఏమిటి ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. బాలవ్యాకరణకర్త చిన్నయసూరిని గురించి రాయండి.
12. 'ప్రబంధం' అనే ప్రక్రియను వివరించండి.
13. కళకళలాడాల్సిన పల్లెటూళ్ళు ఎందుకు కన్నీళ్ళు పెడుతున్నాయి ? వివరించండి.
14. శాస్త్రసాంకేతిక ప్రగతితో సమానంగా సామాజిక జీవనశైలి ఎప్పుడు ఎదుగుతుందని కవి భావించాడు ?
15. ఏనుగు లక్ష్మణ కవిని గురించి రాయండి.
16. లేఖాప్రక్రియను గురించి రాయండి.
17. 'బాబూ ! ఈ వయస్సులో చదువుకుంటే ఆ వయస్సులో సంపాదించుకోవచ్చు !' ఈ వాక్యం గురించి మీ అభిప్రాయాన్ని రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబులు రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. ఎంతటి గొప్పవారికైనా ఆవేశం ఆలోచనలను నశింపజేస్తుందని 'భిక్ష' పాఠం ఆధారంగా వివరించండి.

(లేదా)

తాను చేసిన తప్పును గ్రహించి సరిదిద్దుకునే స్వభావం గల సోన్‌దేవుని మనస్తత్వాన్ని విశ్లేషించండి.

19. స్త్రీలను చరిత్ర నిర్మాతలుగా పేర్కొంటు స్త్రీవాద రచయిత్రులు చేసిన ప్రయత్నం ఎలా రూపుదాల్చుకుందో వివరించండి.

(లేదా)

కోట్లాది ప్రజల ఆశల, ఆశయాల నవ్యాంధ్రరాజధాని అమరావతి వైభవాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

20. నీ కరుణా కటాక్ష వీక్షణములపై నిరీక్షింతును - ఇందులోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**

21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

మునివర నీవు శిష్యగణముఁగొని చయ్యన రమ్ము విశ్వనా

(లేదా)

శ్రీ తా నెన్ని యుగంబులుండఁగలదో శ్రీకాళహస్తీశ్వరా !

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. దేశ ఘనత చాటాలి.
గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.
గొప్పదనం, దాతృత్వం, విస్మయం.

23. ఔద్ధత్యము ప్రదర్శించరాదు.
గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. నీరము మానవాళికి జీవనాధారం. ఆ నీరము జగతికి మూలం.
గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.
ఎ) నీరు, నారు. బి) ఉదకం, క్షీరం. సి) గరళం, ద్రవం. డి) జలం, ఉదకం.

25. సమాజంలో స్త్రీని గౌరవించాలి. వనిత వందనీయురాలు. అందువల్ల నారి అబల కాదు.
పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. వెల్లి విరిసింది.
గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. అమరులు వరాలు ఇచ్చారు.
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. అగ్ని చెలరేగింది.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.
అగ్గి, అగ్గె / అగ్నిమ.

29. విన్నానం పొందాలి.
గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

30. శరచ్చంద్రికలు విస్తరించాయి.
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. పల్లెటూరు ప్రశాంతంగా ఉంటుంది.
గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

32. మానవచరిత్రలో ఎన్నో మలుపులు ఉంటాయి.
గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

33. క్రింది వాక్యంలో చతుర్థీ తత్పురుష సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.
శిష్యులు ఉపాధ్యాయదినోత్సవం రోజు భుక్తిశాలలో భోజనం చేశారు.

———

# GUESS PAPER – 4 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. ప్రతిపదార్థాలు :**

**సురుచిర ............................ పశ్చిమదిక్తటంబునన్.** **(వెన్నెల - ఎఱ్ఱన)**

జ.

| | | |
|---|---|---|
| సురుచిర | = | చాలా అందమైన |
| తారకా | = | చుక్కల |
| కుసుమ | = | పూల (చే) |
| శోభి | = | అలంకరింపబడిన |
| నభః + అంగణ | = | ఆకాశమనే రంగస్థలం |
| భూమిన్ | = | (వేదిక) పై |
| కాలము + అన్ | = | కాలం అనే |
| గరువపు | = | గొప్పవాడైన |
| సూత్రధారి | = | సూత్రధారి (దర్శకుడు) |
| జతనంబున | = | ప్రయత్నపూర్వకంగా |
| దిక్పతికోటి | = | దిక్పాలకుల సమూహం |
| ముందటన్ | = | ముందు (ఎదుట) |
| సరసముగా | = | చక్కగా (యుక్తంగా) |
| నటింపగ | = | నటించడానికి |
| నిశాసతికి | = | రాత్రి అనే స్త్రీకి |
| ఎత్తిన | = | నిలిపిన (పట్టిన) |
| క్రొత్త | = | క్రొత్తదైన |
| తోఁపున్ | = | ఎర్రని |
| పెన్ + తెర | = | పెద్దతెర |
| అనన్ | = | అన్నట్లుగా |
| పశ్చిమ దిక్ + తటంబునన్ | = | పడమటి తీరంలోని (పడమటి దిక్కున) |
| సాంధ్య | = | సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు) |
| నవ దీధితి | = | క్రొత్త కాంతి |
| ఒప్పెన్ | = | ప్రకాశించింది |

**(లేదా)**

**నీరము తప్తలోహమున ......................... గొల్చువారికిన్.** **(శతక మధురిమ - శతక కవులు)**

జ.

| | | |
|---|---|---|
| నీరము | = | నీరు |
| తప్త | = | కాలిన |
| లోహమున | = | లోహంపై |
| నిల్చి | = | పడినదై |
| అనామకమై | = | పేరులేనిదై |
| నశించును | = | నశిస్తుంది |
| ఆనీరము | = | ఆ నీరే |
| నళినీదళ | = | తామరాకుపై |
| సుస్థితమై | = | పడినదై |
| ముత్యము + అట్లు | = | ముత్యం వలె |
| తనర్చు | = | ప్రకాశించును |
| ఆనీరమే | = | ఆ నీరే |
| శుక్తిలో | = | ముత్యపుచిప్పలో |
| పడి | = | పడినదై |
| సమంచితప్రభన్ | = | మిక్కిలి కాంతితో కూడినదై |
| మణిత్వము | = | మణిగా |
| కాంచు | = | కన్పించును |
| అధమ | = | నీచులను |
| మధ్యమ | = | మధ్యములను |
| ఉత్తముల్ | = | ఉత్తములను |
| కొల్చువారికి | = | సేవించేవారికి |
| పౌరుషవృత్తులు | = | పురుష సంబంధమైన వృత్తులు |
| ఇట్లు | = | ఈ విధంగానే ఉంటాయి |

**2. పద్యపూరణలు - భావాలు :**

**పట్టుగనీశ్వరుండు ..................... దయాపయోనిధీ !** **(శతక మధురిమ - శతక కవులు)**

జ. పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనఁజేసి, యన్నమున్
బెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁ; దరిగొండనృసింహ ! దయాపయోనిధీ !

**భావము :** దయాసముద్రుడా ! తరిగొండ నృసింహదేవా ! వివేకి అయినవాడు తనకు భగవంతుడు ప్రసాదించిన దానిలో అనాథలకు, నిరుపేదలకు కసురుకోక ఆప్యాయతతో లాలిస్తూ అన్నం పెడతాడు. అలాంటి సహృదయుణ్ణి సంపదలకు ఆదిదేవత అయిన లక్ష్మి గుట్టుచప్పుడు కాకుండా వచ్చి వరిస్తుంది. దీనులకు చేసే అన్నదానానికి ఇంతటి ప్రాశస్త్యం ఉందని భావము.

**(లేదా)**

**ఆ యేమీ ...............................మోర్వన్‌జుమీ.** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** ఆ-యేమీ ? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా ? యేహైందవుండైన నీగతినమర్యాదన్ బ్రవర్తించునే
మా యాజ్ఞన్ గమనింపవో ? జయ మదోన్మాదంబునన్ రేఁగి, నీ
యాయుస్సూత్రము లీవ త్రుంచుకొనెదో ? యౌద్ధత్య మోర్వన్ జుమీ.

**భావము :** ఆ ....... ఏమిటి ? పుణ్యానికి నిలయమైన ఒక రాణీవాసాన్ని బందీగా తెచ్చావా ? ఏ హైందవుడైనా ఈ విధంగా మర్యాద తప్పి ప్రవర్తిస్తాడా ? నా ఆజ్ఞను నీవు గమనించలేదా ? విజయం పొందిన గర్వం మత్తులో చెలరేగి నీ ప్రాణానికి నీవే ఆపద తెచ్చుకొంటావా ? నీవు చేసిన ఈ పనిని నేను సహించను.

**పరిచిత గద్యంపై ప్రశ్నలు, జవాబులు :** **(గోరంత దీపాలు - పులికంటి కృష్ణారెడ్డి)**

**3. కుర్రవాడు పెద్దమనిషికి ఎందుకు నమస్కరించాడు ?**

**జ.** కుర్రవాడు తనను చేరదీసి, విద్యాబుద్ధులు నేర్పి, మంచి ఉద్యోగం రావడానికి సహకరించినందుకు పెద్దమనిషికి నమస్కరించాడు.

**4. అనాథబాలలను చేరదీస్తున్న పెద్దమనిషి దేనిని స్థాపించారు ?**

**జ.** అనాథలను చేరదీస్తున్న పెద్దమనిషి విద్యానగరం స్థాపించాడు.

**5. ఆ కుర్రవాడు ప్రతి సంవత్సరం విద్యానగరానికి ఎందుకు వెళ్తున్నాడు ?**

**జ.** విద్యానగరంలో ప్రవేశించిన రోజే తన పుట్టినరోజుగా భావించడం వల్ల ఆ కుర్రవాడు ప్రతిసంవత్సరం విద్యానగరానికి వెళ్తున్నాడు.

**6. పై పేరాకు తగిన ఒక ప్రశ్న తయారుచేయండి.**

**జ.** గురుశిష్యుల మధ్య ఎలాంటి సంబంధం ఉండాలి ?

**పరిచిత పద్యంపై ప్రశ్నలు, జవాబులు :** **(భిక్ష - శ్రీనాథుడు)**

**7. అస్తమించడానికి సమీపించినది ఎవరు ?**

**జ.** అస్తమించడానికి సమీపించినది అహిమకరుడు.

**8. ఎంత మంది శిష్యులు ఉన్నారు ?**

**జ.** పదివేల మంది శిష్యులు ఉన్నారు.

**9. ఏమి తప్పి భుజింపలేను ?**

**జ.** వ్రతము తప్పి భుజింపవలేను.

**10. నిక్కువంబు అనగా అర్థం ఏమిటి ?**

**జ.** నిక్కువంబు అనగా అర్థం సత్యము.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. బాలవ్యాకరణకర్త చిన్నయసూరిని గురించి రాయండి.** **(ధన్యుడు - పరవస్తు చిన్నయసూరి)**

**జ.** పరవస్తు చిన్నయసూరి తమిళనాడులోని చెంగల్‌పట్టు జిల్లాలోని శ్రీపెరంబుదూరులో జన్మించాడు. మద్రాసులోని పచ్చయ్యప్ప కళాశాలలో తెలుగు పండితుడిగా పనిచేశాడు.

'సూరి' అనేది ఈయన బిరుదు. సూరి అంటే పండితుడు అని అర్థం. తెలుగు, తమిళ, సంస్కృతాంధ్ర భాషలలో చిన్నయసూరి మంచి పండితుడు.

చిన్నయసూరి అక్షరగుచ్ఛము, ఆంధ్ర కాదంబరి, పద్యాంధ్ర వ్యాకరణము, సూతాంధ్ర వ్యాకరణము, శబ్ద లక్షణ సంగ్రహము, బాల వ్యాకరణము, నీతిచంద్రిక మొదలైన గ్రంథాలు రాశాడు. ఈయన రచనా శైలి పాఠకుడిని ఆకట్టుకొనేలా ప్రాచీన కావ్య భాషలో ఉంటుంది. ఈయన రాసిన బాల వ్యాకరణము నేటికీ ప్రామాణిక గ్రంథంగా ఉంది. నీతిచంద్రిక - బాల వ్యాకరణాలు లక్ష్య - లక్షణ గ్రంథాలుగా ప్రసిద్ధి పొందాయి.

**12. 'ప్రబంధం' అనే ప్రక్రియను వివరించండి. (సముద్రలంఘనం - అయ్యలరాజు రామభద్రుడు)**

**జ.** వర్ణనాప్రధానమైన కావ్యాలు ప్రబంధాలు. శ్రీకృష్ణదేవరాయల కాలాన్ని (16వ శతాబ్దం) తెలుగు సాహిత్య చరిత్రలో 'ప్రబంధయుగం' అంటారు. పురాణ, ఇతిహాసాల నుండి చిన్నకథను తీసుకొని వర్ణనలు కలిపి పెంచి స్వతంత్ర కావ్యంగా రచిస్తే దాన్ని 'ప్రబంధం' అంటారు. వీటిలో అష్టాదశ (18 రకాల) వర్ణనలుంటాయి.

**13. కళకళలాడాల్సిన పల్లెటూళ్ళు ఎందుకు కన్నీళ్ళు పెడుతున్నాయి ? వివరించండి.**
**(జానపదుని జాబు - డా॥ బోయి భీమన్న)**

**జ.** పల్లెటూళ్ళు దేశ హృదయాలవంటివి. ఒకప్పుడు పల్లెటూళ్ళు ప్రశాంతతకు మారుపేరుగా నిలిచాయి. కాని ఇప్పుడు పల్లెటూళ్ళు కనీస సౌకర్యాలు లేక కన్నీళ్ళుపెడుతున్నాయి. కనీస వైద్యసదుపాయాలు కనిపించడం లేదు. వ్యవసాయరంగం లాభసాటిగా ఉండటం లేదు. నీటిసౌకర్యం, ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి. గ్రామాల్లో ఆర్థికాభివృద్ధి మందగించింది. దాంతో ఎంతోమంది ప్రజలు ఉపాధికోసం పట్టణాలకు వలస వెళ్తున్నారు. వర్షాలు లేక పంటలు పండటం లేదు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అందువల్లనే పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయని కవి వివరించారు.

**14. శాస్త్రసాంకేతిక ప్రగతితో సమానంగా సామాజిక జీవనశైలి ఎప్పుడు ఎదుగుతుందని కవి భావించాడు ?**
**(మాణిక్యవీణ - విద్వాన్ విశ్వం)**

**జ.** ఆధునిక కాలంలో శాస్త్రసాంకేతికరంగం సర్వోన్నత స్థాయిని పొందింది. మానవుడు విజ్ఞానశాస్త్ర ప్రభావంతో అసాధ్యమైన పనినికూడా సుసాధ్యం చేయగలుగుతున్నాడు. విశ్వాంతరాల్లోకి చొచ్చుకొనిపోతున్నాడు.

మానవుడు ఎంత విజ్ఞానం సాధించినా మానసికానందం అవసరం. కళలు, సంస్కృతిని పరిరక్షించాలి. మానవీయ విలువలను పెంపొందించాలి. అప్పుడే మానవుడు శాస్త్రసాంకేతిక ప్రగతితోపాటు సామాజిక జీవనశైలి వృద్ధిపొందుతుంది అని కవి భావించాడు.

**15. ఏనుగు లక్ష్మణ కవిని గురించి రాయండి. (శతక మధురిమ - శతక కవులు)**

**జ.** భర్తృహరి రచించిన సుభాషిత త్రిశతిని తెలుగులో అనువదించిన వారిలో ఏనుగు లక్ష్మణకవి ప్రసిద్ధులు. గొప్ప పండితుడు. ఈయన తూర్పు గోదావరి జిల్లాలోని పెద్దాడ గ్రామంలో నివసించారు. క్రీ.శ.1720–1780 మధ్యకాలంలో జీవించినట్లుగా చారిత్రకుల అభిప్రాయం. భర్తృహరి సంస్కృతంలో రచించిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు. దానిపేరు సుభాషిత రత్నావళి. రామేశ్వర మాహాత్మ్యం, విశ్వామిత్ర చరిత్ర, గంగా మాహాత్మ్యం, రామవిలాసం వీరి ప్రసిద్ధ రచనలు.

**16. లేఖాప్రక్రియను గురించి రాయండి. (జానపదుని జాబు - డా॥ బోయి భీమన్న)**

**జ.** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియల్లో 'లేఖారచన' ప్రక్రియ ముఖ్యమైనది. ఒక్కొక్కరు లేఖలను రాయడంలో తమ ప్రతిభను కనబరుస్తారు. తాము రాస్తున్న విషయాలను పూసగుచ్చినట్లు వివరిస్తారు. రచయిత తన లేఖల్లో మనసులోని భావాలను, అనుభూతులను, అందాలను, విషాదాలను వివరిస్తూ ఆత్మీయులతో పంచుకుంటూ సుదీర్ఘంగా లేఖలు రాస్తారు. ప్రసిద్ధ రచయితలు, కవులు, కళాకారులు రాసిన ఉత్తరాలు కేవలం వైయుక్తికంగా ఉండవు. ఈ లేఖల్లో సమకాలీన అంశాలు కూడా ప్రతిఫలిస్తాయి.

**17. 'బాబూ ! ఈ వయస్సులో చదువుకుంటే ఆ వయస్సులో సంపాదించుకోవచ్చు !' ఈ వాక్యం గురించి మీ అభిప్రాయాన్ని రాయండి.** **(గోరంత దీపాలు - పులికంటి కృష్ణారెడ్డి)**

**జ.** సాధారణంగా ఎప్పుడు, ఏ వయస్సులో చేయాల్సిన పనులను ఆ వయస్సులోనే చేయాలి. అప్పుడే ఆ పనులు ఫలవంతములౌతాయి. చిన్నతనంలో కుటుంబ భారాన్ని తలపై వేసుకోకుండా బాగా చదివినట్లైతే, పెద్దైన తరువాత సుఖంగా జీవించవచ్చు. చదువుకునే సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని సహించాలి. ఆటపాటలకు దూరంగా ఉండాలి. వ్యవహారాలకు, విలాసాలకూ ఆమడదూరంలో ఉండాలి. శ్రద్ధగా పుస్తక పఠనం చేయాలి. దానివల్ల వయస్సు మీరిన తరువాత మంచి ఉద్యోగాలను పొంది సుఖంగా జీవించవచ్చు. అందువల్ల పిల్లలు చిన్నతనంలో ఎక్కువ సమయాన్ని చదువుకోసమే వినియోగించాలి.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. ఎంతటి గొప్పవారికైనా ఆవేశం ఆలోచనలను నశింపజేస్తుందని 'భిక్ష' పాఠం ఆధారంగా వివరించండి. (భిక్ష - శ్రీనాథుడు)**

**జ.** కోపం వస్తే, ఆవేశం వస్తుంది. ఆవేశంలో ఏది మంచిదో, ఏది చెడ్డదో గ్రహించే వివేచన శక్తి మనిషికి నశిస్తుంది. దానితో అతడు తప్పుడు పనులకు సిద్ధం అవుతాడు. ఆవేశంతో కట్టుకున్న భార్యను, కన్న పిల్లల్నీ కూడా చంపడానికి సిద్ధం అవుతాడు.

కోపం యొక్క ఆవేశంలో అష్టాదశ పురాణాలు రచించిన వ్యాసమహర్షి అంతటివాడు, కన్నతల్లి వంటి కాశీనగరాన్నే శపించబోయాడు. వ్యాసమహర్షి పదివేలమంది శిష్యులకు గురువు. నిత్యం కాశీనగరంలో శిష్యులతో భిక్షకు వెళ్ళి ఆ భిక్షాన్నం తిని జీవించేవాడు. వ్యాసుడిని పరీక్షించాలని శివుడు భావించాడు. అన్నపూర్ణాదేవితో చెప్పి ఎవరూ వ్యాసునికి భిక్ష పెట్టకుండా చేశాడు.

ఒక రోజు వ్యాసుడికి, శిష్యులకూ ఎవరూ భిక్ష పెట్టలేదు. ఆరోజు కాకపోయినా, మరునాడు తప్పక భిక్ష దొరుకుతుందని వారు అనుకున్నారు. మరునాడు కూడా వ్యాసునికి ఎవరూ భిక్ష పెట్టలేదు.

దానితో వ్యాసుడు కోపంవల్ల వచ్చిన ఆవేశంతో, ఉద్రేకంతో తాను నివసిస్తున్న కాశీనగరాన్నే శపించబోయాడు. ఉన్న ఊరు కన్నతల్లితో సమానం అంటారు. భిక్ష దొరకలేదనే ఆవేశంతో, వ్యాసుడు కాశీ నగరవాసులకు మూడు తరాల దాక విద్య, ధనము, మోక్షము లేకుండా పోవుగాక అని శపించబోయాడు.

దీనిని బట్టి ఆవేశం, ఆలోచనలను నశింపజేస్తుంది అని మనకు తెలుస్తోంది.

**(లేదా)**

**తాను చేసిన తప్పును గ్రహించి సరిదిద్దుకునే స్వభావం గల సోన్‌దేవుని మనస్తత్వాన్ని విశ్లేషించండి.**
**(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** సోన్‌దేవుడు శివాజీ సైన్యాధిపతి. ప్రభుభక్తి పరాయణుడు. ఆవేశపరుడు. ఆవేశంలో యుక్తాయుక్త విచక్షణను కోల్పోయి ప్రవర్తించే స్వభావం కలవాడు. అందువల్లనే విజయోన్మాదంతో సోన్‌దేవుడు చేతికి చిక్కిన సర్దారుతోపాటు, అతని రాణివాసాన్ని కూడా బంధించాడు. తొందరపాటుతనం కలవాడు. నిగర్వి, నిస్వార్థపరుడు. కాని ఆ సమయంలో శివాజీ అంతరంగాన్ని గుర్తించలేదు. అందువల్లనే శివాజీ సోన్‌దేవునిపై కోపగించాడు. అప్పుడు సోన్‌దేవుడు తన తప్పును గ్రహించి తన తప్పిదాన్ని క్షమించమని వేడుకున్నాడు. దీంతో శివాజీ శాంతించాడు. సోన్‌దేవుడు తెలియక తప్పు చేసినా, తర్వాత దానిని గుర్తించి నిర్భయంగా తన తప్పును అంగీకరించి క్షమని కోరే స్వభావం కలవాడు. స్వామిభక్తి పరాయణుడు. రాజాజ్ఞను తుచ తప్పకుండా పాటించేవాడు.

**19. స్త్రీలను చరిత్ర నిర్మాతలుగా పేర్కొంటు స్త్రీవాద రచయిత్రులు చేసిన ప్రయత్నం ఎలా రూపుదాల్చుకుందో వివరించండి.**
**(మా ప్రయత్నం - ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** స్త్రీలు దేశం కోసం, తమ కోసం ఒక సమూహంగా చేసిన పోరాటాలకూ, వారు పడిన సంఘర్షణలకూ, వారు సాధించిన విజయాలకూ చరిత్రలో సరైన గుర్తింపు దొరకలేదు. చరిత్ర అనే జగన్నాథ రథచక్రాల కింద వారి సామూహిక ఉనికి ముక్కముక్కలయ్యింది.

మహిళావరణం పుస్తకంలో స్త్రీమూర్తులందరినీ గూర్చి వరుసగా రాయడం జరిగింది. ఆ స్త్రీలందరి గూర్చి చదివేటప్పటికి, వారు సాధించిన విజయాలను గూర్చి తెలిసికొనేటప్పటికి, స్త్రీల చైతన్య ప్రవాహవేగం, జీవనం, ఆ ప్రవాహక్రమంలోని మార్పులూ ఈ గ్రంథ సంపాదకులకు ఒక కొత్త విషయాన్ని చెపుతున్నట్లు అనిపించింది.

ఆ స్త్రీలు అందరూ చరిత్ర నిర్మాణానికి ఎంత కష్టపడి ఉంటారో కదా ! అని తలచుకొనేటప్పటికి, సంపాదకుల గుండెలు బరువెక్కాయి. ఆ స్త్రీలు వాస్తవ జీవిత ప్రతికూల పరిస్థితులతో తలపడ్డారు. వారు కొత్త కలలు కనడానికీ, కొత్త జీవిత విధానాలు కనుక్కోవడానికి, ఎన్నో కఠిన పరీక్షలకు గురయ్యారు. అవి తలచుకుంటే, ఆ సామాన్య స్త్రీల సాహసం అసామాన్యమైనదని సంపాదకులకు అనిపించింది.

ఆ స్త్రీలు చరిత్రను నిర్మించేందుకు ఎంతగానో కష్టనష్టాలకు గురై ఉంటారని సంపాదకులు అభిప్రాయపడ్డారు.

**(లేదా)**

**కోట్లాది ప్రజల ఆశల, ఆశయాల నవ్యాంధ్రరాజధాని అమరావతి వైభవాన్ని మీ సొంతమాటల్లో రాయండి.**

**(అమరావతి – రచయితల బృందం)**

**జ.** ఆంధ్రదేశచరిత్రకు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. ముఖ్యంగా అమరావతి ప్రాంతం ఎన్నో సంవత్సరాలు చారిత్రాత్మకంగా వెలుగొందింది. అమరావతి వైభవం చరిత్రపుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించబడింది. అమరావతి సాంస్కృతిక వైభవం మహోజ్జ్వలంగా వెలిగింది.

తెలుగువారి తొలిరాజులు శాతవాహనులు. వారి రాజధాని ధాన్యకటకం. దీన్నే ధరణికోట అని పిలిచేవారు. కాలక్రమేణ ఇది అమరావతిగా ఘనకీర్తిపొందింది. గలగలపారే కృష్ణా నదీమతల్లి ఒడ్డున విరాజిల్లింది. శాతవాహనులు క్రీ.శ. 15వ శతాబ్దం నుండి క్రీ.శ. 220 వరకు అమరావతిని రాజధానిగా పరిపాలించారు. తర్వాత ఇక్ష్వాకులు, పల్లవులు, చాళుక్యులు, విష్ణుకుండినులు కూడా అమరావతిని చక్కగా అభివృద్ధి చేశారు. శ్రీకృష్ణదేవరాయలు అమరావతిని దర్శించి స్వామివారికి కానుకలు అందించారు. 1798లో స్థానిక జమిందారు రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు అమరావతిని అత్యంత వైభవోపేతంగా తీర్చిదిద్దారు.

అమరావతి ఎంతోమంది రాజుల పాలనలో సర్వాంగసుందరంగా రూపొందింది. అనేకమంది రాజవంశాలు, మతాలు, ఆచారాలు, సంస్కృతీ వైభవాలు అమరావతిని సుసంపన్నంచేశాయి. బౌద్ధ, జైన, శైవ, వైష్ణవ, ముస్లిం, క్రైస్తవ సంప్రదాయ సంస్కృతుల ప్రభావం అమరావతిపై తీవ్రంగా పడినాయి. గౌతమబుద్ధుని పాదస్పర్శతో అమరావతి పునీతమైంది. అతని బోధనలు అమరావతిలో ప్రతిధ్వనించాయి.

ఈ రకంగా అమరావతి సాంస్కృతిక వైభవం చరిత్ర పుటల్లో నిలచిపోయింది. మతాల, ఆచారవ్యవహారాలు, సంప్రదాయాలు అమరావతిని సాంస్కృతికపరంగా సుసంపన్నం చేశాయి.

## III. భాషాంశాలు

**20. నీ కరుణా కటాక్ష వీక్షణములపై నిరీక్షింతును – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి.**

**జ.** ఇందులో వృత్త్యనుప్రాసాలంకారము ఉంది.

**లక్షణం :** ఒకటిగాని, రెండుగాని అంతకుమించిన హల్లులు పలుమార్లు ఆవృత్తమైనట్లు చెప్పబడినట్లయితే అది వృత్త్యనుప్రాసాలంకారం.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**మునివర నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా**

**జ.**

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| మునివ | రనీవు | శిష్యగ | ణముంగొ | నిచయ్య | నరమ్ము | విశ్వనా |

ఇది చంపకమాల వృత్త పద్యభాగం.

**లక్షణాలు :**

1) ప్రతి పద్యమునందును నాలుగు పాదములుండును. ఇది వృత్తము.

2) ప్రతి పాదములోను న, జ, భ, జ, జ, జ, ర అను గణాలు వరుసగా ఉండును.

3) పదకొండవ అక్షరమున యతి చెల్లును.

4) ప్రాస నియమము కలదు.

**(లేదా)**

**శ్రీ తా నెన్ని యుగంబులుండగలదో శ్రీకాళహస్తీశ్వరా !**

జ.

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| శ్రీ తా నె | న్నియుగం | బులుండ | గలదో | శ్రీకాళ | హస్తీశ్వ | రా ! |

ఇది శార్దూల వృత్తమునకు చెందిన పద్యపాదము.

**లక్షణాలు :**

1) నాలుగు పాదములు గల వృత్తము.

2) ప్రతి పాదంలోను 19 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతి పాదములోను మ, స, జ, స, త, త, గ అను గణములు వరుసగా ఉండును.

4) పదమూడవ అక్షరమున యతి చెల్లును.

5) ప్రాస నియమము కలదు.

**22. దేశ ఘనత చాటాలి.**

**గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.**

**గొప్పదనం, దాతృత్వం, విస్మయం.**

జ. గొప్పతనం

**23. ఔద్ధత్యము ప్రదర్శించరాదు.**

**గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

జ. గర్వము

**24. నీరము మానవాళికి జీవనాధారం. ఆ నీరము జగతికి మూలం.**

**గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.**

**ఎ) నీరు, నారు. బి) ఉదకం, క్షీరం. సి) గరళం, ద్రవం. డి) జలం, ఉదకం.**

జ. డి) జలం, ఉదకం.

**25. సమాజంలో స్త్రీని గౌరవించాలి. వనిత వందనీయురాలు. అందువల్ల నారి అబల కాదు.**

**పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.**

జ. స్త్రీ, వనిత.

**26. వెల్లి విరిసింది.**

**గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.**

జ. ప్రవాహం, తెలుపు.

**27.** **<u>అమరులు</u> వరాలు ఇచ్చారు.**

**గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.**

**జ.** మరణం పొందనివారు.

**28.** **<u>అగ్ని</u> చెలరేగింది.**

**గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.**

**అగ్గి, అగ్గ, అగ్గె / అగ్నిమ**

**జ.** అగ్గి

**29.** **<u>విన్నానం</u> పొందాలి.**

**గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.**

**జ.** విజ్ఞానం

**30.** **<u>శరచ్చంద్రికలు</u> విస్తరించాయి.**

**గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.**

**జ.** శరత్ + చంద్రికలు

**31.** **<u>పల్లెటూరు</u> ప్రశాంతంగా ఉంటుంది.**

**గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.**

**జ.** టుగాగమ సంధి

**32.** **<u>మానవచరిత్ర</u>లో ఎన్నో మలుపులు ఉంటాయి.**

**గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.**

**జ.** షష్ఠీతత్పురుష సమాసం.

**33.** **క్రింది వాక్యంలో చతుర్థీ తత్పురుష సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.**

**శిష్యులు ఉపాధ్యాయదినోత్సవం రోజు భుక్తిశాలలో భోజనం చేశారు.**

**జ.** భుక్తిశాల.

✦ ✦ ✦ ✦

GUESS PAPER **5**

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

**A.P.**

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నా తల్లిగాఁ దోడుగా
దోసిళ్ళన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ!

(లేదా)

దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసఁగఁగ నూఁది నిక్కి రజనీశ్వరుఁడున్నతలీలఁ బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంతినిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనఁ బ్రాఁకె సముత్సుకాకృతిన్.

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాద భంగము లేకుండా పూరించి, భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

శివరాజంతట ........................... సైరింపుమీ !

(లేదా)

ఉరుగుణ వంతు ......................... భాస్కరా !

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అది విద్యానగరం ! ఆ నగరంలో అతడు మకుటంలేని మహారాజు ! ప్రతిరోజు అదే సమయానికి ఆయన అక్కడికి వస్తారు. ఆ పీట మీద కూర్చుంటారు. ఆయన అక్కడ ఉన్నంతసేపు అసలే ప్రశాంతతకు మారుపేరయిన ఆ ప్రదేశం మరింత ప్రశాంతంగా ఉంటుంది. ఎవరి పనుల్లో వాళ్ళుంటారు. ముఖ్యంగా బాలబాలికలు చదువుకొంటూనో రాసుకొంటూనో తమతమ పనుల్లో తాము లీనమయి ఉంటారు. తమ పనుల్ని తాము నిర్వర్తించుకొంటున్న మనుషుల్ని ... శ్రద్ధగా చదువుకొంటున్న పిల్లల్ని చూస్తూ .... ఆ గోరంత దీపాల్లో కొండంత వెలుగుల్ని ఆశిస్తూ ..... ఆయన ఆనందానుభూతిలో తేలిపోతుంటారు !

ప్రశ్నలు :

3. ఆ ప్రదేశం దేనికి మారుపేరులా ఉంటుంది ?
4. బాలబాలికలు ఏమి చేస్తుంటారు ?
5. ఆయన ఏమి ఆశిస్తున్నాడు ?
6. పై పేరాకు తగిన ఒక ప్రశ్న తయారు చేయండి.

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

కరిరాజున్ బిసతంతు సంతతులచేఁగట్టన్ విజృంభించు వాఁ
డురు వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింపఁదీ
పు రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుం జిందు యత్నించు ని
ద్ధరణిన్ మూర్ఖులఁ దెల్పునెవ్వడు సుధాధారానుకారోక్తులన్

ప్రశ్నలు :

7. కరిరాజును వేటితో బంధింపవచ్చు ?
8. సుధాధారానుకారోక్తులతో ఎవరిని మార్చలేము ?
9. లవణాబ్ధిని దేనితో తియ్యదనంగా చేయడానికి ప్రయత్నించువాడు ?
10. వజ్రాన్ని దేనితో కోయడానికి ప్రయత్నించువాడు ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. 'మాతృభావన' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.
12. అమరావతి నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎలా ఉండాలి ?
13. సంపద ఎవరి వద్దకు చేరుతుంది ?
14. సోన్‌దేవుని స్వభావం రాయండి.
15. 'చిత్రగ్రీవం' అనే పాఠ్యభాగ నేపథ్యాన్ని వివరించండి.
16. 'అమరావతి' పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి.
17. పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయి ? ఎందుకు ?

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబులు రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. సజ్జనుని లక్షణాలను వివరించండి.

(లేదా)

కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్ని శపించాలనుకున్నాడు గదా ! కోపం – మనిషి విచక్షణను నశింపజేస్తుంది. – అనే అంశాన్ని 'భిక్ష' పాఠం ఆధారంగా సమర్థించండి.

19. హిరణ్యకుడు అడవులపాలు కావడానికి లోభమే ప్రధాన కారణమని తెల్పిన మంధరకుని మాటలను సమర్థించండి.

(లేదా)

'మహిళావరణం' పుస్తకరూప కల్పనలో రచయిత్రులు పడిన శ్రమను, పొందిన అనుభవాలను తెల్పండి.

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

20. మానవా ! నీ ప్రయత్నం మానవా ! – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**

21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**
నీరము తప్తలోహమున నిల్చి యనామకమైతనర్చు, యా
(లేదా)
శాకాహారులు గందభోజులు శిలోంచప్రక్రముల్ తాపసుల్

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. గుట్టుగ లక్ష్మి పొందు.
గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.
రహస్యం, మాటుగ, గాఢంగ

23. అమరావతి కళలకు కాణాచి.
గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. దినకరుడు లోకానికి వెలుగునిస్తాడు. అందుకే దినకరుడు ప్రత్యక్షదైవం.
గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.
ఎ) సూర్యుడు, రవి బి) రవి, రాహువు సి) సోముడు, ఇంద్రుడు డి) ఆదిత్యుడు, అరణుడు

25. బంగారం కంటికి అందం. ఆ కాంచనం మగువలకు అలంకారం.
పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. భగవంతుని చరణం ఆశ్రయించాలి.
గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. దాశరథి రావణుని సంహరించాడు.
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. పుస్తకం జ్ఞానాన్ని ఇస్తుంది.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.
పొత్తం, పుత్తం, పెత్తం

29. అందరు బాస నేర్వాలి.
గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

30. శరచ్చంద్రికలు దశదిశలా విస్తరించాయి.
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. అవ్వారలు బంధవిముక్తి పొందారు.
గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

32. భక్తిగౌరవములు పెద్దల పట్ల ప్రదర్శించాలి.
గీతగీసిన పదము ఏ సమాసమో రాయండి.

33. క్రింది వాక్యంలో చతుర్థీ తత్పురుష సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.
విద్యార్థులు భోజనశాలలో భోజనంచేసి ఆనందోత్సాహాలు పొందారు.

# GUESS PAPER – 5 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. ప్రతిపదార్థాలు :**

**మా సర్దారుఁడు ...................... దాల్మి సారింపుమీ !** **(మాతృభావన – డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

జ.

| | | |
|---|---|---|
| మా సర్దారుండు | = | మా సర్దారు |
| తొందరన్‌బడి | = | తొందరపడి |
| అసన్మార్గంబునన్ | = | తప్పుడు పద్ధతిలో |
| పోయెన్ | = | వెళ్ళాడు |
| ఈ దోసంబున్ | = | ఈ తప్పిదాన్ని |
| కని | = | చూచి |
| నొచ్చుకోకు | = | బాధపడకు |
| నినున్ | = | నిన్ను |
| ఇప్పుడే | = | ఈ క్షణమే, ఇప్పుడే |
| నీగృహంబు | = | నీఇంటికి |
| చేర్తున్ | = | పంపిస్తాను |
| నా సైన్యంబును | = | నా సైన్యాన్ని |
| తోడుగాన్ | = | రక్షణగా |
| పనిచెదన్ | = | పంపిస్తాను |
| నాతల్లిగాన్ | = | నాతల్లిలాగా |
| తోడుగా | = | రక్షణగా |
| దోసిళ్ళన్ | = | దోసెళ్ళలో |
| నడిపింతు | = | నడిపిస్తాను |
| నీకనులయందున్ | = | నీకన్నుల్లో |
| దాల్మి | = | కరుణను |
| సారింపుమీ | = | ప్రదర్శించుము |

**(లేదా)**

**దెసలను కొమ్మ ......................... సముత్సుకాకృతిన్.** **(వెన్నెల – ఎఱ్ఱన)**

జ.

| | | |
|---|---|---|
| రజనీశ్వరుడు | = | చంద్రుడు |
| దెసలను | = | దిక్కులనే |
| కొమ్మలు | = | కొమ్మలు |
| ఒయ్యన్ | = | మెల్లగా |
| అతిదీర్ఘములైన | = | మిక్కిలి పొడవైన |
| కరంబులన్ | = | తన కిరణాలు అనే చేతులతో (కిరణాలను) |
| ప్రియంబు | = | ప్రియము |
| ఎసగగన్ | = | వృద్ధిపొందగా |
| ఊది | = | ప్రయత్నించి (గాలిని ఊది) |
| నిక్కి | = | అతిశయించి |
| ఉన్నతలీలల్ | = | ఉన్నతమైన లీలతో |
| పేర్చు | = | విస్తరించిన |
| ఆకసము + అను | = | ఆకాశమనే |
| పేరి | = | గొప్పదైన |
| భూరుహము | = | చెట్టునందు |
| కాంత | = | కాంతివంతమైన, మనోహరమైన |
| నిరంతర | = | ఎల్లప్పుడు |
| తారకా | = | నక్షత్రాలతో |
| లసత్ | = | ప్రకాశించెడి |
| కుసుమచయంబు | = | పుష్పాల సమూహాన్ని |
| కోయుటకు + ఒకోనన్ | = | కోయుటకు అన్నట్లు |
| సముత్సుకత | = | మిక్కిలి ఉత్సాహంతో కూడిన |
| ఆకృతిన్ | = | ఆకారముతో |
| ప్రాకెన్ | = | ప్రాకింది |

**2. పద్యపూరణలు - భావాలు :**

**శివరాజంతట ................................ సైరింపుమీ !"** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** శివరాజంతట మేల్ముసుంగుc దెరలో - స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిc బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱంగc జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు ; మాతా ! తప్పు సైరింపుమీ !"

**భావము :** అంతలోనే మేలు ముసుగు తెరలో దట్టమైన నీలిమేఘం మాటున ఉన్న మెరుపుతీగలాంటి యవనస్త్రీని భక్తి గౌరవాలతో చూస్తూ ఇలా అన్నాడు "స్త్రీలు శుభప్రదమైన ఈ హైందవభూమిపై సంచరించే పుణ్యదేవతలు. అమ్మా ఈ తప్పును మన్నించు."

**(లేదా)**

**ఉరుగుణవంతు ...............................తాలిమినీయదె వెన్న భాస్కరా !** **(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** ఉరుగుణవంతుcడొడ్లుతన కొండపకారము సేయునప్పుడుం
బరహితమే యొనర్చు నొక పట్టున నైనను గీడుc జేయగా
నెఱుగడు; నిక్కమేకద యదెట్లనc గవ్వముబట్టి యెంతయున్
దరువగ జొచ్చినం బెరుగు తాలిమినీయదె వెన్న భాస్కరా ! **- మారన వెంకయ్య**

**భావము :** భాస్కరా ! మిక్కిలి మంచి గుణములు కలవాడు పరులు తనకు కీడు తలపెట్టిననూ ఓర్పు వహించి వారికి ఏమాత్రము అపకారము చేయక తాను పరోపకారమే చేయును. ఎట్లనగా పెరుగును కవ్వము చేత చిలుకుచున్నచో ఫలితముగా అది అతిమధురమైన వెన్నను ఇచ్చును కదా !

**పరిచిత గద్యంపై ప్రశ్నలు - జవాబులు :** **(గోరంత దీపాలు - పులికంటి కృష్ణారెడ్డి)**

**3. ఆ ప్రదేశం దేనికి మారుపేరులా ఉంటుంది ?**

**జ.** ఆ ప్రదేశం ప్రశాంతతకు మారుపేరులా ఉంటుంది.

**4. బాలబాలికలు ఏమి చేస్తుంటారు ?**

**జ.** బాలబాలికలు చదువుకొంటూనే, రాసుకొంటూనో, తమ పనుల్లో తాము లీనమయి ఉంటారు.

**5. ఆయన ఏమి ఆశిస్తున్నాడు ?**

**జ.** ఆయన గోరంత దీపాలలో కొండంత వెలుగులను ఆశిస్తున్నాడు.

**6. పై పేరాకు తగిన ఒక ప్రశ్న తయారు చేయండి.**

**జ.** ఆయన ఎటువంటి మహారాజు ?

**పరిచిత పద్యంపై ప్రశ్నలు - జవాబులు :** **(శతక మధురిమ - శతక కవులు)**

**7. కరిరాజును వేటితో బంధింపవచ్చు ?**

**జ.** తామరతూడులోని దారంతో.

**8. సుధాధారానుకారోక్తులతో ఎవరిని మార్చలేము ?**

**జ.** మూర్ఖులను.

**9. లవణాబ్ధిని దేనితో తియ్యదనంగా చేయదానికి ప్రయత్నించువాడు ?**

**జ.** ఒక్క తేనె చుక్కతో.

**10. వజ్రాన్ని దేనితో కోయదానికి ప్రయత్నించువాడు ?**

**జ.** శిరీష పుష్పంతో.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. 'మాతృభావన' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.**

| | | |
|---|---|---|
| **కవి** | : | డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి |
| **జననం** | : | 1894 సం॥ |
| **తల్లిదండ్రులు** | : | నరసమాంబ, రామయ్య |
| **జన్మస్థలం** | : | నెమళ్ళదిన్నె గ్రామం, కడప జిల్లా. |
| **ప్రధాన కావ్యం** | : | శ్రీ శివభారతము |
| **ఇతర రచనలు** | : | 1) మురారి, 2) పుష్పబాణ విలాసము, 3) వాస్తు జంత్రి (అముద్రిత వచన రచన) 4) మల్లికామారుతము, 5) శ్రీనాథ కవితా సామ్రాజ్యము, 6) రఘునాథీయము |
| **బిరుదులు** | : | 1) కవిసింహ, 2) అవధాన పంచానన, 3) కవితావతంస, |
| **శైలి** | : | వీరి రచనా శైలి సరళంగాను, మనోహరంగాను ఉంటుంది. |
| **మరణం** | : | 1980 సం॥ |
| **విశేషాంశాలు** | : | తెలుగు పండితులుగా పనిచేశారు. వీరు శతావధాని. |

**12. అమరావతి నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎలా ఉండాలి ?** **(అమరావతి - రచయితల బృందం)**

**జ.** మన రాష్ట్రం తెలంగాణ నుండి విడిపోయి నవ్యాంధ్ర ప్రదేశ్‌గా అవతరించింది. మన ముఖ్యమంత్రి ముందుచూపుతో అమరావతిని రాజధానిగా నిర్ణయించారు. నిర్మాణం కోసం ప్రధాని శంకుస్థాపన చేశారు. నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి.

కేంద్రప్రభుత్వం భవనాల నిర్మాణం కోసం ధన సహాయం చేస్తుంది. ఎంతోమంది రైతులు నిస్వార్థంగా ముందుకు వచ్చారు. వారు పచ్చని పంట పొలాలను రాజధాని నిర్మాణం కోసం త్యాగం చేశారు. వారందరి త్యాగం అమూల్యమైంది. అలాగే మనం కూడా నిస్వార్థ బుద్ధితో అమరావతి నిర్మాణానికి సహాయం చేయాలి. మన భాగస్వామ్యంతో రాజధాని నిర్మించబడిందనే భావన కలగాలి. అందువల్ల అమరావతీ నిర్మాణంలో ప్రజలంతా సహకరించాలి.

**13. సంపద ఎవరి వద్దకు చేరుతుంది ?** **(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** చతుర్విధ పురుషార్థాలలో ధనం ఒకటి. సంపద ప్రయత్నశీలుడి వద్దకు వచ్చి చేరుతుంది. ఫలాపేక్ష లేకుండా తనకున్న దానిలో కొంతభాగాన్ని పేదవారికి ఎవరైతే దానం చేస్తారో, పరోపకారం కోసం తన వద్ద సంపద లేకపోయినా ఇతరుల వద్దకు వెళ్ళి యాచించి, ఆ ధనాన్ని దానం చేస్తాడో అట్టివాని వద్దకు సంపద స్వయంగా వచ్చి చేరుతుంది. అంతేకాదు బాగా కష్టపడి చదివి, తెలివితేటలు ప్రదర్శించగల మేధావి వద్దకు కూడా సంపద చేరుతుంది. ధర్మమార్గం లోను, న్యాయమార్గంలోను ధనాన్ని సంపాదించే వ్యక్తి వద్దకు కూడా సంపద చేరుతుంది.

**14. సోన్‌దేవుని స్వభావం రాయండి.** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** సోన్‌దేవుడు శివాజీ మహారాజు యొక్క సైన్యాధిపతి. ఇతడు శివాజీ ఆజ్ఞను తప్పకుండా పాటిస్తాడు. శివాజీ ఆజ్ఞ ప్రకారం కళ్యాణీ దుర్గంపై దండయాత్రకు వెళ్ళాడు. తన పరాక్రమంతో కళ్యాణీ దుర్గాన్ని ఆక్రమించాడు. సర్దారులను బంధించి తీసుకొని వచ్చాడు. విజయోత్సాహంతో రాణీవాస స్త్రీలను కూడా బంధించి వెంట తెచ్చాడు. ఇది తెలిసి శివాజీ సోన్‌దేవునిపై ఆగ్రహం ప్రకటించాడు.

బంధింపబడిన స్త్రీలకు బంధవిముక్తిని కల్గించమని శివాజీ ఆదేశించాడు. వెంటనే సోన్‌దేవుడు స్త్రీల బంధాన్ని తొలగించి సభలో ప్రవేశపెట్టాడు. తన తప్పును క్షమించమని కోరాడు. విజయోత్సాహంతోనే తాను ఈ పనులను చేశానని, తనకు స్త్రీలను అవమానించాలనే దురాలోచన లేదన్నాడు. దానితో శివాజీ అతడిని మన్నించాడు. ఈ రకంగా సోన్‌దేవుడు రాజభక్తి కలవాడిగా గుర్తింపు పొందాడు.

**15. 'చిత్రగ్రీవం' అనే పాఠ్యభాగ నేపథ్యాన్ని వివరించండి. (చిత్రగ్రీవం – ధనగోపాల్ ముఖర్జీ)**

**జ.** మనదేశంలో వృక్షసంపద, పక్షిసంపద అపారం. ఐతే వీటిని గురించి తెలియజేసే మంచి పుస్తకాలు అరుదుగా ఉన్నాయి. పూర్వకాలంలో సమాచారాన్ని చేరవేయడానికి పావురాలను ఉపయోగించేవారు. పావురాల పుట్టుక, వాటి జీవనవివరాలకు సంబంధించిన కథనాలతో కూడిన పుస్తకం చిత్రగ్రీవం. కలకత్తాలో ఓ పెంపుడు పావురం, దాన్ని పెంచే ఓ బాలుడూ, వాళ్ల కథను మనసుకు హత్తుకుపోయేలా చెప్పిన పుస్తకం చిత్రగ్రీవం. చిత్రగ్రీవం పిల్లలకోసం రాసిన పుస్తకమే ఐనా దీనికి ప్రకృతి పరిశీలకులను కూడా అలరించే శక్తి ఉంది. పావురాల జీవనానికి సంబంధించిన అతిసూక్ష్మ వివరాలు తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశ్యం.

**16. 'అమరావతి' పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి. (అమరావతి – రచయితల బృందం)**

**జ.** ఈ పాఠం వ్యాసప్రక్రియలో ఉంది. ఏదైనా ఒక అంశాన్ని గురించి వివరంగా చెప్పేదే వ్యాసం. వ్యాసంలో ఆధారాలతో కూడిన సమగ్రమైన సమాచారాన్ని అందిస్తారు. దీన్ని కొన్ని పేరాలుగా విభజించి రాస్తారు. వ్యాసంలో చెప్పదలుచుకున్న అంశాన్ని ప్రాధాన్యతాక్రమంలో పునరుక్తి లేకుండా వివరిస్తారు.

**17. పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయి ? ఎందుకు ? (జానపదుని జాబు – డా॥ బోయి భీమన్న)**

**జ.** పల్లెటూళ్ళు దేశ హృదయాలవంటివి. ఒకప్పుడు పల్లెటూళ్ళు ప్రశాంతతకు మారుపేరుగా నిలిచాయి. కాని ఇప్పుడు పల్లెటూళ్ళు కనీస సౌకర్యాలు లేక కన్నీళ్ళుపెడుతున్నాయి. కనీస వైద్యసదుపాయాలు కనిపించడం లేదు. వ్యవసాయ రంగం లాభసాటిగా ఉండటం లేదు. నీటిసౌకర్యం, ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయి. గ్రామాల్లో ఆర్థికాభివృద్ధి మందగించింది. దాంతో ఎంతోమంది ప్రజలు ఉపాధికోసం పట్టణాలకు వలస వెళ్తున్నారు. వర్షాలు లేక పంటలు పండటం లేదు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అందువల్లనే పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయని కవి వివరించారు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. సజ్జనుని లక్షణాలను వివరించండి. (శతక మధురిమ – శతక కవులు)**

**జ.** సజ్జనులు లోకానికి ఆదర్శప్రాయులు. వీరి లక్షణాలు జనులందరికి మార్గదర్శకాలు. సజ్జనులతో సహవాసము నందు ఆసక్తి, ఇతరుల గుణాలయందు ప్రీతి, గురువులయందు అణకువ, విద్యయందు ఆసక్తి, పరమేశ్వరుని యందు భక్తి, సంపద కలిగినప్పుడు, సంపదను కోల్పోయినప్పుడు సమభావన సజ్జనుల లక్షణాలుగా పెద్దలు చెప్తారు.

సజ్జనులు ఆపదలయందు ధైర్యంగా ఉంటారు. సంపద యందు ఓర్పు కలిగి ఉంటారు. యుద్ధము నందు పరాక్రమాన్ని ప్రదర్శిస్తారు. కీర్తియందు కోరికను కలిగి ఉంటారు, సజ్జనులు ఇతరులకు ఉపకారము చేసి కూడా గొప్పలు చెప్పుకోరు. ఇంటికి వచ్చిన అతిథులకు సంతోషంగా మర్యాదలు చేస్తారు. ఎవరైనా తమకు చిన్న ఉపకారం చేసినా సభల్లో చెప్తారు. ఇతరుల గురించి పరుషంగా మాట్లాడరు. ఇది వారి స్వభావ సిద్ధమైన గుణము. అంతేకాదు సజ్జనులు నిరుపేదల కష్టాలను చూచి కరిగిపోతారు. వీరు నిండుకుండలాగా తొణకరు, బెణకరు. సూర్యుడు ఉదయించేటప్పుడు, అస్తమించే టప్పుడు ఏ రంగులో ఉంటాడో సజ్జనులు కూడా సుఖదుఃఖాలలో ఒకే విధంగా ఉంటారు. మనస్సులో ఏముంటుందో అదే మాట్లాడుతారు. ఏమి మాట్లాడుతారో అదే చేస్తారు. వారికి మనో వాక్కాయము లందు ఐక్యత ఉంటుంది. ఈ విధంగా సజ్జనుల లక్షణాలు మానవు లందరికి ఆదర్శవంతంగా ఉంటాయి.

**(లేదా)**

**కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్ని శపించాలనుకున్నాడు గదా ! కోపం – మనిషి విచక్షణను నశింపజేస్తుంది. – అనే అంశాన్ని 'భిక్ష' పాఠం ఆధారంగా సమర్థించండి. (భిక్ష – శ్రీనాథుడు)**

**జ.** మానవుల్లో చాలా ప్రమాదకరమైన దుర్గుణం కోపం.

కోపం వల్ల వ్యక్తి తన ఆలోచనా శక్తిని కోల్పోతాడు. మంచి చెడుల విచక్షణను కోల్పోయి మృగంగా మారుతాడు. చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించుకోలేకపోతాడు. మితిమీరిన కోపం తనకు, తనవారికి అనర్థాలను కలిగిస్తుంది.

కోపం రావడానికి ఎన్నో కారణాలు ఉంటాయి. మనం కోరుకున్నది దొరక్కపోవడం, కోరుకున్నది లభించక పోవడం, ఇష్టం లేనిది జరగడం, మాటకు మాట ఎదురు చెప్పడం, చెప్పిన మాటను ధిక్కరించడం, తన అంచనాలు తలక్రిందులు కావడం ..... ఇలాంటివి ఎన్నో కారణాలుగా చెప్పవచ్చు. కోపం వల్ల మానవుడు నిగ్రహాన్ని కోల్పోతాడు. క్షణికమైన కోపం వల్ల చిక్కుల్లో పడవలసి వస్తుంది. భిక్ష పాఠంలో వ్యాసుడు తనకు భిక్ష దొరకకపోవుటచే ఆవేశానికిలోనై విచక్షణ మరిచి కాశీనగరాన్ని శపించాలనుకుంటాడు.

**19. హిరణ్యకుడు అడవులపాలు కావడానికి లోభమే ప్రధాన కారణమని తెల్పిన మంథరకుని మాటలను సమర్థించండి.**

**(ధన్యుడు - పరవస్తు చిన్నయసూరి)**

జ. 1. హిరణ్యకుడు లోభం కారణంగా అడవులపాలైన తన యొక్క పూర్వ వృత్తాంతాన్ని మిత్రుడైన మంథరునికి వినిపించాడు.

2. ఆ మాటలు విన్న మంథరుడు "సంపదలు శాశ్వత మైనవి కావని, యవ్వనం ప్రవాహవేగం లాంటిదని, జీవితం నీటి బుడగతో సమానమైనదని చెప్పాడు.

3. కావున బుద్ధిమంతుడు సత్వరమే (వెంటనే) ఈ నిజాన్ని గుర్తించి ధర్మకార్యాలు చక్కగా ఆచరించాలని, అలా ఆచరించని వారు పశ్చాత్తాపంతో దుఃఖమనే అగ్నిలో కాలిపోతారని చెప్పాడు.

4. "నీవు కావలసిన దానికన్నా ఎక్కువగా కూడబెట్టావు. నీ లోభ బుద్ధియే నిన్నిలా అడవుల పాలు చేసింది. ఎక్కువగా కూడబెట్టాలనే కోరిక తగదు. ఇతరులకిచ్చి మనం భుజించినదే మన సొత్తు. పరులకివ్వకుండా తాను తినకుండా దాచిన సొమ్ము చనిపోయినపుడు వెంటరాదు. బ్రతకడం కోసం ఇన్ని తిప్పలు పడనవసరం లేదు. ధర్మాలన్నీ తెల్సిన నీకు నేను వివరంగా చెప్పవలసిన పని లేదు." అంటాడు.

5. ఈ అంశాలన్నీ సమర్థింపదగినవేనని నేను భావిస్తున్నాను. సంపదల స్వభావం గురించి యవ్వనం గురించి, జీవితం గురించి, ముఖ్యంగా లోభగుణం గురించి, ధర్మకార్యాలను ఆచరించ వలసిన అవసరం గురించి మంథరుడు చెప్పిన మాటలు అందరూ అనుసరించదగినవని, ఆమోదించదగినవనీ నేను భావిస్తున్నాను.

**(లేదా)**

**'మహిళావరణం' పుస్తకరూప కల్పనలో రచయిత్రులు పడిన శ్రమను, పొందిన అనుభవాలను తెల్పండి.**

**(మా ప్రయత్నం - ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

జ. 1. గడచిన శతాబ్దంలో సామాజికాభివృద్ధిలో, సామాజిక మార్పులలో, స్త్రీల యొక్క భాగస్వామ్యం గురించి ఆలోచించిన ఓల్గా తదితర స్త్రీవాద రచయితల ముందుకు ఎన్నో విషయాలు వచ్చాయి. గడచిన శతాబ్దంలో చాలా అంశాలలో స్త్రీల భాగస్వామ్యం అధికంగా ఉందని చరిత్ర నిర్మాతలుగా వారిది తిరుగులేని స్థానమని రచయిత్రులు భావించారు.

2. ఆ విషయాన్ని సాధికారికంగా, సోదాహరణంగా నిరూపించటానికి రచయిత్రులు ఒక పుస్తకాన్ని తీసుకురావాలను కొన్నారు. అలా "మహిళావరణం" పుస్తక రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో వారెన్నో కష్టాలనెదు ర్కొన్నారు. ఒళ్ళు పులకించే అనుభవాలను పొందారు.

3. గడచిన శతాబ్దంలో స్త్రీలు చేసిన పోరాటాలు, రాణించిన రంగాలు ఎన్నో ఉన్నాయి. ఆ స్త్రీలను అందరినీ ఒకచోట చేర్చటం రచయిత్రులకెంతో ఉత్సాహాన్నిచ్చింది. ఇంతమంది స్త్రీలను ఒకేచోట చూడటం వలన, స్త్రీలు వెనుకబడిపోయారనే భావంతో ఉన్న రచయిత్రులకు కనువిప్పు కలిగింది. ఒక చైతన్య ప్రవాహంగా స్త్రీలను వాళ్ళు చూడగలిగారు.

4. ఎక్కడో ఒకచోట కొంతమంది స్త్రీలను గురించి చదవటానికి, ఒకేసారి వందమందికి పైగా స్త్రీలను, వివిధరంగాలలో వారు చేసిన కృషిని, సాధించిన విజయాలను తెలుసుకోవటానికి గల తేడాను, అనుభూతిలో గల భేదాన్ని రచయిత్రులు గ్రహించారు.

5. చరిత్రను నిర్మించడానికి ఆనాటి స్త్రీలు ఎంత మూల్యం చెల్లించారో తలచుకొంటే రచయిత్రుల గుండెలు బరువెక్కాయి. ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా, ఎంతో శ్రమకోర్చి రచయిత్రులు ఈ "మహిళావరణం" పుస్తకాన్ని రూపొందించారనటం అక్షర సత్యం.

## III. భాషాంశాలు

**20. మానవా ! నీ ప్రయత్నం మానవా ! – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి.**

**జ.** ఇందులో యమకాలంకారం ఉంది.

**లక్షణం :** అర్థభేదంతో కూడిన పదం మరల మరల వచ్చునట్లు చెప్పినట్లైతే యమకాలంకారం.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**నీరము తప్తలోహమున నిల్చి యనామకమైనశించు, నా**

**జ.**

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| నీరము | తప్తలో | హమున | నిల్చియ | నామక | మైతన | శించునా |

ఇది ఉత్పలమాల పద్యపాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.

2) ప్రతిపాదంలోను 20 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతిపాదంలోను భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలు ఉంటాయి.

4) 10వ అక్షరము యతి స్థానం.

5) ప్రాస నియమము ఉంటుంది.

**(లేదా)**

**శాకాహారులు గంధభోజులు శిలోంచప్రక్రముల్ తాపసుల్**

**జ.**

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| శకాహా | రులుగం | దభోజు | లుశిలోం | చప్రక్ర | ముల్తాప | సుల్ |

ఇది శార్దూల వృత్తమునకు చెందిన పద్యపాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.

2) ప్రతిపాదంలో 19 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతిపాదంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలు ఉంటాయి.

4) 13వ అక్షరము యతి స్థానం.

5) ప్రాస నియమం ఉంటుంది.

**22. గుట్టుగ లక్ష్మి పొందు. గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.**

**రహస్యం, మాటుగ, గాఢంగ**

**జ.** రహస్యం.

**23. అమరావతి కళలకు కాణాచి. గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

**జ.** నిలయం.

**24.** **దినకరుడు లోకానికి వెలుగునిస్తాడు. అందుకే దినకరుడు ప్రత్యక్షదైవం.**
**గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.**
**ఎ) సూర్యుడు, రవి.** **బి) రవి, రాహువు.** **సి) సోముడు, ఇంద్రుడు.** **డి) ఆదిత్యుడు, అరుణుడు.**

**జ.** (ఎ) సూర్యుడు, రవి.

**25.** **బంగారం కంటికి అందం. ఆ కాంచనం మగువలకు అలంకారం.**
**పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.**

**జ.** బంగారం, కాంచనం

**26.** **భగవంతుని చరణం ఆశ్రయించాలి. గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.**

**జ.** పాదం, పద్యపాదం.

**27.** **దాశరథి రావణుని సంహరించాడు. గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.**

**జ.** దశరథుని కుమారుడు.

**28.** **పుస్తకం జ్ఞానాన్ని ఇస్తుంది. గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.**
**పొత్తం, పుత్తం, పెత్తం**

**జ.** పొత్తం.

**29.** **అందరు బాస నేర్వాలి. గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.**

**జ.** భాష.

**30.** **శరచ్చంద్రికలు దశదిశలా విస్తరించాయి. గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.**

**జ.** శరత్ + చంద్రికలు.

**31.** **అవ్వారలు బంధవిముక్తి పొందారు. గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.**

**జ.** త్రిక సంధి.

**32.** **భక్తిగౌరవములు పెద్దల పట్ల ప్రదర్శించాలి. గీతగీసిన పదము ఏ సమాసమో రాయండి.**

**జ.** ద్వంద్వ సమాసం.

**33.** **క్రింది వాక్యంలో చతుర్థీ తత్పురుష సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.**
**విద్యార్థులు భోజనశాలలో భోజనంచేసి ఆనందోత్సాహాలు పొందారు.**

**జ.** భోజనశాల.

✦✦✦✦

GUESS PAPER 6

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

A.P.

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **(1 × 4 = 4 మా.)**

సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ
న్గరువపుసూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

(లేదా)

అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాద భంగము లేకుండా పూరించి, భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

అనలజ్యోతుల నీ పతివ్రతలఁ ............................ దుశ్చారిత్రముల్ సాగునే ?

(లేదా)

నీరము తప్తలోహమున ......................... గొల్చు వారికిన్.

**ఈ క్రింది పరిచిత గద్యమును చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

పది లక్షల జనాభా ఉందని మనం చెప్పుకునే కోల్‌కతా మహానగరంలో కనీసం ఇరవై లక్షల పావురాలుంటాయి. ప్రతీ మూడో కుర్రాడి దగ్గర కనీసం ఒక డజను వార్తలు మోసే పావురాలు, గిరికీల పావురాలూ, పిగిలి పిట్టలూ, బంతి పావురాలూ ఉండటం కద్దు. పావురాలను మచ్చిక చెయ్యడం అన్న కళ వేలాది సంవత్సరాలుగా భారతదేశంలో కొనసాగుతుంది. ఆ కళ పుణ్యమా అని పక్షులను ప్రేమించేవారిని అలరించే పిగిలి పిట్ట, బంతి పావురం అన్న రెండు విశిష్టమైన పావురాల జాతులను భారతదేశం ప్రపంచానికి అందించింది.

**ప్రశ్నలు :**

3. ఈ పేరాలో పేర్కొన్న మహానగరం ఏది ?
4. పావురాలలో ముఖ్యమైన జాతులు రెండింటిని తెల్పండి.
5. కోల్‌కతాలో ఎన్ని లక్షల పావురాలుంటాయి ?
6. పై పేరాలో పేర్కొన్న కళ ఏది ?

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **(4 × 1 = 4 మా.)**

| |
|---|
| అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో<br>మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా<br>థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం<br>బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్ |

**ప్రశ్నలు :**

7. అన్నపూర్ణాదేవి వ్యాసుడిని ఏమని సంబోధించింది ?
8. పై పద్యంలో 'వెంటనే రావలసినది' అనే భావం గల పదాన్ని గుర్తించి రాయండి.
9. మెల్లగా నవ్వింది ఎవరు ?
10. అపారములైనవి ఏవి ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. కాలం చాలా విలువైంది ? ఎందుకు ? రాయండి.
12. ఆచార్య నాగార్జునుని స్వభావాన్ని సొంత మాటల్లో రాయండి.
13. 'పీఠిక' పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి.
14. 'వెన్నెల' పాఠ్యభాగ నేపథ్యాన్ని గురించి రాయండి.
15. 'ఇవ్వీటి మీద నాగ్రహము తగునే ?' ఈ మాటలు ఎవరు, ఎవరితో ఏ సందర్భంలో అన్నారు ?
16. 'భిక్ష' పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.
17. 'ధన్యుడు' పాఠంలో నిజంగా ధన్యుడు ఎవరు ? ఎందుకు ?

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబు వ్రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. "పరస్త్రీలను కన్నతల్లిలా చూడాలి" అని సర్దారులను ఆదేశించింది ఎవరు ? ఆ మహావీరుని యొక్క వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

(లేదా)

మాణిక్యవీణ పాఠం ఆధారంగా మానవ పరిణామక్రమాన్ని వివరించండి.

19. "పల్లెటూరి జీవితం ప్రశాంతంగా ఉంటుంది." దీనిపై మీ అభిప్రాయాన్ని వివరించండి.

(లేదా)

"గోరంత దీపాలు" అనే పాఠ్యభాగం ఆధారంగా వృద్ధుడు, ప్రయోజకుడైన యువకునికి మధ్య ఉన్న అనుబంధం ఎలాంటిదో విశ్లేషిస్తూ సొంతమాటల్లో రాయండి.

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

20. నక్రము విక్రమించెకరిపాదాక్రాంత నిర్విక్రమై – ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**

21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానికి గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

దెసలను కొమ్మలొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం

(లేదా)

మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. (12 × ½ = 6 మా.)**

22. అంతరిక్షంలో అద్భుతాలు జరిగాయి.
గీతగీసిన పదానికి క్రింద ఇవ్వబడిన అర్థాలలో సరియైన అర్థమును గుర్తించి రాయండి.
ఆకాశం, అవకాశం, అనాదికం

23. ఇతరులకు మర్మము తెలుపరాదు.
గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. నయనం ప్రధానం. ఆ నయనం లేకుంటే మనకు కన్పించదు.
గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.
ఎ) కన్ను, పన్ను బి) చక్షువు, అక్షి సి) అక్షి, ఆహుతి డి) నేత్రం, నాశిక

25. తల్లి మనకందరికి వందనీయురాలు. ఆ మాత మనకు ఆదర్శం.
పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. ఈ వర్షం అందరికి మోదం కలిగించాలి.
గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. సీత మహాపతివ్రతగా పేరు పొందింది.
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. పెద్దలనుండి గౌరవం పొందాలి.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.
గారవం, గేరవం, గొరవం

29. కర్జం నెరవేరింది.
గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

30. పిల్లలు సముద్రము యొక్క తీరాన ఆడుతున్నారు.
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. ప్రకృతి అత్యంత మనోహరంగా ఉంది.
గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

32. విద్యార్థులు గురుదక్షిణ సమర్పించారు.
గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

33. క్రింది వాక్యంలో సంభావనా పూర్వపద కర్మధారయ సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.
మనమంతా గంగానదిని పవిత్ర నదిగా భావించి పూజిస్తాము.

# GUESS PAPER – 6 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1.** ప్రతిపదార్థాలు :

**సురుచిర ........................... పశ్చిమదిక్తటంబునన్.** **(వెన్నెల - ఎఱ్ఱన)**

జ.

| | | |
|---|---|---|
| సురుచిర | = | చాలా అందమైన |
| తారకా | = | చుక్కల |
| కుసుమ | = | పూల (చే) |
| శోభి | = | అలంకరింపబడిన |
| నభః + అంగణ | = | ఆకాశమనే రంగస్థలం |
| భూమిన్ | = | (వేదిక) పై |
| కాలము + అన్ | = | కాలం అనే |
| గరువపు | = | గొప్పవాడైన |
| సూత్రధారి | = | సూత్రధారి (దర్శకుడు) |
| జతనంబున | = | ప్రయత్నపూర్వకంగా |
| దిక్పతికోటి | = | దిక్పాలకుల సమూహం |
| ముందటన్ | = | ముందు (ఎదుట) |
| సరసముగా | = | చక్కగా (యుక్తంగా) |
| నటింపగ | = | నటించడానికి |
| నిశాసతికి | = | రాత్రి అనే స్త్రీకి |
| ఎత్తిన | = | నిలిపిన (పట్టిన) |
| క్రొత్త | = | క్రొత్తదైన |
| తోఁపున్ | = | ఎర్రని |
| పెన్ + తెర | = | పెద్దతెర |
| అనన్ | = | అన్నట్లుగా |
| పశ్చిమ దిక్ + తటంబునన్ | = | పడమటి తీరంలోని (పడమటి దిక్కున) |
| సాంధ్య | = | సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు) |
| నవ దీధితి | = | క్రొత్త కాంతి |
| ఒప్పెన్ | = | ప్రకాశించింది |

**(లేదా)**

**అనవుడు ............................ యభీప్సితాన్నముల్** **(భిక్ష - శ్రీనాథుడు)**

జ.

| | | |
|---|---|---|
| అనవుడున్ | = | వేదవ్యాసుడు ఈ విధంగా పలుకగానే |
| అల్ల | = | కొంచెం |
| నవ్వి | = | నవ్వి |
| కమలానన | = | కమలమువంటి ముఖముగల ఆ ముత్తైదువ |
| ఇట్లనున్ | = | ఈ విధముగా పలికింది |
| లెస్సగాక | = | మేలగునుగాక ! |
| ఓ మునివర | = | ఓ మునీశ్వరుడా ! |
| నీవు | = | నీవు |
| శిష్యగణముంగొని | = | శిష్య సమూహముతో కలిసి |
| చయ్యన | = | వెంటనే (వేగముగా) |
| రమ్ము | = | రావలసినది |
| విశ్వనాథుని | = | విశ్వనాథుని యొక్క |
| కృపపేర్మిన్ | = | అతిశయమైన దయతో |
| ఎందఱు | = | ఎంతమంది |
| అతిథులు | = | అతిథులు |
| చనుదెంచినన్ | = | వచ్చినను |
| కామధేనువుంబని గొనునట్లు | = | కామధేనువును కల్గియున్నట్లు |
| అపారములైన (అభీప్సితాన్నముల్) | = | అంతులేని |
| అభీప్సిత | = | కోరినటువంటి |
| అన్నముల్ | = | భోజనములను |
| పెట్టుదున్ | = | పెడతాను |

**2. పద్యపూరణలు - భావాలు :**

**అనలజ్యోతుల ................ దుశ్చారిత్రముల్ సాగునే ?** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

జ. అనలజ్యోతుల నీ పతివ్రతలఁ బాపాచారులై డాయు భూ
జనులెల్లన్ నిజసంపదల్ దొఱఁగి యస్తధ్వస్తులై పోరె ?వి
త్తనమే నిల్చునె ? ము న్నెఱుంగమె పులస్త్యబ్రహ్మసంతాన ? మో
జననీ ! హైందవ భూమి నీపగిది దుశ్చారిత్రముల్ సాగునే ?

**భావము :** ఓ తల్లీ ! అగ్నిజ్వాలల వంటి పతివ్రతల పట్ల అపచారం చేసేవారు తమ సంపదలు కోల్పోయి నాశనమైపోరా ? అసలు వంశం నిలుస్తుందా ? పులస్త్యబ్రహ్మ సంతానమైన రావణాసురుని పతనం గురించి మనకు తెలియదా ? భారత భూమిపై ఇటువంటి దుశ్చర్యలు సాగుతాయా ? సాగవు.

**నీరము తప్త ........................ గొల్చువారికిన్.** **(శతక మధురిమ - శతక కవులు)**

జ. నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తము గొల్చువారికిన్.

**భావం :** కాలిన ఇనుముమీద నీళ్ళుపడితే ఆవిరైపోతాయి. ఆ నీళ్ళే తామరాకుపైన పడితే ముత్యాల్లా కనిపిస్తాయి. ఆ నీళ్ళే ముత్యపు చిప్పలలో పడితే మణుల్లా (ముత్యాల్లా) మారతాయి. అలాగే మనిషి అధములలో చేరితే అధముడౌతాడు. మధ్యములలో చేరితే మధ్యముడౌతాడు. ఉత్తములలో చేరితే ఉత్తముడౌతాడు.

**పరిచిత గద్యంపై ప్రశ్నలు - జవాబులు :** **(చిత్రగ్రీవం - ధనగోపాల్ ముఖర్జీ)**

**3. ఈ పేరాలో పేర్కొన్న మహానగరం ఏది ?**

జ. కోల్‌కతా.

**4. పావురాలలో ముఖ్యమైన జాతులు రెండింటిని తెల్పండి.**

జ. పిగిలి పిట్ట, బంతి పావురం.

**5. కోల్‌కతాలో ఎన్ని లక్షల పావురాలుంటాయి ?**

జ. ఇరవై లక్షల.

**6. పై పేరాలో పేర్కొన్న కళ ఏది ?**

జ. పావురాలను మచ్చికచేయడం అనేకళ.

**పరిచిత పద్యంపై ప్రశ్నలు - జవాబులు :** **(భిక్ష - శ్రీనాథుడు)**

**7. అన్నపూర్ణాదేవి వ్యాసుడిని ఏమని సంబోధించింది ?**

జ. మునివర !

**8. పై పద్యంలో 'వెంటనే రావలసినది' అనే భావం గల పదాన్ని గుర్తించి రాయండి.**

జ. చయ్యనరమ్ము.

**9. మెల్లగా నవ్వింది ఎవరు ?**

జ. కమలానన.

**10. అపారములైనవి ఏవి ?**

జ. అభీప్సితాన్నములు.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. కాలం చాలా విలువైంది ? ఎందుకు ? రాయండి.** **(జానపదుని జాబు - డా॥ బోయి భీమన్న)**

**జ.** 'కాలము' విలువ అయింది. గడచిన క్షణం, తిరిగి రాదు. ప్రతి వ్యక్తి తాను చేయవలసిన పనిని సకాలంలో చేయాలి. రేపు చేద్దాం అనుకుంటే, ఒకరోజు అతడి జీవితంలో వ్యర్థం అయినట్లే.

మన జీవితకాలం చాలా పరిమితంగా ఉంటుంది. మనం ఎంతకాలం జీవిస్తామో మనకు తెలియదు. భగవంతుడిని ప్రార్థించేందుకు తిరిగి మనకు సమయం దొరకదు. బ్రతికి ఉండగానే దైవపూజ చేయాలి. చేయవలసిన పనులు పూర్తి చేయాలి. ఒక పరీక్షకు సిద్ధపడే వ్యక్తి ఏ రోజుకు ఆ రోజు చదివి సిద్ధం కావాలి. రేపు అనే మాట ఉండరాదు. కాలాన్ని దుర్వినియోగం చేయక అందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. జీవితాన్ని ఒక క్రమపద్ధతిలో నడుపుకోవాలి. ఆటలు ఆడవలసిన కాలంలో ఆడాలి. వ్యాయామం చేయవలసిన కాలంలో వ్యాయామం చేయాలి.

కాని జరిగిపోయిన కాలాన్ని మనం వెనుకకు తీసుకురాలేము. ఎంత డబ్బు ఇచ్చినా, జరిగి పోయిన కాలాన్ని ఒక్క నిమిషం కూడా తిరిగి తీసుకురాలేము.

**12. ఆచార్య నాగార్జునుని స్వభావాన్ని సొంత మాటల్లో రాయండి.** **(అమరావతి - రచయితల బృందం)**

**జ.** మన భారతదేశ చరిత్రలో ఆచార్య నాగార్జునునికి ప్రత్యేక స్థానం ఉంది. ఈయన ఒక బౌద్ధమతాచార్యుడు. బుద్ధదేవుని ధర్మాలను విస్తృతంగా ప్రచారం చేశాడు. ఎన్నో విద్యాలయాలను స్థాపించాడు. భారతీయ విద్యావ్యవస్థను ప్రపంచానికి చాటాడు. ఎంతోమంది దేశవిదేశీయ విద్యార్థులను తన బోధనలతో నిష్ణాతులను చేశాడు. జగతికి జీవనాడులుగా అందించాడు. ప్రపంచానికి జ్ఞాన భిక్షను అందించాడు. ఎంతోమంది తత్వవేత్తలు ఇతని విద్యాలయాల్లో రాణించారు. ధర్మశాస్త్రము, రాజనీతి, సాహిత్యము, వైద్యము, రసాయన, వృక్ష, లోహ శాస్త్రములు నాగార్జునుడు విశ్వవిద్యాలయాల్లో బోధించాడు. ఇతడు నిష్కామకర్మను ఆచరించాడు. జగతికి ఆదర్శంగా నిలిచాడు.

**13. 'పీఠిక' పాఠ్యభాగ ప్రక్రియను వివరించండి.** **(మా ప్రయత్నం - ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో పీఠిక ఒకటి. ఒక గ్రంథాన్ని గాని, గ్రంథ నేపథ్యాన్ని గురించి గాని పరిచయం చేస్తూ ఆ గ్రంథ రచయిత గాని, వేరే రచయిత, విమర్శకుడు గాని రాసే పరిశీలనాత్మక పరిచయ వాక్యాలను పీఠిక అని అంటారు. దీనికే ముందుమాట, ప్రస్తావన, తొలిపలుకు, మున్నుడి, ఆముఖం మొదలైన పేర్లెన్నో ఉన్నాయి.

**14. 'వెన్నెల' పాఠ్యభాగ నేపథ్యాన్ని గురించి రాయండి.** **(వెన్నెల - ఎఱ్ఱన)**

**జ.** హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత ఋతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని కవి వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింప జేసిన సూర్యుడు, ఇంకా ఉష్ణతాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. తదనంతరం ప్రకృతిలో వచ్చిన మార్పులను రమణీయంగా వర్ణించారు.

**15. 'ఇవ్వీటిమీద నాగ్రహము దగునె ?' ఈ మాటలు ఎవరు, ఎవరితో ఏ సందర్భంలో అన్నారు ?** **(భిక్ష - శ్రీనాథుడు)**

**జ.** పెద్ద ముత్తైదువ రూపంలో ఉన్న పార్వతి భిక్ష దొరకనందున కోపంతో కాశీ నగరాన్ని శపించబోయిన వ్యాసునితో అనిన మాటలు ఇవి. "ఓ సంయమివరా ! ఉన్న ఊరు, కన్నతల్లితో సమానమైనది అనే నీతిని నీవు వినలేదా ? అంత కంటే, విశేషించి శివుని అర్ధాంగ లక్ష్మి అయిన ఈ కాశీ నగరం మీద కోపించుట తగునా ?" అని పార్వతి వ్యాసుని మందలించినది.

**16. 'భిక్ష' పాఠ్యభాగ రచయిత గురించి రాయండి.** **(భిక్ష - శ్రీనాథుడు)**

**జ.** 'భిక్ష' పాఠ్యభాగ రచయిత మహాకవి శ్రీనాథుడు. తెలుగు సాహిత్యంలో కవిసార్వభౌముడిగా కీర్తి పొందాడు. తెలుగు సాహిత్యంలో శ్రీనాథ యుగం కూడా ఉంది. శ్రీనాథుడు 1380-1470 మధ్య జీవించాడు. అనగా 15వ శతాబ్ది కవి. రాజమహేంద్రవరంలో రెడ్డిరాజుల కొలువులో ఆస్థానకవి. మారయ, భీమాంబలు శ్రీనాథుని తల్లిదండ్రులు.

'కవి సార్వభౌమ' బిరుదాంకితుడు. పెదకోమటి వేమారెడ్డి కొలువులో విద్యాధికారి. ప్రౌఢ దేవరాయల ఆస్థానంలోని గౌడడిండిమ భట్టును పాండిత్యంలో ఓడించాడు. అతని కంచుఢక్కను పగులకొట్టించాడు.

శ్రీనాథుడు చిన్నతనం నుండే కావ్యరచన ప్రారంభించాడు. మరుత్తరాట్చరిత్ర, కాశీఖండం, శృంగారనైషధం మొదలైనవి రచించాడు. చమత్కారానికీ, లోకానుశీలనకు, రసజ్ఞతకు, ఆయన జీవిత విధానానికీ అద్దంపట్టే చాటువులు చాలా ఉన్నాయి. ఆయన కవిత్వం ఉద్దండలీల, ఉభయ వాక్ప్రౌఢి, రసాభ్యుచితబంధం, సూక్తి వైచిత్రి వంటి లక్షణాలతో ఉంటుంది. సీస పద్య రచనలో ఆయనకు ఆయనే సాటి. వృద్ధాప్యంలో కష్టాలనుభవించాడు.

**17. 'ధన్యుడు' పాఠంలో నిజంగా ధన్యుడు ఎవరు ? ఎందుకు ?** **(ధన్యుడు – పరవస్తు చిన్నయసూరి)**

**జ.** ధన్యుడు పాఠంలో నిజంగా ధన్యుడు హిరణ్యకుడు అనే ఎలుక. హిరణ్యకుడు అనే ఎలుక మొదట ధనలోభంతో సంచరించింది. తరువాత తెలివి తెచ్చుకొని, ధనలోభాన్ని విడచి, ఉన్నదానితో తృప్తి పడేవాడే ధన్యుడు అని నిర్ణయించుకొని, నిర్జనారణ్యంలో నివసించింది. అక్కడకి లఘుపతనకుడు అనే కాకి, మంథరుడు అనే తాబేలు వచ్చి హిరణ్యకునితో మైత్రి చేశాయి. మంథరుని మాటలు హిరణ్యకుని తాపాన్ని చల్లార్చి, అతడిని మరింత ధన్యుడిని చేశాయి.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. "పరస్త్రీలను కన్నతలిలా చూడాలి" అని సర్దారులను ఆదేశించింది ఎవరు ? ఆ మహావీరుని యొక్క వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.**
**(మాతృభావన – డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** పరస్త్రీలను కన్నతల్లిగా చూడాలని సర్దారులను శివాజీ మహారాజు ఆదేశించాడు. స్త్రీలను గౌరవించాలని, వారిపట్ల ఎన్నడూ అమర్యాదగా ప్రవర్తించకూడదని శివాజీ ఆదేశించాడు.

వ్యక్తిత్వం అనగా మాటకు – చేతకు తేడాలేనితనం. ధర్మప్రభువైన శివాజీ స్త్రీలపట్ల గౌరవం కలవాడు.

**ధర్మప్రభువు :** శత్రుదుర్గాలను జయించినప్పుడు స్త్రీలను అవమానించవద్దని తన సైన్యానికి చెప్పేవాడు. ధీరోదాత్త ప్రభువు.

**తప్పు చేస్తే శిక్ష :** అబ్బాజీ సోన్‌దేవుడు కళ్యాణిదుర్గం జయించి, అక్కడి అంతఃపుర కాంతను బంధీగా తెచ్చాడని కోపించి, అతని ప్రాణాలు తీస్తానని హెచ్చరించాడు.

**పశ్చాత్తాపం కలవాడు :** యవనకాంతను విడిపించి, తన సర్దారు వల్ల జరిగిన తప్పును మన్నించమని కోరి, ఆమెను మర్యాదగా తిరిగి ఇంటికి పంపాడు.

**స్త్రీలపట్ల గౌరవం :** స్త్రీలు పుణ్యదేవతలని, వారిని అవమానించడం హిందూ సంప్రదాయం కాదని, అగ్ని జ్వాలలు లాంటి స్త్రీలకు అపచారం చేస్తే నాశనమౌతారని శివాజీ భావన. స్త్రీలు భారత కల్పతరువులు అని తలచేవాడు.

**క్షమామూర్తి :** సోన్‌దేవుడు కావాలని తప్పు చేయలేదని, విజయోత్సాహంతో కళ్ళు మూసుకున్నాయని, క్షమించమని కోరగా సర్దార్‌ను క్షమించాడు.

**తప్పును సరిదిద్దడం :** పరస్త్రీలు కన్నతల్లితో సమానం అని భావించి, పూజించే శివాజీ, యవనకాంతను తల్లిగా గౌరవించి, సన్మానించి, సైన్యాన్ని తోడిచ్చి, తిరిగి బీజాపురం పంపిన సహృదయుడు. ధర్మమూర్తి, క్షమా మూర్తి, స్త్రీలపట్ల ఔదార్యం గల మహోన్నత ప్రభువు శివాజీ.

**(లేదా)**

**మాణిక్యవీణ పాఠం ఆధారంగా మానవ పరిణామక్రమాన్ని వివరించండి.** **(మాణిక్యవీణ – విద్వాన్ విశ్వం)**

**జ.** **పరిచయం :** 'మాణిక్యవీణ' అనే పాఠ్యభాగం విద్వాన్ విశ్వం రచించిన 'మాణిక్యవీణ' అనే వ్యాసాల, కవితల సంపుటిలోనిది. మానవ పరిణామంలోని సౌందర్యాన్ని, కృషిని, సాధన సంపత్తిని, తాత్త్వికతను కవి ఈ వచన కవితా ఖండికలో ఎంతో హృద్యంగా వర్ణించారు.

**కవితా సారాంశం**

**వాస్తవిక దృష్టి అవసరం** : మంత్రాలతో చింతకాయలు రాలవు. అట్లాగే పద్య రచనలు చింతలను దూరం చేయలేవు. మంత్రాలతో జబ్బులు నయం కావు. అట్లాగే మాయ మాటలతో సమాజ సమస్యలు తొలగవు. ఎవరు ఔనన్నా ఎవరు కాదన్నా సామాజిక సమస్యలు వాస్తవిక దృష్టి, నిబద్ధత, అంకితభావంతో కూడిన కార్యాచరణతో మాత్రమే పరిష్కారమౌతాయి.

**సామాజిక అసమానతలు ప్రమాదకరం :** మనిషి తన మేధస్సుతో అంతరిక్షంలో ప్రయాణించే స్థితికి చేరినా కడుపులో రాచపుండులా సామాజిక అసమానత రోజు రోజుకీ పెరుగుతూ ఉండడం విచారించదగినది. అసమానతలు తొలగించకుండా విజ్ఞానశాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా ప్రయోజనం ఉండదని భావం.

**ప్రకృతి – కళలతో సంబంధం :** తాను కన్ను తెరవగానే తన చుట్టూ ఉన్న ప్రకృతి అందాలకు పరవశించిన మనిషి దానిని తన వశం చేసుకొనే ప్రయత్నం కూడా ప్రారంభించాడు. ప్రకృతిలోని రకరకాల రంగులనూ, ధ్వనులనూ అనుకరిస్తూ తాదాత్మ్యస్థితిని పొందాడు. కళలను తన జీవితంలో ఒక భాగంగా చేసుకొన్నాడు.

**మానవ మేదస్సు – ఆవిష్కరణలు :** చక్రం కనుగొన్న రోజు, లిపిని కనుగొన్న రోజు చాలా గొప్ప రోజులు. చక్రం మానవ గమన వేగానికి తోడ్పడింది. లిపి మానవ సృష్టికి చరిత్రను సృష్టించి సార్వకాలికతకు కారణమయ్యింది. అంతేకాక నిప్పును కనుగొన్న రోజు, నాట్య పద్ధతులు ఏర్పడిన రోజు కూడా ఎంతో ప్రాముఖ్యం కలిగిన రోజులు. ఇటువంటి వినూత్న ఆవిష్కరణల కారణంగానే మనిషి రాతియుగపు చీకటి నుంచి నవీన విజ్ఞానం అనే వెలుతురులోకి ప్రవేశించాడని కవి భావన.

**ఆదిమ దశ / ఆధునిక దశ :** పశుపక్ష్యాదుల కూతల కంటే భిన్నమైన విశిష్టమైన భాషను కనుగొన్న రోజు, సాహిత్యం సృజించిన రోజు, ఆహార ధాన్యాలను పండించడం ప్రారంభించిన రోజు, మానసికోల్లాసాన్ని కలిగించే వివిధ కళలు ఆవిష్కరించ బడిన రోజు – ఇలా మానవ జీవన యానంలో జరిగిన అసాధారణ సంఘటనలు అన్నీ గొప్ప రోజులే, శుభదినాలే. ఇట్లా కవితలూ, కళలూ, విజ్ఞానం, ప్రజ్ఞానం కలగలసిపోయి మానవ జీవితంలో పెనవేసుకొన్నాయి. ఆదిమ దశ నుంచి ఆధునిక దశ వరకూ మనిషి చేసిన ప్రయాణంలో ప్రతి అంశమూ ఎంతో అపురూపమైనదని కవి భావించారు.

**మానవుడు చిరంజీవి :** రూపంలో చిన్నవాడైన మానవుడే కళలు, విజ్ఞాన జ్యోతులతో భూమి పైనే కాక అంతరిక్షం మీద కూడా ఆధిపత్యం సాధిస్తూ శాశ్వత కీర్తి సాధించాడు.

**ముగింపు :** మనిషి కాలగర్భంలో కలిసిన అతని మేధస్సులో నుంచి ఆవిష్కృతమైన కళ, కవిత్వం, విజ్ఞానం సకల మానవాళికీ దిశా నిర్దేశం చేస్తాయి. మానవుణ్ణి శాశ్వత యశస్కుణ్ణి చేస్తున్నాయి.

**19. "పల్లెటూరి జీవితం ప్రశాంతంగా ఉంటుంది." దీనిపై మీ అభిప్రాయాన్ని వివరించండి.**

**(జానపదుని జాబు – డా|| బోయి భీమన్న)**

**జ.** **ప్రకృతి :** పైరు గాలులతో, పిల్ల కాలువలతో, ప్రకృతి పల్లెల్లో ఎంతో రమణీయంగా ఉంటుంది. పక్షుల కిలకిల రావాలు, పచ్చని ప్రకృతి శోభ, పెంపుడు జంతువులతో నిండిఉండే పల్లెప్రజల జీవితం ఆహ్లాదంగా ఉంటుంది.

**పాడిపంటలు :** కళకళలాడే పచ్చని పొలాలు, చెరువులు, గట్లవెంట చెట్లు మనసుకు ఆనందాన్నిస్తాయి.

**జీవితం :** ప్రతి ఒక్కరికి పొయ్యి క్రిందికి, పొయ్యి మీదకి అన్నీ లభిస్తాయి. అన్ని చేతివృత్తులవారు కలిసిమెలిసి సోదరభావంతో ఉంటారు.

**సందడి :** పండుగ సమయాల్లో భోగిమంటలు, పెద్ద ముగ్గులు, హరిదాసులు, గంగిరెద్దులు లాంటి కళారూపాలు మనోహర దృశ్యాలు ఉల్లాసాన్నిస్తాయి. ఆయా పండుగల్లో అట్లాంటి సంబరాల వాతావరణం అక్కడ కనిపిస్తుంది.

**ఆప్యాయత – అనురాగాలు :** పల్లె ప్రజలంతా ఎంతో ఆప్యాయంగా మాట్లాడుతూ అనురాగాన్ని పంచుతూ పరస్పరం సహాయం చేసుకుంటారు. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటారు. వర్గ వైషమ్యాలు ఉండవు.

**సొగసైన వాతావరణం :** చక్కని గాలి, వెలుతురు, కాలుష్యం లేని వాతావరణం, ప్రశాంత జీవనం పల్లెల్లోనే కనిపిస్తుంది.

**సంబంధాలు :** మానవీయ సంబంధాలతో పల్లె మనసుకు ఉత్సాహాన్నిస్తుంది. సహజ సుందరమైన ప్రకృతిలో పల్లె జీవితం ప్రశాంతంగా ఉంటుంది. అందుకే పల్లెటూళ్ళు ప్రశాంత జీవితానికి పుట్టిళ్ళు అనవచ్చును.

**(లేదా)**

**"గోరంతదీపాలు" అనే పాఠ్యభాగం ఆధారంగా వృద్ధుడు, ప్రయోజకుడైన యువకునికి మధ్య ఉన్న అనుబంధం ఎలాంటిదో విశ్లేషిస్తూ సొంతమాటల్లో రాయండి.** **(గోరంత దీపాలు – పులికంటి కృష్ణారెడ్డి)**

**జ.** 'గోరంత దీపాలు' అనే పాఠ్యభాగాన్ని ప్రముఖ కవి పులికంటి కృష్ణారెడ్డి గారు రచించారు. ఈ పాఠం ప్రభావోత్పాదకంగా ఉంది. గురుశిష్యుల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. అనాథలైన పిల్లల్ని ఆదుకొని, వారిని చేరదీసి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఉపదేశించాడు. పిల్లల జీవితాల్లో గోరంత దీపాలను వెలిగించాలని ప్రబోధించాడు.

రచయిత పులికంటి కృష్ణారెడ్డి గోరంత దీపాలు కథానికలో వృద్ధుడు, యువకుడు పాత్రల ద్వారా మానవ జీవిత ఆదర్శాన్ని గొప్పగా చూపారు. వృద్ధుడు ఓ అనాథాశ్రమం నడుపుతున్న వ్యక్తి. అనాథగా రైల్లో పెట్టెలూడుస్తూ వృద్ధుని సాయంతో ఆశ్రమంలో చేరి ప్రయోజకుడైనవాడు ఆ యువకుడు. వారిద్దరి మధ్య ఉన్నది తండ్రీబిడ్డల బంధం.

సరిగ్గా ఇరవైఏళ్ళ క్రితం వృద్ధుడు రైల్లో ప్రయాణిస్తుండగా రైలుపెట్టె ఊడుస్తూ పదేళ్ళ కుర్రాడు కనిపించాడు. వృద్ధుడు వాడి నిజాయితీని పరీక్షించి, అక్కున చేర్చుకున్నాడు. అతనికి ఆశ్రయమిచ్చి ఆదుకున్నాడు. చదివించాడు. ప్రయోజకుని చేసి ఓ ఇంటివాణ్ణి చేశాడు. ఆ యువకుడు ఉద్యోగరీత్యా వేరే ఊరికిపోతూ “అనాథనైన ఎవరికి పుట్టానో, ఎప్పుడు పుట్టానో తెలియదు. కాని, ఈ ఆశ్రమంలో అడుగుపెట్టిన రోజే నా పుట్టిన రోజు. కాబట్టి నేనెక్కడున్నా మీరెక్కడున్నా, ఈ రోజున మీ పాదాలకు నమస్కరించే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తాను, నన్ను ఆశీర్వదించండి” అని చెప్పి వెళ్ళిపోయాడు. అప్పటి నుండి ప్రతీ సంవత్సరం ఆ రోజున వృద్ధుణ్ణి కలవడానికి వస్తుంటాడు. ఆ సంవత్సరం అలాగే వచ్చాడు. వృద్ధుని ఎదుట వినయంగా నిలుచున్నాడు. వృద్ధుడు అతడిని ఆశీర్వదించాడు. ఇద్దరి కళ్ళలో నీళ్ళు సాయంత్రం వెలుగులో ముత్యాల్లా కనిపిస్తున్నాయి. మాటల్లో చెప్పలేని కృతజ్ఞతాభావం ఇద్దరి మొహాల్లో కనబడుతోంది. ఆ అనుభూతిలో తడుస్తున్న వారి నోట మాట రాలేదని తనివి దీరదన్నట్లు యువకుడు కన్నీటితో పాదాలు కడుగుతానన్నట్లు వృద్ధుని కాళ్ళు పట్టుకున్నాడు. వృద్ధుడు కన్నీటి ముత్యాలతో అతన్ని ఆశీర్వదిస్తున్నాడు.

ఆవరణలో సంజె వెలుగులో చెట్లు తడిసి ముద్ద అవుతుంటే, వాటికి పోటీగా ఆ ఇద్దరూ అనుభూతిలో తడిసి ముద్దవుతున్నారు. ఆ అనుభూతిని అర్థం చేసుకున్నట్లు పాలపిట్టలు పరవశంతో పాడుతున్నాయి. కుర్రాడు లేచి, కళ్ళు తుడుచుకొని రెండు చేతులు జోడించి నమస్కరించాడు. జోడించిన చేతులతోనే నాలుగడుగులు వెనక్కి వేసి నమస్కరించాడు. గిరుక్కున వెనక్కి తిరిగి హుందాగా ముందుకు సాగిపోతున్నాడు. వెళ్ళిపోతున్న కుర్రాణ్ణి తదేకంగా చూస్తూ ఆ వృద్ధుడు అలానే కూర్చుండి పోయాడు.

## III. భాషాంశాలు

**20. నక్రము విక్రమించెకరిపాదాక్రాంత నిర్విక్రమై – ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి.**

జ. ఇందులో వృత్త్యనుప్రాసాలంకారం ఉంది.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానికి గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**దెసలను కొమ్మలొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం**

జ.

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| దెసల | నుకొమ్మ | లొయ్యన | తిదీర్ఘ | ములైన | కరంబు | లన బ్రియం |

ఇది చంపకమాల పద్యపాదము.

**లక్షణాలు :**

1) ప్రతి పద్యమునందును నాలుగు పాదములుండును. ఇది వృత్తము.

2) ప్రతి పాదములోను న, జ, భ, జ, జ, జ, ర అను గణాలు వరుసగా ఉండును.

3) పదకొండవ అక్షరమున యతి చెల్లును.

4) ప్రాస నియమము కలదు.

**(లేదా)**

**మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా**

జ.

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| మునివ | రనీవు | శిష్యగ | ణముంగొ | ని చయ్య | న రమ్ము | విశ్వనా |

ఇది చంపకమాల పద్యపాదము.

**లక్షణాలు :**

1) ప్రతి పద్యమునందును నాలుగు పాదములుండును. ఇది వృత్తము.

2) ప్రతి పాదములోను న, జ, భ, జ, జ, జ, ర అను గణాలు వరుసగా ఉండును.

3) పదకొండవ అక్షరమున యతి చెల్లును.

4) ప్రాస నియమము కలదు.

**22. అంతరిక్షంలో అద్భుతాలు జరిగాయి. గీతగీసిన పదానికి క్రింద ఇవ్వబడిన అర్థాలలో సరియైన అర్థము గుర్తించి రాయండి.**
**ఆకాశం, అవకాశం, అనాదికం**

**జ.** ఆకాశం.

**23. ఇతరులకు మర్మము తెలుపరాదు. గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

**జ.** రహస్యం.

**24. నయనం ప్రధానం. ఆ నయనం లేకుంటే మనకు కన్పించదు.**
**గీతగీసిన పదములకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.**

**ఎ) కన్ను, పన్ను    బి) చక్షువు, అక్షి    సి) అక్షి, ఆహుతి    డి) నేత్రం, నాశిక**

**జ.** (బి) చక్షువు, అక్షి

**25. తల్లి మనకందరికి వందనీయురాలు. ఆ మాత మనకు ఆదర్శం.**
**పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.**

**జ.** తల్లి, మాత.

**26. ఈ వర్షం అందరికి మోదం కలిగించాలి. గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.**

**జ.** వాన, సంవత్సరం.

**27. సీత మహాపతివ్రతగా పేరు పొందింది. గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.**

**జ.** పతిని సేవించడమే వ్రతముగా కలది.

**28. పెద్దలనుండి గౌరవం పొందాలి. గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.**
**గారవం, గేరవం, గౌరవం**

**జ.** గారవం.

**29. కర్జం నెరవేరింది. గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.**

**జ.** కార్యం.

**30. పిల్లలు సముద్రము యొక్క తీరాన ఆడుతున్నారు. గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.**

**జ.** తీరము + న

**31. ప్రకృతి అత్యంత మనోహరంగా ఉంది. గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.**

**జ.** విసర్గసంధి.

**32. విద్యార్థులు గురుదక్షిణ సమర్పించారు. గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.**

**జ.** చతుర్థీతత్పురుష సమాసం.

**33. క్రింది వాక్యంలో సంభావనా పూర్వపద కర్మధారయ సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.**
**మనమంతా గంగానదిని పవిత్ర నదిగా భావించి పూజిస్తాము.**

**జ.** గంగానది.

✦✦✦✦

GUESS PAPER

7

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

A.P.

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **(1 × 4 = 4 మా.)**

శివరాజంతట మేల్మునుంగుఁ దెరలో – స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁ బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగఁ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా ! తప్పు సైరింపుమీ !"

(లేదా)

కరిరాజున్ బిసతంతు సంతతులచేఁగట్టన్ విజృంభించు వాఁ
డురు వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింపఁదీ
పు రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుం జిందు యత్నించుని
ర్ధరణిన్ మూర్ఖులఁ దెల్పునెవ్వడు సుధాధారానుకారోక్తులన్

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి, భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

వేదపురాణశాస్త్ర ............................... ఘల్లు ఘల్లనన్

(లేదా)

వడిగొని .......................... నిండువెన్నెలన్.

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **(4 × 1 = 4 మా.)**

"ఒక ముక్కడిని యాచించుకంటే నిప్పులోఁబడి శరీరము తొఱఁగుట మేలు. అనృతమాడుటకంటె మౌనము మేలు. పరధనాపహరణము కంటెఁ దిరియుట మంచిది. వివేకహీనుఁడయిన ప్రభువును సేవించుట కంటె వనవాసముత్తమము. యాచించుకొని బ్రతుకుట కంటె మరణము శ్రేయము, సేవావృత్తి మానమును వలె, యాచనావృత్తి సమస్త గౌరవమును హరించును. ఒకరి యిల్లు కాచి, వారి పెట్టువోఁతలకు దోసిలియొగ్గి యునికియు మిక్కిలి నింద్యము" అని నానావిధముల విచారించియు లోభము త్రిప్పులకు లోనయి మరల నర్థసంగ్రహము చేయవలెనని తలఁచి యచ్చోటనే నిలిచితిని.

**ప్రశ్నలు :**

3. నిప్పులో పడి మరణించడం దేని కంటె మంచిది ?

4. వివేకహీనుని సేవించడం మంచిదా ?

5. హిరణ్యకుడు ఎందుకు అర్ధసంగ్రహం చేయాలనుకొన్నాడు ?

6. నింద్యము అంటే ఏమిటి ?

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **(4 × 1 = 4 మా.)**

| |
|---|
| నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా<br>నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా<br>నీరమె శుక్తిలోఁబడిమణిత్వము గాంచు సమంచిత ప్రభన్<br>పౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తము గొల్చువారికిన్. |

**ప్రశ్నలు :**

7. నీరు దేనిపై పడి అనామకమై నశించును ?

8. నీరు తామరాకుపై పడి ఎలా ప్రకాశిస్తుంది ?

9. నీరు శుక్తిలో పడి దేనిగా మారుతుంది ?

10. పద్యంలో అధములను దేనితో పోల్చారు ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. 'వచన కవిత' అనే ప్రక్రియను వివరించండి.

12. వివిధ పాలకుల ఆశయాలు, వాళ్ల సంస్కృతీ, సంప్రదాయాలు అమరావతి మీద ఎలా ప్రభావం చూపాయి ?

13. 'వివేకహీనుడైన ప్రభువును సేవించుట కంటే వనవాసముత్తమం'. దీని ఔచిత్యాన్ని గురించి చర్చించండి.

14. జీవితాన్ని కాచి వడబోయడం అంటే ఏమిటి ?

15. గోరంతదీపాలు అనే పాఠ్యభాగ నేపథ్యాన్ని రాయండి.

16. 'కష్టం ఒకళ్ళది ఫలితం మరొకళ్ళది' అని అనడంలో రచయిత ఉద్దేశ్యం ఏమై ఉంటుంది ?

17. 'మాతృభావన' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబులు వ్రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. మాణిక్యవీణ పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

(లేదా)

సమాజానికి మార్గదర్శనం చేసేవాళ్ళు – శతక కవులు – వివరణాత్మకంగా రాయండి.

19. అమరావతీ నగర అపురూపశిల్పాలు – అనడంలోని ఔచిత్యాన్ని వివరించండి.

(లేదా)

హిరణ్యకుని ఆలోచనా ధోరణిని విశ్లేషించండి.

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

20. మా పొలంలో బంగారం పండింది – ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**

21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ

(లేదా)

వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁబు

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. గుట్టుగ లక్ష్మి పొందు.
గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.
జాతర, రహస్యం, తన్మయత్వం.

23. రజనిలో అంధకారం ఉంటుంది.
గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. మాతను గౌరవించాలి.
గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.
ఎ) తల్లి, జనని. బి) జామాత, జనని. సి) తల్లి, తాత. డి) జామాత, జనిత.

25. కౌముదిలో విహరించారు. ఆ జ్యోత్స్న మధురాయమానంగా ఉంది.
పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. వర్షం బాగుగా ఉండాలి.
గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. పురంధ్రి నగరం వెళ్ళింది.
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. పెద్దల పట్ల గౌరవం చూపాలి.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.
గారవం, గీరవం, గైరవం

29. సిరిని పొదుపుగా వాడాలి.
గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

30. సముద్ర తీరాన పిల్లలు ఉన్నారు.
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. మీఁగడ పాలు త్రాగాను.
గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

32. ప్రతిరోజు పాఠం చదవాలి.
గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

33. క్రింది వాక్యంలో ద్వంద్వ సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.
తల్లిదండ్రులు ఇంటికి వెళ్ళి నలుదిక్కుల తిరిగారు.

# GUESS PAPER – 7 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

1. ప్రతిపదార్థాలు :

**శివరాజంతట .................................... సైరింపుమీ !"**

**(మాతృభావన – డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

జ.

| | | |
|---|---|---|
| శివరాజు | = | శివాజీ మహారాజు |
| అంతట | = | పిమ్మట, అప్పుడు |
| మేల్ + ముసుంగు | = | మేలి ముసుగు |
| తెరలో | = | తెరలో |
| స్నిగ్ధ | = | మనోహరమైన, అందమైన |
| అంబుద | = | మేఘము యొక్క |
| ఛాయలో | = | నీడలో |
| నవ | = | నూతనమైన, కొత్తదైన |
| సౌదామినిపోలు | = | మెరుపుతీగ వలె |
| ఆ యవనకాంత | | |
| రత్నమున్ | = | రత్నమువంటి ఆ యవనస్త్రీని |
| భక్తిగౌరవముల్ | = | భక్తి గౌరవాలు |
| పొఅగన్ | = | కలుగగా |
| చూచి | = | చూచి |
| వనితారత్నంబులు | = | స్త్రీ రత్నాలు |
| ఈ భవ్య | = | ఈ పవిత్రమైన |
| హైందవ భూ | = | హైందవ భూమి యందలి |
| జంగమ | = | కదలియాడే, తిరిగే |
| పుణ్యదేవతలు | = | పుణ్యదేవతలు, పవిత్రులు |
| మాతా | = | తల్లీ ! |
| తప్పు | = | మా తప్పిదనాన్ని, మా తప్పులను |
| సైరింపుము + ఈ | = | క్షమించుము (అని) |
| పల్కె | = | పలికాడు |

**(లేదా)**

**కరిరాజున్ ........................... సుధాధారానుకారోక్తులన్** **(శతక మధురిమ – శతక కవులు)**

జ.

| | | |
|---|---|---|
| కరిరాజున్ | = | మదించిన ఏనుగును |
| బిసతంతు | = | తామరతూండుల యొక్క |
| సంతతులచే | = | సమూహములచే |
| విజృంభించు | = | చెలరేగి |
| కట్టన్‌వాడు | = | కట్టవచ్చు |
| ఊహించు | = | ఆలోచింపగా |
| ఉరు | = | గొప్పదైన |
| వజ్రంబు | = | వజ్రాన్ని |
| శిరీషపుష్పములన్ | = | దిరిసెన పుష్పములతో |
| ఛేదింపన్ | = | కోయవచ్చును |
| లవణ + అబ్ధిన్ | = | ఉప్పు సముద్రాన్ని |
| మధుకణంబు | = | ఒక్క తేనెచుక్కను |
| చిందున్ | = | చిలకరించి |
| తీపు | = | తియ్యదనంగా |
| రచింపన్ | = | చేయడానికి |
| యత్నించున్ | = | ప్రయత్నింపవచ్చు |
| ఈ + ధరణిన్ | = | ఈ భూమిపై |
| మూర్ఖులన్ | = | మూర్ఖులను |
| సుధాధారానుకార | = | అమృతధారలను చిందించునట్టి |
| ఉక్తులన్ | = | మంచి మాటలతో |
| ఎవ్వడున్ | = | ఎవ్వడైనా |
| తెల్పు | = | నచ్చచెప్పగలడు |

**2. పద్యపూరణలు - భావాలు :**

**వేదపురాణశాస్త్ర ..................... ఘల్లు ఘల్లనన్** **(భిక్ష - శ్రీనాథుడు)**

**జ.** వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మనిపిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్

**భావము :** వేదపురాణ శాస్త్రాలు నిర్దేశించే జ్ఞాన స్వరూపిణి ఆ ముత్తైదువ. కాశీనగరం అనే స్వర్ణపీఠ శిఖరాన్ని అధిరోహించి ఉన్న ఆమె - చేతికి ధరించిన రత్నకంకణాలు ఘల్లు ఘల్లుమనేట్లు చెయ్యి ఊపుతూ ఓ సంయమివరా ! ఇటురా అని పిల్చింది. (ఒక్కరోజు ఆకలికే తట్టుకోలేని వాడికి నీకేం సంయమనం ఉందయ్యా ! అని వ్యంగ్యంగా అడగడానికే సంయమివరా! అని సంబోధించింది ఆ ముత్తైదువ.)

**(లేదా)**

**వడిగొని ..................... నిండువెన్నెలన్** **(వెన్నెల - ఎఱ్ఱన)**

**జ.** వడిగొని ఱేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁ బు
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుఁగాఁ జెలంగి పైఁ
బడు నెలదేఁటిదాఁటులకుఁ బండువులై నవసౌరభంబు లు
గ్గడువుగ నుల్ల సిల్లె ఘనకైరవషండము నిండువెన్నెలన్

**భావము :** ఆ నిండు వెన్నెలలో కలువపూల సమూహపు రేకులు వేగంగా విచ్చుకున్నాయి. వాడిపోయిన కేసరాలు చిగురించాయి. పుప్పొడిపై తేనెలు పొంగి తరంగాల్లా విజృంభించి, తమపైకి వస్తున్న తుమ్మెదల బృందానికి పండుగ చేశాయి. ఆ నిండు వెన్నెలలో క్రొత్త పరిమళాలతో పరిసరాలను కలువలు సంతోషభరితం చేశాయి.

**పరిచిత గద్యంపై ప్రశ్నలు, జవాబులు :** **(ధన్యుడు - పరవస్తు చిన్నయసూరి)**

**3. నిప్పులో పడి మరణించడం దేని కంటె మంచిది ?**

**జ.** ముక్కడిని యాచించడం కంటె నిప్పులో పడి మరణించడం మంచిది.

**4. వివేకహీనుని సేవించడం మంచిదా ?**

**జ.** కాదు.

**5. హిరణ్యకుడు ఎందుకు అర్థసంగ్రహం చేయాలనుకొన్నాడు ?**

**జ.** లోభము వలన.

**6. నింద్యము అంటే ఏమిటి ?**

**జ.** నిందింపతగినది.

**పరిచిత పద్యంపై ప్రశ్నలు, జవాబులు :** **(శతక మధురిమ - శతక కవులు)**

**7. నీరు దేనిపై పడి అనామకమై నశించును ?**

**జ.** తప్తలోహమునపడి నీరు అనామకమై నశించును.

**8. నీరు తామరాకుపై పడి ఎలా ప్రకాశిస్తుంది ?**

**జ.** నీరు తామరాకుపై పడి ముత్యమువలె ప్రకాశిస్తుంది.

**9. నీరు శుక్తిలో పడి దేనిగా మారుతుంది ?**

**జ.** నీరు శుక్తిలో పడి మణిగా మారుతుంది.

**10. పద్యంలో అధములను దేనితో పోల్చారు ?**

**జ.** పద్యంలో అధములను తప్తలోహంతో పోల్చారు.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. 'వచన కవిత' అనే ప్రక్రియను వివరించండి. (మాణిక్యవీణ - విద్వాన్ విశ్వం)**

**జ.** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలలో 'వచన కవిత' అనే ప్రక్రియ ముఖ్యమైనది. ఇది పద్య, గేయాల్లో ఉండే ఛందస్సు. మాత్రాగణాలతో సంబంధంలేకుండా, వ్యావహారిక భాషలో రాసే కవితను వచనకవితగా పేర్కొనవచ్చు. చిన్న చిన్న పదాలు, వాక్యాలతో ధ్వని గర్భితంగా ఉండే కవిత వచన కవిత.

**12. వివిధ పాలకుల ఆశయాలు, వాళ్ల సంస్కృతీ సంప్రదాయాలు అమరావతి మీద ఎలా ప్రభావం చూపాయి ? (అమరావతి - రచయితల బృందం)**

**జ.** ఆంధ్రదేశ చరిత్రలో అమరావతికి విశిష్ఠ స్థానం ఉంది. ఇది తొలి తెలుగు రాజులైన శాతవాహనుల నుండి ఎంతో మంది రాజులకు రాజధానిగా వెలుగొందింది. విభిన్న సంస్కృతుల ఆచారవ్యవహారాలతో అమరావతి సుసంపన్నం అయింది. ఎంతోమంది పాలకుల చేతిలో అమరావతి వైభవోపేతంగా వెలిగింది. శ్రీకృష్ణదేవరాయలు అమరావతిని దర్శించాడు.

విదేశీయుల కాలంలో కొంతప్రాభవాన్ని కోల్పోయినా, అమరావతి సహజమైన సంస్కృతిని కోల్పోలేదు. బౌద్ధులు, జైనులు, శైవులు, వైష్ణవులు, మహమ్మదీయులు, క్రైస్తవులు మొదలైన మతాచారాలు ఇక్కడ ఉన్నాయి. వాళ్ళందరి వ్యవహారాలు అమరావతిపై పడినాయి. ఈ రకంగా విభిన్న సంస్కృతుల సమ్మేళనంగా అమరావతి శోభాయమానంగా వెలుగొందింది.

**13. 'వివేకహీనుడైన ప్రభువును సేవించుట కంటే వనవాసముత్తమం' దీని ఔచిత్యాన్ని గురించి చర్చించండి. (ధన్యుడు - పరవస్తు చిన్నయసూరి)**

**జ.** రాజు ప్రజారంజకంగా రాజ్యాన్ని పాలించాలి. ధర్మమార్గంలో నడవాలి. సత్యాన్ని, న్యాయాన్ని కాపాడాలి. అప్పుడే రాజ్యంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉంటారు. అలాంటి ప్రభువును సేవించడం ఉత్తమం. అంతేగాని దుర్మార్గుడైన, దురాలోచనా పరుడైన, అహంకార, మమకారాలకు లోనైన, రాజును సేవిస్తే ఎన్నో ఆపదలు కలుగుతాయి. అధికారమదంతో, ఐశ్వర్యమదంతో కూడిన రాజును సేవించడం కంటే అరణ్యంలో నివసించడం ఉత్తమం.

రామాయణంలో శ్రీరాముడు ఆదర్శ ప్రభువు. ధర్మాత్ముడు. అలాంటి శ్రీరాముడిని ఆశ్రయించినవారందరు ఉత్తమగతులను పొందారు. సుఖంగా జీవించారు. విభీషణుడు కూడా రాజ్యాన్ని పొందాడు. భారతంలో కర్ణుడు దుష్టుడైన దుర్యోధనుడిని సేవించడం వల్ల సర్వనాశనం అయినాడు. ఎన్నో కష్టాలను పొందాడు. ప్రస్తుత సమాజంలో కూడా అవినీతిపరులైన నాయకులను సేవించడం వల్ల అధికారులు కష్టాలను పొందుతున్నారు. అందువల్ల నీతిమంతులైన ప్రభువులను సేవించాలి గాని అధర్మపరులైన, అవినీతిపరులైన ప్రభువులను సేవించకూడదు. దానికంటే అరణ్యంలో జీవించడం ఉత్తమం.

**14. జీవితాన్ని కాచి వడబోయడం అంటే ఏమిటి ? (గోరంతదీపాలు - పులికంటి కృష్ణారెడ్డి)**

**జ.** జీవితాన్ని కాచి వడపోయడం అంటే ఎంతో అనుభవాన్ని గడించడం అని అర్థం. మనిషి జీవితంలో ఎన్నో కష్టసుఖాలు ఎదురవుతాయి. ఏ పనిచేస్తే మంచి జరుగుతుందో, ఏ పని వల్ల కష్టనష్టాలు వస్తాయో ముసలి వయస్సు వచ్చేసరికి మనిషికి బాగా తెలుస్తుంది.

అప్పుడు కష్టాలను దూరంగా తరిమి సుఖాలు పొందే మార్గాన్ని తెలుసుకొంటాడు. అలా జీవితంలో ఎలా బ్రతకాలో తెలుసుకొన్న వ్యక్తి జీవితాన్ని కాచి వడపోశాడు అని అంటాం.

**15. 'గోరంతదీపాలు' అనే పాఠ్యభాగ నేపథ్యాన్ని రాయండి. (గోరంతదీపాలు - పులికంటి కృష్ణారెడ్డి)**

**జ.** సమాజంలో ఎంతోమంది అనాథ బాలలను మనం చూస్తూ ఉంటాం. ఇటువంటి పిల్లలు కనీస అవసరాలైన తిండి, బట్ట, చదువు మొదలైన వాటికి నోచుకోకుండా ఉంటారు. అనాథబాలలను చేరదీసి వారి ఆకలి తీర్చి విద్యాబుద్ధులు చెప్పిస్తే వీరు

కూడా మట్టిలో మాణిక్యాల్లాగా వెలుగొందుతారు. సమాజానికి సేవచేసే గొప్ప మనసున్న వ్యక్తులు, తమ ఆస్తిపాస్తులతో సంబంధం లేకుండా అనాథలను చేరదీసి చదివించేవారు కూడా ఎంతోమంది ఉన్నారు. అటువంటి ఒక వ్యక్తి చేసిన పనే ఈ కథ.

**16. 'కష్టం ఒకళ్ళది ఫలితం మరొకళ్ళది' అని అనడంలో రచయిత ఉద్దేశ్యం ఏమై ఉంటుంది ?**

**(జానపదుని జాబు – డా॥ బోయి భీమన్న)**

**జ.** ఆధునిక సమాజంలో కష్టం ఒకరు చేస్తుంటే ఫలితాన్ని మాత్రం మరొకరు పొందుతున్నారు. ఇది అక్షరసత్యం. గ్రామాల్లో రైతులు, చేనేత పనివారు, కుమ్మరులు, ఇతర కులవృత్తులవారు కష్టపడి ఉత్పత్తులను సృష్టిస్తారు. కాని దళారులు వారి ఉత్పత్తులకు తగిన కూలీ ఇవ్వరు. దగాచేసి, తక్కువ ధరలకు కొని, పట్టణాలకు వచ్చి అధిక మొత్తంలో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రైతులు కష్టించి పనిచేసి, ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తారు. కాని వారికి గిట్టుబాటు ధరను కూడా ఇవ్వరు. విలువైన చేనేత వస్త్రాలను, ఇతర ఉత్పత్తులను కూడా కొంతమంది వ్యాపారులు తక్కువకు తీసుకొని బయటకు వెళ్ళి ఎక్కువకు అమ్మి లక్షలాది రూపాయలను సంపాదిస్తారు. అందుకే, "కష్టం ఒకరిది ఫలితం మరొకరిది" అని చెప్పడం జరిగింది. ఇటువంటి దురాలోచన తొలగిపోవాలి. శ్రమకు తగిన ఫలితాన్ని అందించాలి. దాన్ని మన కర్తవ్యంగా భావించాలి.

**17. 'మాతృభావన' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.** **(మాతృభావన – డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** మాతృభావన పాఠం గడియారం వేంకటశేషశాస్త్రి గారు రచించారు. ఆయన రచించిన శ్రీ శివభారతంలోని తృతీయా శ్వాసంలోనిది ప్రస్తుత పాఠ్యాంశం.

శాస్త్రిగారు కడపజిల్లాలోని జమ్మలమడుగు తాలూకాలోని నెమళ్ళ దిన్నె గ్రామానికి చెందిన వారు. వారి తల్లిదండ్రులు నరసమాంబ, రామయ్యగార్లు. శాస్త్రిగారు ప్రొద్దుటూరు మునిసిపల్ హైస్కూలులో తెలుగు పండితులుగా పనిచేశారు.

శాస్త్రిగారు శతావధాని. వీరు మరొక శతావధానియైన రాజశేఖర శతావధాని గారితో కలిసి, కావ్యనాటకాలు రచించారు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. మాణిక్యవీణ పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.** **(మాణిక్యవీణ – విద్వాన్ విశ్వం)**

**జ.** సమాజంలో మంత్రాలకు చింతకాయలు రాలవు. అట్లే మాయమాటలతో సామాజిక సమస్యలు తొలగిపోవు. వాస్తవమైన కార్యాచరణ, నిబద్ధత, అంకితభావంతోనే సామాజిక సమస్యలు పరిష్కారమౌతాయి. సామాజిక అసమానతలనే రోగాలు కళ్ళ ముందు కన్పిస్తూ కలవరపెడుతున్నాయి. శాస్త్ర సాంకేతిక ప్రగతితో సమానంగా సామాజిక జీవనశైలి ఎదగడంలేదని, సగటుజీవి జీవనం ఇంకా పాతాళంలోనే ఉంది.

మానవుడు కళ్ళు తెరవగానే ప్రకృతి అందాలను చూచి పరవశించిపోతున్నాడు. ప్రకృతిలోని రంగుల్ని, రకరకాల ధ్వనులను అనుకరించే ప్రయత్నం చేస్తున్నాడు. ప్రకృతితో తాదాత్మ్యం పొందుతున్నాడు. గజ్జెలుకట్టి నాట్యం చేస్తున్నాడు. పరవశించి పాటలు పాడుతున్నాడు. చక్రం కనుగొన్నరోజు, లిపిని కనుగొన్నరోజు, నిప్పును కనుగొన్నరోజు, నృత్యాలను కనుగొన్నరోజు చరిత్రలో మరువలేనిరోజులు. ఇంకా ఎన్నో గుర్తుంచుకోవలసిన రోజులు ఉన్నాయి. వాటిలో మాటలు నేర్చినరోజు, జానపదాలను అల్లిన రోజు, భూమినుండి పంటలను పండించినరోజు ముఖ్యమైనవిగా చెప్పవచ్చు. కళలు, విజ్ఞానకాంతులతో జీవన ప్రయాణంలో నేలనుండి నింగికెగిరిన చిన్న మానవుడే శాశ్వతుడయ్యాడు. మానవుడు కాలగర్భంలో కలిసినా అతని మేధస్సులోంచి ఆవిష్కృతమైన కళ, కవిత్వం, విజ్ఞానం సకల మానవాళికీ దిశానిర్దేశం చేస్తాయి. మానవుణ్ణి శాశ్వతుణ్ణి చేస్తున్నాయి.

**(లేదా)**

**సమాజానికి మార్గదర్శనం చేసేవాళ్ళు – శతక కవులు – వివరణాత్మకంగా రాయండి.**

**(శతక మధురిమ – శతక కవులు)**

**జ.** 'శతక కవులు' నీతిని, భక్తిని, వైరాగ్యాన్ని ప్రబోధిస్తూ గొప్ప శతకాలు రాశారు. వేమన శతకం, సుమతీ శతకం, కృష్ణ శతకంలోని పద్యాలు రాని తెలుగువాడుండడు. వేమన చెప్పిన 'గంగిగోవు పాలు', 'ఉప్పు కప్పురంబు' వంటి పద్యాలు, గొప్ప జ్ఞానాన్ని బోధిస్తాయి. ఇక సుమతీ శతకకారుడు చెప్పిన 'అక్కరకురాని చుట్టము', 'తలనుండు విషము' మొదలైన

కందపద్యాలు, జీవితం అంతా గుర్తుంచుకోదగినవి. కృష్ణ శతకం, దాశరథీ శతకం, కాళహస్తీశ్వర శతకం, భక్తిని ప్రబోధించి వైరాగ్యాన్ని కలిగిస్తాయి. శేషప్పకవి నరసింహ శతకం కూడా భక్తినీ, నీతినీ బోధిస్తుంది. ఏనుగు లక్ష్మణకవి భర్తృహరి సుభాషితాలను అనువదించి, మూడు గొప్ప శతకాలను తెలుగువారికి అందించాడు. కుమార, కుమారీ శతకాలు బాలబాలికలకు చక్కని నీతులనూ, ధర్మాలనూ, కర్తవ్యాన్ని బోధిస్తాయి.

మన తెలుగు శతక కర్తలు మన తెలుగువారికీ, తెలుగు భాషకూ మహోన్నతమైన సేవచేసి ధన్యులయ్యారు.

**19. అమరావతీ నగర అపురూపశిల్పాలు – అనడంలోని ఔచిత్యాన్ని వివరించండి. (అమరావతి – రచయితల బృందం)**

**జ.** ఆంధ్రదేశ చరిత్రలో అమరావతికి సమున్నతమైన స్థానం ఉంది. చారిత్రకంగా అమరావతి సాంస్కృతిక రాజధానిగా ప్రశస్తిపొందింది. కళలకు కాణాచిగా ఒక వెలుగు వెలిగింది. విభిన్న మతాల, జాతుల, ఆచారవ్యవహారాలతో అమరావతి సుసంపన్నమైంది.

అమరావతిలోని శిల్పసంపద అందరిని ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులందరు శిల్పకళను అభివృద్ధి చేశారు. అశోకుడు నిర్మించిన మహాబౌద్ధ స్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహాప్రాకారాన్ని నిర్మించాడు. దీపాలదిన్నె అని పిలిచే మట్టిదిబ్బ దగ్గర చెల్లాచెదరుగా పడియున్న అద్భుత శిల్పకళా సంపద ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. బౌద్ధ జీవిత ఘట్టాలను అద్భుత శిల్పాలుగా మలిచారు. ఒక చర్మకారుడు పూర్ణకుంభ శిల్పాన్ని తనవంతుగా దీపాలదిన్నెపై నిర్మించాడు. అమరావతిలోని అపురూపశిల్పాలు ఎన్నో కాలగర్భంలో కలిసిపోయాయి. మరికొన్ని శిల్పాలు ఇతర దేశాలకు తరలిపోయాయి. అమరావతిలోని కొన్ని అపురూప శిల్పాలు బ్రిటిష్ మ్యూజియంలోని 'అసాహి షింబున్'లో కొలువై ఉన్నాయి.

కొన్ని అపురూపశిల్పాలు మద్రాసు, కలకత్తా నగరాల్లోని మ్యూజియాల్లో భద్రపరిచారు. చిత్రకళలో మాత్రమే సాధ్యమైన హావభావ ప్రకటనలు శిల్పకళలోనూ ప్రదర్శితం కావడం అమరావతి శిల్పాల విశిష్టత. అజంతా, ఎల్లోరా శిల్పాలు కూడా అమరావతి శైలిలోనే ఉండడాన్ని పురావస్తుశాఖవారు గుర్తించారు. శిల్పకళా పరిశోధనలో విశేష నైపుణ్యం గల "ఫెర్గసన్" ప్రపంచ శిల్పసంపదలో అమరావతి శిల్పాలు అత్యున్నతశ్రేణిలో ఉన్నాయని తన పరిశోధనా పత్రంలో రుజువులతో సహా పేర్కొన్నారు. అమరావతి శిల్పంలో ఆనందం, విషాదం, క్రోధం, కరుణ, దయ, ప్రేమ, వీరత్వం, ఆరాధన వంటి భావాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. గాంధార, మధుర శిల్పకళారీతులతో సమానంగా అమరావతి శిల్పకళ ప్రాచుర్యం పొందింది.

ఈ రకంగా అమరావతి శిల్పాలు ఆంధ్రదేశ కళావైభవానికి నిదర్శనంగా నిలిచాయి. అమరావతి నగరంలోని అపురూప శిల్పాలు మన చరిత్రకి వారసత్వసంపదగా నిలుస్తాయి. అట్టి మన శిల్ప సంపదను మనం కాపాడుకోవాలి.

**(లేదా)**

**హిరణ్యకుని ఆలోచనా ధోరణిని విశ్లేషించండి. (ధన్యుడు – పరవస్తు చిన్నయసూరి)**

**జ.** 'ధన్యుడు' అనే పాఠ్యభాగాన్ని చిన్నయసూరి రచించాడు. ఇందులోని కథాకథనం ఉపదేశాత్మకంగా ఉంది. చూడాకర్ణుడు హిరణ్యకుని సంపదనంతా కొల్లగొట్టాడు. ధన ప్రాధాన్యతను వివరిస్తూ హిరణ్యకుని చాలా కించపరిచాడు. అప్పుడు హిరణ్యకుని మదిలో ఆలోచన మొదలైంది. ఇకపై అక్కడ నివసింపకూడదనుకున్నాడు. తనకు జరిగిన అవమానం ఇతరులకు చెప్పుకోకూడదనే నీతిని గ్రహించాడు. వనవాసం ఉత్తమమని భావించాడు.

ఇతరులను యాచించి బ్రతకడం కంటే వనవాసం అన్ని విధాలుగా ఉత్తమమని తలపోశాడు. యాచన అవమానకరంగా నిశ్చయించుకున్నాడు. ఎన్నో విధాలుగా ఆలోచించినా లోభాన్ని వదలలేదు. అక్కడే ఉండి మళ్ళీ ధనాన్ని సంపాదించు కోవాలనుకున్నాడు. కాని లోభం వల్ల మోహం పుడుతుంది. దానివల్ల దుఃఖం కలుగుతుంది. దుఃఖం వల్ల ఆశ్రయాన్ని కోల్పోతాడు. ఇవేమీ ఆలోచించలేదు. చూడాకర్ణుడు హిరణ్యకునిపై కర్ర విసిరాడు. అదృష్టవశం వల్ల దెబ్బనుండి తప్పించుకున్నాడు.

అప్పుడు గాని హిరణ్యకుని ఆలోచనలో పరిణతి రాలేదు. ఆపదలన్నింటికి ధనమే మూలకారణమని గ్రహించాడు. లోభాన్ని విసర్జించినవాడే ఉత్తముడని గ్రహించాడు. అట్టివాడు మాత్రమే జీవితంలో సుఖపడతాడని నిర్ణయించుకున్నాడు. హిరణ్యకుని మదిలో ఆ పరిణతి చెందిన ఆలోచన మొదలైంది. అది తన తాతముత్తాతల స్థలం కాదనుకున్నాడు. చక్కగా అడవికి పోయి బ్రతకవచ్చని గ్రహించాడు. ఈ రకంగా హిరణ్యకుని మదిలో అనూహ్యమైన ఆలోచనా ధోరణి వచ్చింది. జీవితం ఉన్నతదిశ వైపు మళ్ళింది.

## III. భాషాంశాలు

**20. మా పొలంలో బంగారం పండింది – ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి, అలంకార లక్షణం రాయండి.**

**జ.** ఇందులో అతిశయోక్తి అలంకారం ఉంది.

**లక్షణము :** వాస్తవముగా ఉన్నదానికంటె అతిశయముగా వర్ణించి చెప్పినట్లైతే దాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ**

**జ.**

| మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|
| U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| మాసర్దా | రుడుతొం | దరన్బ | డియస | న్మా ర్గంబు | నన్ బోయె | నీ |

ఇది శార్దూల వృత్తానికి చెందిన పద్యపాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.

2) ప్రతిపాదంలో 19 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతిపాదంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలు ఉంటాయి.

4) 13వ అక్షరము యతి స్థానం.

5) ప్రాస నియమము ఉంటుంది.

**(లేదా)**

**వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁబు**

**జ.**

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I U | I U I | I U I | I U I | U I U |
| వడిగొ | నితేకు | లుప్పతి | లవాలి | న కే స | రముల్ద | లిర్పఁబు (ప్పొ) |

ఇది చంపకమాల పద్యవృత్తమునకు చెందిన పాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.

2) ప్రతిపాదంలో 21 అక్షరాలు ఉంటాయి.

3) ప్రతిపాదంలో న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలు ఉంటాయి.

4) 11వ అక్షరము యతి స్థానం.

5) ప్రాస నియమము కలదు.

**22. <u>గుట్టుగ</u> లక్ష్మి పొందు. గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.**

బాతర, రహస్యం, తన్మయత్వం.

**జ.** రహస్యం.

**23. <u>రజని</u>లో అంధకారం ఉంటుంది. గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

**జ.** రాత్రి

**24.** **మాతను గౌరవించాలి. గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.**

**ఎ) తల్లి, జనని.** **బి) జామాత, జనని.** **సి) తల్లి, తాత.** **డి) జామాత, జనిత.**

**జ.** ఎ) తల్లి, జనని.

**25.** **కౌముదిలో విహరించారు. ఆ జ్యోత్స్న మధురాయమానంగా ఉంది.**

**పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.**

**జ.** కౌముది, జ్యోత్స్న.

**26.** **వర్షం బాగుగా ఉండాలి. గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.**

**జ.** వాన, సంవత్సరం.

**27.** **పురంధ్రి నగరం వెళ్ళింది. గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.**

**జ.** గృహమును ధరించి యుండునది.

**28.** **పెద్దల పట్ల గౌరవం చూపాలి. గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.**

**గారవం, గీరవం, గైరవం**

**జ.** గారవం

**29.** **సిరిని పొదుపుగా వాడాలి. గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.**

**జ.** శ్రీ

**30.** **సముద్ర తీరాన పిల్లలు ఉన్నారు. గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.**

**జ.** తీరము + న

**31.** **మీఁగడ పాలు త్రాగాను. గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.**

**జ.** ప్రాతాదిసంధి.

**32.** **ప్రతిరోజు పాఠం చదవాలి. గీతగీసిన పదం ఏ సమాసమో వ్రాయండి.**

**జ.** అవ్యయీభావ సమాసం.

**33.** **క్రింది వాక్యంలో ద్వంద్వ సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.**

**తల్లిదండ్రులు ఇంటికి వెళ్ళి నలుదిక్కుల తిరిగారు.**

**జ.** తల్లిదండ్రులు.

✦✦✦✦

GUESS PAPER **8**

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

**A.P.**

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి. (1 × 4 = 4 మా.)**

వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁ బు
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుఁగాఁ జెలంగి పైఁ
బడు నెలదేఁటిదాఁటులకుఁ బందువులై నవసౌరభంబు లు
గ్గడువుగ నుల్ల సిల్లె ఘనకైరవషండము నిండువెన్నెలన్.

(లేదా)

మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్ గని నొచ్చుకోకు, నినుఁ జేర్తున్ నీ గృహం బిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁ బనిచెదన్, నాతల్లిగాఁ దోడుగా
దోసిళ్ళన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమీ !

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాద భంగము లేకుండా పూరించి, భావం రాయండి. (1 × 4 = 4 మా.)**

నీరము తప్త .......................... గొల్చువారికిన్

(లేదా)

అనవుడు .............................. యభీప్సితాన్నముల్

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలు తయారుచేయండి. (4 × 1 = 4 మా.)**

రాత్రి ఏడుగంటల ప్రాంతంలో గంట కొడతారు. గంట శబ్దం చెవిన పడడంతో పిల్లలందరు బిలబిలా వచ్చి గుమిగూడతారు. ఒక్కొక్కడి చేతిలో ఓ కంచం, మంచినీళ్ళకు లోటా ఉంటాయి. అందరు అక్కడ చేరేసరికి ఆయన ఉయ్యాలపీట మీద నుండి లేచి నిలబడతారు. ఆయన నిలబడ్డే పిల్లలందరూ వరసగా నిలబడతారు. అందరు కలిసి గొంతెత్తి పాడుకొంటూ ముందుకు కదులుతారు. ఒక్కొక్కరుగా ముందుకు నడుస్తూంటే ఓ చోట కంచంలో అన్నం వేస్తారు. మరోచోట పులుసు పోస్తారు. ఇంకొకచోట మజ్జిగ అన్నం వడ్డిస్తారు. చెవులకింపుగా పాడుకొంటూ ఆ పిల్లలందరు అన్నం వడ్డించుకొనే దృశ్యం - కనుల పండువుగా ఉంటుంది. తెగిన గాలిపటాల్ని తాడు విడిచిన బొంగరాల్ని ఓ చోట చేర్చి గోరంత దీపాలకు కొండంత వెలుగు చేకూర్చాలని కృషి చేస్తున్న ఆ మహామనీషిని చూస్తే చేతులెత్తి నమస్కరించాలనిపిస్తుంది. అందుకే అప్పుడప్పుడు ఆయనతో కాలక్షేపం చేయడానికి అలవాటుపడ్డాను.

ప్రశ్నలు :

3.

4.

5.

6.

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

| |
|---|
| త్వరితుండై యతఁ డట్టులే సలిపి "దేవా ! నన్ను మన్నింపు; మీ |
| సరదారున్ గొని తెచ్చుచో సరభసోత్సాహంబు కన్గప్పె; దు |
| శ్చరితాలోచన లేదు, లేదు భవదాజ్ఞా లంఘనోద్వృత్తి; మీ |
| చరణద్వంద్వమునాన" యంచు వినిపించన్, సుంత శాంతించుచున్ |

ప్రశ్నలు :

7. సర్దారునికి ఏది కన్నును కప్పేసింది ?
8. సర్దారుడు వేటిపై ఒట్టువేశాడు ?
9. 'ఎటువంటి చెడు ఆలోచన లేదు' ఈ భావం గల పద్యభాగం ఏది ?
10. సర్దారుడు శివాజీని ఏమని సంభోదించాడు ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. సంపద ఎవరి వద్దకు వచ్చి చేరుతుంది ?
12. అమరావతి నిర్మాణంలో మన పాత్ర ఎలా ఉండాలి ?
13. సోన్‌దేవుని స్వభావాన్ని వివరించండి.
14. బోయి భీమన్న గారిని గురించి రాయండి.
15. 'వివేకహీనుడైన ప్రభువును సేవించుటకంటే వనవాసం ఉత్తమం' దీని ఔచిత్యాన్ని చర్చించండి.
16. 'ప్రతివాళ్ళూ ప్రశ్నించారు చరిత్రసాగిన క్రమాన్ని' అని స్త్రీల గురించి రచయిత్రులు ఎందుకు పేర్కొన్నారు ?
17. 'శతకం' - అనే ప్రక్రియను వివరించండి.

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబులు వ్రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్నే శపించాలనుకున్నాడు కదా ! 'కోపం - మనిషి విచక్షణను నశింపజేస్తుంది' అనే అంశం గురించి వ్రాయండి.

(లేదా)

శతకపద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి - విమర్శిస్తాయి. వివరించండి.

19. నేడు పల్లెలు నిరాదరణకు గురౌతున్నాయి. దీనిని సమర్థిస్తారా ? లేదా ?

(లేదా)

"ఈ స్త్రీలందరు ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలచుకుంటే మా గుండెలు బరువెక్కాయి" అనడంలో పీఠికాకర్తల ఆంతర్యం ఏమిటి ?

## III. భాషాంశాలు (12 మార్కులు)

20. శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**

21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

యవమానంబు ఘటింపరాదిది మదీయాదర్శ మస్మచ్ఛమూ

(లేదా)

వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్పఁబు

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. (12 × ½ = 6 మా.)**

22. మాత సాన్నిధ్యంలో నివసించాలి.
గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.
సమీపం, దూరం, సాంగత్యం.

23. కార్ముకం ధరించి యుద్ధం చేయాలి.
గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. విపినంలో నిప్పు విజృంభించింది.
గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.
ఎ) అరణ్యం, ఆరవం. బి) ఆమడం, ఆమని. సి) వనం, కాననం. డి) విలోమం, విశ్రాంతి.

25. గృహం సుందరంగా ఉంది. సదనంలో బంధువులు ఉంటారు. నికేతనంలో ఆనందం ఉండాలి.
పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. దేశభాషలందు తెలుగు లెస్స.
గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. చిత్రగ్రీవం అందమైన పక్షి.
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. పుష్పం వికసించింది.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.
పూవు, పోవు, పావు.

29. విన్నానం సంపాదించాలి.
గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.

30. మేమంతా ఉత్సవం దర్శించాము.
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. శరచ్చంద్రికలు ఆహ్లాదాన్ని కలిగించాయి.
గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

32. కందుకూరి వితంతు వివాహం జరిపించాడు.
గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

33. క్రింది వాక్యంలో ద్వంద్వ సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.
సూర్యచంద్రులు జగతికి ప్రత్యక్ష దైవాలు.

———

# GUESS PAPER – 8 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. ప్రతిపదార్థాలు :**

**వడిగొని ................................... నిండువెన్నెలన్.** **(వెన్నెల - ఎఱ్ఱన)**

జ.

| | | | |
|---|---|---|---|
| నిండు వెన్నెలన్ | = పండు వెన్నెలలో | తలము + ఎక్కి | = పై భాగముపైన ఎక్కి |
| ఘనకైరవషండము | = శ్రేష్ఠమైన కలువల సమూహం | తేనియలు | = మకరందాలు |
| వడిన్ + కొని | = వేగంగా పూని | పొంగి | = పొంగిపోయి |
| ఱేకులు | = రేకులు | తరంగములుగాన్ | = అలలుగా |
| ఉప్పతిల | = విచ్చుకొనగ | చెలంగి | = పొంగి |
| వాలిన | = వాలిపోయిన | పైన్ + పడి | = తమపైకి వచ్చుచున్న |
| కేసరముల్ | = కేసరాలు (తామర దిద్దులు) | ఎలదేటి దాటులకు | = తుమ్మెదల సమూహానికి |
| తలిర్ప | = చిగురించగా | పండువులై | = పండుగను చేస్తూ |
| పుప్పొడి | = పుప్పొడి | నవసౌరభంబులు | = క్రొత్తవైన సువాసనలు |
| | | ఉగ్గడువుగ | = అతిశయముగా |
| | | ఉల్లసిల్లె | = ప్రకాశించాయి |

**(లేదా)**

**మా సర్దారుండు ..................... దాల్మి సారింపుమీ !** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

జ.

| | | | |
|---|---|---|---|
| మా సర్దారుండు | = మా సర్దారు | నా సైన్యంబును | = నా సైన్యాన్ని |
| తొందరన్‌బడి | = తొందరపడి | తోడుగాన్ | = రక్షణగా |
| అసన్మార్గంబునన్ | = తప్పుడు పద్ధతిలో | పనిచెదన్ | = పంపిస్తాను |
| పోయెన్ | = వెళ్ళాడు | నాతల్లిగాన్ | = నాతల్లిలాగా |
| ఈ దోసంబున్ | = ఈ తప్పిదాన్ని | తోడుగా | = రక్షణగా |
| కని | = చూచి | దోసిళ్ళన్ | = దోసెళ్ళలో |
| నొచ్చుకోకు | = బాధపడకు | నడిపింతు | = నడిపిస్తాను |
| నినున్ | = నిన్ను | నీకనులయందున్ | = నీకన్నుల్లో |
| ఇప్పుడే | = ఈ క్షణమే, ఇప్పుడే | తాల్మి | = కరుణను |
| నీ గృహంబు | = నీ ఇంటికి | సారింపుమీ | = ప్రదర్శించుము |
| చేర్తున్ | = పంపిస్తాను | | |

**2. పద్యపూరణలు - భావాలు :**

**నీరము తప్త .........................గొల్చువారికిన్.** **(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా
నీరము ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తము గొల్చువారికిన్.

**భావం :** కాలిన ఇనుముమీద నీళ్ళుపడితే ఆవిరైపోతాయి. ఆ నీళ్ళే తామరాకుపైన పడితే ముత్యాల్లా కనిపిస్తాయి. ఆ నీళ్ళే ముత్యపు చిప్పలలో పడితే మణుల్లా (ముత్యాల్లా) మారతాయి. అలాగే మనిషి అధములలో చేరితే అధముడౌతాడు. మధ్యములలో చేరితే మధ్యముడౌతాడు. ఉత్తములలో చేరితే ఉత్తముడౌతాడు.

**(లేదా)**

**అనవుడు.......................యభీప్సితాన్నముల్** **(భిక్ష - శ్రీనాథుడు)**

**జ.** అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**భావం :** అని వేదవ్యాసుడు పల్కగా కొంచెం నవ్వి పద్మముఖియైన ఆ ఇల్లాలు సరేలే ! మునీంద్రా ! విశ్వనాథుని దయవల్ల ఎంతమంది అతిథులు వచ్చినా కామధేనువు వలె కోరిన పదార్థాలన్నీ అనంతంగా నేను ఏర్పాటు చేయగలను. నీ శిష్యగణాన్ని తీసుకొని వెంటనే రా ! అన్నది.

**పరిచిత గద్యంపై ప్రశ్నలు తయారుచేయుట :** **(గోరంత దీపాలు - పులికంటి కృష్ణారెడ్డి)**

3. గంటను ఏ సమయంలో కొడతారు ?
4. ఈ పేరాలోని ఒక జాతీయ పదం రాయండి.
5. పిల్లలు ఎలా ముందుకు కదులుతారు ?
6. గోరంత దీపాలకు కొండంత వెలుగును చేకూర్చేది ఎవరు ?

**పరిచిత పద్యంపై ప్రశ్నలు, జవాబులు :** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**7. సర్దారునికి ఏది కన్నులు కప్పేసింది ?**

**జ.** సర్దారునికి సరభసోత్సాహము కన్నులు కప్పేసింది.

**8. సర్దారుడు వేటిపై ఒట్టువేశాడు ?**

**జ.** సర్దారుడు శివాజీ చరణద్వంద్వంబుపై ఒట్టు వేశాడు.

**9. 'ఎటువంటి చెడు ఆలోచన లేదు' ఈ భావం గల పద్యభాగం ఏది ?**

**జ.** దుశ్చరితాలోచనలేదు.

**10. సర్దారుడు శివాజీని ఏమని సంభోదించాడు ?**

**జ.** సర్దారుడు శివాజీని 'దేవా !' అని సంభోదించాడు.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. సంపద ఎవరి వద్దకు వచ్చి చేరుతుంది ? (శతక మధురిమ - శతక కవులు)**

**జ.** చతుర్విధ పురుషార్థాలలో ధనం ఒకటి. సంపద ప్రయత్నశీలుడి వద్దకు వచ్చి చేరుతుంది. ఫలాపేక్ష లేకుండా తనకున్న దానిలో కొంతభాగాన్ని పేదవారికి ఎవరైతే దానం చేస్తారో, పరోపకారం కోసం తన వద్ద సంపద లేకపోయినా ఇతరుల వద్దకు వెళ్ళి యాచించి, ఆ ధనాన్ని దానం చేస్తాడో అట్టివాని వద్దకు సంపద స్వయంగా వచ్చి చేరుతుంది. అంతేకాదు బాగా కష్టపడి చదివి, తెలివితేటలు ప్రదర్శించగల మేధావి వద్దకు కూడా సంపద చేరుతుంది. ధర్మమార్గంలోను, న్యాయమార్గంలోను ధనాన్ని సంపాదించే వ్యక్తి వద్దకు కూడా సంపద చేరుతుంది.

**12. అమరావతి నిర్మాణంలో మన పాత్ర ఎలా ఉండాలి ? (అమరావతి - రచయితల బృందం)**

**జ.** మన రాష్ట్రం తెలంగాణ నుండి విడిపోయి నవ్యాంధ్రప్రదేశ్‌గా అవతరించింది. మన ముఖ్యమంత్రి ముందుచూపుతో అమరావతిని రాజధానిగా నిర్ణయించారు. నిర్మాణం కోసం ప్రధాని శంకుస్థాపన చేశారు. నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి.

కేంద్రప్రభుత్వం భవనాల నిర్మాణం కోసం ధనసహాయం చేస్తుంది. ఎంతోమంది రైతులు నిస్వార్థంగా ముందుకు వచ్చారు. వారు పచ్చని పంట పొలాలను రాజధాని నిర్మాణం కోసం త్యాగం చేశారు. వారందరి త్యాగం అమూల్యమైంది. అలాగే మనం కూడా నిస్వార్థబుద్ధితో అమరావతి నిర్మాణానికి సహాయం చేయాలి. మన భాగస్వామ్యంతో రాజధాని నిర్మించబడిందనే భావన కలగాలి. అందువల్ల అమరావతి నిర్మాణంలో ప్రజలంతా సహకరించాలి.

**13. సోన్‌దేవుని స్వభావాన్ని వివరించండి. (మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** సోన్‌దేవుడు శివాజీ సైన్యాధిపతి. ప్రభుభక్తి పరాయణుడు. ఆవేశపరుడు. ఆవేశంలో యుక్తాయుక్త విచక్షణను కోల్పోయి ప్రవర్తించే స్వభావం కలవాడు. అందువల్లనే విజయోన్మాదంతో సోన్‌దేవుడు చేతికి చిక్కిన సర్దారుతోపాటు, అతని రాణివాసాన్ని కూడా బంధించాడు. తొందరపాటుతనం కలవాడు. నిగర్వి, నిస్వార్థపరుడు. కాని ఆ సమయంలో శివాజీ అంతరంగాన్ని గుర్తించలేదు. అందువల్లనే శివాజీ సోన్‌దేవునిపై కోపగించాడు. అప్పుడు సోన్‌దేవుడు తన తప్పును గ్రహించి తన తప్పిదాన్ని క్షమించమని వేడుకున్నాడు. దీంతో శివాజీ శాంతించాడు. సోన్‌దేవుడు తెలియక తప్పు చేసినా, తర్వాత దానిని గుర్తించి నిర్భయంగా తన తప్పును అంగీకరించి క్షమని కోరే స్వభావం కలవాడు. స్వామిభక్తి పరాయణుడు. రాజాజ్ఞను తుచ తప్పకుండా పాటించేవాడు.

**14. బోయి భీమన్న గారిని గురించి రాయండి. (జానపదుని జాబు - డా॥ బోయి భీమన్న)**

**జ.** 'జానపదుని జాబు' పాఠ్యభాగ రచయిత డా॥ బోయి భీమన్న. ఈయన తూర్పుగోదావరి జిల్లాలోని మామిడికుదురులో జన్మించారు. 1911-2005 సంవత్సరాల మధ్యకాలంలో జీవించారు. కొంతకాలం వీరు జర్నలిస్టుగా పనిచేశారు. 1940-45 వరకు ఉపాధ్యాయునిగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో చురుగ్గా పాల్గొన్నారు.

వీరి రచనల్లో 'గుడిసెలు కాలిపోతున్నాయి', 'పాలేరు', 'జానపదుని జాబు' మొదలైనవి ప్రసిద్ధి చెందాయి. పాలేరు నాటకం వీరికి మంచి పేరు సాధించిపెట్టింది. వీరి రచనల్లో సూటిదనం, స్పష్టత కనిపిస్తాయి.

**15. 'వివేకహీనుడైన ప్రభువును సేవించుటకంటే వనవాసం ఉత్తమం' దీని ఔచిత్యాన్ని చర్చించండి. (ధన్యుడు - పరవస్తు చిన్నయసూరి)**

**జ.** రాజు ప్రజారంజకంగా రాజ్యాన్ని పాలించాలి. ధర్మమార్గంలో నడవాలి. సత్యాన్ని, న్యాయాన్ని కాపాడాలి. అప్పుడే రాజ్యంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉంటారు. అలాంటి ప్రభువును సేవించడం ఉత్తమం. అంతేగాని దుర్మార్గుడైన, దురాలోచనా పరుడైన, అహంకార, మమకారాలకు లోనైన, రాజును సేవిస్తే ఎన్నో ఆపదలు కలుగుతాయి. అధికారమదంతో, ఐశ్వర్యమదంతో కూడిన రాజును సేవించడం కంటే అరణ్యంలో నివసించడం ఉత్తమం.

రామాయణంలో శ్రీరాముడు ఆదర్శ ప్రభువు. ధర్మాత్ముడు. అలాంటి శ్రీరాముడిని ఆశ్రయించినవారందరు ఉత్తమగతులను పొందారు. సుఖంగా జీవించారు. విభీషణుడు కూడా రాజ్యాన్ని పొందాడు. భారతంలో కర్ణుడు దుష్టుడైన దుర్యోధనుడిని

సేవించడం వల్ల సర్వనాశనం అయినాడు. ఎన్నో కష్టాలను పొందాడు. ప్రస్తుత సమాజంలో కూడా అవినీతిపరులైన నాయకులను సేవించడం వల్ల అధికారులు కష్టాలను పొందుతున్నారు. అందువల్ల నీతిమంతులైన ప్రభువులను సేవించాలి గాని అధర్మపరులైన, అవినీతిపరులైన ప్రభువులను సేవించకూడదు. దానికంటే అరణ్యంలో జీవించడం ఉత్తమం.

**16. 'ప్రతివాళ్ళూ ప్రశ్నించారు చరిత్రసాగిన క్రమాన్ని' అని స్త్రీల గురించి రచయిత్రులు ఎందుకు పేర్కొన్నారు ?**

**(మా ప్రయత్నం - ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపు దొరకదు. సంప్రదాయ చరిత్రకారులు స్త్రీలను చరిత్రలో అక్కడక్కడా పౌడర్ అద్దినట్లు అద్దుతుంటారు. దానిని స్త్రీల ఉద్యమం ప్రశ్నిస్తూనే ఉంది. దేశం కోసం, తమ కోసం ఒక సమూహంగా స్త్రీలు చేసిన పోరాటాలకూ, పడిన సంఘర్షణలకూ, సాధించిన విజయాలకూ గుర్తింపు దొరకదు. చరిత్ర అనే జగన్నాథ రథచక్రాల క్రింద వాళ్ళ సామూహిక ఉనికి తునాతునకలై పోతుంది. దానితో కొన్ని విజయాలు సాధించిన స్త్రీలను ఒక్కొక్కరుగా తల్చుకుని వాళ్ళ శక్తికి ఆశ్చర్యపడతారు. అట్లాంటి శక్తిమంతులు అరుదుగా ఉంటారని అలాంటి స్త్రీలను చరిత్ర గుర్తించదు. మొత్తం సామాజికాభివృద్ధి క్రమంలో విడదీయలేని భాగంగా స్త్రీలను చూడకుండా, వారి జీవిత గాథలను చదువుతారు. స్త్రీలకు చరిత్రలో స్థానం లేదనీ, ఉన్నా చరిత్ర స్త్రీల ప్రాతినిధ్యాన్ని ప్రతిబింబించే చరిత్ర కాదనే విమర్శ. స్త్రీల ఉద్యమం పెడుతున్నా పట్టించుకోవడం లేదు. అందువల్లనే రచయిత్రులు "ప్రతివాళ్ళూ ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని" అని పేర్కొన్నారు.

**17. 'శతకం' - అనే ప్రక్రియను వివరించండి.** **(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియలలో 'శతకం' ఒకటి. ఇందులో వంద పద్యాలు ఉంటాయి. కొన్నింటిలో వందకుపైగా పద్యాలు ఉంటాయి. శతకాల్లో మకుటం ప్రధానంగా ఉంటుంది. కొన్ని శతకాల్లో మకుటం లేకుండా పద్యాలు ఉంటాయి. ఏ పద్యానికాపద్యమే స్వతంత్ర భావాన్ని కలిగి ఉంటుంది. నీతి, ధర్మం, సత్యం, భక్తి, వైరాగ్యం మొదలైన విషయాలను బోధిస్తాయి. సుమతీ శతకం, వేమన శతకం మొదలైనవి శతక గ్రంథాలుగా పేర్కొనవచ్చు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. కోపం కారణంగా వ్యాసుడు కాశీనగరాన్నే శపించాలనుకున్నాడు కదా ! 'కోపం - మనిషి విచక్షణను నశింపజేస్తుంది' అనే అంశం గురించి వ్రాయండి.** **(భిక్ష - శ్రీనాథుడు)**

**జ.** మానవుల్లో చాలా ప్రమాదకరమైన దుర్గుణం కోపం. ఇది మానవుడిని ఎప్పుడూ ప్రశాంతంగా ఉండనీయదు. ఆత్మీయుల అనురాగానికి, సోదరుల మధ్య, స్నేహితుల మధ్య ఆత్మీయతా అనుబంధాలు దెబ్బతీయడానికి, సామర్థ్యం దెబ్బతినడానికి ....... ఇలా కోపం ఎన్నో అనర్థాలను కలిగిస్తుంది. ఇలాంటి కోపాన్ని అధిగమిస్తే ఎన్నో అద్భుత విజయాలను పొందవచ్చు. ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

కోపం వల్ల వ్యక్తి తన ఆలోచనా శక్తిని కోల్పోతాడు. మంచి చెడుల విచక్షణను కోల్పోయి మృగంగా మారుతాడు. చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించుకోలేకపోతాడు. మితిమీరిన కోపం తనకు, తనవారికి అనర్థాలను కలిగిస్తుంది. అందుకే "తన కోపమె తన శత్రువు - తన శాంతమె తనకు రక్ష" అని సుమతీకారుడు అంటాడు.

కోపం రావడానికి ఎన్నో కారణాలు ఉంటాయి. మనం కోరుకున్నది దొరక్కపోవడం, కోరుకున్నది లభించకపోవడం, ఇష్టం లేనిది జరగడం, మాటకు మాట ఎదురు చెప్పడం, చెప్పిన మాటను ధిక్కరించడం, తన అంచనాలు తలక్రిందులు కావడం ..... ఇలాంటివి ఎన్నో కారణాలుగా చెప్పవచ్చు. కోపం వల్ల మానవుడు నిగ్రహాన్ని కోల్పోతాడు. క్షణికమైన కోపం వల్ల చిక్కుల్లో పడవలసి వస్తుంది. ఆత్మీయులందరూ క్రమంగా దూరమౌతారు. అభిమానించే వ్యక్తులు దొరకరు. సమస్యల నుండి దూరంగా పారిపోవలసి వస్తుంది.

సర్వ అనర్థాలకు కారణమైన ఈ కోపాన్ని తగ్గించుకోవడానికి మానవుడు ప్రయత్నించాలి. అందుకోసం మనం కొన్ని చర్యలను చేపట్టాలి. వాటిలో కొన్ని :

1. అనవసరపు విషయాలను మరచిపోయి, ఇతరులను క్షమించే గుణాన్ని అలవరచుకొనండి.
2. అనవసరంగా నోరు పారేసుకోకండి. ఇతరులను నిందించడం తగ్గించుకోండి.

3. మాటకు మాట ఎదురు చెప్పడం తగ్గించుకొనండి. ఆలోచించి మాట్లాడండి.
4. చిరునవ్వుతో అందరినీ స్నేహితులుగా మార్చుకొనండి.
5. ఇతరులను చూచి అసూయ పడకండి. ఇతరులు తెలిసో, తెలియకో నిందించినా వారిపై తిరగబడి మాట్లాడకండి.
6. వివేకాన్ని కోల్పోకుండా పరిస్థితులను అవగాహన చేసుకొని తన తప్పులను తెలుసుకోవాలి.

**(లేదా)**

**శతకపద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి - విమర్శిస్తాయి. వివరించండి.**

**(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** తెలుగు సాహిత్యంలో శతక సాహిత్యానికి సమున్నతమైన స్థానం ఉంది. శతక కవులు వివిధ అంశాలపై పద్యాలను రాసి, ప్రజల్లో చైతన్యం కల్గించారు. శతకపద్యాలు జగతిని జాగృతం చేశాయి.

శతకపద్యాల్లో శతక కవుల అనుభవసారం ఉంటుంది. ఈ శతక పద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి. సమకాలీన సాంస్కృతిక వైవిధ్యాన్ని తెలుపుతాయి. భక్తిలోని అంతరంగాన్ని ఆవిష్కరిస్తాయి.

వేమన పద్యాలు సమాజంలోని కుళ్ళును, అసమానతలను విమర్శిస్తాయి. కులమత పరమైన మూఢ విశ్వాసాలను తేటతెల్లం చేశాయి. భాస్కర శతక పద్యాలు దృష్టాంతాలంకారంతో చక్కని విషయాలు అందించాయి. అల్లే తేటతెలుగుతో కూడిన కరుణశ్రీ గారి తెలుగుబాల శతకపద్యాలు సమకాలీన అంశాల్ని స్పృశించాయి. శ్రీకాళహస్తీశ్వర శతకపద్యాలు అలనాటి రాజుల దురహంకారాన్ని కళ్లకు కట్టినట్లుగా తెలిపాయి. ఈ విధంగా శతకపద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి. విమర్శిస్తాయి.

**19. నేడు పల్లెలు నిరాదరణకు గురౌతున్నాయి. దీనిని సమర్థిస్తారా ? లేదా ? (జానపదుని జాబు - డా॥ బోయి భీమన్న)**

**జ.** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు. ఆధునిక కాలంలో పల్లెలు కన్నీళ్ళు పెడుతున్నాయి. ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్తున్నారు. రైతులు తమకు గిట్టుబాటు ధరలు లభించక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. విద్యా సౌకర్యాలు లేక నిరక్షరాస్యులుగా మారుతున్నారు. ఈ కారణాలతో పల్లెలు నిరాదరణకు గురవుతున్నాయని చెప్పక తప్పదు.

పల్లె ప్రజలు కష్టపడి పనిచేస్తారు. కూలి దొరక్కపోతే పస్తులుంటారు. రాత్రింబగళ్ళు కష్టించి పంటలు పండిస్తారు. పచ్చని పంటపొలాలను కంటికి రెప్పలా కాపాడుతారు. అయినా ప్రభుత్వాధికారులు రైతులను పట్టించుకోరు. ప్రకృతి వైపరీత్యాల్లో పంటలను కోల్పోతే పట్టించుకునే దిక్కులేదు.

బాలబాలికలు చదువులు మానేసి పరిశ్రమల్లో బాలకార్మికులుగా చేరుతున్నారు. అమూల్యమైన బాల్యాన్ని వ్యర్థం చేసుకుంటున్నారు. ఇది విచారింపదగిన విషయం. పల్లెల్లో అభివృద్ధి వెలుగులు వెలగాలి. దీనికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయాలి. రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించాలి. పల్లె ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించాలి. అప్పుడే పల్లెలు స్వయం సమృద్ధిని సాధిస్తాయి.

**(లేదా)**

**"ఈ స్త్రీలందరు ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలచుకుంటే మా గుండెలు బరువెక్కాయి" అనడంలో పీఠికాకర్తల ఆంతర్యం ఏమిటి ? (మా ప్రయత్నం - ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** చరిత్రలో స్త్రీలకు సముచితమైన స్థానాన్ని మన చరిత్రకారులు కల్పించలేకపోయారు. పితృస్వామ్య వ్యవస్థ గల మనదేశంలో ఈ పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. స్త్రీలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నా వారిని గుర్తించేవారు లేరు. వారికి సముచితమైన ప్రాధాన్యాన్ని ఇచ్చేవారు కరువయ్యారు. పోరాటాలు, ఉద్యమాలు చేసినా, చివరకు ప్రాణ త్యాగాలు చేసినా మన చరిత్రకారులు వారికి ప్రాధాన్యం ఇవ్వరు. పురుషాధిక్య సమాజంలో ఇలాంటి దుశ్చర్యలు జరగడం అత్యంత బాధాకరంగా భావించవచ్చు.

సామాన్యంగా చరిత్ర నిర్మాతలుగా స్త్రీలకు గుర్తింపులేదు. సంప్రదాయ చరిత్రకారులు స్త్రీలను చరిత్రలో అక్కడక్కడా పౌడర్ అద్దినట్లు అద్దుతుంటారు. దాన్ని స్త్రీల ఉద్యమం గట్టిగా ప్రశ్నిస్తూనే ఉంది. దేశం కోసం, రాష్ట్రం కోసం, తమ కోసం, భుక్తి కోసం, భూమి కోసం ఒక సమూహంగా స్త్రీలు చేసిన పోరాటాలకు, పడిన సంఘర్షణలకు, సాధించిన విజయాలకూ గుర్తింపు దొరకడం లేదు. ఈనాడు స్త్రీలు ఒక చైతన్య ప్రవాహంలా ఉన్నారు. స్త్రీల చైతన్య ప్రవాహపు వేగం, జీవం, ఆ

ప్రవాహ క్రమంలోని మార్పులూ అన్నీ ఒక కొత్త విషయాన్ని లోకానికి తెలియజేస్తున్నాయి. మన స్త్రీలకు ఇంత మంచి సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక వారసత్వం మనకుందని గర్వంగా చెప్పుకోవచ్చు. ఈ స్త్రీలందరూ కలిసి ఈ చరిత్రను నిర్మించారని తలచుకుంటే గుండెలు బరువెక్కుతాయి. వాస్తవ జీవిత ప్రతికూల పరిస్థితులతో తలపడుతూ, కొత్త జీవన విధానాలను కనుగొనడానికి ఎన్ని కఠిన పరీక్షలకు గురయ్యారో తల్చుకుంటే ఆ సామాన్యుల సాహసం అసామాన్యమనిపిస్తుంది. నూతన చరిత్ర నిర్మాణానికి ఆ స్త్రీలందరూ ఎంతో మూల్యం చెల్లించి ఉంటారు. వారు జీవితాలను త్యాగం చేసి ఉంటారు. అందువల్లనే పీఠికాకర్తలు “ఈ స్త్రీలు ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలచుకుంటే మా గుండెలు బరువెక్కాయి” అని అన్నారు.

## III. భాషాంశాలు

**20. శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి.**

**జ.** ఇందులో ఉపమాలంకారం ఉంది.

**లక్షణం :** ఉపమాన ఉపమేయాలను మనోహరంగా వర్ణించి చెప్పినట్లైతే అది ఉపమాలంకారం.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**యవమానంబు ఘటింపరాదిది మదీయాదర్శ మస్మచ్ఛమూ**

**జ.**

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| యవమా | నంబుఘ | టింపరా | దిదిమ | దీయాద | ర్శమస్మ | చ్ఛమూ |

ఇది మత్తేభ వృత్తానికి చెందిన పద్యపాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.
2) ప్రతిపాదంలో 20 అక్షరాలు ఉంటాయి.
3) ప్రతిపాదంలో స, భ, ర, న, మ, య, వ అనే గణాలు ఉంటాయి.
4) 14వ అక్షరము యతి స్థానం.
5) ప్రాస నియమము కలదు.

**(లేదా)**

**వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్చ౦బు**

**జ.**

| న | జ | భ | జ | జ | జ | ర |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| వడిగొ | నితేకు | లుప్పతి | లవాలి | నకేస | రముల్ద | లిర్చ౦బు (పోవ) |

ఇది చంపకమాలకు చెందిన పద్యపాదము.

**లక్షణాలు :**

1) ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.
2) ప్రతిపాదంలో 21 అక్షరాలు ఉంటాయి.
3) ఇందులో న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలు ఉంటాయి.
4) 11వ అక్షరము యతి స్థానం.
5) ప్రాస నియమము కలదు.

**22. మాత సాన్నిధ్యంలో నివసించాలి. గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.**

**సమీపం, దూరం, సాంగత్యం.**

**జ.** సమీపం

**23. కార్ముకం ధరించి యుద్ధం చేయాలి. గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

**జ.** ధనుస్సు

**24. విపినంలో నిప్పు విజృంభించింది. గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.**

**ఎ) అరణ్యం, ఆరవం. బి) ఆమడం, ఆమని. సి) వనం, కాననం. డి) విలోమం, విశ్రాంతి.**

**జ.** సి) వనం, కాననం.

**25. గృహం సుందరంగా ఉంది. సదనంలో బంధువులు ఉంటారు. నికేతనంలో ఆనందం ఉండాలి.**
**పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.**

**జ.** గృహం, సదనం.

**26. దేశభాషలందు తెలుగు లెస్స. గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.**

**జ.** బాగు, శ్రేష్ఠము.

**27. చిత్రగ్రీవం అందమైన పక్షి. గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.**

**జ.** చిత్రమైన వర్ణములతో కూడిన గ్రీవం (కంఠం) కలది.

**28. పుష్పం వికసించింది. గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన వికృతి పదాన్ని గుర్తించి రాయండి.**

**పూవు, పోవు, పావు.**

**జ.** పూవు

**29. విన్నానం సంపాదించాలి. గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదాన్ని రాయండి.**

**జ.** విజ్ఞానం

**30. మేమంతా ఉత్సవం దర్శించాము. గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.**

**జ.** మేము + అంతా

**31. శరచ్చంద్రికలు ఆహ్లాదాన్ని కలిగించాయి. గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.**

**జ.** శ్చుత్వసంధి.

**32. కందుకూరి వితంతు వివాహం జరిపించాడు. గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.**

**జ.** షష్ఠీతత్పురుష సమాసం.

**33. క్రింది వాక్యంలో ద్వంద్వ సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.**

**సూర్యచంద్రులు జగతికి ప్రత్యక్ష దైవాలు.**

**జ.** సూర్యచంద్రులు.

✦✦✦✦

GUESS PAPER 9

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – I

## FIRST LANGUAGE

A.P.

**Time : 2.45 Hours] [Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి. (1 × 4 = 4 మా.)**

సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ
న్గరువపుసూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్.

(లేదా)

వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మనిపిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లు ఘల్లునన్

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి, భావం రాయండి. (1 × 4 = 4 మా.)**

"శివరాజంతట .......................... సైరింపుమీ !"

(లేదా)

నీరము తప్తలోహము .............................. నుత్తము గొల్చువారికిన్.

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (4 × 1 = 4 మా.)**

మానవ జీవితంలో నీతి అనేది చాలా ముఖ్యమైన విషయం. ప్రతి మనిషికీ సంపాదన ఎంత ముఖ్యమో, పరోపకారం కూడా అంతే ముఖ్యం. లోభం అనేది ఉండకూడదు. లోభత్వం వల్ల తనకు కాని, ఇతరులకు కాని ప్రయోజనం ఉండదు. 'పిల్లికి బిచ్చం పెట్టనివాడు' అనే సామెత లోభిని దృష్టిలో పెట్టుకొని వచ్చిందే. మనం లోభం లేకుండా మన మిత్రులకు సహాయం చేయాలి.

**ప్రశ్నలు :**

3. 'పరోపకారం' ఏ సంధి ?
4. 'లోభి' అంటే ?

5. 'సామెత'కు పర్యాయపదాలు ఏవి ?
6. ఎవరికీ ప్రయోజనకారి కానిదేది ?

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **(1 × 4 = 4 మా.)**

పొదలి యొండొండ దివియును భువియు దిశలుఁ
బొదివి కొని యుండు చీఁకటి ప్రోవు వలన
మిక్కుటంబుగఁ గాటుక గ్రుక్కినట్టి
కరవటంబన జగదండ ఖండ మమరె.

ప్రశ్నలు :

7. విశ్వమంతా ఎలా కనిపించింది ?
8. 'ఆకాశం' అనే అర్థం కల పదం పై పద్యంలో గుర్తించండి.
9. ఈ పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి.
10. 'కరవటంబు' అనగా ఏమిటి ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. అమరావతిని వృద్ధిపరచిన రాజవంశాలేవి ?
12. ఈ రోజుల్లో మనుషుల్లో స్వార్థం ఎందుకు పెరుగుతుంది ?
13. లోకంలో చీకటి అలుముకున్న సందర్భాన్ని కవి ఎలా వర్ణించాడు ?
14. 'సతీ సావిత్రి' గురించి రాయండి.
15. 'బోయి భీమన్న' గురించి రాయండి.
16. 'అమరావతి' పాఠ్యభాగ నేపథ్యం రాయండి.
17. 'మాతృభావన' పాఠ్య ప్రక్రియను రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. శతక పద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి - విమర్శిస్తాయి - వివరించండి.

(లేదా)

'సముద్ర లంఘనం' పాఠంలో కవి చాతుర్యాన్ని విశ్లేషించండి.

19. 'ధన్యుడు' పాఠంలోని కథన విధానాన్ని, రచయిత రచనా విధానాన్ని ప్రశంసిస్తూ రాయండి.

(లేదా)

'స్త్రీలే ప్రధానమైన చరిత్ర నిర్మాతలు' - సమర్థించండి.

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

20. "అప్పుడు మా కులం వారిని ఆడవద్దన్నారు.
తర్వాత అన్ని కులాల వారిని ఆడవచ్చన్నారు." - ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**

21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

పిఱికికి దళవాయి తనముఁ బెట్టకు సుమతీ !

(లేదా)

మాధుకర భిక్ష బ్రాహ్మణ మందిరముల.

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. రైతు అరక భుజాన వేసుకొని బయలుదేరాడు.
గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.
నాగలి; కాడి; కొరడా

23. మృషలు పల్కడం మానుకో.
గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. 'నీ ఆదేశమును పాటించేవారు లేరు'.
గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.

ఎ) మాట, పాట బి) ఉత్తరువు, ఆనతి
సి) ఆజ్ఞ, ఎస్టేట్ డి) వినతి, ఉపదేశం

25. పుస్తకాలే విద్యార్థులకు కరదీపికలై, కోటి దివ్వెల కాంతులతో ప్రకాశిస్తాయి.
పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.

26. తప్పు చేయడం మానవులోని లోపం.
గీతగీసిన పదాలకి సరైన నానార్థ పదం రాయండి.

27. నృపతులు పోయారు. రాజ్యాలు పోయాయి.
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. ఆలోచన తిరంగా ఉండాలి.
గీతగీసిన పదానికి సరైన ప్రకృతి పదాన్ని రాయండి.

29. ఘీంకారం చేసే ఏనుగుకు ఎదురువెడితే ప్రమాదం.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరియైన వికృతి పదాన్ని రాయండి.
గీకారం; గీక; గర్జన

30. దేశానికి పట్టుకొమ్మలు పల్లెటూళ్ళే.
గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.

31. ఏది ఏమయినను అనుకొన్నది సాధించాలి.
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

32. మృదుమధురంగా మాట్లాడాలి.
గీతగీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.

33. బాలుడి నుండి గోపాలుని వరకూ అందరూ యోగ్యులే.
గీతగీసిన వాక్యాన్ని సమాసపదంగా రాయండి.

# GUESS PAPER – 9 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. ప్రతిపదార్థాలు :**

**సురుచిరతారకా .................. పశ్చిమదిక్తటంబునన్.** **(వెన్నెల - ఎఱ్ఱన)**

సురుచిరతారకాకుసుమ శోభి నభోంగణ భూమిన్;

**జ.** సురుచిర = మంచి అందమైన

తారకా = నక్షత్రాలనే (చుక్కలనే)

కుసుమ = పూలచే

శోభి = అలంకరింపబడిన

నభః = ఆకాశమనే

అంగణభూమిన్ = రంగస్థలం (వేదికపైన)

కాలమన్

(కాలము + అన్) = కాలము అనే

గరువపు సూత్రధారి;

గరువపు = గొప్ప

సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు) (నాటకం ఆడించేవాడు)

దిక్పతికోటిముందటన్;

దిక్పతికోటి = దిక్పాలకుల సమూహం

ముందటన్ = ముందు (ఎదుట)

సరసము + కాన్ = రసవంతముగా

నటింపగన్ = నటించడానికి (నాట్యం చేయడానికి సిద్ధపడిన)

నిశాసతికిన్ = రాత్రి అనే స్త్రీకి (అడ్డంగా)

ఎత్తిన = నిలిపిన (పట్టిన)

క్రొత్తతోఁపు పెందెర;

క్రొత్త = క్రొత్తదైన

తోఁపు = ఎఱ్ఱని రంగు గల (తోపు రంగు గల)

పెందెర (పెను + తెర) = పెద్ద తెర

అనన్ = అన్నట్లుగా

పశ్చిమ దిక్తటంబునన్;

పశ్చిమదిక్ = పడమటి దిక్కు యొక్క

తటంబునన్ = తీరంలోని

సాంధ్య నవదీధితి;

సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)

నవదీధితి = కొత్త వెలుగు

ఒప్పెన్ = ప్రకాశించింది

**(లేదా)**

**వేదపురాణ శాస్త్ర .......... ఘల్లు ఘల్లనన్** **(భిక్ష - శ్రీనాథుడు)**

వేదపురాణ శాస్త్ర పదవీ నదవీయసి యైన;

**జ.** వేద = వేదముల యందు

పురాణ = పురాణముల యందు

శాస్త్ర = శాస్త్రముల యందు ప్రతిపాదింపబడిన

పదవీ = జ్ఞానమునకు

నదవీయసియైన

(న + దవీయసి + ఐన) = మిక్కిలి దూరము నందు లేని (దగ్గరగా నున్న)

పెద్ద ముత్తైదువ = పెద్దదైన పురంధ్రి

కాశికా నగర హాటిక పీఠ శిఖాధిరూఢ;

కాశికా నగర = కాశీ నగరము అనెడి

హాటక పీఠ = స్వర్ణ పీఠము యొక్క

శిఖా = శిఖరమందు

అధిరూఢ = అధిరోహించియున్న

అయ్యాదిమ శక్తి

(ఆ + ఆదిమ శక్తి) = ఆ ఆది శక్తి స్వరూపిణి యైన అన్నపూర్ణాదేవి;

హస్తసంజ్ఞాదర లీలన్;

హస్తసంజ్ఞా = చేతి సంజ్ఞ యందు వెల్లడి యవుతున్న

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదర | = | ఆదరముతో కూడిన | ఘల్లు ఘల్లనన్ | = | గల్లు గల్లుమని శబ్దము చేయుచుండగా |
| లీలన్ | = | విలాసముతో | సంయమివరా | = | ఓ మునీశ్వరా ! |
| రత్న ఖచితా భరణంబులు; | | | ఇటురమ్ము + అని | = | ఇటు రమ్మని |
| రత్న | = | రత్నములతో | పిల్చెన్ | = | పిలిచింది |
| ఖచిత | = | పొదుగబడిన (కూడిన) | | | |
| ఆభరణంబులు | = | నగలు (చేతిగాజులు) | | | |

**2. పద్యపూరణలు - భావాలు :**

**"శివరాజంతట .......................... సైరింపుమీ !"** **(మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** శివరాజంతట మేల్ముసుంగుc దెరలో - స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిc బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱcగc జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ !"

**భావం :** శివాజీ మహారాజు అప్పుడు మేలు ముసుగు తెరలో దట్టమైన నీలి మేఘం వెనుక ఉన్న మెరుపు తీగవంటి యవన కాంతను భక్తి గౌరవాలతో చూస్తూ ఇలా అన్నాడు " స్త్రీలు శుభప్రదమైన ఈ హైందవ భూమిపై సంచరించే పుణ్యదేవతలు. అమ్మా ! మా తప్పును మన్నింపుము."

**(లేదా)**

**నీరము ............................. నుత్తము గొల్చువారికిన్.** **(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోcబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
బౌరుష వృత్తులి ట్లదము మధ్యము నుత్తము గొల్చువారికిన్.

**భావం :** కాల్చిన ఇనుము మీద నీళ్ళుపడితే, ఆవిరైపోయి, పేరు లేకుండా పోతాయి. ఆ నీళ్ళే తామరాకుపైన పడితే, ముత్యమువలె కన్పిస్తాయి. ఆ నీళ్ళే ముత్యపు చిప్పలలో పడితే, మణులవలె (ముత్యములవలె) మారతాయి. అలాగే మనిషి అధముడిని సేవిస్తే తాను కూడా అధముడు ఔతాడు. మధ్యముడిని సేవిస్తే, మధ్యముడు ఔతాడు. ఉత్తముడిని సేవిస్తే, తాను కూడా ఉత్తముడౌతాడు.

**పరిచిత గద్యంపై ప్రశ్నలు - జవాబులు :**

**3. 'పరోపకారం' ఏ సంధి ?**

**జ.** గుణసంధి.

**4. 'లోభి' అంటే ?**

**జ.** పిసినారి / పిసినిగొట్టు

**5. 'సామెత'కు పర్యాయపదాలు ఏవి ?**

**జ.** లోకోక్తి, నానుడి, సామ్యోక్తి.

**6. ఎవరికీ ప్రయోజనకారి కానిదేది ?**

**జ.** లోభత్వం.

**పరిచిత పద్యంపై ప్రశ్నలు, జవాబులు :**

**7. విశ్వమంతా ఎలా కనిపించింది ?**

**జ.** నల్లగా.

**8. 'ఆకాశం' అనే అర్థం కల పదం పై పద్యంలో గుర్తించండి.**

**జ.** దివి.

**9. ఈ పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి.**

**జ.** ఉత్ప్రేక్షాలంకారం.

**10. 'కరవటంబు' అనగా ఏమిటి ?**

**జ.** బరిణె.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. అమరావతిని వృద్ధిపరచిన రాజవంశాలేవి ? (అమరావతి - రచయితల బృందం)**

**జ.** శాతవాహన వంశ రాజుల మొదటి రాజధాని ప్రతిష్టానపురం.వీరు క్రీ.శ. 1వ శతాబ్దంలో తూర్పు దిశగా విస్తరించి, తరువాత కృష్ణానదీ తీరంలో ఉన్న అమరావతిని రాజధానిగా చేసికొని, క్రీ.శ. 220 వరకు పరిపాలించారు. గౌతమీపుత్రశాతకర్ణి. పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి మొదలయిన శాతవాహన రాజుల కాలంలో అమరావతి ఎంతో అభివృద్ధిని పొందింది.

తరువాతి కాలంలో ఇక్ష్వాకులు, పల్లవులు, చాళుక్యులు, విష్ణుకుండినులు కూడా అమరావతిని అభివృద్ధి చేశారు. విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు కొండపల్లిని జయించి అమరావతిలో అమరలింగేశ్వర స్వామిని దర్శించి, విలువైన కానుకలు సమర్పించాడు.

తరువాత క్రీ.శ. 1798లో స్థానిక జమీందారు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడుగారు అమరావతిని గొప్ప రాజధాని నగరంగా తీర్చిదిద్దారు.

**12. ఈ రోజుల్లో మనుషుల్లో స్వార్థం ఎందుకు పెరుగుతుంది ?**

**జ.** మనిషికి కొంత వరకూ "స్వార్థం" ఎప్పుడూ ఉంటుంది. 'స్వార్థం' ఉండాలి కూడా. అయితే ఇతరులకి నష్టం కల్గించి, తన హితాన్ని మాత్రమే కోరుకొనే స్వార్థం, నేడు పెరిగింది. దీనికి మన చుట్టూ ఉన్న సమాజం, రాజకీయాలే కారణం అని చెప్పాలి.

రాజకీయ నాయకులు అవినీతితో, స్వార్థంతో, డబ్బులు అపారంగా సంపాదిస్తున్నారు. దానితో స్వార్థ బుద్ధి ఉండడం తప్పుకాదన్న భావం, నేటి వారిలో పెరిగిపోయింది.

**13. లోకంలో చీకటి అలుముకున్న సందర్భాన్ని కవి ఎలా వర్ణించాడు ? (వెన్నెల - ఎఱ్ఱన)**

**జ.** కవి ఎఱ్ఱాప్రెగ్గడ 'వెన్నెల' పాఠంలో చీకటి యొక్క వ్యాప్తిని ఇలా వర్ణించాడు. సంధ్యాకాలం తరువాత చీకట్లు లోకమంతా వ్యాపించాయి. ఆ చీకటిలో భూమి, ఆకాశం, దిక్కులు, అన్నీ ఒకటిగా కలిసిపోయాయి. అప్పుడు బ్రహ్మాండ ఖండము, కాటుక నింపిన పెద్ద బరిణె ఏమో అన్నట్లు ఉంది. అంటే అధికమైన చీకట్ల రాశి వల్ల, దిక్కులు, భూమి, ఆకాశం ఒకదానిలో ఒకటి కలిసి పోయాయి. విశ్వము బాగా కాటుక నింపిన బరిణె ఏమో అన్నట్లు నల్లగా కనిపించిందని కవి వర్ణించాడు.

**14. 'సతీ సావిత్రి' గురించి రాయండి. (మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** ఈమె సావిత్రీదేవి వరముతో అశ్వపతికి పుట్టింది. ఈమె విద్యాగుణసంపన్నుడు అయిన ద్యుమత్సేనుని పుత్రుడు సత్యవంతుని వరించింది. సత్యవంతుని ఆయుష్షు మరొక సంవత్సరము మాత్రమే ఉందని నారదుడు ఈమెకు చెప్పినా, సావిత్రి అతడినే పెండ్లాడింది. సావిత్రి భర్తతో అరణ్యానికి వెళ్ళి భర్తకు సేవ చేసేది. భర్త ఆయుష్షు తీరిపోతోందని తెలిసి, సావిత్రి ఉపవాసాలు చేసింది. ఒకనాడు భర్త వద్దన్నా మానక అతనితో అడవికి వెళ్ళింది. సత్యవంతుడు సావిత్రి తొడపై పడుకొని విశ్రాంతి తీసికొంటున్నాడు. యముడు వచ్చి సత్యవంతుని ప్రాణాలు తీసికొని వెడుతున్నాడు. యముని వెనుక సావిత్రి వెళ్ళింది. యముడు సావిత్రిని రావద్దని, ఆమెకు ఎన్నో వరాలు ఇచ్చాడు. చివరకు సావిత్రి పతిభక్తికి మెచ్చి, యముడు ఆమెకు ఆమె భర్త ప్రాణాలను వరంగా ఇచ్చాడు.

**15. 'బోయి భీమన్న గురించి రాయండి. (జానపదుని జాబు - డా॥ బోయి భీమన్న)**

**జ.** బోయి భీమన్నగారు1911 - 2005 మధ్యకాలంలోని వాడు. గాంధీజీ, అంబేద్కర్ బోధనలతో ప్రభావితుడై, అస్పృశ్యతను తన రచనల ద్వారా పోగొట్టాలని సుమారు 70 రచనలు చేశాడు.

భారత ప్రభుత్వం భీమన్నగారికి 1973లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్ బిరుదుల నిచ్చింది. 'గుడిసెలు కాలిపోతున్నాయ్' అన్న వీరి రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. భీమన్నగార్కి ఆంధ్ర విశ్వవిద్యాలయం "కళాప్రపూర్ణ" అనే బిరుదు రూపంలో గౌరవ డాక్టరేటును ఇచ్చింది.

భీమన్నగారు బడుగుల, దళితుల జీవితాల గురించి రాసిన గొప్ప విద్యావేత్త, రచయిత, జర్నలిస్టు.

**16. 'అమరావతి' పాఠ్యభాగ నేపథ్యం రాయండి. (అమరావతి - రచయితల బృందం)**

**జ.** ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధానిగా 'అమరావతి' నిర్మితమౌతోంది. చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక నేపథ్యం గల అమరావతి గురించి ఈనాటి ఆంధ్రులు తెలుసుకోవలసిన అవసరం ఉంది. మనకు రాజధానీ నగరపు పూర్వ వైభవాన్ని తెలియజేయడమే ఈ పాఠ్యాంశం ముఖ్య ఉద్దేశ్యం.

**17. 'మాతృభావన' పాఠ్య ప్రక్రియను రాయండి. (మాతృభావన - డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.** ఈ పాఠము "చారిత్రక కావ్య" ప్రక్రియకు చెందింది. చరిత్ర ఆధారంగా రచించిన కావ్యాన్ని "చారిత్రక కావ్యం" అంటారు. ఈ పాఠం డా॥ గడియారం వేంకటశేషశాస్త్రిగారు రచించిన 'శ్రీ శివభారతము' తృతీయాశ్వాసంలోది.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. శతక పద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబిస్తాయి - విమర్శిస్తాయి - వివరించండి.**

**(శతక మధురిమ - శతక కవులు)**

**జ.** ప్రాచీన తెలుగు సాహిత్యంలో శతక సాహిత్యానికి సమున్నతమైన స్థానం ఉంది. శతక కవులు వివిధ అంశాలపై చక్కని పద్యాలను రచించారు. సమాజంలో నైతిక విలువల్ని పెంచడానికి ప్రయత్నించారు. శతకపద్యాలు జనాన్ని జాగృతం చేస్తాయి.

శతక కవులు తమ అనుభవ సారాన్ని మథించి తేటతెలుగు పద్యాలను రచించారు. వేమన వంటి ప్రజాకవులు ప్రజల్లోని మూఢనమ్మకాలను తొలగించారు. కొంతమంది శతక కవులు సంఘసంస్కరణోద్యమానికి ఆయుధంగా చేసుకున్నారు. మారద వెంకయ్య వంటి శతక కవులు చక్కని దృష్టాంతాలతో శతక పద్యాలను రచించారు. తెలుగుబాల, సుమతీశతక పద్యాలు పిల్లలలో నీతి వర్తనను కల్గించాయి. శ్రీకాళహస్తీశ్వర శతకం, దాశరథి శతకం వంటి శతకాలు ప్రజల్లో భక్తితత్పరతను కల్గించాయి. రాజుల దురహంకారాన్ని ధూర్జటి కళ్ళకు కట్టినట్లుగా శతక పద్యాల్లో చెప్పాడు. పోతులూరి వీరబ్రహ్మం వంటి వారు సమకాలీన రుగ్మతలను తేటతెల్లం చేశారు. ప్రజల కళ్ళు తెరిపించారు.

**(లేదా)**

**'సముద్ర లంఘనం' పాఠంలో కవి చాతుర్యాన్ని విశ్లేషించండి. (సముద్రలంఘనం - అయ్యలరాజు రామభద్రుడు)**

**జ.** సముద్రలంఘనం పాఠం అయ్యలరాజు రామభద్రుడు రచించిన 'రామాభ్యుదయం' ప్రబంధములోనిది. ఈ కవి గొప్ప కవితాచాతుర్యం కలవాడు. గొప్ప భావకుడు, మంచి కవితాశక్తి కలవాడు. ఆలంకారిక సిద్ధహస్తుడు.

ఈ పద్యాలలో స్వభావోక్తి, ఉత్ప్రేక్షాలంకారాలు చక్కగా ఉన్నాయి. హనుమంతుడు ఎగరడానికి ముందు చేసిన చేష్టల వర్ణన, చక్కని స్వభావోక్తిలో ఉంది. హనుమంతుడి అడుగులకు కంపించి ఎగిరిన సెలయేళ్ళ జలాలు, ఆకాశం ఎత్తు ఎగిరి దావాగ్నులను, వానరుల మనస్సులలోని తాపాన్ని చల్లార్చాయని కవి చక్కగా చెప్పాడు.

హనుమంతుడు ఎగిరినప్పుడు వచ్చిన పిక్కలగాలికి సముద్రం రెండుగా లోతుగా చీలి పోయిందట. అప్పుడు అది ఆ రాముని క్రోధరసాన్ని లంకకు చేరడానికి తవ్విన కాలువలా, సేతు నిర్మాణానికి తవ్విన పునాదిలా, హనుమంతుడిని చూడ్డానికి శేషుడు వచ్చి తలుపు తెరిచిన బిలమందిరంలా ఉందని, అద్భుతమైన ఉత్ప్రేక్షలు ఇక్కడ కవి ప్రయోగించాడు.

రామభద్రకవి ఊహాశక్తికి జోహార్లు అర్పిద్దాం.

**19. 'ధన్యుడు' పాఠంలోని కథన విధానాన్ని, రచయిత రచనా విధానాన్ని ప్రశంసిస్తూ రాయండి.**
**(ధన్యుడు – పరవస్తు చిన్నయసూరి)**

**జ.** 'ధన్యుడు' అనే ఈ పాఠాన్ని పరవస్తు చిన్నయసూరి రచించాడు.

ఈ పాఠంలోని వచన రచనాశైలి "కావ్యశైలి". చిన్నయసూరి శైలి పాఠకుడిని ఆకట్టుకొంటుంది. ఈయన వచన రచనా శైలి, ప్రాచీన కావ్యభాషాశైలి వంటిది.

ఈ పాఠంలో సూరి కథను చెప్పడంలో సమత, వేగం ఉన్నాయి. వాక్యనిర్మాణ పద్ధతిలో "పద గుంఫన శైలి" కనబడుతుంది. పదాల ఎన్నికలో సైతం అర్థం, రసం మొదలయిన వాటికి చిన్నయసూరి ప్రాధాన్యం ఇచ్చాడు. అందుకే "పద్యానికి నన్నయ, గద్యానికి చిన్నయ" అనే పేరు వచ్చింది.

ఈ కథా రచనలో 1) పరివ్రాజకుడు, 2) కాణాచి, 3) పాతకాపు, 4) చెడగరపుబోద వంటి ప్రాతపదాలు ఎక్కువగా వాడబడ్డాయి.

ఈ కథలోని పాత్రలు అన్నీ జంతువులు ద్వారా నీతులు చెప్పించడం, ఈ కథలో గల ప్రత్యేకత. సంభాషణలద్వారా నాటకీయతతో కథను సూరి అద్భుతంగా నడిపించాడు. ఇందులో చక్కని నీతులు ఉన్నాయి. కథను చెప్పించడంలో సమత, వేగం ఉన్నాయి. ఉదా ; "ధనము గలవాడే బలవంతుడు, పండితుడు. ధనము లేని వాని జీవనమేల ?"

**(లేదా)**

**'స్త్రీలే ప్రధానమైన చరిత్ర నిర్మాతలు' – సమర్థించండి. (మా ప్రయత్నం – ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** 20వ శతాబ్దపు సామాజికాభివృద్ధిలో, సామాజిక మార్పులలో, స్త్రీలకు కల భాగస్వామ్యాన్ని గురించి ఆలోచిస్తే, ఎన్నో విషయాలు మహిళావరణం సంపాదకుల ముందుకు వచ్చాయి. 20వ శతాబ్దాన్ని స్త్రీల శతాబ్దంగా చెప్పవచ్చునని వారికి అనిపించింది. జరిగిన శతాబ్దం చరిత్ర నిర్మాతలుగా, స్త్రీలకు తిరుగులేని స్థానం ఉందని వారికి అనిపించింది.

గడిచిన 20వ శతాబ్దంలో స్త్రీలు చేసిన పోరాటాలు, వారు పాలుపంచుకున్న ఉద్యమాలు, వారు రాణించిన రంగాలు ఎన్నో ఉన్నాయి. 20వ శతాబ్దంలో మొదటిసారి చదువుకున్న స్త్రీలు, మొదటి వితంతు వివాహం చేసుకున్న సాహసురాంద్రు, స్త్రీకి విద్య కావాలని ఉద్యమించిన స్త్రీలు, ఉద్యమాలు చేసి జైలుకు వెళ్ళిన స్త్రీలూ ఉన్నారు. నాటకం, సినిమా, రేడియో, వంటి రంగాలలో స్త్రీలు మొదటిసారిగా 20వ శతాబ్దంలోనే అడుగుపెట్టారు. స్త్రీలలో ఎందరో మొదటితరం డాక్టర్లు, శాస్త్రవేత్తలు, కళాకారిణులు, విద్యాధికులు నాడు ఉన్నారు.

శరీరం పులకరింపజేసే ఎందరో సాహసమూర్తులు, ఆ శతాబ్దంలోనే ఉన్నారు. అందువల్లనే 20వ శతాబ్దంలో స్త్రీలే ప్రధానమైన చరిత్ర నిర్మాతలు అని చెప్పవచ్చు.

## III. భాషాంశాలు

**20. "అప్పుడు మా కులం వారిని ఆడవద్దన్నారు.**
**తర్వాత అన్ని కులాల వారిని ఆడవచ్చన్నారు." – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి.**

**జ.** వాక్యాల చివర ఒకే రకమైన అక్షర క్రమం రావడాన్ని అంత్యానుప్రాస అలంకారం అంటారు. పై ఉదాహరణలో 'అన్నారు' అనే అక్షరాలు రెండుపాదాల చివర వచ్చాయి కనుక ఇది అంత్యానుప్రాసాలంకారం అవుతుంది.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**
**పిఠికికి దళవాయి తనముఁ బెట్టకు సుమతీ !**

**జ.**

| పిఠికికి | దళవా | యి తనము | బెట్టకు | సుమతీ ! |
|---|---|---|---|---|
| I I I I | I I U | I I I I | U I I | I I U |
| నల | స | నల | భ | స |

ఇది కంద పద్యపాదం. దీనిలో 4 పాదాలుంటాయి. మొదటి రెండు పాదాలు ఒక భాగంగా మూడు నాలుగుపాదాలు ఒక భాగంగా ఉంటాయి. ప్రతి భాగంలోను (3+5) 8 గణాలుంటాయి. ప్రతి భాగం చివర గురువు ఉండాలి. (అంటే 2, 4 పాదాల చివర). బేసి గణంగా జగణం (1, 3, 5, 7 స్థానాల్లో) ఉండకూడదు. 6వ గణంగా 'నల' గాని 'జగణం' గాని ఉండాలి. 2, 4 పాదాల్లోని 1, 4 గణాల తొలి అక్షరానికి యతి చెల్లును. (పి – బె) ప్రాసనియమం కలదు.

(లేదా)

**మాధుకర భిక్ష బ్రాహ్మణ మందిరముల.**

| జ. | | | | | |
|---|---|---|---|---|---|
| | మాధు | కర భిక్ష | బ్రాహ్మణ | మంది | రముల |
| | U I | I U I | U I I | U I | I I I |
| | హ | సల | భ | హ | న |

ఇది తేటగీతి పద్యపాదం. నాలుగు పాదాలలోను 1 సూర్య + 2 ఇంద్ర + 2 సూర్య గణాలుంటాయి. ఉపజాతికి చెందిన ఈ పద్యంలో 1, 4 గణాల తొలి అక్షరాలకు యతి చెల్లుతుంది. ప్రాసయతి కూడా వేయవచ్చు. ప్రాసనియమం లేదు.

**22. రైతు అరక భుజాన వేసుకొని బయలుదేరాడు. గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.**

**నాగలి, కాడి, కొరడా**

జ. నాగలి

**23. మృషలు పలక్కడం మానుకో. గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.**

జ. అసత్యములు

**24. 'నీ ఆదేశమును పాటించేవారు లేరు'. గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.**

**ఎ) మాట, పాట  బి) ఉత్తరువు, ఆనతి  సి) ఆజ్ఞ, ఎస్టేట్  డి) వినతి, ఉపదేశం**

జ. బి) ఉత్తరువు, ఆనతి

**25. పుస్తకాలే విద్యార్థులకు కరదీపికలై, కోటి దివ్వెల కాంతులతో ప్రకాశిస్తాయి.**
**పై వాక్యములలోని సమానార్థక (పర్యాయ) పదాలను గుర్తించి వేరుగా రాయండి.**

జ. దీపిక, దివ్వె

**26. తప్పు చేయడం మానవులోని లోపం. గీతగీసిన పదాలకి సరైన నానార్థ పదం రాయండి.**

జ. దోసం

**27. నృపతులు పోయారు. రాజ్యాలు పోయాయి. గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.**

జ. నరులను పాలించువాడు

**28. ఆలోచన తిరంగా ఉండాలి. గీతగీసిన పదానికి సరైన ప్రకృతి పదాన్ని రాయండి.**

జ. స్థిరం

**29. ఘీంకారం చేసే ఏనుగుకు ఎదురువెడితే ప్రమాదం. గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరియైన వికృతి పదాన్ని రాయండి.**

**గీకారం, గీక, గర్జన**

జ. గీక

**30. దేశానికి పట్టుకొమ్మలు పల్లెటూళ్ళే. గీతగీసిన పదంలోని సంధిని గుర్తించండి.**

జ. టుగాగమసంధి

**31. ఏది ఏమయినను అనుకొన్నది సాధించాలి. గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.**

జ. ఏమి + అయినను

**32. మృదుమధురంగా మాట్లాడాలి. గీతగీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.**

జ. మృదువైనదీ, మధురమైనదీ

**33. బాలుడి నుండి గోపాలుని వరకూ అందరూ యోగ్యులే. గీత గీసిన వాక్యాన్ని సమాసపదంగా రాయండి.**

జ. ఆబాలగోపాలం

✦✦✦✦

GUESS PAPER 10

# S.S.C. PUBLIC EXAMINATION
సంగ్రహణాత్మక మదింపు
# TELUGU * PAPER – I
## FIRST LANGUAGE

A.P.

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

**I. అవగాహన - ప్రతిస్పందన** **(16 మార్కులు)**

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **(1 × 4 = 4 మా.)**

చిక్కనిపాలపై మిసిమిఁ జెందిన మీఁగడ పంచదారతో
మెక్కినభంగి నీ విమల మేచకరూప సుధారసంబు నా
మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమనేటి దోయిటన్
దక్కె నటంచు జుఱ్ఱెదను దాశరథీ కరుణాపయోనిధీ !

(లేదా)

"ఆ-యేమీ ? యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా ? యేహైందవుఁడైన నీ గతి నమర్యాదన్ బ్రవర్తించునే ?
మా యాజ్ఞన్ గమనింపవో ? జయ మదోన్మాదంబునన్ రేఁగి, నీ
యాయుస్సూత్రము లీవ త్రుంచుకొనెదో ? యౌద్ధత్య మోర్వన్ జుమీ"

**2. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి, భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

"పట్టుగ నీశ్వరుండు .......................... దరిగొండ నృసింహ ! దయాపయోనిధీ !

(లేదా)

తన దేశంబు .............................. దేవా ! భక్తచింతామణీ !

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

> భారతదేశం కథా సాహిత్యానికి ప్రసిద్ధిపొందింది. ప్రాచీనకాలం నుండే భారతీయ సాహిత్యంలో ప్రాచుర్యం పొందిన కథలు ఎన్నో ఉన్నాయి. విష్ణుశర్మ అనే పండితుడు అమరశక్తి అనే రాజు కొడుకులను వివేకవంతులను చేయడానికి పంచతంత్ర కథలను బోధిస్తాడు. అవే కథారూపంలో వ్యాప్తి చెందాయి. వీటిని దాదాపు 200 భాషల్లోకి అనువదించారు. ఈ పంచతంత్ర కథలు మిత్రలాభం, మిత్రభేదం, కాకోలూకీయం (సంధి, విగ్రహం), లబ్ద ప్రణాశం, అపరీక్షిత కారకం అనే భాగాలుగా ఉన్నాయి.

**ప్రశ్నలు :**

3. మనదేశంలో ఏ సాహిత్యం ప్రసిద్ధి పొందింది ?

4. ఏ రాజు కుమారులు వివేకహీనులు ?

5. 'పంచతంత్ర కథలు' బోధించిందెవరు ?

6. 'సంధి, విగ్రహం' దేనిలోని విభాగాలు ?

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **(4 × 1 = 4 మా.)**

| |
|---|
| ధనములేకుండెదరు మూఁడు తరములందు<br>మూఁడు తరములఁ జెడుఁగాక మోక్షలక్ష్మి<br>విద్యయును మూఁడు తరముల వెడల వలయు<br>బంచ జనులకుఁ గాశికాపట్టణమున. |

**ప్రశ్నలు :**

7. 'పంచజనులు' అంటే అర్థం ?

8. 'కాశికా పట్టణము'లో కాశికా అనునది ?

9. మూడుతరాల దాకా ఏవేవి ఉండవని తెలుస్తోంది ?

10. "ముక్తి' అనే అర్థం గల పదమేది ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(7 × 2 = 14 మా.)**

11. కవి వేటిని గొప్పరోజులన్నాడు ? ఎందుకు ?

12. "ప్రయత్నం చేసి ఫలితాలు సాధిస్తే ఆనందం కల్గుతుంది" దీనితో మీరు ఏకీభవిస్తారా ?

13. మహావేగంతో వెళుతున్న హనుమంతుని చూసి దేవతలు ఏమనుకున్నారు ?

14. ఉన్న ఊరును కన్నతల్లితో సమానమని ఎందుకు అంటారు ?

15. ధూర్జటి గూర్చి రాయండి.

16. 'చిత్రగ్రీవం' పాఠ్యభాగ నేపథ్యం రాయండి.

17. 'ప్రబంధ' ప్రక్రియ గూర్చి రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **(2 × 4 = 8 మా.)**

18. వ్యాసుడు, పార్వతీదేవీల సంభాషణ సారాన్ని రాయండి.

(లేదా)

హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు ?

19. "ఈ స్త్రీలందరూ ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలచుకుంటే మా గుండెలు బరువెక్కాయి" అనడంలో పీఠికా కర్తల ఆంతర్యం ఏమిటి ?

(లేదా)

శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను రాయండి.

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

20. హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా ! - ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. **(1 × 2 = 2 మా.)**

21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1 × 4 = 4 మా.)**

వెన్నెల వెల్లి పాల్కడలి వ్రేఁకదనంబునఁ బేర్చి దిక్కులున్.

(లేదా)

చూచె సూటి నేటి జోటి మగని

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. రాణి ముఖం నిండా పసుపు పులుముకుంది.
గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.
రాసుకొను, చల్లుకొను, పెట్టుకొను

23. అంగనలను గౌరవించడం మన సంప్రదాయం.
గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

24. హరి శరము గొప్ప ధ్వనితో లంకవైపు వెళ్ళింది.
గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.
ఎ) కార్ముకం, ధనుస్సు    బి) విల్లు, బాణం
సి) అమ్ము, బాణం    డి) మార్గణం, గాండీవం

25. ISI ముద్ర లేని వస్తువులు కొనకూడదు. గీత గల పదానికి సమానార్థకాలు రాయండి.

26. సూత్రం అనుసరించాలి.
గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

27. ఎవరినైనా దేహీ అనడానికి ఏ దేహి అంగీకరిస్తాడు ?
గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

28. తఱచు సోనలంగడు దలముకొనుచు.
గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన ప్రకృతి పదాన్ని గుర్తించి రాయండి.
శ్రావణం స్రవణం శోయగం

29. లేఖకు చిరునామా తప్పనిసరి.
గీతగీసిన పదానికి సరియైన వికృతి పదాన్ని రాయండి.

30. మన రాష్ట్రపు రాజధాని అమరావతి.
గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

31. 'భక్తురాలు' లోని సంధిని రాయండి.

32. నావికులకు కనురెప్ప పాటులో ప్రమాదాలు ఎదురౌతాయి.
గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

33. 'చిగురువంటి శరీరం కలది' సమాసంగా కూర్చండి.

———

# GUESS PAPER – 10 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. ప్రతిపదార్థాలు :**

**1. చిక్కనిపాలపై .................. కరుణాపయోనిధీ !** **(శతక మధురిమ – శతక కవులు)**

**జ.**

| | | |
|---|---|---|
| కరుణాపయోనిధీ | = | దయాసముద్రుడవైన |
| దాశరథీ | = | దశరథుని కుమారుడైన ఓ శ్రీరామచంద్రా ! |
| చిక్కని పాలపైన్ | = | చిక్కనైన పాలమీద నున్న |
| మిసిమి చెందిన | = | మిసమిసలాడుతున్న |
| మీగడన్ | = | మీగడను |
| పంచదారతోన్ | = | పంచదారతో కలిపి |
| మెక్కినభంగిన్ | = | తిన్న విధంగా; (తినే విధముగా) |
| నీ విమల మేచకరూప సుధారసంబున్; | | |
| నీ | = | నీ యొక్క |
| విమల | = | అచ్చమైన |
| మేచక | = | నల్లని |
| రూప | = | ఆకారము అనే (నీలమేఘచ్ఛాయతో కూడిన రూపము అనే) |
| సుధారసంబున్ | = | అమృతరసమును; |
| నా | = | నాయొక్క |
| మక్కువ | = | ప్రేమ అనే |
| పళ్ళెరంబునన్ | = | భోజన పాత్రములో (పళ్ళెములో (కంచములో) ఉంచుకొని) |
| సమాహిత దాస్యము | = | శ్రద్ధతో కూడిన సేవ అనే |
| దోయిటన్ | = | దోసిలియందు |
| దక్కెను | = | చిక్కింది (లభించింది) |
| అటంచున్ | = | అనుకుంటూ |
| జుఱ్ఱెదను | = | జుఱ్ఱుతూ త్రాగుతాను (ఇష్టముతో తింటాను) |

**(లేదా)**

**"ఆ–యేమీ ? .......... మోర్వన్ జుమీ"** **(మాతృభావన – డా॥ గడియారం వేంకటశేషశాస్త్రి)**

**జ.**

| | | |
|---|---|---|
| ఆ–యేమీ (ఆ + ఏమీ) | = | ఆ, ఏమిటి ? (ఆశ్చర్యమూ, కోపమూ కలసి) |
| పుణ్యావాసమున్ (పుణ్య + ఆవాసమున్) | = | పుణ్యానికి నిలయమైన |
| ఒక | = | ఒక |
| రాణివాసమును | = | రాజు భార్యను (అంతఃపుర కాంతను) |
| తెచ్చినావా ? | = | బందీగా తీసుకువచ్చావా ? |
| ఏ హైందవుడైనన్ (ఏ, హైందవుడు + ఐనన్) | = | ఏ భారతీయుడు అయినా |
| ఈ గతిన్ | = | ఈ విధంగా (నీవు చేసిన విధంగా) |
| అమర్యాదన్ | = | మర్యాద లేకుండా ప్రవర్తించునే |
| (ప్రవర్తించును + ఏ) | = | నడచుకుంటాడా ? (చేస్తాడా ?) |
| మా యాజ్ఞన్ (మా + ఆజ్ఞన్) | = | నా యొక్క అజ్ఞను |
| గమనింపవో | = | పాటింపవా ? (గమనింపవు + ఓ) |
| జయమదోన్మాదంబునన్; | | |
| జయ | = | యుద్ధంలో విజయమనే పొందిన |
| మద + ఉన్మాదంబునన్ | = | మత్తు యొక్క వెఱ్ఱిదనంతో (అధిక గర్వపు మత్తుతో) |
| రేగి | = | విజృంభించి (అతిశయించి) |
| నీయాయుస్సూత్రములు; | | |
| నీ | = | నీ యొక్క |
| ఆయుః + సూత్రములు | = | ప్రాణాలనే నూలుపోగులను |
| ఈవ (ఈవు + అ) | = | నీవే |
| త్రుంచుకొనెదో | = | త్రెంచుకుంటావా? (చస్తావా ?) |
| ఔద్ధత్యము | = | పొగరుబోతుతనాన్ని (గర్వాన్ని) |
| ఓర్వంజుమీ | = | సహింపను సుమా ! (ఓర్వన్ + చుమీ) |

**2. పద్యపూరణలు – భావాలు :**

**"పట్టుగ నీశ్వరుండు ......................... దరిగొండ నృసింహ ! దయాపయోనిధీ !**

**(శతక మధురిమ – శతక కవులు)**

జ. పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను దేటగ లాలనఁజేసి, యన్నమున్
బెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మిఁబొందుఁ; దరిగొండనృసింహ! దయాపయోనిధీ !

**భావం :** ఓ దయా సముద్రుడా ! తరిగొండ నృసింహదేవా! వివేకి అయినవాడు, తనకు భగవంతుడు ప్రసాదించిన దానిలోనే నిరుపేదలను కసరుకోక, ఆప్యాయతతో లాలిస్తూ వారికి అన్నము పెడతాడు. అతడు మనసులో ఆనందపడుతూ ఉంటే, అతడు తనకు పెట్టమని అడుగకపోయినా, లక్ష్మీదేవి రహస్యంగా అతడిని వచ్చి చేరుతుంది.

**(లేదా)**

**తన దేశంబు ............................. దేవా ! భక్తచింతామణీ !** **(శతక మధురిమ – శతక కవులు)**

జ. తన దేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్
తన దేహాత్మల నెత్తెఱంగున సదా తానట్లు ప్రేమించి, త
ద్ఘనతా వాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా
ననువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా! భక్త చింతామణీ!

**భావం :** భక్తుల పాలిటి చింతామణి రత్నం వంటి వాడవైన ఓ స్వామీ ! ఎవరైనా తన శరీరాన్ని, ఆత్మనూ ఏవిధంగా అభిమానిస్తూ ఉంటారో, ఆవిధంగానే తన దేశాన్ని, తన భాషనూ, తన మతాన్ని, తన మంచి ఆచారాలనూ కూడా అభిమానించేటట్లూ, వాటి ఔన్నత్యానికి సాధనాలయిన మంచి పనులను చేసేటట్లూ తగిన బుద్ధిని ప్రజలకు ప్రసాదించు.

**పరిచిత గద్యంపై ప్రశ్నలు – జవాబులు :**

**3. మనదేశంలో ఏ సాహిత్యం ప్రసిద్ధి పొందింది ?**

జ. కథ.

**4. ఏ రాజు కుమారులు వివేకహీనులు ?**

జ. అమరశక్తి.

**5. 'పంచతంత్ర కథలు' బోధించిందెవరు ?**

జ. విష్ణుశర్మ

**6. 'సంధి, విగ్రహం' దేనిలోని విభాగాలు ?**

జ. కాకోలూకీయం

**పరిచిత పద్యంపై ప్రశ్నలకు జవాబులు :**

**7. 'పంచజనులు' అంటే అర్థం ?**

జ. మనుష్యులు.

**8. 'కాశికా పట్టణము'లో కాశికా అనునది ?**

జ. సంభావనా (పేరు).

**9. మూడుతరాల దాకా ఏవేవి ఉండవని తెలుస్తోంది ?**

జ. ధనం, మోక్షం, విద్య.

**10. "ముక్తి' అనే అర్థం గల పదమేది ?**

జ. మోక్షం.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. కవి వేటిని గొప్పరోజులన్నాడు ? ఎందుకు ?** **(మాణిక్యవీణ – విద్వాన్ విశ్వం)**

జ. మానవుడు

1) కిలకిలలు మాని కలభాషలు నేర్చుకొన్నరోజు
2) చిన్న చిన్న మాటలతో జానపదాలు అల్లుకొన్నరోజు
3) వరిధాన్యం పండించుకున్నరోజు
4) కళలను పెంపొందించుకున్న రోజు గొప్ప రోజులని కవి చెప్పాడు.

ఎందుకంటే మానవుడు కళలను, కవితలను ఆధారం చేసుకొని విజ్ఞాన మార్గంలో ప్రయాణించాడు.

**12. "ప్రయత్నం చేసి ఫలితాలు సాధిస్తే ఆనందం కల్గుతుంది" దీనితో మీరు ఏకీభవిస్తారా ?**
**(మా ప్రయత్నం – ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** తాను చేసిన ప్రయత్నం ఫలిస్తే, ఎవరికైనా ఆనందం కలుగుతుంది. కాబట్టి నేను ఈ మాటతో ఏకీభవిస్తాను.

**13. మహావేగంతో వెళుతున్న హనుమంతుని చూసి దేవతలు ఏమనుకున్నారు ?**
**(సముద్రలంఘనం – అయ్యలరాజు రామభద్రుడు)**

**జ.** వాయుపుత్రుడైన హనుమంతుడు తన తోకతో పాటు ఎగరడం చూసి, దేవతలు "సూర్యుడు విపరీతమైన వేగంతో పెద్ద కాడి ఉన్న తన రథాన్ని నడిపిస్తూ అటు వచ్చాడేమో" అనుకున్నారు.

**14. ఉన్న ఊరును కన్నతల్లితో సమానమని ఎందుకు అంటారు ?** **(భిక్ష – శ్రీనాథుడు)**

**జ.** కన్నతల్లి మనకు కావలసిన దానిని, తాను గుర్తించి మన కడుపు నింపుతుంది. కన్నతల్లి తన బిడ్డలపై ఎప్పుడూ కోపగించుకోదు. పిల్లలను కన్నతల్లి బాగా ప్రేమగా చూసి, వారికి కావలసిన వాటిని ఇస్తుంది.

అలాగే మనం ఉన్న ఊరు కూడా, మనకు కావలసిన వాటిని సమకూరుస్తుంది. మనం ఉన్న ఊరిలో మనకు ప్రజలు అందరూ తెలిసిన వారు ఉంటారు. వారు తన తోడి వ్యక్తిని ప్రేమగా కన్నతల్లి వలె చూస్తారు. అందుకే "జననీ, జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అన్నారు.

కన్నతల్లిని విడిచి వెళ్ళకూడదు. అలాగే మనం ఉన్న ఊరును విడిచి పొరుగూరు పోకూడదు. పొరుగూరిలో మనం ఎన్నటికీ ఉన్న ఊరులో వలె సుఖంగా ఉండలేము. "కన్నతల్లి, ఉన్న ఊరు" సమానం.

**15. ధూర్జటి గూర్చి రాయండి.** **(శతక మధురిమ – శతక కవులు)**

**జ.** **కవి పేరు** : ధూర్జటి

**రచించిన శతకం** : 'శ్రీకాళహస్తీశ్వర శతకం'. ఇది "శ్రీకాళహస్తీశ్వరా"! అనే మకుటంతో వ్రాయబడింది.

**కాలము** : క్రీ.శ. 16వ శతాబ్దము వాడు. ధూర్జటి మహాకవి, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజకవులలో ఒకడిగా ఉండి, అనేక సత్కారాలు పొందాడు.

**ఇతర గ్రంథము** : ఈయన "కాళహస్తి మాహాత్మ్యము" అనే కావ్యాన్ని ప్రబంధ శైలిలో వ్రాశాడు. ఈయన శుద్ధ శైవుడు. పరమ శివభక్తుడు. అపార మహిమాన్వితుడైన కవి. రాజులనూ, రాజసేవనూ నిరసించాడు.

**16. 'చిత్రగ్రీవం' పాఠ్యభాగ నేపథ్యం రాయండి.** **(చిత్రగ్రీవం – ధనగోపాల్ ముఖర్జీ)**

**జ.** మన దేశంలో వృక్ష సంపద, పక్షి సంపద అపారం. కానీ మనకు వీటిని గురించి తెలియజేసే మంచి పుస్తకాలు చాలా తక్కువగా ఉన్నాయి. పూర్వకాలంలో సమాచారాన్ని చేరవేయటానికి, పావురాలను ఉపయోగించేవారు. పావురాల పుట్టుకకూ, వాటి జీవన వివరాలకూ సంబంధించిన కథనాలతో కూడిన పుస్తకం "చిత్రగ్రీవం." కలకత్తాలో ఓ పెంపుడు పావురం, దాన్ని పెంచే ఓ బాలుడూ, వాళ్ల కథను మనస్సుకు హత్తుకొనేలా చెప్పిన పుస్తకం ఈ "చిత్రగ్రీవం". పావురాల జీవనానికి సంబంధించిన అతి సూక్ష్మ వివరాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ఈ "చిత్రగ్రీవం" పిల్లల కోసం రాసిన పుస్తకం. అయినా దీనికి ప్రకృతి పరిశీలకులను కూడా సంతోషపెట్టగల శక్తి ఉంది. పావురాల జీవనానికి సంబంధించిన అతి సూక్ష్మ వివరాలు చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

**17. 'ప్రబంధ' ప్రక్రియ గూర్చి రాయండి.** **(భిక్ష – శ్రీనాథుడు)**

**జ.** వర్ణనా ప్రధానమైన కావ్యాలు "ప్రబంధాలు". శ్రీకృష్ణదేవరాయల కాలాన్ని అనగా 16వ శతాబ్దాన్ని "ప్రబంధయుగం" అంటారు. "పురాణము, ఇతిహాసాల నుండి చిన్న కథను తీసుకొని, వర్ణనలు కలిపి, పెంచి, స్వతంత్ర కావ్యంగా రచిస్తే దాన్ని "ప్రబంధం" అంటారు. ప్రబంధంలో "అష్టాదశ వర్ణనలు" అనగా 18 రకాల వర్ణనలుంటాయి.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**18. వ్యాసుడు, పార్వతీదేవీల సంభాషణ సారాన్ని రాయండి.** **(భిక్ష – శ్రీనాథుడు)**

**జ.** వేద విభజన చేసి, పంచమ వేదమైన మహాభారతాన్ని రచించి, 18 పురాణాలను రచించిన బ్రహ్మజ్ఞాని వేదవ్యాసుడు. తన 10 వేలమంది శిష్యులతో పరమపవిత్రమైన కాశీలో భిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు వ్యాసుడు. అతణ్ణి పరీక్షించదలచిన శివుడు అన్నపూర్ణాదేవి సాయంతో వ్యాసునికి కాశీలో ఆహారం దొరకకుండా చేశాడు. ఆకలికి తాళలేక, నిగ్రహం కోల్పోయిన వ్యాసుడు కాశీలోని ప్రజలను శపించబోయాడు.

ఆ సమయంలో –

కాశీ అన్నపూర్ణాదేవి ఒక గృహిణి రూపంలో వచ్చి, “ఓ సంయమివరా ఇటురా అని పిలిచింది. ఒక్కరోజు ఆకలికే తట్టుకోలేని వాడివి నీకేం సంయమనం ఉంది అని వ్యంగ్యం ధ్వనించేటట్లుగా పిల్చింది. శాఖాహారులు, దుంపలు తిని జీవనం సాగించే మునులు నీకంటే తెలివితక్కువ వాళ్ళా అని ప్రశ్నించింది. 'ఉన్న ఊరు కన్నతల్లితో సమానం' అనే నీతి తెలియదా? పరమ పూజ్యమైన కాశీమీద నీవింత కోపం చూపించడం తగునా” అని మందలించింది. కేవలం భిక్ష దొరకలేదనే నెపంతో బాధపడి నీలాంటి ఉత్తముడు కాశీని శపించాలనుకుంటాడా” అన్న ఆమె మాటలకు వ్యాసుడు పశ్చాత్తాప భావంతో నుంచున్నాడు.

భోజనానికి రమ్మన్న ఆమెతో –

“తల్లీ ! నేనే కాదు నాతో పాటు శిష్యులూ ఉన్నారు. వారితో కలిసి భుజించాలనే నా వ్రతం విడిచి నేనొక్కడనే నీ ఇంట భుజించలేను” అంటాడు. చిరునవ్వుతో ఆమె ఆ విశ్వనాథుని దయవల్ల ఎందరు అతిథులు వచ్చినా కామధేనువులా కోరిన పదార్థాలు ఏర్పాటు చేయగలనని చెప్పింది.

వ్యాసుని అహంకారం, శిష్యవాత్సల్యం ; పార్వతీదేవి హూంకారం, పుత్ర వాత్సల్యం చక్కగా వీరి సంభాషణల ద్వారా మనం గ్రహించవచ్చు.

**(లేదా)**

**హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు ?**

**(సముద్రలంఘనం – అయ్యలరాజు రామభద్రుడు)**

**జ.** హనుమంతుడు సముద్రం వైపు చూసి, తన రెండు చెవులూ రిక్కించి, కిందికి వంగి, తన చేతులను నడుముకు ఆనించి, తోకను ఆకాశం మీదికి పెంచి, తన పాదాలు దగ్గరగా పెట్టి, గాలి గట్టిగా పీల్చి, తాను నిలబడ్డ కొండను కిందకు అణగద్రొక్కి పైకి ఎగిరాడు.

హనుమంతుడు ఎగురుతూ ఉంటే, పర్వతము ఎగురుతున్నట్లు అనిపించింది. హనుమంతుడు విల్లు నుండి విడిచి పెట్టబడిన బాణంలా పెద్ద ధ్వనితో లంకవైపు దూసుకుపోయాడు.

హనుమంతుడు తోకతో ఎగరడం చూసిన దేవతలు, సూర్యుడు కాడి ఉన్న తన రథాన్ని వేగంగా తోలుకు వస్తున్నాడేమో అనుకొన్నారు. హనుమంతుని పిక్కల నుండి వచ్చిన గాలి వేగానికి, సముద్రం లోతుగా చీలింది. ఆ గాలి, పాతాళంలో ఉన్న పాములకు ఆహారం వచ్చిందేమో అనిపించింది.

హనుమంతుడి పిక్కల బలంతో వీచిన గాలి వేగానికి సముద్రం చీలినట్లు కాగా అది, రాముని క్రోధరసం లంకకు చేరడానికి తవ్విన కాలువలా, రాబోయే కాలంలో కట్టే సేతువునకు పునాదిలా, ఆదిశేషుడు తలుపులు తెరిచిన బలిమందిరం వాకిలిలా కనిపించింది. ఆ విధంగా, హనుమ త్రికూట పర్వత శిఖరం చేరాడు.

**19. “ఈ స్త్రీలందరూ ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంత మూల్యం చెల్లించారో తలచుకుంటే మా గుండెలు బరువెక్కాయి” అనడంలో పీఠికా కర్తల ఆంతర్యం ఏమిటి ?** **(మా ప్రయత్నం – ఓల్గా, వసంత కన్నబిరాన్, కల్పన కన్నబిరాన్)**

**జ.** స్త్రీలు దేశం కోసం, తమ కోసం ఒక సమూహంగా చేసిన పోరాటాలకూ, వారు పడిన సంఘర్షణలకూ, వారు సాధించిన విజయాలకూ చరిత్రలో సరైన గుర్తింపు దొరకలేదు. చరిత్ర అనే జగన్నాథ రథచక్రాల కింద వారి సామూహిక ఉనికి ముక్కముక్కలయ్యింది.

మహిళావరణం పుస్తకంలో స్త్రీమూర్తులందరినీ గూర్చి వరుసగా రాయడం జరిగింది. ఆ స్త్రీలందరి గూర్చి చదివేటప్పటికి, వారు సాధించిన విజయాలను గూర్చి తెలిసికొనేటప్పటికి, స్త్రీల చైతన్య ప్రవాహవేగం, జీవం, ఆ ప్రవాహక్రమంలోని మార్పులూ ఈ గ్రంథ సంపాదకులకు ఒక కొత్త విషయాన్ని చెపుతున్నట్లు అనిపించింది.

ఆ స్త్రీలు అందరూ చరిత్ర నిర్మాణానికి ఎంత కష్టపడి ఉంటారో కదా! అని తలచుకొనేటప్పటికి, సంపాదకుల గుండెలు బరువెక్కాయి. ఆ స్త్రీలు వాస్తవ జీవిత ప్రతికూల పరిస్థితులతో తలపడ్డారు. వారు కొత్త కలలు కనడానికీ కొత్త జీవిత విధానాలు కనుక్కోడానికీ, ఎన్నో కఠిన పరీక్షలకు గురయ్యారు. అవి తలచుకుంటే, ఆ సామాన్య స్త్రీల సాహసం అసామాన్యమైనదని సంపాదకులకు అనిపించింది.

ఆ స్త్రీలు చరిత్రను నిర్మించేందుకు ఎంతగానో కష్టనష్టాలకు గురై ఉంటారని సంపాదకులు అభిప్రాయపడ్డారు.

(లేదా)

**శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను రాయండి. (చిత్రగ్రీవం – ధనగోపాల్ ముఖర్జీ)**

**జ.** 1) చంటిపిల్లల నోటికి తల్లి తన పాలను అందించినట్లే, పక్షిపిల్లల నోటికి తల్లిపక్షి, తండ్రిపక్షి ఆహారాన్ని అందిస్తాయి.

2) పిల్లలకు తల్లి మంచి పక్కను ఏర్పాటు చేసినట్లే, పక్షి పిల్లలకు, తల్లిపక్షి, తండ్రి పక్షి ఆచితూచి గూట్లో తగిన వస్తువులను ఉంచి, పిల్లపక్షికి సుఖసౌకర్యాలను కల్పిస్తాయి.

3) తల్లి పిల్లలకు పదార్థాలను ఉడకపెట్టి, మెత్తగా చేసి, నోట్లో పెడుతుంది. అలాగే తల్లిపక్షి, తండ్రిపక్షి, గింజల్నీ, విత్తనాల్నీ కాసేపు తమ నోటిలో నాననిచ్చి, మెత్తపరచి ఆ తర్వాతనే వాటిని పక్షిపిల్లల నోట్లో పెడతాయి.

4) తల్లిదండ్రులు పిల్లలకు పాకడం, లేచి నిలబడడం, నడవడం నేర్పుతారు. వారు పిల్లల చేతులను పట్టుకొని జాగ్రత్తగా వారికి నడపడం నేర్పుతారు; అప్పుడప్పుడు పిల్లలు నడుస్తూ పరుగుపెడుతూ పడిపోతారు. అప్పుడు తల్లిదండ్రులు పిల్లలను దగ్గరకు తీసుకొని లాలిస్తారు.

5) చిత్రగ్రీవానికి తండ్రి ఎగరడాన్ని అలాగే నేర్పింది. బలవంతంగా చిత్రగ్రీవాన్ని తండ్రి పక్షి, ఆకాశంలోకి తోసింది. దానితో అప్రయత్నంగా రెక్కలు విప్పి చిత్రగ్రీవం ఎగిరింది. ఎగరడంలో అది అలిసిపోగా, తల్లిపక్షి చిత్రగ్రీవాన్ని లాలించింది. ఈ విధంగా చిత్రగ్రీవం పెంపకానికీ, పిల్లల పెంపకానికీ పోలికలు ఉన్నాయి.

## III. భాషాంశాలు

**20. హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు. మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా ! – ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి.**

**జ. సమన్వయం :** పై వాక్యాలలో “అర్థాంతరన్యాసాలంకారం” ఉంది. ఇందులో “హనుమంతుడు సముద్రాన్ని లంఘించాడు” అన్నది విశేష విషయం. “మహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా” అన్న వాక్యం సామాన్య వాక్యం. ఇక్కడ సామాన్య వాక్యంచే, విశేష వాక్యం సమర్థింపబడింది. కాబట్టి ఈ వాక్యాలలో “అర్థాంతరన్యాసాలంకారం” ఉంది.

**21. ఈ క్రింది పద్య పాదాలలో ఒకదానిని గణవిభజన చేసి, లక్ష్య లక్షణ సమన్వయం చేయండి.**

**వెన్నెల వెల్లి పాల్కడలి వ్రేఁకదనంబునఁ బేర్చి దిక్కులున్.**

**జ.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| వెన్నెల | వెల్లి పా | ల్కడలి | వ్రేఁకద | నంబునఁ | బేర్చి ది | క్కులున్. |
| U I U | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| భ | ర | న | భ | భ | ర | వ |

ఇది ఉత్పలమాల పద్యపాదం.

ఈ ఉత్పలమాల వృత్తంలో 4పాదాలుంటాయి. ప్రతి పాదంలో ‘భ,ర,న,భ,భ,ర,వ’ గణాలుంటాయి. ప్రతిపాదంలో 1, 10 అక్షరాలకు (వె, వ్రే) యతి చెల్లుతుంది. 20 అక్షరాలుంటాయి. ప్రాసనియమం లేదు.

(లేదా)

**చూచె సూటి నేటి జోటి మగని**

**జ.**

| | | | | |
|---|---|---|---|---|
| చూచె | సూటి | నేటి | జోటి | మగని |
| U I | U I | U I | U I | I I I |

ఇది ఆటవెలది పద్యపాదం.

ఈ ఉపజాతికి చెందిన ఆటవెలదిలో 1, 3 పాదాల్లో 3 సూర్య + 2 ఇంద్రగణాలు, 2, 4 పాదాల్లో 5 సూర్యగణాలుంటాయి. ప్రతి పాదంలో 1, 4 గణాల తొలి అక్షరాలకు యతి చెల్లును. (చూ, జో) యతి చెల్లనప్పుడు ప్రాసయతి చెల్లును. ప్రాసనియమం లేదు.

ఇనగణత్రయంబు, ఇంద్ర ద్వయంబు
పంచహంసకంబు ఆటవెలది.

22. రాణి ముఖం నిండా పసుపు పులుముకుంది. గీతగీసిన పదానికి క్రిందనివ్వబడిన అర్థాలలో సరియైన దానిని గుర్తించి రాయండి.

రాసుకొను, చల్లుకొను, పెట్టుకొను

జ. రాసుకొను

23. అంగనలను గౌరవించడం మన సంప్రదాయం. గీతగీసిన పదమునకు సరియైన అర్థమును రాయండి.

జ. స్త్రీ

24. హరి శరము గొప్ప ధ్వనితో లంకవైపు వెళ్ళింది. గీతగీసిన పదమునకు సరియైన పర్యాయ పదములను గుర్తించి రాయండి.

ఎ) కార్ముకం, ధనుస్సు బి) విల్లు, బాణం సి) అమ్ము, బాణం డి) మార్గణం, గాండీవం

జ. సి) అమ్ము, బాణం

25. ISI ముద్ర లేని వస్తువులు కొనకూడదు. గీత గల పదానికి సమానార్థకాలు రాయండి.

జ. గుర్తు, జ్ఞాపిక

26. సూత్రం అనుసరించాలి. గీతగీసిన పదానికి సరైన నానార్థాలు రాయండి.

జ. దారం, వ్యాకరణ సూత్రం

27. ఎవరినైనా దేహీ అనడానికి ఏ దేహి అంగీకరిస్తాడు ? గీతగీసిన పదానికి వ్యుత్పత్తిని రాయండి.

జ. దేహాన్ని ధరించినవాడు

28. తఱచు సోనలంగడు దలముకొనుచు. గీతగీసిన పదానికి ఈ క్రింది పదముల నుండి సరైన ప్రకృతి పదాన్ని గుర్తించి రాయండి. గీతగీసిన పదానికి సరైన ప్రకృతి పదాన్ని రాయండి.

శ్రావణం స్రవణం శోయగం

జ. స్రవణం

29. లేఖకు చిరునామా తప్పనిసరి. గీతగీసిన పదానికి సరియైన వికృతి పదాన్ని రాయండి.

జ. లేక

30. మన రాష్ట్రపు రాజధాని అమరావతి. గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.

జ. రాష్ట్రము + రాజధాని

31. 'భక్తురాలు' లోని సంధిని రాయండి.

జ. రుగాగమసంధి

32. నావికులకు కనురెప్ప పాటులో ప్రమాదాలు ఎదురౌతాయి. గీతగీసిన పదము ఏ సమాసమో వ్రాయండి.

జ. షష్ఠీతత్పురుష సమాసం

33. 'చిగురువంటి శరీరం కలది' సమాసంగా కూర్చండి.

జ. చిగురుబోడి.

✦✦✦✦

GUESS PAPER 1

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – II

## FIRST LANGUAGE

A.P.

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.**

**(4 × 1 = 4 మా.)**

అ. ఖరదూషణ త్రిశరులు, పద్నాలుగు వేల మంది రాక్షసవీరులు రాముడి ధాటికి నిలువలేక యముడి ఇంటికి పోవడాన్ని భరించలేకపోయింది శూర్పణఖ.

ఆ. రావణుడు మళ్లీ మారీచుని వద్దకు వెళ్లాడు. సీతాపహరణకు బంగారులేడిగా మారి సహకరించమన్నాడు.

ఇ. 'సౌందర్యవతి అయిన సీతకు తగిన భర్తవు నీవే'నని రావణుడిలో కొత్త ఆశలను రేకెత్తించింది.

ఈ. శ్రీరాముని బలంతో తన బలాన్ని పోల్చుకున్నాడు.

**2. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి. (1 × 4 = 4 మా.)**

పాలను కలిసిన జలమును
బాల విధంబుననె యుండుఁ బరికింపంగాఁ
బాలచవిఁ జెఱచు గావునఁ
బాలిశుఁడగువాని పొందు వలదుర సుమతీ !

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (4 × 1 = 4 మా.)**

ప్రపంచంలో మొట్టమొదట విడుదల చేయబడిన తపాలాబిళ్ళ అతికించే రకం కాదు. అది రెండు అణాల ఖరీదు కలిగిన కాపర్ టికెట్. ఈస్టిండియా కంపెనీ అధికారానికి లోబడిన వందమైళ్ళ లోపు చిరునామాకు దాని ద్వారా ఒక కవరును పంపవచ్చును. ఆ కవరును డాక్ రన్నర్ తీసుకువెడతాడు. ఈ కాపర్ టికెట్ ప్రప్రథమంగా 1774 మార్చి 31వ తేదీన పాట్నాలో విడుదల చేయబడింది. 1852లో సింధు ప్రావిన్స్ కమిషనర్ సర్ బార్టిల్ ఫ్రెర్ ఆసియాలో మొట్టమొదట తపాలాబిళ్ళను తీసుకువచ్చాడు. అందులో ఈస్టిండియా కంపెనీ ముద్ర ఉండేది. దానిని సింధు లోపల ఉత్తరాలు పంపడానికి ఉపయోగించేవారు. దీనిని సిండే డాక్ అనేవారు.

**ప్రశ్నలు :**

3. డాక్ రన్నర్ అంటే ఎవరు ?
4. సింధు ప్రావిన్స్ ఎవరి పరిపాలనలో ఉంది ?
5. అణా అంటే ఎన్ని పైసలు ?
6. సిండే డాక్ అంటే ఏమిటి ?

**ఈ క్రింది కరపత్రం చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

**అనాథ రక్షణ**

**మిత్రులారా !**

తల్లిదండ్రులు, తోబుట్టువులు లేనివారిని "అనాథలు" అంటున్నాము. అనాథలకు దేవుడే దిక్కు. ఎన్నో కారణాల వల్ల కొంతమంది పిల్లలు అనాథలు అవుతున్నారు. మానవసేవయే మాధవసేవ. మనకు ఉన్నదానిలో కొంత మొత్తం దీనజనసేవకు వినియోగిద్దాం. వారికి ఆశ్రమాన్ని ఏర్పాటుచేద్దాం. చదువులు చెప్పించి పుస్తకాలు, బట్టలు ఇద్దాం.

మనం అనాథలను ఆదుకుంటే భగవంతుడు మనలను రక్షించి సిరిసంపదలిస్తాడు. మన నగర ప్రజలమంతా అనాథ రక్షణ సంఘంగా ఏర్పడదాం. వారికి మనమంతా తల్లిదండ్రులము అవుదాం.

రండి ...... కదిలిరండి ......

ఇట్లు
అనాథ పరిరక్షణ సమితి.

అమరావతి,
తేది : 29-7-2019.

**ప్రశ్నలు :**

7. అనాథలంటే ఎవరు ?
8. మానవసేవయే మాధవసేవ అనగానేమి ?
9. అనాథలను ఆదుకున్న వారికి భగవంతుడు ఏమి ఇస్తాడు ?
10. పై కరపత్రాన్ని ముద్రించింది ఎవరు ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **(5 × 2 = 10 మా.)**

11. సీత పాత్ర స్వభావాన్ని రాయండి.
12. అశోకవనంలో సీతాహనుమంతుల సంభాషణ ద్వారా మీరేమి గ్రహించారు ?
13. వాలిమాయావుల యుద్ధానికి భయపడి సుగ్రీవుడు గుహకు రాతిని అడ్డం పెట్టి కిష్కింధకు వచ్చాడు. ఆ సమయంలో సుగ్రీవుని స్థానంలో మీరుంటే ఏమి చేసేవారు ?
14. హనుమంతుడు లంకకు బయలుదేరిన విధం వర్ణించండి.
15. గంగావతరణాన్ని గురించి విశ్వామిత్రుడు రామునికి చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి ?

**ఈ క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో జవాబు రాయండి.** **(1 × 4 = 4 మా.)**

16. సీతారాముల వనవాసయాత్ర ఎలా సాగింది ?

(లేదా)

రామాయణం ఆధారంగా సమాజంలోని వ్యక్తుల మధ్య సంబంధబాంధవ్యాలు ఎలా ఉండాలో సోదాహరణంగా వివరించండి.

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి.** **(2 × 4 = 8 మా.)**

17. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య అనుసంధానంగా వ్యవహరించే వార్తాపత్రికల గురించి ఒక వ్యాసం రాయండి.

(లేదా)

తుఫాను బాధితులను ఆదుకోవాలని ఒక కరపత్రాన్ని తయారుచేయండి.

18. కోపం తగ్గించుకోవడం మంచిది అనే అంశాన్ని బోధిస్తూ మిత్రునికి ఒక లేఖ రాయండి.

(లేదా)

మీకు నచ్చిన ఒక ఉపాధ్యాయుడిని ప్రశంసిస్తూ సన్మానపత్రం తయారుచేయండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

19. కాలధర్మం చెందడం – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి. **(3 × 2 = 6 మా.)**
20. గుండెలో మిక్కిలి బాధ పొందడం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.
21. రవి ఇంట్లో దొంగలు పడి ఉన్నదంతా ఊడ్చుకొని పోయారు. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి. (12 × ½ = 6 మా.)**

22. జీవనము బుద్బుద ప్రాయము. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.
23. తల్లీ ! తప్పును క్షమించుము. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.
    అ) జననీ ! నా సుకృతంబు మన్నింపుమా !
    ఆ) మాతా ! తప్పు సైరింపుమీ !
    ఇ) జననీ ! దోషంబు గమనింపుమీ !
24. ప్రతివాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని. చరిత్రలో స్త్రీలకు గుర్తింపు లేదు. ఇది చాలా బాధాకరం. సంస్కర్తలచే ఉద్యమాలు నిర్వహింపబడినాయి.
    పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.
25. రాము తిరుమల సందర్శించాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)
    రాము ............. తిరుమల దర్శింపబడింది.
26. "నేటి సినిమాలు నేను చూడలేకపోతున్నాను" అని అమ్మతో అన్నాను. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.
27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
    అ) తన రచనలో తన జీవితముందని రచయిత అన్నాడు.
    ఆ) నా రచనలో నా జీవితముందని రచయిత అన్నాడు.
    ఇ) "నా జీవితంలో నా రచన ఉందని" రచయిత అన్నాడు.
28. ప్రజలు సంయమనంతో జీవించాలి. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).
    ప్రజలు సంయమనంతో ..............
29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.
    పడి, పడక, పడితే, పడినా
30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.
    అ) పూజించినా, వరమిచ్చినా – అప్యర్థకాలు ఆ) పూజించి, వరమిచ్చి – చేదర్థకాలు ఇ) పూజిస్తే, వరమిస్తే – క్త్వార్థకాలు
31. రవి లెక్కలు బాగా చేయగలడు – ఈ వాక్యం
    అ) సామర్థ్యార్థక వాక్యం ఆ) విధ్యర్థక వాక్యం ఇ) ప్రార్థనార్థక వాక్యం
32. రామకృష్ణ వివేకానందులు గురుశిష్యులు – ఈ వాక్యం
    అ) నిషేధార్థక వాక్యం ఆ) సంయుక్త వాక్యం ఇ) సంశ్లిష్ట వాక్యం
33. అందరు విధులకు హాజరు కావాలి – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థక వాక్యంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 1 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుసక్రమంలో అమర్చడం :**

**జ.** అ. ఖరదూషణ త్రిశరులు, పధ్నాలుగు వేల మంది రాక్షసవీరులు రాముడి ధాటికి నిలువలేక యముడి ఇంటికి పోవడాన్ని భరించలేకపోయింది శూర్పణఖ.

ఆ. 'సౌందర్యవతి అయిన సీతకు తగిన భర్తవు నీవే'నని రావణుడిలో కొత్త ఆశలను రేకెత్తించింది.

ఇ. శ్రీరాముని బలంతో తన బలాన్ని పోల్చుకున్నాడు.

ఈ. రావణుడు మళ్లీ మారీచుని వద్దకు వెళ్లాడు. సీతాపహరణకు బంగారులేడిగా మారి సహకరించమన్నాడు.

**2. అపరిచిత పద్యంపై భావం :**

**జ.** ఓ బుద్ధిమంతుడా ! పాలతో కలిసిన నీరు పాల విధంగానే ఉంటాయి. ఆలోచించగా ఆ నీరు ఆ పాల మంచి గుణాన్ని చెడగొడతాయి. కావున దుర్జనునితో స్నేహం చేయకూడదు.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు :**

**3. డాక్ రన్నర్ అంటే ఎవరు ?**

**జ.** తపాల బంట్రోతు.

**4. సింధు ప్రావిన్స్ ఎవరి పరిపాలనలో ఉంది ?**

**జ.** ఈస్టిండియా కంపెనీ.

**5. అణా అంటే ఎన్ని పైసలు ?**

**జ.** ఆరు పైసలు

**6. సిండే డాక్ అంటే ఏమిటి ?**

**జ.** సింధు ప్రావిన్స్‌లోని కాపర్ టికెట్.

**కరపత్రంపై ప్రశ్నలకు జవాబులు :**

**7. అనాథలంటే ఎవరు ?**

**జ.** తల్లిదండ్రులు, తోబుట్టువులు లేనివారిని అనాథలు అని అంటారు.

**8. మానవసేవయే మాధవసేవ అనగానేమి ?**

**జ.** మనకున్నదానిలో తోటివారికి సాయం చేయడమే మానవసేవ. అదియే మాధవసేవ.

**9. అనాథలను ఆదుకున్న వారికి భగవంతుడు ఏమి ఇస్తాడు ?**

**జ.** అనాథలను ఆదుకున్నవారికి భగవంతుడు సిరిసంపదలను ఇస్తాడు.

**10. పై కరపత్రాన్ని ముద్రించింది ఎవరు ?**

**జ.** పై కరపత్రాన్ని ముద్రించినది అనాథ పరిరక్షణ సమితి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘుసమాధాన ప్రశ్నలు :**

**11. సీత పాత్ర స్వభావాన్ని రాయండి.** **(రామాయణం – వాల్మీకి)**

**జ.** ప్రపంచమునందలి మహాపతివ్రతలలో సీతామహాదేవి అగ్రగణ్యురాలు. శ్రీమద్రామాయణంలో సీత పాత్ర మహోన్నతమైంది. అసాధారణ పాతివ్రత్యం, త్యాగం, సౌశీల్యం, శాంతం, నిర్భయత్వం, సహనశీలం, ధర్మపరాయణత, వినయం, సంయమనం,

సేవాభావం, సదాచారం మొదలైన ఉత్తమగుణాలతో కూడిన మహాసాధ్వి సీతాదేవి. సీతాదేవి పవిత్ర జీవనం, నిరుపమాన పతిభక్తి అపూర్వములు. ఈమె అన్ని విషయాల్లోను పవిత్రురాలు. ఈమె జీవితంలోని ఘట్టాలన్నీ మన తల్లులకు, అక్కచెల్లెళ్ళకు, కోడళ్ళకు, కుమార్తెలకు చక్కని ప్రబోధాత్మకములు, స్ఫూర్తిదాయకములు. రావణుని తృణప్రాయంగా ఎదిరించి మాట్లాడిన ధీరవనిత. ఈమె సాక్షాత్తు దైవస్వరూపిణి. అయినప్పటికిని సీత తన మానవజీవితము నందు ఆదర్శచరిత్ర కలిగి సామాన్య గృహిణిగా ఆదర్శజీవనాన్ని గడిపింది.

**12. అశోకవనంలో సీతాహనుమంతుల సంభాషణ ద్వారా మీరేమి గ్రహించారు ? (రామాయణం - వాల్మీకి)**

**జ.** లంకానగరం చేరిన హనుమంతుడు అశోకవనంలో శింశుపావృక్షం క్రింద కృశించి దీనావస్థలో ఉన్న స్త్రీని చూశాడు. ఆమె ధరించిన ఆభరణాలను చూచి సీతే అని ధృవపరచుకున్నాడు.

రాక్షస స్త్రీల బెదిరింపులతో భయపడిపోయి ఉన్న సీతాదేవిని పలకరించడానికి రామకథాగానమే సరైన మార్గమని నిశ్చయించుకొని, సీతాదేవికి వినపడేట్టు రామకథను వర్ణించాడు.

దీనిని బట్టి క్రొత్త వారితో పరిచయం ఏర్పరచు కోవడానికి వారికి సంబంధించిన మంచి విషయాలతో మాటలు ఆరంభించాలని తెలుసుకున్నాను.

దగ్గరగా వస్తున్న మారుతిని రావణునిగా భావించిన సీత మారుతి రామదూతే అయితే రాముని గురించి చెప్పమంది. దీనిని బట్టి క్రొత్త వారిని వెంటనే నమ్మరాదని, తగినంత నమ్మకం ఏర్పరచుకుని నమ్మాలని తెలుసుకున్నాను.

తన వీపు మీద కూర్చుంటే తక్షణమే రాముని సన్నిధికి చేరుస్తానని మారుతి అన్నా, సీత హనుమంతునితో వెళ్ళడానికి నిరాకరించింది. పరపురుషుని తాకను అన్నది. శ్రీరాముడు రావణుని సంహరించి తనను తీసుకొని వెళ్ళడమే రాముని స్థాయికి తగిన పని అన్నది. దీనిని బట్టి సీత పాతివ్రత్యం, రామునిపై ఆమెకు గల నమ్మకం తెలుస్తోంది.

తన వెంట రావడం సీతకు అంగీకారం కాకపోతే, శ్రీరాముడు గుర్తించగల ఏదైనా ఆనవాలును తనకు ఇమ్మని అడిగాడు హనుమంతుడు. దీనిని బట్టి ఒక పనిని చేసేటప్పుడు, ఆ పనికి సంబంధించిన పూర్తి సమాచారం సంపాదించాలని తెలుసుకున్నాను.

సీత, హనుమంతుల సంభాషణను బట్టి సీత గొప్పదనం, హనుమంతుని పరాక్రమం, ఒక పనిని సమర్థంగా చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకున్నాను.

**13. వాలి మాయావుల యుద్ధానికి భయపడి సుగ్రీవుడు గుహకు రాతిని అడ్డం పెట్టి కిష్కింధకు వచ్చాడు. ఆ సమయంలో సుగ్రీవుని స్థానంలో మీరుంటే ఏమి చేసేవారు ? (రామాయణం - వాల్మీకి)**

**జ.** వాలి మాయావి వీరిద్దరు గుహలో భీకరంగా పోరాడుతున్నారు. గుహనుండి రక్తం బయటకు రాగానే సుగ్రీవుడు భయపడి గుహకు రాతిని అడ్డు పెట్టి కిష్కింధకు వచ్చాడు. తర్వాత వాలి ఆగ్రహానికి గురి అయ్యాడు. ఆ సమయంలో సుగ్రీవుని స్థానంలో నేను ఉన్నట్లైతే ఆ విధంగా ప్రవర్తించేవాడిని కాదు. ధైర్యంగా గుహలోకి వెళ్ళి పరిస్థితిని గమనించేవాడిని. అవసరమైతే మాయావితో తలపడేవాడిని. అన్నకు సహాయంగా ఉండేవాడిని. అన్నగారి అనుగ్రహానికి పాత్రుడిని అయ్యేవాడిని.

**14. హనుమంతుడు లంకకు బయలుదేరిన విధం వర్ణించండి. (రామాయణం - వాల్మీకి)**

**జ.** మహాబలుడైన మారుతి సూర్యునికి, మహేంద్రునికి, వాయువుకు, బ్రహ్మకు ఇతర దేవతలకు నమస్కరించాడు. తన శరీరాన్ని పెంచాడు, ఒళ్ళు విరిచాడు. ప్రళయకాల మేఘగర్జనలా మహానాదం చేశాడు. చేతులను నడుముమీద ఉంచాడు. పాదాలను దట్టించాడు. చెవులను రిక్కించాడు. తోకను విదల్చాడు. అంగదాది మహావీరులతో, "వాయువేగంతో సాగిపోయే రామ బాణంలాగ లంకకు వెళతాను. అక్కడ సీతా మాతను చూడలేకుంటే అదే వేగంతో స్వర్గానికి వెళ్ళటం. అక్కడ కూడా సీతామాత దర్శనం కాకుంటే రావణుని బంధించి తీసుకువస్తా. ఏది ఏమైనా కార్య సఫలతతో తిరిగివస్తానని" పలికాడు. ఒక్క ఉదుటున అంతరిక్షంలోకి ఎగిరాడు. శ్రీరామ కార్యమునకు వెళుతున్న హనుమంతునికి సూర్యుడు తాపాన్ని కలిగించలేదు. వాయువు చల్లగా ప్రసరించాడు. దేవతలు, గంధర్వులు, మహర్షులు కీర్తించారు.

**15. గంగావతరణాన్ని గురించి విశ్వామిత్రుడు రామునికి చెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి ? (రామాయణం - వాల్మీకి)**

**జ.** విశ్వామిత్రుని యాగాన్ని రక్షించడానికి రామలక్ష్మణులు ఆయనతో వెళ్ళారు. యజ్ఞం పూర్తయిన తరువాత రామలక్ష్మణులను మిథిలానగరానికి తీసుకొని వెళ్ళాడు. దారిలో రాముడు తమ వంశం పుట్టు పూర్వోత్తరాలు వినాలని ఉన్నదని కోరాడు. అట్లే ఆ వంశ చరిత్ర వినిపించాడు విశ్వామిత్రుడు. మరునాడు గంగావతరణ వృత్తాంతం తెలుపుమని రాముడు ప్రార్థించాడు. విశ్వామిత్రుడు వెంటనే భగీరథుని దృఢసంకల్పం, పట్టుదల గురించి వివరించాడు. దివినుండి గంగను భువికి దింపి

పాతాళంలో పారించి బూడిద కుప్పలుగా పడి ఉన్న తన పితృదేవతలకు మోక్షప్రాప్తి కలిగించి కార్యసాధకుడైన విషయాన్ని వివరించాడు. భగీరథుని వంశంలోని వాడే రాముడు. అతనివలె పట్టుదల, కార్యదీక్ష రాముడు అలవరచుకుంటాడని, దృఢ సంకల్పానికి అసాధ్యమైనది ఏదీ లేదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా పనిని వదలకుండా చేస్తే జయం కలుగుతుందనే ఆశయంతో విశ్వామిత్రుడు గంగావతరణాన్ని గురించి రామునికి చెప్పాడు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. సీతారాముల వనవాసయాత్ర ఎలా సాగింది ?** **(రామాయణం - వాల్మీకి)**

**జ.** తండ్రిమాట నిలబెట్టడంకోసం, రాముడు అడవికి బయలుదేరాడు. సీతారామలక్ష్మణులు సుమంత్రుడు తెచ్చిన రథం ఎక్కారు. ప్రజలు రాముణ్ణి విడిచిపెట్టలేక రథానికి రెండువైపులా, వెనుక భాగంలో వేలాడారు. మంగళవాయిద్యాలతో కళకళలాడాల్సిన అయోధ్యానగరం ఆర్తనాదాలతో నిండిపోయింది. దశరథుడు కౌసల్య మందిరానికి వచ్చాడు. సుమిత్ర ఏడుస్తున్న కౌసల్యను ఓదార్చింది. ప్రజలు రాముని రథాన్ని అనుసరిస్తున్నారు. రాముడు అయోధ్యకు వెళ్ళిపొమ్మని ప్రజలకు ఎంతగానో నచ్చ చెప్పాడు. ప్రజలు వినలేదు. రాముని వెంటే వస్తామని అన్నారు. రథం తమసానది ఒడ్డుకు చేరింది. రాముడు ఆ రాత్రి ప్రజలు నిద్రిస్తుండగా రథంపై బయలుదేరాడు. తెల్లవారింది. రాముడు కనబడకపోయేసరికి, ప్రజలు తమను తామే నిందించుకొని అయోధ్యకు తిరిగివెళ్ళారు.

రాముని రథం కోసల పొలిమేరకు చేరింది. రాముడు అయోధ్య వైపు తిరిగి నమస్కరించాడు. రథం ముందుకు సాగుతూ గంగానది ఒడ్డుకు చేరింది. అక్కడ శృంగిబేరపురం ఉంది. గుహుడు ఆ ప్రదేశానికి రాజు. రాముని భక్తుడు. రాముడు వచ్చాడని తెలిసి ఎదురుగా వెళ్ళాడు. సీతారామలక్ష్మణులు ఆ రాత్రి గుహుని ఆతిథ్యాన్ని తీసుకున్నారు. రాముడు గంగను దాటడానికి గుహుడు ఏర్పాట్లు చేశాడు. శ్రీరాముడు మర్రిపాలు తెప్పించి, తనకు లక్ష్మణునకు జడలను సిద్ధపరిచాడు. సీతారామలక్ష్మణులు పడవెక్కారు. సుమంత్రుడు, గుహుడు వెనుదిరిగారు. ఇలా సీతారామలక్ష్మణుల వనవాస యాత్ర ప్రారంభమైంది.

**(లేదా)**

**రామాయణం ఆధారంగా సమాజంలోని వ్యక్తుల మధ్య సంబంధబాంధవ్యాలు ఎలా ఉండాలో సోదాహరణంగా వివరించండి.** **(రామాయణం - వాల్మీకి)**

**జ.** రామాయణంలో ముగ్గురు అన్నదమ్ముల బాంధవ్యాలు గురించి చెప్పబడింది. వారు :

1) రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు 2) వాలి సుగ్రీవులు, 3) రావణ కుంభకర్ణ విభీషణులు.

ఇందులో రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల సోదర బంధం, ప్రశంసనీయం. ఇందులో రామలక్ష్మణుల సోదర ప్రేమ, అమోఘము. లక్ష్మణుడు రామునికి బహిః ప్రాణము. అన్నను విడిచి ఉండలేక లక్ష్మణుడు అన్నతో అడవికి వెళ్ళి ఎన్నో కష్టాలు పడ్డాడు. భరత శత్రుఘ్నులు సహితం ఒకరిని విడిచి మరొకరు ఉండలేకపోయేవారు. భరతుడు తనకు వచ్చిన రాజ్యాన్ని కాదని, రాముని పాదుకలకు పట్టం గట్టి, అన్న పేర పాలించాడు. అన్న 14 ఏండ్ల తరువాత అయోధ్యకు రాకపోతే భరతుడు అగ్ని ప్రవేశం చేస్తానన్నాడు.

వాలి సుగ్రీవులు అన్నదమ్ములు. వీరి సోదర బంధం ఆదర్శప్రాయం కాదు. వాలి, సుగ్రీవుని భార్యను అపహరించి, సుగ్రీవుడిని దేశ బహిష్కారం చేయించాడు. ఇక సుగ్రీవుడు రామునితో స్నేహం చేసి వాలిని చంపించాడు.

రావణ కుంభకర్ణ విభీషణులు సోదరులు. విభీషణుడు ధర్మాత్ముడు. దూతను చంపవద్దనీ, రామునితో విరోధం వద్దనీ, అన్న రావణునికి ఇతడు హితవు చెప్పాడు. కుంభకర్ణుడు కూడా సీతను అపహరించేముందు తనతో చెప్పలేదని అన్నను తప్పుపట్టాడు. కాని అన్నకోసం యుద్ధంలో చచ్చాడు. విభీషణుడు రామునితో కలిసి, రావణునిపై యుద్ధం చేసి, అన్నను చంపించి తాను లంకకు రాజు అయ్యాడు. వీరి సోదర బంధం ఆదర్శప్రాయము కాదు.

**సృజనాత్మకత ప్రశ్నలు - జవాబులు :**

**17. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య అనుసంధానంగా వ్యవహరించే వార్తాపత్రికల గురించి ఒక వ్యాసం రాయండి.**

**జ.** ప్రచారసాధనాల్లో ప్రముఖ పాత్ర వహించేవి వార్తాపత్రికలు. ఒక్కపత్రిక పదివేల సైన్యంతో సమానమని మన పెద్దలు భావించారు. ఈనాడు వార్తాపత్రికలు గొప్పగా జాతికి ఉపయోగపడుతున్నాయి. ప్రపంచంలో గల అన్ని దేశాలలోని వింతలు,

విశేషాలను మనకు వెంట వెంటనే తెలియజేసేందుకు వార్తాపత్రికలు బాగా ఉపయోగపడతాయి. వీటినే ఆంగ్లంలో "న్యూస్ పేపర్స్" అంటారు. నాలుగు దిక్కుల మధ్యగల ప్రదేశాలకు సంబంధించిన విశేషాలను వార్తలని కొందరు చమత్కరించారు. "వెనిస్" నగరంలో 16వ శతాబ్దంలో వార్తాపత్రికలు మొదలు పెట్టబడినాయి. భారతదేశంలో తొలి వార్తాపత్రిక ఇండియా గెజిట్ అని కొంతమంది, బెంగాల్ గెజిట్ అని కొంతమంది అంటారు. వంగదేశంలో రాజారామ్మోహన్‌రాయ్, ఆంధ్రదేశంలో ముట్నూరి కృష్ణారావుగారు, కాశీనాథుని నాగేశ్వరరావుగారు పత్రికలను మొదట స్థాపించారు. పత్రికలను నడుపుటకు సంపాదకులు, వార్తలను సేకరించుటకు విలేకరులు పనిచేస్తూ ఉంటారు. రోదసిలోని ఉపగ్రహాల ద్వారా ఇంటర్‌నెట్ సౌకర్యంతో చాలా వేగంగా వార్తలు సేకరించబడుతున్నాయి. వెలువడే సమయాన్ని బట్టి దిన, వార, పక్ష భేదములతో ఇవి నడుస్తున్నాయి.

పత్రికలను నిత్యం చదవడం వల్ల అనేక విషయాలు తెలుస్తాయి. చదివేవారికి ప్రపంచజ్ఞానం తెలుస్తుంది. మనుష్యుల దృష్టి విశాలమవుతుంది. ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి, వాటిలోని మంచి చెడులను గురించి, అవి అమలు జరుగుతున్న తీరును గురించి ఈ పత్రికలు వివరిస్తాయి. ఇవి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధుల వంటివి. వీటివల్ల భాష మెరుగులు దిద్దుకుంటుంది. అయితే ఈ పత్రికలు అబద్ధపు వార్తలను, వక్రీకరించబడిన వార్తలను ప్రచురించకూడదు. ప్రజలకు సేవచేసే ఉద్దేశంతోనే వెలువడాలి. కనుక వారిని మభ్యపెట్టే రచనలు చేయకూడదు.

పత్రికలు సక్రమంగా నిర్వహించబడి, సేవాదృక్పథంతో ప్రచురించబడితే చాలా ఉపయోగకరంగా నిలిచి శాశ్వత కీర్తిని సంపాదించుకోగలవు.

**(లేదా)**

**తుఫాను బాధితులను ఆదుకోవాలని ఒక కరపత్రాన్ని తయారుచేయండి.**

**జ.** **ఆదుకోండి !** **ఆదరించండి**

ప్రజలారా ! ప్రకృతి వైపరీత్యాలు ప్రజలను, వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తాయి. ప్రస్తుతం వచ్చిన తుఫాను ప్రజాజీవితాన్ని ఛిన్నాభిన్నం చేసింది. పేదల బ్రతుకులను వీధులపాలు చేసింది. వరదలు పంటపొలాలను ముంచివేశాయి. పూరిగుడిసెలు గాలికి కొట్టుకొనిపోయాయి. తిండిగింజలు తడిసిపోయాయి. కొంతమంది ప్రజలు కట్టుబట్టలతో ప్రాణాలతో బయటపడ్డారు. వారందరిని మనమంతా మానవీయ దృక్పథంతో ఆదుకోవాలి. వారి జీవితాల్లో వెలుగులు నింపాలి. మానవతను చాటుకోవాలి. తమవంతు సహాయాన్ని తుఫాను బాధితులకు అందించండి. అందరికి ఆదర్శంగా నిలవండి.

ఇట్లు
రామకృష్ణ సేవాసమితి,
ఒంగోలు.

**18. కోపం తగ్గించుకోవడం మంచిది అనే అంశాన్ని బోధిస్తూ మిత్రునికి ఒక లేఖ రాయండి.**

**జ.**

కాకినాడ,
ది.10-10-2019.

ప్రియమైన మిత్రునకు,

నీ మిత్రుడు వ్రాయునది. ముందుగా నీకు నా శుభాకాంక్షలు. ముఖ్యంగా వ్రాయునది అరిషడ్వర్గాలలో కోపం అత్యంత ప్రమాదకరమైనది. కోపం మానవునికి అంతర్గతమైన శత్రువు. కోపం ప్రశాంతతను దెబ్బతీస్తుంది. తోటివారిని ప్రశాంతంగా ఉండనీయదు. విచక్షణా జ్ఞానం క్రమంగా తొలగుతుంది. ఆప్తులు, స్నేహితులు దూరమౌతారు. సంపదలు తొలగిపోతాయి. సంస్కారం చెడిపోతుంది. ప్రేమాభిమానాలకు దూరమౌతారు. అనారోగ్య సమస్యలు ఎదురౌతాయి. కోపం వల్ల ఎన్నో దుర్గుణాలు కూడా కలుగుతాయి. అందువల్ల మనం కోపాన్ని దూరం చేసుకోవాలి. అప్పుడే మనం సుఖమయ జీవితాన్ని గడుపుతాము. అందరికి ఆదర్శంగా ఉండగలుగుతాము.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు,
× × × × ×.

చిరునామా :
× × × ×,
10వ తరగతి,
నిర్మల ఉన్నత పాఠశాల,
వినుకొండ,
గుంటూరు జిల్లా.

**(లేదా)**

**మీకు నచ్చిన ఒక ఉపాధ్యాయుడిని ప్రశంసిస్తూ సన్మానపత్రం తయారుచేయండి.**

**జ.** అస్మదీయ గురువరేణ్యా !

వందనం ! అభివందనం !

మాణిక్యశాస్త్రి దుర్గాంబ దంపతుల పుణ్యఫలంగా జన్మించిన మీరు బాల్యంలోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. సకల శాస్త్రాలను చదివి, వేదసారాన్ని గ్రహించారు మీరు. వేద విజ్ఞానంలో తిరుగులేదు మీకు !

ఆత్మీయ బంధో !

మీ శిష్యరికంలో పెరిగిన ఎంతోమంది శిష్యులు క్రమశిక్షణతో ఆదర్శంగా మెలుగుతున్నారు నేడు. జాతికి తరగని రత్నాలను అందించిన మీకు శత సహస్ర వందనాలు ! మాలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞాన భిక్షను ప్రసాదించారు. విశాల దృక్పథాన్ని, నాగరికతను, సమున్నత వ్యక్తిత్వాన్ని నేర్పారు మాకు !

మహామహోపాధ్యాయా !

మీ వాత్సల్యం నిరుపమానం. మీ ప్రేమ నిష్కల్మషం. మీ త్యాగం నిష్కపటం. మీ పాట సుధారసం. మీ ఆజ్ఞ మాకు సదా శిరోధార్యం. సత్యం, అహింస, త్యాగం, ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రోత్సాహం, కనికరం మొదలైన గుణాలను మాకందించిన మీరు సదా ప్రాతఃస్మరణీయులే.

స్ఫూర్తి ప్రదాతా !

మీరు మాకెల్లప్పుడూ స్ఫూర్తిప్రదాతగా ఉండాలి. మీ దీవెనలు మాకండగా నిలవాలి. సదా మీరు మాకు కర్తవ్యాన్ని బోధించాలి. మీరు ఆరోగ్యంగా నిండు నూరేళ్ళు జీవించాలి.

మీ ఆశీర్వాదాలే మాకు శ్రీరామరక్ష.

## III. భాషాంశాలు

**19. కాలధర్మం చెందడం – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**

**జ. కాలధర్మం చెందడం :** మరణించడం

**సొంతవాక్యం :** రైలు ప్రమాదంలో ఎందరో ప్రయాణీకులు కాలధర్మం చెందారు.

**20. గుండెలో మిక్కిలి బాధ పొందడం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

**జ. గుండెలో మిక్కిలి బాధ పొందడం :** గుండెలు బరువెక్కడం

**సొంతవాక్యం :** వరద బాధితుల అవస్థలు చూచిన ముఖ్యమంత్రి గుండెలు బరువెక్కాయి.

**21. రవి ఇంట్లో దొంగలు పడి ఉన్నదంతా ఊడ్చుకొని పోయారు. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**జ. జాతీయం :** ఉన్నదంతా ఊడ్చుకొనిపోవు.

**సందర్భం :** సర్వస్వమును కోల్పోయిన సందర్భంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు.

**22. జీవనము బుద్బుద ప్రాయము. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

**జ.** జీవితం నీటి బుడగతో సమానము.

23. తల్లీ ! తప్పును క్షమించుము. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.

అ) జననీ ! నా సుకృతంబు మన్నింపుమా ! ఆ) మాతా ! తప్పు సైరింపుమీ ! ఇ) జననీ ! దోషంబు గమనింపుమీ !

జ. (ఆ) మాతా ! తప్పు సైరింపుమీ !

24. ప్రతివాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని. చరిత్రలో స్త్రీలకు గుర్తింపు లేదు. ఇది చాలా బాధాకరం. సంస్కర్తలచే ఉద్యమాలు నిర్వహింపబడినాయి.

పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.

జ. సంస్కర్తలచే ఉద్యమాలు నిర్వహింపబడినాయి.

25. రాము తిరుమల సందర్శించాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)

రాము .......... తిరుమల దర్శింపబడినది.

జ. చేత

26. “నేటి సినిమాలు నేను చూడలేకపోతున్నాను” అని అమ్మతో అన్నాను. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

జ. నేటి సినిమాలు తాను చూడలేకపోతున్నాని అమ్మతో అన్నాను.

27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.

అ) తన రచనలో తన జీవితముందని రచయిత అన్నాడు.

ఆ) నా రచనలో నా జీవితముందని రచయిత అన్నాడు.

ఇ) “నా జీవితంలో నా రచన ఉందని” రచయిత అన్నాడు.

జ. (అ) తన రచనలో తన జీవితముందని రచయిత అన్నాడు.

28. ప్రజలు సంయమనంతో జీవించాలి. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).

ప్రజలు సంయమనంతో .................

జ. జీవించకూడదు.

29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

పడి, పడక, పడితే, పడినా

జ. పడక

30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.

అ) పూజించినా, వరమిచ్చినా – అప్యర్థకాలు ఆ) పూజించి, వరమిచ్చి – చేదర్థకాలు ఇ) పూజిస్తే, వరమిస్తే – క్త్వార్థకాలు

జ. పూజించినా, వరమిచ్చినా – అప్యర్థకాలు

31. రవి లెక్కలు బాగా చేయగలడు – ఈ వాక్యం

అ) సామర్థ్యార్థక వాక్యం ఆ) విధ్యర్థక వాక్యం ఇ) ప్రార్థనార్థక వాక్యం

జ. (అ) సామర్థ్యార్థక వాక్యం

32. రామకృష్ణ వివేకానందులు గురుశిష్యులు – ఈ వాక్యం

అ) నిషేధార్థక వాక్యం ఆ) సంయుక్త వాక్యం ఇ) సంశ్లిష్ట వాక్యం

జ. సంయుక్త వాక్యం

33. అందరు విధులకు హాజరు కావాలి – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థక వాక్యంగా మార్చి రాయండి.

జ. దయచేసి అందరు విధులకు హాజరుకండి.

✦ ✦ ✦ ✦ ✦

GUESS PAPER **2**

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – II

## FIRST LANGUAGE

**A.P.**

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అ. మా అన్న వాలి మహాబలశాలి.

ఆ. శ్రీరామ, సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.

ఇ. పంపా సరోవర ప్రాంతం పరమ రమణీయంగా ఉంది.

ఈ. వాలి – సుగ్రీవుల పోరు తీవ్రంగా సాగుతున్నది.

**2. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

ఆత్మ శుద్ధి లేని ఆచారమదియేల
భాండ శుద్ధి లేని పాకమేల
చిత్త శుద్ధి లేని శివపూజలేలరా
విశ్వదాభిరామ వినురవేమ !

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

మేధా సంపత్తి విషయంలో స్త్రీలకు, పురుషులకు భేదం లేదన్నది వైజ్ఞానిక వాస్తవం. స్త్రీ విద్యావంతురాలైతే కుటుంబం అంతా విద్యావంతమవుతుంది అనేది వింతయినా యథార్థం. ఒక దేశం యొక్క సంస్కృతి, వికాసం, ప్రగతి ఆ దేశంలోని స్త్రీలందరూ విద్యావంతులా, కాదా అనే దానిమీద ఆధారపడి ఉంటుంది. ఆధునిక యుగంలో విద్య మానవునికి ఒక ముఖ్యమైన జీవితావసరంగా కూడా మారింది. నిరక్షరాస్యతా నిర్మూలన, పేదరికం తొలగింపు ఒక ప్రాథమిక అవసరంగా భావించి వాటిని రాజ్యాంగంలో పొందుపరచడమైనది.

**ప్రశ్నలు :**

3. యథార్థమైనది ఏది ?
4. ఒక దేశ సంస్కృతి, ప్రగతి దేనిమీద ఆధారపడి ఉంటుంది ?
5. రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక అవసరాలేవి ?
6. వైజ్ఞానిక వాస్తవం ఏమిటి ?

**ఈ క్రింది పేరా చదవండి. ఇచ్చిన ఖాళీలను పూరించండి.** **(4 × 1 = 4 మా.)**

అజంతా గుహలలోని ఒక కొండచివరి మెలికే వాఘోరా జన్మస్థానం. ఇది ఏడు కొలనుల నుండి పుట్టి, 250 అడుగుల ఎత్తునుంచి పెద్ద ధారగా దిగువకు దూకుతుంది. కొన్ని వందల మైళ్ళు ప్రవహించి, చివరకు తపతి నదిలో కలుస్తుంది. ఒకప్పుడు రెండు కొండల మధ్య జలజల ప్రవహించేది. అప్పుడు నడవడానికి దారి ఉండేది కాదు. ఇప్పుడు కొండను త్రవ్వి, నదిగట్టున రోడ్డు వేశారు. వర్షాలు విపరీతంగా కురిస్తే నదిలో నీళ్ళు మోకాళ్ళ దాకా వస్తాయి. వాఘోరానది పుట్టినచోటనే అజంతా గుహలు ఉన్నాయి.

7. వాఘోరా జన్మస్థానం ........................
8. వాఘోరా ................అడుగుల ఎత్తునుంచి ధారగా దూకుతుంది.
9. వాఘోరా నది ప్రవహించి .................... నదిలో కలుస్తుంది
10. వర్షాలు విపరీతంగా కురిస్తే నదిలో నీళ్ళు ........................ వస్తాయి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **(5 × 2 = 10 మా.)**

11. శ్రీరాముని పాత్ర స్వభావం రాయండి.
12. "లక్ష్మణా ! నీవు మరణించి ఉంటే నా విజయానికి అర్థమే లేదు" – అన్న శ్రీరాముని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?
13. మంథర దుశ్చర్యలను గ్రహించిన భరతుని స్థానంలో మీరుంటే ఎలా ప్రవర్తించేవారు ?
14. జ్ఞానాన్ని పొందడంలో నిరంతరం అప్రమత్తులై ఉండటం ఉత్తమ విద్యార్థుల లక్షణం – దీనిని సమర్థిస్తూ రాయండి.
15. సీతాదేవి అగ్ని ప్రవేశ వృత్తాంతం రాయండి.

**ఈ క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో జవాబు రాయండి.** **(1 × 4 = 4 మా.)**

16. రామాయణంలో చిత్రింపబడిన మానవీయ సంబంధాలను వివరించండి.

(లేదా)

వాల్మీకి రామాయణం రాయడానికి గల ప్రేరణను రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి.** **(2 × 4 = 8 మా.)**

17. మీరు ఇటీవల సందర్శించిన ఒక ప్రదేశాన్ని గూర్చి వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

స్త్రీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వారిని గౌరవించాలని ఉపదేశిస్తూ ఒక కరపత్రం వ్రాయండి.

18. మీ చుట్టూ ఉన్న పరిసరాల్లో, మానవ జీవితంలో కలిగిన మార్పులను, అభివృద్ధిని వివరిస్తూ వ్యాసం రాయండి.

(లేదా)

ప్రజలు వస్త్రాలు ధరించడంలో చూపిన భిన్నత్వం, ఇండ్లనిర్మాణం, ఇండ్లలో ఉపయోగించే వస్తువులు, పండించే పంటలు, పండుగల సందర్భంలో చేసే పిండివంటలు, మన సంస్కృతి విశిష్టతను తెలుపుతూ మీ మిత్రునికి లేఖ రాయండి.

## III. భాషాంశాలు **(12 మార్కులు)**

19. అగ్రతాంబూలం – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంత వాక్యప్రయోగం చెయ్యండి. **(3 × 2 = 6 మా.)**
20. శూన్యంగా కనిపించునది – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.
21. అమరావతి శిల్పసంపదకు ఆలవాలంగా నిలిచింది. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి. (12 × ½ = 6 మా.)

22. చిత్రగ్రీవము గగన విహారము చేసెను. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.

23. ప్రజలు పక్షులను రక్షించాలి – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.

అ) ప్రజలు పక్షులన్ రక్షింపవలె.

ఆ) ప్రజలు పక్షులన్ రక్షించాలి.

ఇ) ప్రజలు రక్షించకూడదు పక్షి సమూహంబు.

24. కృష్ణుడు కర్తవ్యమును బోధించాడు. అర్జునుడు శాంతించాడు. దేవదేవుడు వందనీయుడు. కృష్ణుని చేత గీత బోధింపబడింది. పై నాలుగు వాక్యాలలో గల ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.

25. మానవులు అభివృద్ధిని సాధించారు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)

మానవుల ............ అభివృద్ధి సాధింపబడింది.

26. "నేను సముద్రాన్ని దాటగలను" అని హనుమంతుడు అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

27. ఈ క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.

అ) తనకు శాంతి ముఖ్యమని గాంధీ పేర్కొన్నారు.

ఆ) నాకు శాంతి కావాలని గాంధీ పేర్కొన్నారు.

ఇ) నేను శాంతిని కోరుకుంటానని గాంధీ పేర్కొన్నారు.

28. విద్యార్థులు అల్లరి చేస్తున్నారు. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).

విద్యార్థులు అల్లరి ................

29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

వెళ్ళి, భుజింపక, వెళ్తూ, లేస్తూ

30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.

అ) చదివి, వ్రాసి – క్త్వార్థకాలు ఆ) వెళ్తూ, లేస్తూ – చేదర్థకాలు ఇ) తింటే, వెళ్తే – శత్రర్థకాలు

31. దేవా ! నన్ను అనుగ్రహించు – ఈ వాక్యం

అ) నిశ్చయాత్మక వాక్యం ఆ) ప్రార్థనార్థక వాక్యం ఇ) హేత్వర్థక వాక్యం

32. అమ్మ వీణ వాయించగలదు – ఈ వాక్యం

అ) ప్రార్థనార్థక వాక్యం ఆ) సామర్థ్యార్థక వాక్యం ఇ) హేత్వర్థక వాక్యం

33. విద్యార్థులు చక్కని వ్రాత వ్రాయండి – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థక వాక్యంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 2 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుసక్రమంలో అమర్చడం :**

**జ.** ఇ. పంపా సరోవర ప్రాంతం పరమ రమణీయంగా ఉంది.

ఆ. శ్రీరామ, సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.

అ. మా అన్న వాలి మహాబలశాలి.

ఈ. వాలి – సుగ్రీవుల పోరు తీవ్రంగా సాగుతున్నది.

**2. అపరిచిత పద్యంపై భావం :**

**జ.** ఓ వేమా ! ఆత్మశుద్ధి లేని ఆచారం ఎందుకు ? పాత్ర శుద్ధిలేని వంట ఎందులకు ? చిత్త శుద్ధిలేని శివపూజ ఎందుకు ? అనగా నిరర్థకమని భావం.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు :**

**3. యథార్థమైనది ఏది ?**

**జ.** స్త్రీ విద్యావంతురాలైతే కుటుంబం అంతా విద్యావంతమవుతుందనేది.

**4. ఒక దేశ సంస్కృతి, ప్రగతి దేనిమీద ఆధారపడి ఉంటుంది ?**

**జ.** ప్రతిదేశంలో స్త్రీలు విద్యావంతులు అయినప్పుడే ఆ దేశ ప్రగతి ఆధారపడి ఉంటుంది.

**5. రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక అవసరాలేవి ?**

**జ.** నిరక్షరాస్యత, పేదరికం తొలగింపు.

**6. వైజ్ఞానిక వాస్తవం ఏమిటి ?**

**జ.** మేధాసంపత్తి విషయంలో స్త్రీలకు, పురుషులకు భేదం లేదన్నది వైజ్ఞానిక వాస్తవం.

**ఖాళీలను పూరించడం :**

**7.** అజంతా గుహలలో ఒక కొండ చివరి మెలిక.

**8.** 250.

**9.** తపతి.

**10.** మోకాళ్ళదాకా.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘుసమాధాన ప్రశ్నలు :**

**11. శ్రీరాముని పాత్ర స్వభావం రాయండి.**

**జ.** మానవునిగా జన్మించి మహనీయునిగా ఎదిగి జగతికి ఆదర్శంగా నిలిచిన పురుషోత్తముడు శ్రీరామచంద్రుడు. శ్రీరాముని వంటి ఉత్తమ గుణసంపన్నుడు మరొకడు కనిపించడు. ఆయన ఆ కాలానికే కాదు ఏ కాలానికీ లేడు. శ్రీరాముని ధర్మ చరిత్ర సృష్టి ఉన్నంతకాలం ఉంటుంది. మానవజాతిని తీర్చిదిద్ది, ధార్మికజీవనం ఎంత గొప్పదో, ఎంత పవిత్రమైందో, ఎంత ఆదర్శవంతమైందో తన ప్రవర్తన ద్వారా శ్రీరాముడు నిరూపించాడు. శ్రీరాముడు ధర్మనిష్ఠకు, సత్యసంధతకు, ఏకపత్నీ వ్రతానికి దృష్టాంతంగా నిలిచాడు. దుష్టరావణాది రాక్షసులను సంహరించి లోకకళ్యాణం చేశాడు.

**12. "లక్ష్మణా ! నీవు మరణించి ఉంటే నా విజయానికి అర్థమే లేదు" – అన్న శ్రీరాముని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?**

**జ.** రావణుడు ప్రయోగించిన శక్తి అనే ఆయుధం వల్ల లక్ష్మణుడు పడిపోయాడు. పడిపోయిన లక్ష్మణుని చూసి విలవిలలాడిపోయాడు శ్రీరాముడు. భార్య, బంధువులు ఎక్కడైనా దొరుకుతారు కానీ, తమ్ముడు దొరకడనీ, అందులోను తనని కంటికి రెప్పలా కాపాడే లక్ష్మణుని వంటి తమ్ముడు దొరకడని శ్రీరాముడు బాధపడ్డాడు. ఓషధీ ప్రభావంతో కొంత సేపటికి తేరుకున్న లక్ష్మణుని చూసి ఆనందించాడు శ్రీరాముడు. నిజంగా లక్ష్మణుడు మరణించి ఉంటే, తాను విజయం పొందినా, దాని వలన ప్రయోజనం ఉండదని శ్రీరాముడన్నాడు.

ఈ మాటలను బట్టి శ్రీరామునికి గల సోదర ప్రేమ అర్థమవుతోంది. లోకంలోని అన్నదమ్ములు అందరూ శ్రీరామలక్ష్మణుల్లా కలిసి మెలిసి ఉండాలని తెలుస్తుంది.

**13. మంథర దుశ్చర్యలను గ్రహించిన భరతుని స్థానంలో మీరుంటే ఎలా ప్రవర్తించేవారు ?**

**జ.** మంథర దుర్బుద్ధితో కైకలో చెడు ఆలోచనను రేకెత్తించింది. చివరకది రాముని వనవాసానికి దారితీసింది. ఒకవేళ భరతుని స్థానంలో నేనుంటే మంథరను వాస్తవిక పరిస్థితులను తల్లికి నచ్చచెప్పేవాడిని. చెప్పుడు మాటలు వినకుండా చేసేవాడిని. కుటుంబంలో కల్లోలం జరుగకుండా చూచేవాడిని.

**14. జ్ఞానాన్ని పొందడంలో నిరంతరం అప్రమత్తులై ఉండటం ఉత్తమ విద్యార్థుల లక్షణం – దీనిని సమర్థిస్తూ రాయండి.**

**జ.** రామాయణంలోని బాలకాండలో రామలక్ష్మణుల విద్యాభ్యాసం ద్వారా ఉత్తమ విద్యార్థి లక్షణాలను తెలుసుకోవచ్చు. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు మొదట వేదశాస్త్రాలను అభ్యసించారు. ధనుర్విద్యలో నైపుణ్యం సంపాదించారు. విజ్ఞానఖనులయ్యారు. సద్గుణాలకు ఆటపట్టైనారు. ఉత్తమ విద్యార్థులకు ఉండవలసిన లక్షణాలివి.

ఆ తర్వాత వివిధ అస్త్ర ప్రయోగదక్షుడైన విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులు యాగరక్షణ కోసం వెళ్ళారు. విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల, అతిబల విద్యలను ఉపదేశించాడు. వీటి ప్రభావం వల్ల అలసట, ఆకలిదప్పులు ఉండవు. రూపకాంతులు తగ్గవు. నిద్రలో ఉన్నా ఏమరుపాటుతో ఉన్నా రాక్షసులేమీ చేయలేరు.

తమకు విద్య నేర్పిన విశ్వామిత్రునికి సేవలు చేశారు. రామలక్ష్మణులు యాగరక్షణ చేసి, విశ్వామిత్రుని మెప్పించారు. సంతుష్టుడైన విశ్వామిత్ర మహర్షి రామలక్ష్మణులకు ఎన్నో దివ్యాస్త్రాలను అనుగ్రహించాడు. విశ్వామిత్రుని ఆశ్రమానికి వెళుతూ ఆ తర్వాత మిథిలా నగరానికి వెళుతూ దారిలోని విశేషాలను విశ్వామిత్రుని అడిగి తెలుసుకున్నారు రామలక్ష్మణులు. ఇలా రామలక్ష్మణులు తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఎప్పుడూ ఆసక్తి కనబరచడం వల్ల అనేక విద్యలను, రహస్యాలను తెలుసుకోగలిగారు. వారికున్న ఆసక్తిని గమనించి విశ్వామిత్రుడు తనకు తెలిసిన అన్ని విద్యలను, రహస్యాలను, విశేషాలను రామలక్ష్మణులకు తెలియ చేశాడు.

జ్ఞానాన్ని పొందడంలో నిరంతరం అప్రమత్తులై ఉండడం ఉత్తమ విద్యార్థుల లక్షణమని రామ లక్ష్మణులు నిరూపించారు.

**15. సీతాదేవి అగ్ని ప్రవేశ వృత్తాంతం రాయండి.**

**జ.** రావణుని మరణం తర్వాత, విభీషణుడు పల్లకిలో సీతాదేవిని శ్రీరాముని దగ్గరకు చేర్చాడు. కానీ సీతను స్వీకరించడానికి రాముడు నిరాకరించాడు. చాలా కాలం పరపురుషుడైన రావణుని పంచన ఉన్నందు వల్ల సీత ప్రవర్తన గురించి అనుమానం ఉందన్నాడు. తన ఇష్టం వచ్చిన చోటుకు సీత వెళ్ళవచ్చన్నాడు. తన వంశ ప్రతిష్ఠ నిలుపుకోవడానికే రావణుని చెర నుండి సీతను విడిపించానన్నాడు.

శ్రీరాముని మాటలు సీతకు సూదుల్లా గుచ్చుకున్నాయి. స్థాయికి తగినట్లు రాముడు మాట్లాడలేదు అన్నది. శ్రీరామునికి తన శీలం గురించి నమ్మకం కలిగించడానికి అగ్నిప్రవేశమొక్కటే మార్గమని భావించింది. లక్ష్మణుడు పేర్చిన చితిలో సీత అగ్నిప్రవేశం చేసింది. అగ్నిదేవుడే స్వయంగా వచ్చి, సీతాదేవిని బయటకు తీసుకొని వచ్చి, ఆమె గొప్పదనాన్ని లోకానికి వెల్లడించాడు. సీతను స్వీకరించాల్సిందిగా శ్రీరాముణ్ణి కోరాడు.

సీత శీలం గొప్పదనాన్ని మూడు లోకాలకు చాటడానికే సీత అగ్నిప్రవేశం చేస్తున్నా ఊరుకున్నానే గానీ, సీత గురించి తనకంతా తెలుసునని రాముడు అన్నాడు. సీతను దగ్గరకు తీసుకున్నాడు.

ఈ వృత్తాంతంవల్ల సీత వంటి పతివ్రతలను తాకడానికి అగ్నిదేవుడు కూడా భయపడతాడని తెలుస్తోంది. సీత గొప్పదనమూ, సీత మీద రామునికి ఉన్న నమ్మకమూ తెలుస్తున్నాయి.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. రామాయణంలో చిత్రింపబడిన మానవీయ సంబంధాలను వివరించండి.**

**జ.** మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం "రామాయణం". మానవ హృదయాల నుండి ఎప్పటికీ చెరగని కథ. "అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల సంబంధం, గురుభక్తి, శిష్యానురక్తి, స్నేహఫలం, ధర్మబలం, వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం, జీవకారుణ్య భావన, ప్రకృతి లాలన" ఇలా జీవిత పార్శ్వాలనెన్నింటినో పట్టి చూపిస్తుంది రామాయణం. రామాయణాన్ని చదవడమంటే జీవితాన్ని చదవడమే. రామాయణం పారాయణ గ్రంథం మాత్రమే కాదు, ఆచరణ ప్రధాన గ్రంథం. ఉత్తమ ధర్మాలను ఆచరిస్తే మనిషి మనీషిగా ఎలా ఎదగగలడో నేర్పుతుంది. చిన్నచిన్న పాత్రల ద్వారా సమున్నత సందేశాన్నందిస్తుంది. "రామోవిగ్రహవాన్‌ధర్మః సత్యధర్మ పరాక్రమః" అన్న మహితోక్తిని మారీచుని నోటినుండి మహర్షి పలికించాడు. రామునివంటి ఆదర్శమూర్తి, రామాయణం వంటి ఆదర్శకావ్యం 'నభూతో నభవిష్యతి !' మనిషి ఉన్నంతకాలం రామాయణం ఉంటుంది.

ప్రపంచ సాహిత్యంలోనే ఆదికావ్యం రామాయణం. వాల్మీకి మహర్షి దీనిని రచించి 'ఆదికవి'గా కీర్తి పొందాడు. 'రామాయణం, పౌలస్త్యవధ, సీతాయాశ్చరితం మహత్' అనే మూడు పేర్లు దీనికున్నాయి. ఆరు కాండల (విభాగం)తో, ఇరవై నాలుగు వేల శ్లోకాలతో, సంస్కృతభాషలో సాగిన రచన ఇది. తరువాతి కాలంలో ఎన్నో రామాయణాలు వచ్చాయి. మనదేశంలోనే కాదు ప్రపంచంలోని పలు దేశాల్లో ఈ రామాయణ కథ మనకు కనిపిస్తుంది. వారివారి ప్రతిభనుసరించి వాల్మీకి కథకు జోడింపులు చేసిన కవులూ ఉన్నారు.

రామాయణాన్ని అందరూ చదవాలి. దీనివల్ల సనాతన భారతీయ సంస్కృతి తెలుస్తుంది. మానవీయ విలువలు తెలుస్తాయి. మనిషి తన జీవితాన్ని సార్థకం చేసుకుంటాడు. మహోన్నత ఉత్తమ గుణాలను పొందగలుగుతాడు.

**(లేదా)**

**వాల్మీకి రామాయణం రాయడానికి గల ప్రేరణను రాయండి.**

**జ.** శ్రీమన్నారాయణుని నిరంతరం స్మరించే నారదమహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు. నారదుడు తపస్వి, వాక్చతురుల్లో శ్రేష్ఠుడు. వాల్మీకి జిజ్ఞాసతో నారదుల వారినడిగాడు (జిజ్ఞాసే విజ్ఞానానికి మూలం). 'ఓ మహర్షీ ! అన్నీ మంచి గుణాలు కలవాడు, ఎలాంటి ఆపదలు చుట్టుముట్టినా తొణకనివాడు, ధర్మం తెలిసినవాడు, ఆశ్రయించినవారిని ఆదుకునేవాడు, మాటతప్పనివాడు, సకల ప్రాణులకు మేలుచేసేవాడు, వీరుడు, ధీరుడు, అసూయలేనివాడు, అందమున్నవాడు.... ఇలాంటి శుభలక్షణాలు కలవాడు ఎవరైనా ఈ లోకంలో ఉన్నాడా ?" అని ప్రశ్నించాడు. నారదుడు చిరునవ్వుతో సమాధానమిచ్చాడు. 'మహామునీ ! ఇన్ని లక్షణాలు ఒకే వ్యక్తిలో కుదురుకోవడం సాధారణంగా జరగదు. కానీ, నీవు తెలిపిన విశిష్ట గుణాలన్నీ మూర్తీభవించినవాడు శ్రీరాముడ'ని తెలిపాడు. రామాయణగాథను సంక్షిప్తంగా వాల్మీకికి వినిపించాడు నారదుడు. అక్కడి నుంచి బ్రహ్మలోకానికి వెళ్ళిపోయాడు.

వాల్మీకి రామకథను గురించి ఆలోచిస్తూ, శిష్యులతో కలిసి స్నానం చేయడానికి తమసానదీ తీరానికి వెళ్ళాడు. ఆ సమయంలో ఒకవేటగాడు బాణంతో ఒక మగక్రౌంచ పక్షిని కొట్టి చంపాడు. అప్పుడు వాల్మీకి హృదయంలో కరుణరసం పొంగింది. 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోట వెలువడింది. వాల్మీకి తిరిగి ఆశ్రమానికి వచ్చాడు.

బ్రహ్మ వాల్మీకిని చూడడానికి ఆశ్రమానికి వచ్చాడు. వాల్మీకి బ్రహ్మకు ఉపచారాలుచేశాడు. వాల్మీకి హృదయంలో 'మానిషాద' అనే శ్లోకం మళ్ళీమళ్ళీ ప్రతిధ్వనించింది. పిమ్మట బ్రహ్మ చిరునవ్వు నవ్వి వాల్మీకితో నీవు పలికింది శ్లోకమే. ఈ ఛందస్సులోనే రామాయణం వ్రాయి. ఈ లోకంలో పర్వతాలు, నదులు ఉన్నంతకాలం రామాయణగాథను కీర్తిస్తూనే ఉంటారు' అని చెప్పాడు. ఈ రకంగా బ్రహ్మ ఆదేశానుసారం వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు.

**సృజనాత్మకత ప్రశ్నలు – జవాబులు :**

**17. మీరు ఇటీవల సందర్శించిన ఒక ప్రదేశాన్ని గూర్చి వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.**

**జ.**

విజయవాడ,
10.6.2019.

ప్రియమైన మిత్రునకు,

నేను క్షేమంగా ఉన్నాను. మీరంతా క్షేమమని తలుస్తాను. నేను ఇటీవల ఆగ్రా వెళ్ళివచ్చాను. అక్కడి విశేషాలు

నీకు వివరిస్తాను. ఆగ్రాలో ముఖ్యంగా చూడదగ్గది తాజ్‌మహల్. షాజహాన్ దంపతుల పవిత్ర ప్రణయానికి శాశ్వత చిహ్నమే తాజ్‌మహల్. దాన్ని చూసి నేను పొందిన ఆనందం అంతా ఇంతా కాదు. ఇది ఒక ఎత్తైన వేదిక మీద ఉన్న చలువరాతి కట్టడం. దానికి నాలుగువైపులా నాలుగు చంద్రకాంత శిలా స్తంభాలున్నాయి. ప్రధాన భవనం లోపల గోడలు మణులతో చెక్కబడి ఉన్నాయి. యమునా నదీతీరంలో ఉన్న ఆ తాజ్‌మహల్ సౌందర్యం చూసి ఆనందించవలసిందే గాని చెప్పడానికి వీలుకాదు. అందుకే ప్రపంచంలోని ఏడు వింతలలో తాజ్‌మహల్ కూడా చోటు చేసుకుందని చెప్పవచ్చు. నీవు కూడా అవకాశం దొరికినప్పుడు తాజ్‌మహల్ తప్పక చూడవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు,
× × × × × × ×.

**చిరునామా :**
× × × × × ×,
10వ తరగతి,
క్రాంతి హైస్కూల్,
నూజివీడు,
కృష్ణాజిల్లా.

**(లేదా)**

**స్త్రీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వారిని గౌరవించాలని ఉపదేశిస్తూ ఒక కరపత్రం వ్రాయండి.**

**జ.** **రక్షించండి !** **అత్యాచారాలను అరికట్టండి.** **గౌరవించండి**

సోదరులారా ! మనది పవిత్ర భారతదేశం. ఈ సమాజంలో స్త్రీలను గౌరవించాలి. స్త్రీలను పూజింపని దేశం ప్రగతిని సాధించదు.

ఈనాడు స్త్రీలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయి. పట్టపగలే కొన్ని మానవమృగాలు మహిళలపై దాడులకు, మానభంగాలకు పాల్పడు తున్నారు. స్వేచ్ఛగా తిరిగే స్వాతంత్ర్యాన్ని స్త్రీలు కోల్పోతున్నారు.

దేవతల్లాంటి స్త్రీలపై అత్యాచారాలు చేయడం రాక్షసత్వం. అక్క చెల్లెలవంటి, తల్లులవంటి మహిళా మూర్తులను గౌరవించాలి. నిర్భయ చట్టం వచ్చినా ఆశించినంత రక్షణ స్త్రీలకు కలగడం లేదు.

సోదరులారా ! ఇప్పటికైనా ఒక్కసారి ఆలోచించండి. మనం స్త్రీలను గౌరవిద్దాం. మహిళలపై దాడులకు పాల్పడుతున్నవారిని కఠినంగా శిక్షిద్దాం. స్త్రీలపై జరిగే ప్రతి అన్యాయాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకిద్దాం. అప్పుడే మన సమాజం ముందుకు వెళ్తుంది.

ఇట్లు,
మహిళాసాధికారిక సంస్థ,
విజయవాడ.

**18. మీ చుట్టూ ఉన్న పరిసరాల్లో, మానవ జీవితంలో కలిగిన మార్పులను, అభివృద్ధిని వివరిస్తూ వ్యాసం రాయండి.**

**జ.** ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా మౌళిక మార్పుల కోసం ముందు చూపులతో తీసుకునే విలక్షణ వర్తమాన నిర్ణయాలు కొత్త చరిత్రను నిర్మిస్తాయి. మానవుడు నిరంతర శ్రామికుడు అద్భుతమైన శక్తియుక్తులతో ప్రగతిని సాధిస్తున్నాడు. శాస్త్రసాంకేతిక రంగాల్లో అసాధారణమైన అభివృద్ధిని సాధిస్తున్నాడు.

పరిసరాలను, ప్రకృతిని మానవుడు తన అధీనంలో ఉంచుకోవాలనే దురాలోచన ఉండడం మంచిదికాదు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతన వస్తువులను ఆవిష్కరిస్తున్నాడు. ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే పసిగట్టగలుగుతున్నాడు. నివారణ చర్యలకు ముందుగానే సమాయత్తం అవుతున్నాడు.

సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నతభవనాలను నిర్మిస్తున్నాడు. భారీ ప్రాజెక్టులను మానవ రహితంగా కేవలం యంత్రాలతోనే నిర్మిస్తున్నాడు. నూతన వ్యవసాయ ఉత్పత్తులను సృష్టిస్తున్నాడు. వైద్య రంగంలో అపురూపమైన ప్రగతిని సాధించాడు.

క్షణకాలంలోనే దూర ప్రాంతాల్లోని సమాచారాన్ని తెప్పించుకొనగలుగుతున్నాడు. రక్షణ రంగంలోను, ఉపాధిరంగంలోను మానవుడు ప్రగతిని సాధించగలిగాడు. రకరకాల ఆహార పదార్థాలను మానవుడు ఆవిష్కరించగలిగాడు. స్త్రీ విద్యను ప్రోత్సాహించాడు. సంఘదురాచారాలకు దూరంగా ఉండగలుగుతున్నాడు.

ఈ రకంగా మానవుడు తన చుట్టూ ఉన్న పరిసరాల్లో, వాస్తవిక జీవితంలో ఎన్నో ప్రగతి బాటలను వేయగలుగుతున్నాడు. మన విజ్ఞానం దేశ ప్రగతికి మాత్రమే ఉపయోగపడాలి. అప్పుడే మానవ ప్రగతి లక్ష్యం నెరవేరుతుంది.

**(లేదా)**

**ప్రజలు వస్త్రాలు ధరించడంలో చూపిన భిన్నత్వం, ఇండ్లనిర్మాణం, ఇండ్లలో ఉపయోగించే వస్తువులు, పండించే పంటలు, పండుగల సందర్భంలో చేసే పిండివంటలు, మన సంస్కృతి విశిష్టతను తెలుపుతూ మీ మిత్రునికి లేఖ రాయండి.**

**జ.** అన్నవరం,
ది. 10. 12. 2019.

ప్రియమైన మిత్రుడు నరేష్‌కు,

నీ మిత్రుడు వ్రాయునది. నేను బాగా చదువుతున్నాను. నీవు కూడా బాగా చదువుతున్నావని అనుకుంటున్నాను. ముఖ్యంగా వ్రాయునది మన దేశం భిన్నత్వంలో ఏకత్వం గల సంస్కృతి గలది. అన్ని ప్రాంతాలవారు, జాతులవారు కలసిమెలసి జీవిస్తుంటారు. మన భవన నిర్మాణాలు, అక్కడి కళాసంపద గృహోపకరణ సామగ్రి మన సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తాయి. పండుగల సందర్భాల్లో చేసే మన వివిధ రకాల పిండి వంటకాలు మన దేశ సంస్కృతిని ప్రపంచదేశాలకు చాటుతాయి.

పెద్దలకు నమస్కారములు తెలుపగలవు.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు,
× × × × × × ×.

**చిరునామా :**
పి. నరేష్, 10వ తరగతి,
ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల
కంకిపాడు, కృష్ణాజిల్లా.

## III. భాషాంశాలు

**19. అగ్రతాంబూలం – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంత వాక్యప్రయోగం చెయ్యండి.**

**జ. అగ్రతాంబూలం :** ముందుగా గౌరవించడం

**సొంతవాక్యం :** శ్రీకృష్ణదేవరాయలు పండితులకు అగ్రతాంబూలం ఇచ్చాడు.

**20. శూన్యంగా కనిపించునది – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

**జ. శూన్యంగా కనిపించునది :** చిదంబర రహస్యం.

**సొంతవాక్యం :** నాయకుల్లో నీతి కొంత కాలంగా చిదంబర రహస్యంగానే ఉంది.

**21. అమరావతి శిల్పసంపదకు ఆలవాలంగా నిలిచింది. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**జ.** ఆలవాలం : నిలయస్థానం, స్థావరం అని చెప్పే సందర్భంలో వాడతారు.

**22. చిత్రగ్రీవము గగన విహారము చేసెను. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

**జ.** చిత్రగ్రీవము గగనవిహారం చేసింది.

**23.** ప్రజలు పక్షులను రక్షించాలి – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.

అ) ప్రజలు పక్షులన్ రక్షింపవలె. ఆ) ప్రజలు పక్షులన్ రక్షించాలి. ఇ) ప్రజలు రక్షించకూడదు పక్షి సమూహంబు.

జ. (అ) ప్రజలు పక్షులన్ రక్షింపవలె.

**24.** కృష్ణుడు కర్తవ్యమును బోధించాడు. అర్జునుడు శాంతించాడు. దేవదేవుడు వందనీయుడు. కృష్ణునిచేత గీత బోధింపబడింది. పై నాలుగు వాక్యాలలో గల ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.

జ. కృష్ణునిచేత గీత బోధింపబడినది.

**25.** మానవులు అభివృద్ధిని సాధించారు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)

మానవుల ......... అభివృద్ధి సాధింపబడింది.

జ. చేత.

**26.** "నేను సముద్రాన్ని దాటగలను" అని హనుమంతుడు అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

జ. తాను సముద్రాన్ని దాటగలనని హనుమంతుడన్నాడు.

**27.** ఈ క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.

అ) తనకు శాంతి ముఖ్యమని గాంధీ పేర్కొన్నారు.

ఆ) నాకు శాంతి కావాలని గాంధీ పేర్కొన్నారు.

ఇ) నేను శాంతిని కోరుకుంటానని గాంధీ పేర్కొన్నారు.

జ. (అ) తనకు శాంతి ముఖ్యమని గాంధీ పేర్కొన్నారు.

**28.** విద్యార్థులు అల్లరి చేస్తున్నారు. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).

విద్యార్థులు అల్లరి ................

జ. చేయడం లేదు.

**29.** కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

వెళ్ళి, భుజింపక, వెళ్తూ, లేస్తూ

జ. భుజింపక.

**30.** కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.

అ) చదివి, వ్రాసి – క్త్వార్థకాలు ఆ) వెళ్తూ, లేస్తూ – చేదార్థకాలు ఇ) తింటే, వెళ్తే – శత్రర్థకాలు

జ. (అ) చదివి, వ్రాసి – క్త్వార్థకాలు

**31.** దేవా ! నన్ను అనుగ్రహించు – ఈ వాక్యం

అ) నిశ్చయాత్మక వాక్యం ఆ) ప్రార్థనార్థక వాక్యం ఇ) హేత్వర్థక వాక్యం

జ. (ఆ) ప్రార్థనార్థక వాక్యం.

**32.** అమ్మ వీణ వాయించగలదు – ఈ వాక్యం

అ) ప్రార్థనార్థక వాక్యం ఆ) సామర్థ్యార్థక వాక్యం ఇ) హేత్వర్థక వాక్యం

జ. (ఆ) సామర్థ్యార్థక వాక్యం.

**33.** విద్యార్థులు చక్కని వ్రాత వ్రాయండి – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థక వాక్యంగా మార్చి రాయండి.

జ. దయచేసి విద్యార్థులు చక్కని వ్రాత వ్రాయండి.

✦✦✦✦✦

GUESS PAPER **3**

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – II

## FIRST LANGUAGE

**A.P.**

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన **(16 మార్కులు)**

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అ) లంకను కాల్చాక హనుమంతుడు సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.

ఆ) ఇందరి మరణానికి కారణం కావడం కన్న, ప్రాయోపవేశంతో ప్రాణాలు వదలడమే, మంచిదనిపించింది మారుతికి.

ఇ) సీత ఇచ్చిన చూడామణిని, శ్రీరామునికి సమర్పించాడు హనుమంతుడు.

ఈ) ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ సీతకు, శుభశకునాలు తోచాయి.

**2. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

మేడిపండు జూడ మేలిమై యుండును
పొట్టవిప్పి చూడ పురుగులుండు
పిరికివాని మదిని బింకమీలాగురా
విశ్వదాభిరామ ! వినురవేమ !

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

"విద్యారణ్యుల వారి ఆశీర్వాదంతో సంగమ వంశరాజులు విజయనగర సామ్రాజ్యాన్ని క్రీ.శ.1335లో స్థాపించారు. వీరు కళలను పోషిస్తూ, కవులను ఆదరిస్తూ, ఆశ్రితులకు అగ్రహారాలు ఇస్తూ క్రీ.శ.1485 దాకా పాలించారు. ఈ వంశంలోని కడపటి రాజులు అతి దుర్బలులై అవినీతిపరులుగా మారినందువల్ల వీరి కొలువులోనే ఉన్న దండనాయకుడు సాళువ నరసింహరాయలు సామ్రాజ్యాన్ని సంరక్షించడానికి క్రీ.శ.1485లో అధికారాన్ని హస్తగతం చేసుకొని వజ్ర సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడు తాళ్ళపాక అన్నమయ్యగారిని సత్కరించి సంకీర్తనలను ప్రోత్సహించాడు. పిల్లలమర్రి పినవీరయ్యను పోషించి కృతి పుచ్చుకున్నాడు.

**ప్రశ్నలు :**

3. సంగమరాజులు ఎవరి ప్రోత్సాహంతో ఎప్పుడు, ఏ రాజ్యం స్థాపించారు ?
4. సంగమ వంశరాజులు పాలించిన సామ్రాజ్యం ఏది ?
5. సాళువ నరసింహరాయలు ఎవరు ? ఎప్పుడు అతడు విజయనగర సామ్రాజ్య పాలకుడయ్యాడు ?
6. పిల్లలమర్రి పినవీరయ్యను పోషించిన ప్రభువు ఎవరు ?

ఈ క్రింది కథను చదవండి. ఇచ్చిన ఖాళీలను పూరించండి. (4 × 1 = 4 మా.)

**మితిమీరిన ఆశ (పంచతంత్ర కథ)**

ఒక అడవిలో ఒక నక్క ఉండేది. దానికి ఆశ ఎక్కువ. సింహం, పులి వంటి జంతువులు వేటాడి తినగా మిగిలిన జంతువుల మాంసాన్ని తిని, అది జీవించేది.

ఒకరోజు ఒక వేటగాడు లేడిని చంపి, దాన్ని భుజాన వేసుకొని వస్తున్నాడు. ఇంతలో అతడికి ఒక పెద్ద అడవి పంది కనిపించింది. అతడు గురి చూసి పందిపై బాణం వేశాడు. బాణం గురి తప్పింది. పందికి గట్టి గాయం అయ్యింది. పంది కోపంతో వేటగాడిమీదికి దూకి, వాడిని చంపింది. పంది కూడా ప్రాణం విడిచింది. ఒక పాము పంది కాళ్ళకిందపడి నలిగి చచ్చింది.

ఇంతలో ఆ దారినే వస్తున్న నక్క చచ్చి పడియున్న మనిషినీ, పందినీ, పామునూ, లేడినీ చూసింది. ఒక్కసారిగా దానికి ఎంతో మాంసం దొరికింది. దానికి అసలే దురాశ గదా ! వేటగాడి బాణంకు ఒక నరం బిగించి ఉంది. మిగిలిన మాంసం తరువాత తినవచ్చు. ముందు ఆ నరం తిందాము అనుకుంది నక్క.

నరాన్ని నక్క కొరికింది. బిగించిన ఆ నరం తెగి, ఊపుగా దిగి, నక్క గుండెకు బలంగా తగిలింది. నక్క వెంటనే మరణించింది.

**కథలోని నీతి : దురాశ దుఃఖానికి చేటు.**

7. గురిచూసి పందిపై ...................... వేశాడు.
8. వేటగాడిని ............................... చంపింది.
9. కథలో అత్యాశ కలిగిన జంతువు ...................
10. దురాశ ......................... చేటు.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (22 మార్కులు)

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. (5 × 2 = 10 మా.)**

11. విశ్వామిత్రుని పాత్ర స్వభావం రాయండి.
12. "రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది" అన్న మంథర మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?
13. లక్ష్మణుడు యుద్ధరంగంలో మూర్ఛపొందిన సమయంలో హనుమంతుని స్థానంలో మీరుంటే ఎలా ప్రవర్తించి ఉండేవారు ?
14. అగస్త్య మహర్షిని గురించి రాయండి.
15. జాంబవంతుడు విభీషణుని "హనుమంతుడు క్షేమమేనా ?" అని అడగడంలోని అంతరార్థం ఏమిటి ?

**ఈ క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో జవాబు రాయండి. (1 × 4 = 4 మా.)**

16. హనుమంతుని వాక్చాతుర్యం, పాండిత్యం గురించి వివరించండి.

(లేదా)

'సీత ఆదర్శనారి' దీనిని సమర్థిస్తూ రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి. (2 × 4 = 8 మా.)**

17. పల్లెలను, వ్యవసాయాన్ని విడిచిపెట్టవద్దని తెలుపుతూ కరపత్రం తయారుచేయండి.

(లేదా)

ప్రకృతిలో నీకు నచ్చిన ఒక సన్నివేశాన్ని గురించి రాయండి.

18. ఎఱ్ఱన వర్ణనాత్మక శైలిని ప్రశంసిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

మూగజీవాలను రక్షించాలని కోరుతూ కొన్ని నినాదాలు రాయండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

19. ఆకళింపు – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి. **(3 × 2 = 6 మా.)**

20. విడిపించుకోవడానికి వీలుకాని బంధం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.

21. విద్యార్థులకు భవిష్యత్తుపై ఆశ ఉండాలి. వారు కలలుగనడం తప్పు కాదు. వాటిని సాకారం చేసుకోవాలి. ఈ వాక్యాలలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. మాయాజ్ఞన్ గమనింపవో – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.

23. అంతట విజయం సిద్ధించాలి. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.
   అ) అంతటను విజయాన్ని సిద్ధించాలి.
   ఆ) అంతట విజయం సిద్ధింపవలె.
   ఇ) అంతటనూ విజయం చేకూర్చాలి.

24. పల్లెలు ప్రశాంతంగా ఉండాలి. అక్కడి పలకరింపులు బాగుంటాయి. అందరు ఆస్వాదించాలి. రైతులచేత పంటలు పండింపబడినాయి.
   పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.

25. శేషశాస్త్రి శివభారతం రచించాడు.– ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)
   శేషశాస్త్రి ................. శివభారతం రచింపబడినది.

26. 'నాకు చదువుపై శ్రద్ధ ఎక్కువ' అని రాముడు అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
   అ) నాకు ఆవకాయ ఇష్టమని స్వాతి పలికింది.
   ఆ) తనకు ఆవకాయంటే ఇష్టమని స్వాతి పలికింది.
   ఇ) నాకే ఆవకాయ కావాలని స్వాతి చెప్పమంది.

28. వృద్ధుడు గోరంతదీపం వెలిగించాడు. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).
   వృద్ధుడు గోరంతదీపం ................

29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.
   పూజించి, పూజింపక, పూజిస్తే, పూజిస్తూ

30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.
   అ) వెళ్తూ, నడుస్తూ – శత్రర్థకాలు ఆ) వెళ్ళి, వచ్చి – చేదర్థకాలు ఇ) వెళ్తే, నడిస్తే – అప్యర్థకాలు

31. దేవా ! నన్ను అనుగ్రహించు ! – ఈ వాక్యం
   అ) ప్రార్థనార్థక వాక్యం ఆ) అప్యర్థక వాక్యం ఇ) చేదర్థక వాక్యం

32. వారు ఎక్కడ ఉన్నారు ? – ఈ వాక్యం
   అ) నిశ్చయాత్మక వాక్యం ఆ) ప్రశ్నార్థక వాక్యం ఇ) ధాత్వర్థక వాక్యం

33. మీరు ఇళ్ళకు వెళ్ళవద్దు – అనే నిషేధార్థక వాక్యాన్ని ప్రార్థనార్థక వాక్యంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 3 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. సంఘటనల ఆధారంగా వాక్యాలను వరుస క్రమంలో అమర్చడం.**

అ) ఇందరి మరణానికి కారణం కావడం కన్న, ప్రాయోపవేశంతో ప్రాణాలు వదలడమే, మంచిదనిపించింది మారుతికి.

ఆ) ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ సీతకు, శుభశకునాలు తోచాయి.

ఇ) లంకను కాల్చాక హనుమంతుడు సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.

ఈ) సీత ఇచ్చిన చూడామణిని, శ్రీరామునికి సమర్పించాడు హనుమంతుడు.

**2. అపరిచిత పద్యంపై భావం.**

**జ.** ఓ వేమా ! మేడిపండు చూడడానికి నిగనిగలాడుతుంటుంది. పొట్టవిప్పిచూస్తే దానినిండా పురుగులు ఉంటాయి. అదేవిధంగా పిరికివాడు పైకి గంభీరంగా ఉన్నా లోన భయపడుతూ ఉంటాడు.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు.**

**3. సంగమరాజులు ఎవరి ప్రోత్సాహంతో ఎప్పుడు, ఏ రాజ్యం స్థాపించారు ?**

**జ.** సంగమరాజులు విద్యారణ్య స్వామి ప్రోత్సాహంతో 1335లో విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు.

**4. సంగమ వంశరాజులు పాలించిన సామ్రాజ్యం ఏది ?**

**జ.** సంగమ వంశరాజులు పాలించిన రాజ్యం విజయనగర సామ్రాజ్యం.

**5. సాళువ నరసింహరాయలు ఎవరు ? ఎప్పుడు అతడు విజయనగర సామ్రాజ్య పాలకుడయ్యాడు ?**

**జ.** సాళువ నరసింహరాయలు సంగమ వంశరాజుల దండనాయకుడు. ఇతడు 1485లో విజయనగర పాలకుడయ్యాడు.

**6. పిల్లలమఱ్ఱి పినవీరయ్యను పోషించిన ప్రభువు ఎవరు ?**

**జ.** పిల్లలమఱ్ఱి పినవీరయ్యను సాళువ నరసింహరాయలు పోషించాడు.

**లేఖపై ప్రశ్నలకు జవాబులు**

**జ.** 7. బాణం

8. పంది

9. నక్క

10. దుఃఖానికి

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. విశ్వామిత్రుని పాత్ర స్వభావం రాయండి.**

**జ.** రామాయణంలో విశ్వామిత్రుని పాత్ర గొప్పది. ఇతడు గొప్ప ఋషి. యాగరక్షణ కోసం దశరథుని సమీపించాడు. రామలక్ష్మణుల సహాయాన్ని అర్థించాడు. యాగరక్షణ పేరుతో విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు ఎన్నో శస్త్రాస్త్రాలను బోధించాడు. బల, అతిబల అనే మంత్రాలను కూడా ఉపదేశించాడు. సీతారాముల వివాహవిషయంలో ప్రధాన భూమికను పోషించాడు. శ్రీరామునికి అస్త్రవిద్యలను ఉపదేశించడంలో నేర్పరితనాన్ని ప్రదర్శించాడు. గంగావతరణ మొదలైన వృత్తాంతాలను తెలియజేశాడు.

**12. "రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది" అన్న మంథర మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?**

**జ.** రాముడు ప్రజారంజకుడు. రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది. ఇది మంథరకు నచ్చలేదు. తన దురాలోచనను కైకకు చెప్పింది. కైక మనసులో లేని దురాలోచనను రేకెత్తించింది. దీనివల్ల ఎప్పుడు చెప్పుడు మాటలు వినకూడదని, దానివల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని గ్రహించాను.

మంథర దుర్బుద్ధి వల్ల, చెప్పుడు మాటల వల్ల ఎన్నో అనర్థాలు కలిగాయి. మనం ఎప్పుడు చెప్పుడు మాటలను వినకూడదని గ్రహించాను. చెప్పుడు మాటలను వినడం వల్ల జీవితంలో ఎన్నో అనర్థాలు కలుగుతాయని గ్రహించాను.

**13. లక్ష్మణుడు యుద్ధరంగంలో మూర్ఛపొందిన సమయంలో హనుమంతుని స్థానంలో మీరుంటే ఎలా ప్రవర్తించి ఉండేవారు ?**

**జ.** యుద్ధరంగంలో ఒకసారి లక్ష్మణుడు మూర్ఛపోయాడు. అందరు బాధపడ్డారు. ఆసమయంలో హనుమంతుని స్థానంలో నేను ఉన్నట్లయితే నా విశ్వరూపాన్ని ప్రదర్శించేవాడిని. మూర్ఛకు పొంచింపజేసిన వీరులను అంతమొందించేవాడిని. సూర్యుడు ఆరోగ్య ప్రదాత. అందువల్ల అతడిని ప్రార్థించి లక్ష్మణుడికి చైతన్యం వచ్చే విధంగా చేసేవాడిని. శ్రీరాముని బాధను తొలగించేవాడిని. అందరికి ఆదర్శంగా నిలిచేవాడిని.

**14. అగస్త్య మహర్షిని గురించి రాయండి.**

**జ.** అగస్త్యుడు గొప్ప తపశ్శక్తి సంపన్నుడు. ఆకాశాన్ని తాకిన వింధ్య పర్వతము గర్వాన్ని అణచినవాడు. శ్రీరామునికి ఎదురువెళ్ళి ఆశ్రమానికి తెచ్చాడు. శ్రీరామునికి దివ్య ధనుస్సు, అక్షయ తూణీరాలు, అమోఘమైన ఖడ్గము ఇచ్చాడు. ఆశీర్వదించాడు. సీత సాహసాన్ని భర్త ప్రేమను మెచ్చుకున్నాడు. పంచవటిలో నివాసం ఏర్పాటు చేసుకోమని సూచించాడు. రాముడు రావణునితో యుద్ధం చేసేటప్పుడు యుద్ధ భూమికి వచ్చి 'ఆదిత్య హృదయం' ఉపదేశించాడు.

**15. జాంబవంతుడు విభీషణుని "హనుమంతుడు క్షేమమేనా ?" అని అడగడంలోని అంతరార్థం ఏమిటి ?**

**జ.** ఇంద్రజిత్తు ప్రయోగించిన బ్రహ్మాస్త్ర ప్రభావానికి రామలక్ష్మణులతో సహా అందరూ స్పృహకోల్పోయారు. బ్రహ్మాస్త్ర ప్రభావం విభీషణునిపైనా, హనుమంతునిపైనా, జాంబవంతునిపైనా పడలేదు. తనను వెతుకుతూ వచ్చిన విభీషణుని 'హనుమంతుడు క్షేమమేనా ?' అని జాంబవంతుడు అడిగాడు. రామలక్ష్మణుల గురించి కాక, హనుమంతుని గురించి అడగడంలోని జాంబవంతుని ఆంతర్యం విభీషణునికి అర్థం కాలేదు. హనుమంతుడు బతికి ఉంటే, రామలక్ష్మణులతో సహా వానరసైన్యం మొత్తం క్షేమంగా ఉంటుందని జాంబవంతుడు అన్నాడు. ఈ మాటలను బట్టి ఆంజనేయుని శక్తి సామర్థ్యాలు అర్థమవుతున్నాయి.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. హనుమంతుని వాక్చాతుర్యం, పాండిత్యం గురించి వివరించండి.**

**జ.** హనుమంతుడు సూర్యుని శిష్యుడు. గొప్ప జ్ఞాని. వేదాలను, వ్యాకరణాన్ని క్షుణ్ణంగా చదివాడు. తొందరపాటు లేకుండా, తప్పులు పలకకుండా, సరైన స్వరంతో స్పష్టంగా మాట్లాడుతాడు. ఈయన మాట్లాడే తీరు చూస్తే చంపాలని కత్తి ఎత్తిన శత్రువు కూడా కరిగిపోతాడు. ఆ మాటతీరు శ్రీరామునికెంతో నచ్చింది. సుగ్రీవునికి రామునికి మైత్రి కలిపాడు. ఒకరికొకరు సహాయం చేసుకొనేటట్లు ఒప్పందం చేశాడు. వాలిని సంహరించిన తరువాత సుగ్రీవునికి పట్టాభిషేకం చేయాలని రామునికి సూచించాడు. సీతను తాను తప్పక వెదకగలనన్న నమ్మకం గలవాడు. జాంబవంతుడు మొదలైన వానర వీరుల ప్రోత్సాహంతో నూరు యోజనాల సముద్రం దాటి లంకలో సీతను దర్శించాడు. రాముని విషయాలు తెలిపి సీతను ఓదార్చాడు. తిరిగి వచ్చి సీత విషయాలు వివరించి రామునికి ఊరట కలిగించాడు. రావణుడికి రాముని శక్తిని తెలిపి భయం కలిగించాడు. యుద్ధంలో అందరినీ ఉత్తేజపరుస్తూ శత్రు సంహారం చేశాడు. ఇవన్నీ హనుమంతుని పాండిత్యం వల్ల సాధ్యమైన విషయాలే.

**(లేదా)**

**'సీత ఆదర్శనారి' దీనిని సమర్థిస్తూ రాయండి.**

**జ.** సీత జనక మహారాజు కుమార్తె. సకల సద్గుణవతి. శ్రీరాముని అర్ధాంగి. భర్తను సేవిస్తూ నీడలా అనుసరించడమే ధర్మంగా భావించింది. అత్తవారింట ఎంతో అనుకూలవతిగా వ్యవహరించింది.

శ్రీరాముడు తండ్రి ఆజ్ఞమేరకు అడవులకు బయలుదేరినప్పుడు 'వనవాస కష్టాలు భరించలేవు' అని ఎంతమంది వారించినా వినకుండా రాముని వెంట అడవులకు వెళ్ళింది. 14 ఏళ్ళ వనవాస కష్టాలన్నీ అనుభవించింది. పతియే ప్రత్యక్షదైవం అని ప్రపంచానికి చాటిన ఆదర్శ మహిళ సీత.

రావణుని చెరలోవున్న పదినెలలూ అశోకవనంలో భర్తనే తలచుకుంటూ గడిపింది. రావణుడు ఎన్ని ఆశలు చూపినా, ఎంత భయపెట్టినా, ఎన్ని మాయలు పన్నినా వేటికీ లొంగలేదు. ఎంతో ధైర్యంగా భర్త రాకకోసం ఎదురుచూసింది.

హనుమంతుడు సీతను రాముని చెంతకు చేరుస్తానన్నాడు. దానివల్ల తన భర్త పరాక్రమానికి మచ్చవస్తుందని, శ్రీరాముడు రావణుని జయించి తనను తీసుకువెళ్ళడమే ఉచితమని చెప్పి తిరస్కరించింది. ఈ విధంగా సీత ఆదర్శనారి అని చెప్పవచ్చు.

సృజనాత్మక ప్రశ్నలు – జవాబులు :

**17. పల్లెలను, వ్యవసాయాన్ని విడిచిపెట్టవద్దని తెలుపుతూ కరపత్రం తయారుచేయండి.**

జ.

**మన పల్లె తల్లి పిలుస్తోంది రా !**

అన్నదాతలారా ! భూమిపుత్రులారా ! రండి కదలిరండి.

పట్నాలపై మోజు వదులుకోండి. పై పై మెరుగులకు బలికావద్దు. అన్నంపెట్టే పంటభూములను అమ్ముకోకండి. బడానేతల మాయమాటల ప్రలోభాలకు గురికావద్దు. ప్రకృతి వైపరీత్యాలకు కలత చెందకండి. కష్టాలు కలకాలం ఉండవు. అప్పుల బాధలను చూచి ఆత్మహత్యలను చేసుకోవద్దు. నమ్ముకున్న కుటుంబాన్ని అనాథను చేయవద్దు.

రైతన్నలారా ! మీరేలేకపోతే దేశానికి అన్నంపెట్టేది ఎవరు ? కూలీలు కూడా వలసలు పోవద్దు. నమ్ముకున్న ఊరుకు తిరిగిరండి. తిరిగి పంటలు పండించండి. స్వయం ఉపాధిని పొందండి. నలుగురికి ఉపాధిని కల్పించండి. భూమిని దున్నే రైతులను చూచి పుడమితల్లి పులకరిస్తుంది.

ఆధునిక వ్యవసాయ విధానంపై అవగాహనను పెంపొందించుకోండి. భూసార పరీక్షలు చేయించండి. పంటల మార్పిడి, బిందుసేద్య విధానాన్ని అవలంబించండి. ప్రభుత్వాధికారుల సూచనలను పాటించండి. పట్టణాలకు వెళ్ళిన వారందరు తిరిగి పల్లెబాట పట్టండి. జన్మభూమి సేవలలో తరించండి.

జై జవాన్, జై కిసాన్

**(లేదా)**

**ప్రకృతిలో నీకు నచ్చిన ఒక సన్నివేశాన్ని గురించి రాయండి.**

జ. పిట్టలన్నీ గూళ్ళకు చేరుకునే వేళ ! అప్పుడప్పుడే చీకట్లు అలుముకుంటున్నాయి. సూర్యుడు మెల్లగా పడమటి సముద్రంలోకి జారుకుంటున్నాడు. పడమటి దిక్కు ఎర్రచీర సింగారించుకున్న ముత్తయిదువులా దర్శనమిస్తున్నది. వీధి దీపాలు వెలిగాయి. వీధుల్లో రణగొణ ధ్వనులూ క్రమంగా తగ్గుతున్నాయి. పనులకుపోయి వచ్చిన వాళ్ళు ఇళ్ళకు చేరుతున్నారు. ఇల్లాళ్ళు రాత్రి భోజనాన్ని సిద్ధం చేస్తున్నారు. తీక్షణమైన సూర్యకిరణ ప్రసారం వదిలిపోయి, చల్లనిరేయి వస్తుంది గదా అని కొందరు రాత్రిని ఆహ్వానిస్తున్నారు. మేతకోసం బయటికి పోయిన ఆవులు తమ దూడలు తలపుకు వచ్చి, ఇంటివైపు దౌడుతీశాయి. వాటి గిట్టల దెబ్బకు రేగిన దుమ్ము సంధ్యా సమయంలోని ఎర్రటి సూర్యకిరణాలను మరింత ఎరుపుగా మార్చివేసింది. చూస్తూ వుండగానే సూర్యుడు పూర్తిగా అస్తమించాడు.

**18. ఎఱ్ఱన వర్ణనాత్మక శైలిని ప్రశంసిస్తూ మిత్రునికి లేక రాయండి.**

జ.

అనకాపల్లి,
10–12–2019.

ప్రియమైన మిత్రునకు,

నీ మిత్రుడు రాయునది నేను బాగా చదువుతున్నాను. నీవు కూడా బాగా చదువుతున్నావని ఆశిస్తున్నాను, ముఖ్యముగా రాయునది. మా తెలుగు పాఠ్యభాగంలో వెన్నెల అనే పాఠం ఉంది. ఇది వర్ణనాత్మక పాఠం. దీన్ని ఎఱ్ఱన రచించాడు. ఇందులో చంద్రోదయాన్ని, వెన్నెల విస్తరించిన విధానాన్ని చక్కగా వర్ణించాడు. ఎఱ్ఱన వర్ణనలు, కల్పనలు సుమనోహరంగా ఉన్నాయి. ప్రకృతిలోని అందాలను చక్కగా ఆవిష్కరించాడు. జగతిలోని పండు వెన్నెల అందాలను చక్కని పద్యాల్లో ఆవిష్కరించాడు. అందుకే నాకు ఎఱ్ఱనగారి వర్ణనాత్మక శైలి అంటే బాగా ఇష్టం. ప్రబంధయుగానికి బీజం వేశాడు.

పెద్దలందరికి నమస్కారాలు తెలుపగలవు.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు,
× × × ×.

**చిరునామా :**
× × × × × ×, 10వ తరగతి,
నెహ్రూ కెనడి ఉన్నత పాఠశాల, మంగళగిరి,
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

**(లేదా)**

**మూగజీవాలను రక్షించాలని కోరుతూ కొన్ని నినాదాలు రాయండి.**

**జ.** 1) మూగజీవాలను కాపాడండి – కారుణ్యాన్ని చాటండి.
2) పక్షులను వేటాడవద్దు – దానవత్వాన్ని పెంచవద్దు.
3) పక్షులను రక్షించాలి – పర్యావరణాన్ని కాపాడాలి.
4) వన్యప్రాణి సంరక్షణ – అదే మన తక్షణ కర్తవ్యం.
5) ప్రాణి హింస వద్దు – శాంతి మాత్రమే ముద్దు.
6) రంగురంగుల పక్షులు – అడవికి సోయగాలు.
7) పక్షుల కిలకిలారావాలు – ప్రకృతికి సరాగాలు.
8) అడవులను నరకవద్దు – ప్రాణులను చంపవద్దు.
9) పక్షిజాతిని కాపాడండి – మానవత్వాన్ని చాటండి.
10) పక్షులను వేటాడవద్దు – పక్షులకు స్వేచ్ఛ ప్రసాదించు.

## III. భాషాంశాలు

**19. ఆకళింపు – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**
**ఆకళింపు :** అవగాహనచేసుకొను
**సొంతవాక్యం :** విద్యార్థులు పాఠాలను చక్కగా ఆకళింపు చేసికొనుచున్నారు.

**20. విడిపించుకోవడానికి వీలుకాని బంధం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**
**కబంధహస్తాలు :** విడిపించుకోవడానికి వీలుకాని బంధం
**సొంతవాక్యం :** కబంధ హస్తాల్లో చిక్కుకోకూడదు.

**21. విద్యార్థులకు భవిష్యత్తుపై ఆశ ఉండాలి. వారు కలలుగనడం తప్పు కాదు. వాటిని సాకారం చేసుకోవాలి. ఈ వాక్యాలలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**
**జాతీయం :** కలలుగనడం
**సందర్భం :** భవిష్యత్తును గూర్చి ఆలోచించడం అనే సందర్భంలో దీనిని ప్రయోగిస్తారు.

**22. మాయాజ్ఞన్ గమనింపవో – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**
**జ.** మా ఆజ్ఞను గమనునింపలేదా !

**23. అంతట విజయం సిద్ధించాలి. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.**
**అ) అంతటను విజయాన్ని సిద్ధించాలి.**
**ఆ) అంతట విజయం సిద్ధింపవలె.**
**ఇ) అంతటనూ విజయం చేకూర్చాలి.**
**జ.** ఆ) అంతట విజయం సిద్ధింపవలె

**24. పల్లెలు ప్రశాంతంగా ఉండాలి. అక్కడి పలకరింపులు బాగుంటాయి. అందరు ఆస్వాదించాలి. రైతులచేత పంటలు పండింపబడినాయి.**

**పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.**

**జ.** రైతుల చేత పంటలు పండింపబడినాయి.

**25. శేషశాస్త్రి శివభారతం రచించాడు.– ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)**

**శేషశాస్త్రి ................ శివభారతం రచింపబడినది.**

**జ.** చేత

**26. 'నాకు చదువుపై శ్రద్ధ ఎక్కువ' అని రాముడు అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

**జ.** తనకు చదువుపై శ్రద్ధ ఎక్కువని రాము అన్నాడు.

**27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.**

**అ) నాకు ఆవకాయ ఇష్టమని స్వాతి పలికింది.**

**ఆ) తనకు ఆవకాయంటే ఇష్టమని స్వాతి పలికింది.**

**ఇ) ఆమెకు ఆవకాయ అంటే ఇష్టమని స్వాతి పలికింది.**

**జ.** ఆ. తనకు ఆవకాయంటే ఇష్టమని స్వాతి పలికింది.

**28. వృద్ధుడు గోరంతదీపం వెలిగించాడు. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).**

**వృద్ధుడు గోరంతదీపం ................**

**జ.** వెలిగించలేదు.

**29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.**

**పూజించి, పూజింపక, పూజిస్తే, పూజిస్తూ**

**జ.** పూజింపక

**30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.**

**అ) వెళ్తూ, నడుస్తూ – శత్రర్థకాలు     ఆ) వెళ్ళి, వచ్చి – చేదర్థకాలు     ఇ) వెళ్తే, నడిస్తే – అప్యర్థకాలు**

**జ.** అ) వెళ్తూ, నడుస్తూ – శత్రర్థకాలు

**31. దేవా ! నన్ను అనుగ్రహించు ! – ఈ వాక్యం**

**అ) ప్రార్థనార్థక వాక్యం     ఆ) అప్యర్థక వాక్యం     ఇ) చేదర్థక వాక్యం**

**జ.** అ) ప్రార్థనార్థక వాక్యం

**32. వారు ఎక్కడ ఉన్నారు ? – ఈ వాక్యం**

**అ) నిశ్చయాత్మక వాక్యం     ఆ) ప్రశ్నార్థక వాక్యం     ఇ) ధాత్వర్థక వాక్యం**

**జ.** ఆ) ప్రశ్నార్థక వాక్యం

**33. మీరు ఇళ్ళకు వెళ్ళవద్దు – అనే నిషేధార్థక వాక్యాన్ని ప్రార్థనార్థకంగా మార్చి రాయండి.**

**జ.** దయచేసి మీరు ఇళ్ళకు వెళ్ళకండి.

✦✦✦✦✦

GUESS PAPER 4

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✻ PAPER – II

## FIRST LANGUAGE

A.P.

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అ. శ్రీరాముని పరాక్రమం ముందు రావణుని ధనస్సు, కిరీటం దాసోహమయ్యాయి.

ఆ. శ్రీరాముడి మనసులో మళ్ళీ దుఃఖం పొంగి పొర్లింది.

ఇ. శ్రీరాముడు యుద్ధనీతిని అనుసరించి సైన్యాన్ని వివిధ విభాగాలుగా విభజించాడు.

ఈ. శ్రీరాముడు సముద్రతీరంలో దర్భాసనం మీద కూర్చుని సముద్రుణ్ణి ఉపాసించాడు.

**2. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

అనగ ననగ రాగ మతిశయిల్లుచు నుండు
తినగ తినగ వేము తీయనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ ! వినురవేమ !

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

వ్యాపారి రిక్షా ఎక్కి కూర్చున్నాడు. రిక్షా శరవేగంతో ముందుకు పోతున్నది. మూడు నాలుగు ఫర్లాంగుల దూరం పోయే వరకు ఇలాంటి విఘ్నేశ్వరులను మోసి మోసి వృద్ధాప్యానికి వచ్చిన రిక్షా యిరుసు కాస్తా విరిగి నేలకూలింది. అదృష్టవశాత్తూ వ్యాపారస్తునికి గాని, రంగడికిగాని గాయాలేమీ తగల్లేదు. కాని నడివీధిలో నలుగురి ఎదుటా క్రిందపడి భంగపడ్డందుకు వ్యాపారస్తుని అభిమానం హద్దులు దాటి, కోపోద్రిక్తుడై రంగడిమీద చేయి చేసుకున్నాడు. చొక్కా కూడా సరిగాలేని రంగడి వీపు మీద పాదరక్షతో నాలుగయిదు దెబ్బలు కొట్టినా కోపోపశమనం జరక్క నోటికి వచ్చినట్లు తిట్టుకుంటూ వెళ్ళిపోయాడు.

**ప్రశ్నలు :**

3. రిక్షా ఎక్కింది ఎవరు ?
4. వ్యాపారి ఆకారం ఎవరిలా ఉంది ?
5. గాయాలు ఎవరికి తగలలేదు ?
6. ఎవరి అభిమానం హద్దులు దాటింది ?

**ఈ క్రింది లేఖ చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

పటమట,

తేది. 15-9-2019.

కృష్ణాజిల్లా సంక్షేమశాఖాధికారి గారి దివ్యసముఖమునకు,

ఆర్యా !

నేను పటమట జిల్లా పరిషత్ హైస్కూలులో పదవ తరగతి చదువుచున్నాను. నేను ఆర్థికముగా వెనుకబడిన కుటుంబమునకు చెందినవాడను. 9వ తరగతి పరీక్షలలో నాకు 600 మార్కులకు 530 మార్కులు వచ్చినవి. పై చదువులు చదువుటకు ఆర్థికశక్తి లేకపోవుటచే మధ్యలోనే చదువుకు స్వస్తి చెప్పవలసి వచ్చుచున్నది. కనుక తమరు నా యందు దయయుంచి ఉపకార వేతనమును మంజూరు చేయవలసినదిగా ప్రార్థించుచున్నాను.

జతపరచినవి : 1) ఆదాయ ధృవీకరణ పత్రం, 2) మార్కుల ధృవీకరణ పత్రం, 3) కులధృవీకరణ పత్రం.

ఇట్లు

తమ విధేయుడు,

× × × × × ,

10వ తరగతి, జిల్లా పరిషత్ హైస్కూలు,

పటమట, కృష్ణాజిల్లా.

**చిరునామా :**

జిల్లా సంక్షేమ శాఖాధికారి గారికి,

జిల్లా సంక్షేమ శాఖాధికారి కార్యాలయం,

మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

**ప్రశ్నలు :**

7. ఈ లేఖ ఎవరికి రాశారు ?
8. ఈ లేఖ ఏ ఉద్దేశ్యంతో రాయబడింది ?
9. విద్యార్థి పొందిన మార్కులు ఎన్ని ?
10. జతపరిచిన అంశాల్లో మూడవది ఏది ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **(5 × 2 = 10 మా.)**

11. సుగ్రీవుని పాత్ర స్వభావాన్ని రాయండి.
12. 'అమ్మా ! నీవు చెప్పినట్లే చేస్తా' అని కైకేయితో రాముడు పలికిన సన్నివేశాన్ని బట్టి నీవేమి గ్రహించావు ?
13. మరణస్థితిలో ఉన్న వాలి స్థానంలో మీరుంటే ఎలా ప్రవర్తించేవారు ?
14. రామాయణం బాలకాండ ఆధారంగా గురుశిష్యుల అనుబంధాన్ని రాయండి.
15. శూర్పణఖ ఎవరు ? ఆమె అవమానం పొందడానికి కారణమేమిటో తెల్పండి.

**ఈ క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో జవాబు రాయండి.** **(1 × 4 = 4 మా.)**

16. శ్రీరాముని వ్యక్తిత్వం మనకందరికీ ఆదర్శం. దీనిని సమర్థిస్తూ రాయండి.

(లేదా)

రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని ఎలా రక్షించారు ?

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి.** **(2 × 4 = 8 మా.)**

17. మీకు నచ్చిన యాత్రాస్థలం గురించి ఒక వ్యాసం రాయండి.

(లేదా)

స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి మిత్రునికి లేఖ రాయండి.

18. మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేస్తూ కొన్ని నినాదాలు రాయండి.

(లేదా)

మీకు నచ్చిన ఉపాధ్యాయుడిని ప్రశంసిస్తూ ఒక అభినందన పత్రం రాయండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

19. సుగ్రీవాజ్ఞ – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి. **(3 × 2 = 6 మా.)**
20. ప్రారంభంలోనే ఆటంకం కలగడం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.
21. గాంధీ మహాత్ముడు నిరంతరం గ్రామోద్ధరణం కోసం కృషిచేశాడు. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. కరవటంబున జగదండ ఖండమమరె. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.
23. దివిలో తార ప్రకాశించింది. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.
    అ) దివిపై తార ప్రకాశించాలి.
    ఆ) దివియందు తార ప్రకాశించె.
    ఇ) ప్రకాశించాలి గగనంలో తారలు.
24. ఉపాధ్యాయుడు బడికి వెళ్ళాడు. విద్యార్థులు పాఠాలు విన్నారు. కర్మకారులు పనులు చేస్తున్నారు. ఉపాధ్యాయునిచే జాతి నిర్మాణం చేయబడింది.
    పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.
25. ప్రధానమంత్రి వారధిని ప్రారంభించాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)
    ప్రధానమంత్రి ............ వారధి ప్రారంభించబడింది.
26. 'నాకు విజయం సిద్ధించాలి' అని లక్ష్మి పలికింది.
27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
    అ) నాకు మాతృభాష ఇష్టమని రవి చెప్పాడు.
    ఆ) తనకు మాతృభాషంటే ఇష్టమని రవి చెప్పాడు.
    ఇ) రవి చెప్పాడు "నాకు మాతృభాష ఇష్టమని".
28. పిల్లలు తరగతిలో అల్లరి చేస్తారు. ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది.
    పిల్లలు తరగతిలో అల్లరి ............
29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.
    వెళ్ళక, అందించి, వెళ్తే, ఆరాధించి.
30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.
    అ) వెళ్తూ, నడుస్తూ – శత్రర్థకాలు    ఆ) వచ్చినా, వెళ్ళినా – క్త్వార్థకాలు    ఇ) తింటే, అరిస్తే – అప్యర్థకాలు
31. నేను తప్పక వింటాను – ఈ వాక్యం
    అ) నిశ్చయాత్మక వాక్యం    ఆ) ప్రార్థనార్థక వాక్యం    ఇ) హేత్వర్థక వాక్యం
32. బంధువులు వచ్చారుగాని ఉత్సవం జరుగలేదు – ఈ వాక్యం
    అ) సంయుక్త వాక్యం    ఆ) సంశ్లిష్ట వాక్యం    ఇ) సామర్థ్యార్థక వాక్యం
33. విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి. – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థకంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 4 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుస క్రమంలో అమర్చడం.**

ఆ. శ్రీరాముడి మనసులో మళ్ళీ దుఃఖం పొంగి పొర్లింది.

ఈ. శ్రీరాముడు సముద్రతీరంలో దర్భాసనం మీద కూర్చుని సముద్రుణ్ణి ఉపాసించాడు.

ఇ. శ్రీరాముడు యుద్ధనీతిని అనుసరించి సైన్యాన్ని వివిధ విభాగాలుగా విభజించాడు.

అ. శ్రీరాముని పరాక్రమం ముందు రావణుని ధనస్సు, కిరీటం దాసోహమయ్యాయి.

**2. అపరిచిత పద్యంపై భావం.**

**జ.** వేమ ! అనగా అంటూ ఉంటే రాగం అతిశయిల్లేది. తింటూ తింటూ ఉంటే వేపాకు తియ్యగా ఉంటుంది. సాధనమున పనులు సమకూరుతాయి.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు :**

**3. రిక్షా ఎక్కింది ఎవరు ?**

**జ.** రిక్షా ఎక్కింది వ్యాపారి.

**4. వ్యాపారి ఆకారం ఎవరిలా ఉంది ?**

**జ.** వ్యాపారి ఆకారం విఘ్నేశ్వరునిలా ఉంది.

**5. గాయాలు ఎవరికి తగలలేదు ?**

**జ.** గాయాలు వ్యాపారికి, రంగడికి తగలలేదు.

**6. ఎవరి అభిమానం హద్దులు దాటింది ?**

**జ.** వ్యాపారి అభిమానం హద్దులు దాటింది.

**లేఖపై ప్రశ్నలకు జవాబులు :**

**7. ఈ లేఖ ఎవరికి రాశారు ?**

**జ.** ఈ లేఖను జిల్లా సంక్షేమశాఖాధికారికి రాశారు.

**8. ఈ లేఖ ఏ ఉద్దేశ్యంతో రాయబడింది ?**

**జ.** ఈ లేఖ ఉపకారవేతనం పొందడానికి రాయబడింది.

**9. విద్యార్థి పొందిన మార్కులు ఎన్ని ?**

**జ.** విద్యార్థి 530 మార్కులు పొందాడు.

**10. జతపరచిన అంశాల్లో మూడవది ఏది ?**

**జ.** జతపరచిన అంశాల్లో మూడవది కులధృవీకరణ పత్రం.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. సుగ్రీవుని పాత్ర స్వభావాన్ని రాయండి.**

**జ.** ఇతడు ఒక వానరరాజు. ఇతడు గొప్పవీరుడు, ధర్మపరుడు, నిరంకుశుడు, కొంత చాపల్యం కలవాడు. మిత్ర ధర్మానికి కట్టుబడినవాడుగా రామాయణంలో కనిపిస్తాడు. ఇతని ఆజ్ఞకు తిరుగుండదు. తన సోదరుడైన వాలిని సంహరించడానికి శ్రీరామునితో సఖ్యతను కుదుర్చుకున్నాడు. సీతాన్వేషణలో సుగ్రీవుడు తన కర్తవ్యాన్ని పాటించాడు. రావణవధ తరువాత రాముని కోరికపై అయోధ్యకు వెళ్ళాడు.

**12. 'అమ్మా ! నీవు చెప్పినట్లే చేస్తా' అని కైకేయితో రాముడు పలికిన సన్నివేశాన్ని బట్టి నీవేమి గ్రహించావు ?**

**జ.** కైకేయి చెప్పిన మాటలు విని రాముడు అమ్మా, నువ్వు చెప్పినట్లే చేస్తా అని పలికాడు. అంతకు ముందురోజే రామునికి పట్టాభిషేకం అనే విషయం ప్రకటింపబడింది. మరునాడే వనవాసానికి వెళ్ళాలి అనే పిడుగులాంటి వార్త విని రాముడు అధైర్యపడలేదు. కుంగిపోలేదు. దీనిని బట్టి రాముడు సుఖదుఃఖాలను రెండింటినీ సమానంగా తీసుకునేవాడనీ, ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోడని తెలుస్తుంది. రాముడు కైకేయితో భరతుడు తనకు ప్రాణమనీ, అతనికి పట్టాభిషేకం తనకి ఆనందం కలిగించేదే అని తండ్రికి సేవచేయడం, తండ్రి ఆజ్ఞను పాటించడం కంటె మిన్న అయినది మరేమి లేదని చెప్పాడు. దీనినిబట్టి రామునికి గల పితృభక్తి, ధర్మానురక్తి తెలుస్తాయి. అందుకే రాముణ్ణి 'రామో విగ్రహవాన్ ధర్మః' అన్నారు.

**13. మరణస్థితిలో ఉన్న వాలి స్థానంలో మీరుంటే ఎలా ప్రవర్తించేవారు ?**

**జ.** రాముని బాణపు దెబ్బకు వాలి మరణావస్థను పొందాడు. ఆ సమయంలో అతడు శ్రీరాముడిని ఎన్నో ప్రశ్నలు వేశాడు.

ఒకవేళ ఆ సమయంలో నేను వాలి స్థానంలో ఉన్నట్లైతే నా తప్పు నేను గ్రహించేవాడిని. సుగ్రీవుని పట్ల నేను చేసిన అధర్మానికి చింతించేవాడిని. సుగ్రీవుడిని క్షమించమని కోరేవాడిని. రావణుని బలహీనతను రామునికి చెప్పియుండేవాడిని. లేదా నేను రావణుని వద్దకు వెళ్ళి రామునితో వైరం వద్దని చెప్పియుండే వాడిని.

**14. రామాయణం బాలకాండ ఆధారంగా గురుశిష్యుల అనుబంధాన్ని రాయండి.**

**జ.** రామాయణం బాలకాండలో గురువు విశ్వామిత్రుడు, శిష్యులు రామలక్ష్మణులు. విశ్వామిత్రుడు తాను చేసే యాగాన్ని రాక్షసులు పాడు చేస్తున్నారని యాగరక్షణ కోసం రామలక్ష్మణులను తనతో తీసుకెళ్ళాడు. బాగా ఎక్కువైపోయిన రాక్షసమూకను అంతంచేయడానికి కావలసినంత అస్త్రశస్త్ర విద్యలు వారికందించాలని విశ్వామిత్రుని కోరిక. అంత సమర్థుడైన గురువు దొరకడం రామలక్ష్మణుల అదృష్టం. ఇంత మందిలో చిన్నవయసు వారైన రామలక్ష్మణులను ఎంచుకోవడం వారి అదృష్టం. ఎంతో భక్తితో విశ్వామిత్రుని సేవిస్తూ వెంటనడుస్తున్నారు వారు. దారిలోని ప్రదేశాలను పరిచయం చేస్తూ ధర్మాలనుపదేశిస్తూ నడిపిస్తున్నాడు గురువు. అక్షరం పొల్లు పోకుండా గ్రహిస్తున్నారు శిష్యులు. ఉత్తముడైన గురువు ఉపదేశించిన బల, అతిబల అనే విద్యలను, అస్త్రశస్త్ర ప్రయోగాలను శ్రద్ధగా నేర్చుకున్న ఉత్తమశిష్యులు రామలక్ష్మణులు.

**15. శూర్పణఖ ఎవరు ? ఆమె అవమానం పొందడానికి కారణమేమిటో తెల్పండి.**

**జ.** శూర్పణఖ ఒక రాక్షసి. ఈమె రావణునికి చెల్లెలు. శ్రీరాముని అందానికి మురిసిపోయి తనను పెళ్ళి చేసుకోమన్నది. అందుకు అడ్డంగా ఉన్న సీతను, లక్ష్మణుని చంపితింటానన్నది. రాముడు ఆమెను పరిహాసంగా లక్ష్మణుని వద్దకు పంపించాడు. లక్ష్మణుడు తాను అన్నగారి సేవకుణ్ణని, తనను పెళ్ళాడితే ఆమె కూడా తనతోబాటే అన్నకు దాస్యం చేయాల్సి వస్తుందని చెప్పి రాముణ్ణే పెళ్ళాడమని పంపాడు. సీత ఉండటంవల్లే రాముడు తనను నిరాకరించడానుకొని సీతను చంపడానికి దాడి చేసింది. ప్రమాదాన్ని గుర్తించిన లక్ష్మణుడు అన్న ఆదేశంపై శూర్పణఖ ముక్కు, చెవులు కోసి ఆమెను విరూపిని చేశాడు. అలా తన రాక్షసత్వం వలన శూర్పణఖ రామలక్ష్మణులను కోరి అవమానం పొందింది.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. శ్రీరాముని వ్యక్తిత్వం మనకందరికీ ఆదర్శం. దీనిని సమర్థిస్తూ రాయండి.**

**జ.** శ్రీరాముడు మంచిగుణాలు కలవాడు. ఆపదల్లో తొణకనివాడు. ధర్మమూర్తి, ఆశ్రితులను ఆదుకొనేవాడు. ఆడిన మాట తప్పనివాడు. వీరుడు, సౌందర్యమూర్తి. తండ్రిమాట జవదాటనివాడు. పెద్దలయెడ గౌరవం, దేవతలు, ఋషులు, మునుల పట్ల భక్తి కలవాడు.

అధర్మాన్ని అనుసరించిన వాలిని, రావణున్ని, రాక్షసగుణాలను మట్టుపెట్టి ధర్మాన్ని స్థాపించాడు. రావణుని అవినీతిని వ్యతిరేకించి వచ్చిన విభీషణునికి ఆశ్రయమిచ్చి లంకకు రాజును చేశాడు.

శ్రీరాముడు మహర్షులను, పెద్దలను గౌరవించాడు. భరతునిపై కోపాన్ని చూపకుండా తన పాదుకలను ఇచ్చి పంపించాడు. తనను ఆశ్రయించిన సుగ్రీవుడిని, విభీషణుడిని ఆదరించాడు. శ్రీరామునికి తన జన్మభూమిపై గల అనురాగం అపూర్వమైందిగా కనిపిస్తుంది.

శ్రీరామునివలె మనము కూడా తమ్ముళ్ళను ప్రేమగా చూడాలి. ఆశ్రయించిన వారికి అభయం ఇవ్వాలని, శ్రీరాముని పాత్ర ద్వారా తెలుస్తుంది. రాముడు పక్షియైన జటాయువుకు అంత్యసంస్కారం చేశాడు. రాముని తండ్రికి మిత్రుడు. అందువల్ల రాముడు ఆ పక్షిపై దయ చూపాడు. రాముడు ధర్మ రక్షణతో యుద్ధం చేశాడు. రాముని వలె మనం ధర్మాన్ని కాపాడాలి. మొత్తం మీద శ్రీరాముని వ్యక్తిత్వం సదా మనకందరికీ ఆదర్శం.

**(లేదా)**

**రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని ఎలా రక్షించారు ?**

**జ.** రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగ సంరక్షణకై విశ్వామిత్రుని వెంట బయలుదేరారు. తాటకి వధానాంతరం సంతుష్టుడైన విశ్వామిత్ర మహర్షి రామునకు ఎన్నో దివ్యాస్త్రాలను అనుగ్రహించాడు.

రామలక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు 'సిద్ధాశ్రమం' చేరుకున్నాడు. అదే అతని యజ్ఞభూమి. రామలక్ష్మణులు వినయంగా చేతులు జోడించి గురువుగారిని యజ్ఞదీక్షను స్వీకరించమని ప్రార్థించారు, మన్నించాడు మహర్షి. యజ్ఞదీక్షితు డయ్యాడు. మరునాడే యజ్ఞం ప్రారంభమైంది. ఆరు రోజులపాటు సాగే ఈ యజ్ఞ విషయంలో అత్యంత జాగరూకులై ఉండమని రామలక్ష్మణులకు సూచించారు మునులు. ఐదురోజులైంది. కంటిమీద కునుకులేకుండా యజ్ఞాన్ని కాపాడు తున్నారు రామలక్ష్మణులు. రాక్షసుల రాకకు సూచనగా చివరిరోజు ఉన్నట్టుండి ఒక్కసారిగా యజ్ఞకుండం నుండి జ్వాలలు ఎగసిపడ్డాయి.

మారీచ, సుబాహులు అనుచరులతో వచ్చారు. యజ్ఞవేదిక పరిసరాలు రక్తవర్షంతో తడిసి ముద్దయ్యాయి. రాముడు 'శీతేషువు' అన్న మానవాస్త్రాన్ని మారీచుడిపైకి ప్రయోగించాడు. దాని దెబ్బకు మారీచుడు నూరు యోజనాల దూరం ఎగిరి సముద్రంలో పడిపోయాడు. స్పృహకోల్పోయి గిరగిరా తిరుగుతూ కొట్టుకుపోతున్నాడు. మరునిముషంలో 'ఆగ్నేయాస్త్రం'తో సుబాహుని వక్షస్థలాన్ని వ్రక్కలు చేశాడు. 'వాయువ్యాస్త్రం'తో మిగతా రాక్షసుల భరతంపట్టాడు. రాక్షసబాధ తొలగింది. యజ్ఞం నిర్విఘ్నంగా జరిగింది. విశ్వామిత్రుడు సంతోషించాడు.

**సృజనాత్మక ప్రశ్నలు :**

**17. మీకు నచ్చిన యాత్రాస్థలం గురించి ఒక వ్యాసం రాయండి.**

**జ.** చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రదేశాలను చారిత్రాత్మక ప్రదేశాలు అంటారు. అటువంటి చారిత్రాత్మక ప్రదేశాలు మన భారతదేశంలో చాలా ఉన్నాయి. వాటిలో ఉత్తర భారతదేశంలోని 'ఆగ్రా' ఒకటి. ఆగ్రాకు అంతటి కీర్తి ప్రతిష్ఠలు రావడానికి కారణం అక్కడి సుందర కట్టడమైన తాజ్‌మహల్.

మొగలాయి చక్రవర్తులలో షాజహాను ఒకడు. షాజహాను భార్య ముంతాజ్ మహల్. ఆమె మరణ సమయంలో తన భర్తను ఒక కోరిక కోరింది. ఆ కోరికను అనుసరించే షాజహాన్ తాజ్‌మహల్‌ను నిర్మించాడు. అది ఆ రాజదంపతుల పవిత్రమైన ప్రేమకు శాశ్వత చిహ్నం. దానిని రోజుకు 20వేల మంది పనిచేస్తూ 22 సంవత్సరాలలో పూర్తి చేశారట.

తాజ్‌మహల్ ఆగ్రాలోని యమునా నదీ తీరంలో నిర్మింపబడిన సుందర కట్టడం. అది అద్వితీయమైన శిల్ప సౌందర్యంతో విరాజిల్లుతున్నది. దాన్ని ప్రతిదినం కొన్నివేలమంది దేశీ, విదేశీ యాత్రికులు దర్శించి తన్మయత్వాన్ని పొందుతుంటారు. ఆ తాజ్‌మహల్ ముందు ఒక సుందరమైన ఉద్యానవనం ఉంది. ఆ తోటలో నుంచే తాజ్‌మహల్‌లోకి ప్రవేశించాలి.

తాజ్‌మహలంతా తెల్లనైన చలువరాతితో నిర్మింపబడి కన్నుల పండుగ గావిస్తుంది. ఆ భవన నిర్మాణంలో శిల్పులు చూపిన పనితనం ఎంతటివారినైనా ఆశ్చర్యపరచక తప్పదు. భారతదేశానికి వచ్చిన విదేశీయులెవరైనా సరే తాజ్‌మహల్ దర్శించకుండా వెళ్ళరంటే అతిశయోక్తి కాదు. మనదేశపు చరిత్ర ప్రసిద్ధమైన కట్టడాలలో తాజ్‌మహల్ తలమానికంగా చెప్పవచ్చు. తాజ్‌మహల్ ప్రపంచంలోని అద్భుతాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. తాజ్‌మహల్ మూలంగా ఆగ్రా పట్టణం చారిత్రాత్మక ప్రదేశంగా విరాజిల్లుతోంది.

**(లేదా)**

**స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి మిత్రునికి లేఖ రాయండి.**

**జ.** విజయవాడ,

తేది : 23-8-2019.

ప్రియమైన మిత్రునకు,

ఇచ్చట నేను క్షేమం. అచ్చట నీవు క్షేమమని తలుస్తాను. ముఖ్యముగా మా పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నాం. ముఖ్య అతిథిగా మా ప్రాంత యం.యల్.ఎ. గారు విచ్చేసారు. మా పాఠశాల ఆవరణ పరిశుభ్రం చేసాము. ఈ ఉద్యమం దేశమంతా ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ గారి స్ఫూర్తితో విజయవంతమైంది. ఎందరో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీ పాఠశాలలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గురించి తెలుపగలవు.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు,
× × × × ×.

**చిరునామా :**
× × × × × ,
10 వ తరగతి, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల,
కొల్లూరు, గుంటూరు జిల్లా.

**18. మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేస్తూ కొన్ని నినాదాలు రాయండి.**

**జ.**
* మరుగుదొడ్లు వాడండి - ఆరోగ్యంగా ఉండండి.
* ఇంటింటా మరుగుదొడ్డి - మనందరికి రక్ష.
* సెల్‌ఫోన్‌కు ఎందుకు తొందర - మరుగుదొడ్డి కట్టుముందర.
* మరుగుదొడ్డిలేని ఇల్లు - అనారోగ్యానికి ఆనవాలు.
* మరుగుదొడ్డిని కడదాం - ఆత్మగౌరవాన్ని కాపాడుదాం.
* మరుగుదొడ్డితో ఆరోగ్యం - అదే దేశ ప్రగతికి చిహ్నం.
* మరుగుదొడ్డి కట్టు - ఇంటికి రక్షణ కల్పించు.

**(లేదా)**

**మీకు నచ్చిన ఉపాధ్యాయుడిని ప్రశంసిస్తూ ఒక అభినందన పత్రం రాయండి.**

**జ.**

**అభినందన పత్రం**

**మహనీయ గురువర్యా !**

ఎప్పుడూ నవ్వుతూ,

అతి కష్టమైన లెక్కలను కూడా తేలికగా అర్థమయ్యేలా వివరిస్తూ లెక్కలంటే మక్కువ పెంచిన మీకు ఏమిచ్చి ఋణం తీర్చుకోగలం.

**మానవతా మూర్తీ !**

పిల్లలకు ఎవరికి ఏ కష్టమొచ్చినా అక్కున చేర్చుకుని, మీ సొంత బిడ్డల్లా చూసే మీ ప్రేమ, ఆదరాలకు, తలవంచి నమస్కరిస్తున్నాం.

**అపర సరస్వతీ !**

ఏ సబ్జక్టులో ఏ సందేహమొచ్చినా, ఏ అర్ధరాత్రి, అపరాత్రి వచ్చి అడిగినా, రేపు, మాపు అనకుండా వెంటనే మా సందేహాలు తీర్చే మీ సహనశీలత ఆశ్చర్యకరం

మార్గదర్శీ !

చదువుతోపాటు మంచి నడవడి కూడా ఉండాలని బోధించి మా జీవితాలను సరైనమార్గంలో నడవడానికి పునాది వేసి "నా విద్యార్థులంతా ఉన్నత స్థానాల్లో ఉండటమే నాకు మీరిచ్చే బహుమతి అని పదేపదే గుర్తు చేసే మీకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాం".

మాలాంటి సామాన్యులెందరినో మాన్యులుగా తీర్చిదిద్దే మీరు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలి.

నమస్కారములతో,

మీ శిష్యబృందం,

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,

విజయవాడ.

## III. భాషాంశాలు

**19. సుగ్రీవాజ్ఞ – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**

**సుగ్రీవాజ్ఞ :** తిరుగులేని ఆజ్ఞ

**సొంతవాక్యం :** పూర్వకాలంలో రాజుల ఆదేశాలు సుగ్రీవాజ్ఞగా ఉండేవి.

**20. ప్రారంభంలోనే ఆటంకం కలగడం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

**పురిటిలో సంధికొట్టడం :** ప్రారంభంలో ఆటంకం కలగడం.

**సొంతవాక్యం :** ప్రభుత్వ సంక్షేమ పథకాలకు డబ్బులేక పురిటిలో సంధికొట్టడం జరిగింది.

**21. గాంధీ మహాత్ముడు నిరంతరం గ్రామోద్ధరణం కోసం కృషిచేశాడు. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**జాతీయం :** గ్రామోద్ధరణం

**సొంతవాక్యం :** గ్రామాన్ని తిరిగి అభివృద్ధిలోకి తీసుకునిరావడం అనే సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.

**22. కరవటంబున జగదండ ఖండమమరె. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

**జ.** కాటుకబరణి యందు సకల జగత్తు అంతా ఏర్పడింది.

**23. దివిలో తార ప్రకాశించింది. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.**

**అ) దివిపై తార ప్రకాశించాలి.**

**ఆ) దివియందు తార ప్రకాశించె.**

**ఇ) ప్రకాశించాలి గగనంలో తారలు.**

**జ.** ఆ) దివియందు తార ప్రకాశించె.

**24. ఉపాధ్యాయుడు బడికి వెళ్ళాడు. విద్యార్థులు పాఠాలు విన్నారు. కర్మకారులు పనులు చేస్తున్నారు. ఉపాధ్యాయునిచే జాతి నిర్మాణం చేయబడింది.**

**పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.**

**జ.** ఉపాధ్యాయునిచే జాతి నిర్మాణం చేయబడింది.

**25. ప్రధానమంత్రి వారధిని ప్రారంభించాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)**

**ప్రధానమంత్రి ............. వారధి ప్రారంభించబడింది.**

**జ.** ప్రధానమంత్రి చేత వారధి ప్రారంభించబడింది.

**26. 'నాకు విజయం సిద్ధించాలి' అని లక్ష్మి పలికింది. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

**జ.** తనకు విజయం సిద్ధించాలని లక్ష్మి పలికింది.

**27.** **ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.**

**అ) నాకు మాతృభాష ఇష్టమని రవి చెప్పాడు.**

**ఆ) తనకు మాతృభాషంటే ఇష్టమని రవి చెప్పాడు.**

**ఇ) రవి చెప్పాడు "నాకు మాతృభాష ఇష్టమని".**

**జ.** ఆ) తనకు మాతృభాషంటే ఇష్టమని రవి చెప్పాడు.

**28.** **పిల్లలు తరగతిలో అల్లరి చేస్తారు. ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది.**

**పిల్లలు తరగతిలో అల్లరి .............**

**జ.** పిల్లలు తరగతిలో అల్లరి చేయడం లేదు.

**29.** **కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.**

**వెళ్ళక, అందించి, వెళ్తే, ఆరాధించి.**

**జ.** వెళ్ళక

**30.** **కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.**

**అ) వెళ్తూ, నడుస్తూ – శత్రర్థకాలు** **ఆ) వచ్చినా, వెళ్ళినా – క్త్వార్థకాలు** **ఇ) తింటే, అరిస్తే – అప్యర్థకాలు**

**జ.** అ) వెళ్తూ, నడుస్తూ – శత్రర్థకాలు

**31.** **నేను తప్పక వింటాను – ఈ వాక్యం**

**అ) నిశ్చయాత్మక వాక్యం** **ఆ) ప్రార్థనార్థక వాక్యం** **ఇ) హేత్వర్థక వాక్యం**

**జ.** అ) నిశ్చయాత్మక వాక్యం

**32.** **బంధువులు వచ్చారుగాని ఉత్సవం జరుగలేదు – ఈ వాక్యం**

**అ) సంయుక్త వాక్యం** **ఆ) సంశ్లిష్ట వాక్యం** **ఇ) సామర్థ్యార్థక వాక్యం**

**జ.** అ) సంయుక్త వాక్యం

**33.** **విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి. – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థకంగా మార్చి రాయండి.**

**జ.** దయచేసి విద్యార్థులు పరిశుభ్రతను పాటించండి.

✦✦✦✦✦

GUESS PAPER 5

# S.S.C. PUBLIC EXAMINATION
## సంగ్రహణాత్మక మదింపు
# TELUGU ✲ PAPER – II
## FIRST LANGUAGE

A.P.

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.**

అ. వేదశాస్త్రాలనభ్యసించారు. ధనుర్విద్యలో నైపుణ్యం సంపాదించారు. విజ్ఞానఖనులయ్యారు. **(4 × 1 = 4 మా.)**

ఆ. రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.

ఇ. రాముడు ఎప్పుడూ తల్లిదండ్రుల సేవలో నిమగ్నమయ్యేవాడు.

ఈ. ఉత్తమ విద్యార్థులకు ఉండవలసిన లక్షణాలివే.

**2. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి. (1 × 4 = 4 మా.)**

కుక్క గోవు గాదు; కుందేలు పులి గాదు
దోమ గజము గాదు దొడ్డదైన;
లోభి దాతగాడు లోకంబు లోపల
విశ్వదాభిరామ ! వినురవేమ !

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, నాలుగు ప్రశ్నలు రూపొందించండి. (4 × 1 = 4 మా.)**

నేడు గ్రంథాలయాలు అనుసరిస్తున్న శాస్త్రీయ విధానాన్ని రూపొందించినవారు డా॥ ఎన్.ఆర్. రంగనాథన్‌గారు. వృత్తిపరమైన వారి అనుభవంలోంచి పుట్టిందే ఈ కృషి. ఆయన భారతీయ గ్రంథాలయాలకు సరిపోయే విధంగా మూడు కార్డుల పద్ధతి, చార్జింగ్ సిస్టమ్, బైండింగ్ ప్రమాణాలు లాంటి కొత్త మార్గాలను ప్రవేశపెట్టారు. ఆయన రూపొందించిన "గ్రంథాలయ సిబ్బంది విభజన ఫార్ములా" ప్రామాణికంగా ఇప్పటికీ పాటించబడుతోంది. పరిమిత వనరులతో, ఇబ్బందులతో కొనసాగే భారతీయ గ్రంథాలయాలకు రంగనాథన్ కనిపెట్టిన మార్గాలు ఎంతో ఉపయోగకరమైనవి.

**ప్రశ్నలు :**

3.

4.

5.

6.

ఈ క్రింది అంశాన్ని చదవండి. ఇచ్చిన ఖాళీలను పూరించండి. **(4 × 1 = 4 మా.)**

**ఉపన్యాసం**

ప్రియమైన సోదర సోదరీమణులారా !

తమ కనీస అవసరాలను పూర్తి చేసుకోవడానికి అవసరమైన వ్యయాన్ని కూడా భరించే స్థితిలో లేనివారిని పేదలని అంటాం.

ప్రజాస్వామ్యానికి పేదరికం ప్రబల శత్రువు. ఒకప్పుడు నెహ్రూగారు పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు వేసి దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషిచేశాడు. శ్రీమతి ఇందిరా గాంధీ 'గరీబీ హఠావో' అనే నినాదం ఇచ్చి దేశంలోని పేదరిక నిర్మూలనకు పాటుపడింది.

ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు కూడా తరచుగా అనేక పేదరిక నిర్మూలన కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నాయి. కాని విషవలయంలాంటి పేదరికం ఇంకా వెంటాడుతూనే ఉంది. బ్యాంకుల ద్వారా బీదలకు తక్కువ వడ్డీతో ఋణాలు ఇవ్వాలి. ప్రజలు వాటిని తీసుకొని ఏవో చిన్నపరిశ్రమలు స్థాపించుకొని అభివృద్ధి చెందాలి. అంతేకాక ప్రతి శాసనసభ్యుడు, పార్లమెంటు సభ్యుడు తన నియోజకవర్గంలోని పేదల అభ్యుదయానికి కృషిచేయాలి. అప్పుడే పేదరికం కొంచెమైనా తగ్గించగల్గుతాం. ప్రజలు కూడా ముందుకు వచ్చి తమవంతు కృషిచేయాలని కోరుతున్నాను.

**ఖాళీలు :**

7. ప్రజాస్వామ్యానికి ................................ ప్రబల శత్రువు.
8. పేదరిక నిర్మూలనకు తీవ్రంగా కృషిచేసింది .................................
9. ప్రజలు ................................ నిర్మూలనకు కృషిచేయాలి.
10. ఇందిరా గాంధీ ................................... అనే నినాదం ఇచ్చారు.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. (5 × 2 = 10 మా.)**

11. 'త్రిజట' పాత్ర స్వభావం రాయండి.
12. 'నీ చేతిలో చావడం కన్నా శ్రీరాముని చేతిలో చావడం నయం' అని పలికిన మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?
13. సముద్రునిపై కోపగించిన శ్రీరాముని స్థానంలో మీరుంటే ఎలా వ్యవహరించేవారో రాయండి.
14. భరతుడు నంది గ్రామం చేరిన విధం రాయండి.
15. హనుమంతుడు అశోకవనాన్ని ఎలా ధ్వంసం చేశాడు ?

**ఈ క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో జవాబు రాయండి. (1 × 4 = 4 మా.)**

16. శ్రీమద్రామాయణం ప్రాశస్త్యాన్ని వివరించండి.

(లేదా)

వాలిసుగ్రీవుల వైరానికి గల కారణాలను రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి. (2 × 4 = 8 మా.)**

17. అమరావతిలోని అద్భుత శిల్పసంపదను సృష్టించిన శిల్పులను అభినందిస్తూ మీ మిత్రునికి ఒక లేఖ రాయండి.

(లేదా)

శతక మధురిమ పాఠ్యభాగం ఆధారంగా విద్యార్థులలో నీతి, విలువల పట్ల అవగాహన పెంచడానికై ఒక కరపత్రాన్ని తయారుచేయండి.

18. ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి మీ పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితాను రాయండి.

(లేదా)

పల్లె గొప్పతనాన్ని గురించి నినాదాలు రాయండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

19. ఉన్నదంతా ఊడ్చుకొని పోవడం–ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంత వాక్యప్రయోగం చెయ్యండి. **(3 × 2 = 6 మా.)**
20. నిరుపయోగమైన దానిని తొలగించడం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.
21. రాజులు ప్రజాపాలకులుగా ఉన్నా వారి ఆజ్ఞ సుగ్రీవాజ్ఞలాంటిది. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. పిటికికి దళవాయితనము బెట్టకు – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.
23. మూడు తరములవరకు ధనము లేకుండా ఉంటారు – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.
    అ) సంపద లేకుండెదరు తరములు మూడు దాక.
    ఆ) మూడు తరాలుగా లేకుండెదరు ధనములేకున్నను.
    ఇ) ధనము లేకుండెదరు మూడుతరములందు.
24. భావాలను వ్యక్తీకరించాలి. అవి గంభీరంగా ఉండాలి. నీతివంతంగా ఉండాలి. రేఖా మాత్రంగా నా భావాలు ఇక్కడ పొందుపరచబడ్డాయి.
    పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.
25. కాళిదాసు కావ్యాలు రాశాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)
    కాళిదాసు ............... కావ్యాలు రచింపబడినాయి.
26. “నాకు సినిమాలు చూడటం ఇష్టం లేదు” అని అమ్మ చెప్పింది. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.
27. ఈ క్రింది వాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
    అ) నేను నీతికి ముఖ్యంగా ఉంటానని రాముడు అన్నాడు.
    ఆ) తనకు నీతి ముఖ్యమని రాముడన్నాడు.
    ఇ) నాకు నీతి ముఖ్యమని రాము అన్నాడు.
28. చిత్రగ్రీవం పైకి ఎగరడం నేర్చుకుంది. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).
    చిత్రగ్రీవం పైకి ఎగరడం .................
29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.
    తడిపి, తడపక, తడిపితే, తడుస్తూ
30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.
    అ) పడి, లేచి – చేదర్థకాలు    ఆ) నడుస్తూ, వెళ్తూ – శత్రర్థకాలు    ఇ) వెళ్తే, చదివితే – అప్యర్థకాలు
31. రామకృష్ణ పరమహంస వివేకానందలు గురుశిష్యులు – ఈ వాక్యం
    అ) సంయుక్త వాక్యం    ఆ) సంశ్లిష్ట వాక్యం    ఇ) సామాన్య వాక్యం
32. గురువులకు ఎదురు చెప్పవద్దు – ఈ వాక్యం
    అ) అప్యర్థక వాక్యం    ఆ) నిషేధార్థక వాక్యం    ఇ) నిశ్చయాత్మక వాక్యం
33. నేటి విద్యార్థులు బాగా చదవాలి – అనే విధ్యర్థక వాక్యాన్ని నిషేధార్థక వాక్యంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 5 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుసక్రమంలో అమర్చడం :**

**జ.** అ. రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు శుక్లపక్ష చంద్రునిలా పెరుగుతున్నారు.

ఆ. వేదశాస్త్రాలనభ్యసించారు. ధ్యనుర్విద్యలో నైపుణ్యం సంపాదించారు. విజ్ఞానఖనులయ్యారు.

ఇ. ఉత్తమ విద్యార్థులకు ఉండవలసిన లక్షణాలివే.

ఈ. రాముడు ఎప్పుడూ తల్లిదండ్రుల సేవలో నిమగ్నమయ్యేవాడు.

**2. అపరిచిత పద్యంపై భావం :**

**జ.** ఓ వేమా ! లోకంలో కుక్క ఆవు కాదు. కుందేలు పులి కాదు. దోమ ఏనుగు కాదు. గొప్పవాడైన లోభి కూడా దాత కాదు.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలు తయారుచేయడం :**

3. గ్రంథాలయాల విధానాన్ని రూపొందించిన వారెవరు ?
4. రంగనాథన్ కృషి ఎందులోంచి పుట్టింది ?
5. ఆయన రూపొందించిన ఫార్ములా ఏది ?
6. రంగనాథన్ కనిపెట్టిన మార్గాలు వేటికి ఉపయోగకరమైనవి ?

**అపరిచిత గద్యంపై ఖాళీలు పూరించుట :**

**7. ప్రజాస్వామ్యానికి .................... ప్రబల శత్రువు.**

**జ.** పేదరికం

**8. పేదరిక నిర్మూలనకు తీవ్రంగా కృషిచేసింది .......................**

**జ.** నెహ్రూ

**9. ప్రజలు .................... నిర్మూలనకు కృషిచేయాలి.**

**జ.** పేదరిక

**10. ఇందిరా గాంధీ .................. అనే నినాదం ఇచ్చారు.**

**జ.** గరీబీహఠావో

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘుసమాధాన ప్రశ్నలు :**

**11. 'త్రిజట' పాత్ర స్వభావం రాయండి.**

**జ.** రామాయణంలోని ముఖ్యపాత్రలలో త్రిజట పాత్ర ప్రముఖమైనది. ఈమె విభీషణుని కుమార్తె. రాక్షస వంశంలో జన్మించినా మంచిచెడులను గురించి ఆలోచించి చెప్పగల సమర్థురాలు. రాక్షస స్త్రీలు లంకలోని సీతను ఎన్నో రకాలుగా ఇబ్బందిపెట్టారు. చివరకు రావణుడు బెదిరించాడు. ఆ సమయంలో సీత దుఃఖించింది. ఈ సందర్భంలో త్రిజట సీతను ఓదార్చింది. పగటిపూట వచ్చిన తన స్వప్న వృత్తాంతాన్ని చెప్పింది. సీతలో బ్రతుకుపై ఆశ కల్గించింది. ఈమె ప్రవర్తన అందరికి ఆదర్శం కావాలి.

**12. 'నీ చేతిలో చావడం కన్నా శ్రీరాముని చేతిలో చావడం నయం' అని పలికిన మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?**

**జ.** రావణుడు మారీచుని వద్దకు వెళ్ళి సీతాపహరణకు బంగారు లేడిగా మారి సహకరించమని కోరాడు. ఆ ఆలోచనను విరమించుకోమని రావణునికి అనేక విధాలుగా నచ్చచెప్పాలని ప్రయత్నించాడు మారీచుడు. మారీచుని మాటలను రావణుడు లెక్క చెయ్యలేదు. నేను చెప్పినట్లు చెయ్యకుంటే నా చేతిలో చావు తప్పదని హెచ్చరించాడు. అప్పుడు మారీచుడు నీ చేతిలో

చావడం కన్నా శ్రీరాముని చేతిలో చావడం నయమన్నాడు. దుష్టుని చేతిలో చచ్చేకంటే పుణ్యాత్ముడైన రాముని చేతిలో చస్తే తన జన్మ తరిస్తుందని అనుకున్నాడు. దుర్మార్గుని చేతిలో చస్తే ఆ చావు అకారణమైనది అవుతుంది. అదే ధర్మపరుడి చేతిలో చస్తే ఆ చావు సకారణమైనది అవుతుంది. కాబట్టి మారీచుడు ధర్మాత్ముడైన రాముడి చేతిలో చావడానికే ఇష్టపడ్డాడని గ్రహించాను.

**13. సముద్రునిపై కోపగించిన శ్రీరాముని స్థానంలో మీరుంటే ఎలా వ్యవహరించేవారో రాయండి.**

**జ.** సముద్రుడిని శ్రీ రాముడు ప్రార్థించాడు. వారధిని నిర్మించడానికి సహకరించమని కోరాడు. కాని సముద్రుడు కనికరించలేదు. దాంతో శ్రీరాముడు సముద్రునిపై ఆగ్రహించాడు. నేనైతే ఆ సమయంలో అలా ప్రవర్తించేవాడినికాదు. సహనంగా ఉండేవాడిని. మంచి మాటలతో సముద్రుడికి నచ్చచెప్పేవాడిని. నాకు అనుకూలంగా ఉండే విధంగా చేసేవాడిని. సముద్రుడే స్వయంగా వారధిని నిర్మించడానికి సహకరించే విధంగా నడుచుకొనేవాడిని.

**14. భరతుడు నంది గ్రామం చేరిన విధం రాయండి.**

**జ.** భరతుడు పరిమిత సైన్యంతో అయోధ్యనగరం నుండి శ్రీరాముడు, సీతాలక్ష్మణులు నివసిస్తున్న చిత్రకూట ప్రాంతానికి వచ్చాడు. భరతుడు శ్రీరామునికి నమస్కరించాడు. శ్రీరాముడు భరతుడిని కుశల ప్రశ్నలు అడిగాడు. భరతుడు తన తల్లి తప్పును మన్నించి అయోధ్యకు వచ్చి రాజ్యాన్ని పాలించమని కోరాడు. దానికి రాముడు అంగీకరించలేదు. భరతుని కోరిక మేరకు తన పాదుకలను భరతునికి అనుగ్రహించాడు. శ్రీరాముడు లేని అయోధ్యకు వెళ్ళనని చెప్పి భరతుడు శ్రీరాముని పాదుకులను తన తలపై పెట్టుకొని నంది గ్రామం చేరాడు. ఇక్కడ సింహాసనంపై పాదుకులను ఉంచి, వాటికి పట్టాభిషేకం చేశాడు. రాముని ప్రతినిధిగా రాజ్యాన్ని పాలించాడు. అన్నపై తనకు గల గౌరవాన్ని చాటుకున్నాడు.

**15. హనుమంతుడు అశోకవనాన్ని ఎలా ధ్వంసం చేశాడు ?**

**జ.** సీతాదేవి దర్శనంతో హనుమంతునిలో ఉత్సాహం ఉరకలు వేసింది. రావణుని శక్తి సామర్థ్యాలను తెలుసుకోవాలనుకున్నాడు హనుమంతుడు. దానికి అశోకవనాన్ని ధ్వంసం చేయడమే మంచి మార్గంగా ఎంచుకున్నాడు. అనుకున్నదంతా చేశాడు.

చక్కని చిగురుటాకులతో అలరారుచున్న, ప్రకృతి అందాలతో పరిమళిస్తున్న అశోకవనాన్ని ధ్వంసం చేశాడు. చెట్లను పెకలించివేశాడు. క్షణకాలంలో అశోకవనం ఛిన్నాభిన్నం అయింది. హనుమంతుని శక్తిసామర్థ్యాలను చూచి రాక్షసులు, రాక్షస స్త్రీలూ భయంతో పరుగులు తీశారు. అశోకవనంలో సీతాదేవి ఉన్న ప్రాంతాన్ని తప్ప మిగిలిన ప్రాంతాన్ని సర్వనాశనం చేశాడు. ఈ విషయాన్ని రాక్షస వీరులు రావణునికి చెప్పారు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. శ్రీమద్రామాయణం ప్రాశస్త్యాన్ని వివరించండి.**

**జ.** మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం "రామాయణం". మానవ హృదయాల నుండి ఎప్పటికీ చెరగని కథ. "అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, భార్యాభర్తల సంబంధం, గురుభక్తి, శిష్యానురక్తి, స్నేహఫలం, ధర్మబలం, వినయంతో ఒదగడం, వివేకంతో ఎదగడం, జీవకారుణ్య భావన, ప్రకృతి లాలన" ఇలా జీవిత పార్శ్వాలనెన్నింటినో పట్టి చూపిస్తుంది రామాయణం. రామాయణాన్ని చదవడమంటే జీవితాన్ని చదవడమే. రామాయణం పారాయణ గ్రంథం మాత్రమే కాదు, ఆచరణ ప్రధాన గ్రంథం. ఉత్తమ ధర్మాలను ఆచరిస్తే మనిషి మనీషిగా ఎలా ఎదగగలడో నేర్పుతుంది. చిన్నచిన్న పాత్రల ద్వారా సమున్నత సందేశాన్నందిస్తుంది. "రామోవిగ్రహవాన్‌ధర్మః సత్యధర్మ పరాక్రమః" అన్న మహితోక్తిని మారీచుని నోటి నుండి మహర్షి పలికించాడు. రామునివంటి ఆదర్శమూర్తి, రామాయణం వంటి ఆదర్శకావ్యం 'నభూతో నభవిష్యతి !' మనిషి ఉన్నంతకాలం రామాయణం ఉంటుంది.

ప్రపంచ సాహిత్యంలోనే ఆదికావ్యం రామాయణం. వాల్మీకి మహర్షి దీనిని రచించి 'ఆదికవి'గా కీర్తి పొందాడు. 'రామాయణం, పౌలస్త్యవధ, సీతాయాశ్చరితం మహత్' అనే మూడు పేర్లు దీనికున్నాయి. ఆరు కాండల (విభాగం)తో, ఇరవై నాలుగు వేల శ్లోకాలతో, సంస్కృతభాషలో సాగిన రచన ఇది. తరువాతి కాలంలో ఎన్నో రామాయణాలు వచ్చాయి. మనదేశంలోనే కాదు ప్రపంచంలోని పలు దేశాల్లో ఈ రామాయణ కథ మనకు కనిపిస్తుంది. వారివారి ప్రతిభననుసరించి వాల్మీకి కథకు జోడింపులు చేసిన కవులూ ఉన్నారు.

రామాయణాన్ని అందరూ చదవాలి. దీనివల్ల సనాతన భారతీయ సంస్కృతి తెలుస్తుంది. మానవీయ విలువలు తెలుస్తాయి. మనిషి తన జీవితాన్ని సార్థకం చేసుకుంటాడు. మహోన్నత ఉత్తమ గుణాలను పొందగలుగుతాడు.

(లేదా)

**వాలిసుగ్రీవుల వైరానికి గల కారణాలను రాయండి.**

**జ.** వాలి సుగ్రీవులు అన్నదమ్ములు. వాలి మహాబలశాలి. వాలి, తండ్రి తర్వాత కిష్కింధకు రాజు అయ్యాడు. మాయావి అనే రాక్షసుడు, వాలిని యుద్ధానికి పిలిచాడు. వాలి సుగ్రీవులు మాయావి వెంటపడ్డారు. మాయావి ఒక గుహలో ప్రవేశించాడు. వాలి, తన తమ్ముడు సుగ్రీవుడిని బిలద్వారం దగ్గర కాపలా ఉండమని, తాను బిలంలోకి వెళ్ళి, మాయావితో సంవత్సరకాలం పోరాడాడు.

ఆ గుహద్వారం నుండి రక్తం బయటకు వచ్చింది. గుహలో వాలి, మాయావి యొక్క అరపులు వినిపించాయి. సుగ్రీవుడు వాలి చనిపోయాడని అనుకొని, మాయావి పైకి రాకుండా గుహద్వారం మూసివేసి, కిష్కింధకు తిరిగి వచ్చాడు.

మంత్రులు వాలి చచ్చిపోయాడనుకొని, సుగ్రీవుడిని కిష్కింధకు రాజును చేశారు. తర్వాత వాలి మాయావిని చంపి, గుహద్వారాన్ని తెరిచి, కిష్కింధకు వచ్చాడు. సుగ్రీవుడు రాజుగా ఉన్నందుకు వాలి కోపించి, సుగ్రీవుడిని రాజ్యభ్రష్టుడిని చేసి, సుగ్రీవుడి భార్య రుమను తాను అపహరించాడు.

సుగ్రీవుడు ప్రాణభయంతో పారిపోయి, భూమండలం అంతా తిరిగి, ఋష్యమూక పర్వతంపై ఉన్నాడు. మతంగముని శాపం వల్ల వాలి, ఆ పర్వతానికి రాలేడని, సుగ్రీవుడు ఆ పర్వతంపై ఉన్నాడు. ఈ విధంగా అన్నదమ్ములయిన వాలి సుగ్రీవులకు విరోధం వచ్చింది. సుగ్రీవుడు రాముని సహాయంతో వెళ్ళి, వాలితో యుద్ధం చేశాడు.

**సృజనాత్మకత ప్రశ్నలు – జవాబులు :**

**17. అమరావతిలోని అద్భుత శిల్పసంపదను సృష్టించిన శిల్పులను అభినందిస్తూ మీ మిత్రునికి ఒక లేఖ రాయండి.**

**జ.**

రాజమండ్రి,
10 – 09 – 2019.

ప్రియమైన మిత్రునకు,

నీ మిత్రుడు రాయునది, నేను బాగా చదువుతున్నాను, నీవు కూడా బాగా చదువుతున్నావని తలుస్తున్నాను. నేను ఈ మధ్యకాలంలో మన రాష్ట్ర రాజధానిగా నిర్ణయించిన అమరావతిని సందర్శించాను. అమరావతి నగరం విభిన్న సంస్కృతులకు నిలయంగా మారింది. శిల్పకళా సౌందర్యానికి ప్రతీకగా నిల్చింది. ఇక్కడి శిల్పులు శిల్పకళా ప్రాశస్త్యాన్ని లోకానికి చాటారు. ఇక్కడి శిల్పాలలో జీవకళ ఉట్టిపడుతుంది.

ఈ ప్రాంతంలోని శిల్పాలు దేశ విదేశ మ్యూజియాలలో భద్రపరచి ఉన్నాయి. అమరావతిలో మహాస్థూపాలు, ఆలయనిర్మాణాలు మన శిల్పకళాకారుల ప్రతిభకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తాయి. అందువల్ల నీవు కూడా ఒకసారి అమరావతిని దర్శించు. అక్కడి శిల్పకళా వైభవాన్ని ప్రత్యక్షంగా చూడవలసిందిగా కోరుతున్నాను. పెద్దలందరికి నమస్కారాలు తెలుపగలవు.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు,
× × × ×.

**చిరునామా :**
× × × × × ,
10వ తరగతి,
ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,
పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

**(లేదా)**

**శతక మధురిమ పాఠ్యభాగం ఆధారంగా విద్యార్థులలో నీతి, విలువల పట్ల అవగాహన పెంచడానికై ఒక కరపత్రాన్ని తయారుచేయండి.**

జ.

| చదవండి ! | శతకపద్య మధురిమలు | చదివించండి ! |
|---|---|---|

తెలుగు సాహిత్యంలో శతకపద్యాలు ఆపాతమధురాలు. శతకపద్యాల్లో నీతిపరిమళాలు అందరిని అలరిస్తాయి. నీతి, ధర్మం, సత్యం, భక్తి, వైరాగ్యం మొదలైన అంశాలను ప్రబోధిస్తాయి. మానవుల్లో నైతిక విలువల్ని పెంపొందిస్తాయి.

భావి జీవితాన్ని చక్కగా తీర్చిదిద్దుతాయి. విద్యార్థులకు సదాచారాలను బోధిస్తాయి. మానవతా విలువలను, నిత్య జీవిత సత్యాలను ఆవిష్కరిస్తాయి. తెలుగుభాష మధురిమలను రుచి చూపిస్తాయి. అందువల్ల శతక పద్యాలను చదవండి. అందరిచేత చదివించండి. నీతివంతులుగా మారండి. అందరికీ ఆదర్శంగా నిలవండి. తెలుగుభాష మధురిమలను ఆస్వాదించండి.

ఇట్లు
తెలుగుభాషా వికాస సమితి,
గుంటూరు.

**18. ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి మీ పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితాను రాయండి.**

జ. "అమ్మా ! నమస్కారం ! మా పాఠశాల తరుపున మీకు స్వాగతం."

**ప్రశ్నలు :**

1) మనదేశంలో స్త్రీలు అణచివేతలకు ఎందుకు గురవుతున్నారు ? దానికి గల కారణాలు వివరించండి.
2) స్త్రీలు ప్రగతి మార్గంలో వెళ్తున్నా వారికి తగిన గుర్తింపు దొరకడం లేదు కదా ! దీనిని నివారించడానికి ఏం చేయాలి ?
3) మహిళాసాధికారత కోసం మీరు అమలు చేస్తున్న పథకాలు ఏవి ?
4) గ్రామీణ ప్రాంతాల్లో మహిళల్లో చైతన్యాన్ని నింపడానికి ఏ విధమైన కార్యక్రమాలు చేపడుతున్నారు ?
5) ప్రస్తుతం మహిళా మండలుల పరిస్థితి ఏమిటి ?
6) ప్రస్తుతం పార్లమెంటులో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పుడు పాసవుతుందని భావిస్తున్నారు ?
7) మహిళలకు రాజకీయంగా సహకారాలు పార్టీల నుండి ఎలా ఉన్నాయి ? మీరు ఏమి ఆశిస్తున్నారు ?
8) రాష్ట్రంలో ప్రత్యేక బాలికల పాఠశాలలు, కళాశాలలు మరిన్ని నెలకొల్పాల్సిన అవసరం ఉందా ?
9) మహిళలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు మీరు ఎలాంటి చర్యలు చేపట్టాలి ?
10) ప్రభుత్వ పరంగా మీకు అందుతున్న సహకారం ఎలా ఉంది ? ఇంకా ఎలా ఉండాలి ? ధన్యవాదములండీ.

**(లేదా)**

**పల్లె గొప్పతనాన్ని గురించి నినాదాలు రాయండి.**

జ. 1) పచ్చపచ్చని పల్లెలు – దేశానికి అన్నదాతలు
2) ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిల్లు పల్లెలు – ఆప్యాయత, అనురాగాల లోగిళ్ళు పల్లెలు
3) పల్లె తల్లివంటిది – పట్నం ప్రియురాలు వంటిది
4) పల్లెల్లో నివాసం – ప్రకృతితో సహవాసం
5) జానపదాలకు నెలవు పల్లెలు – సంస్కృతి, సంప్రదాయాలకు అదరువు పల్లెలు
6) పండగలంటే పల్లెలే – జాతరలంటే పల్లెలే
7) పశువుల నడకలు పల్లెల్లోనే – పక్షుల స్వరాలు పల్లెల్లోనే
8) పల్లె అంటే పాడిపంటలు – పల్లె అంటే పసిడిభూములు
9) పల్లెలకు పోదాం – పల్లె అందాలను చూద్దాం.

## III. భాషాంశాలు

**19. ఉన్నదంతా ఊడ్చుకొని పోవడం–ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**

**జ. ఉన్నదంతా ఊడ్చుకొని పోవడం :** సర్వస్వం కోల్పోవు

**సొంతవాక్యం :** ఇంటిలో దొంగలు పడి ఉన్నదంతా ఊడ్చుకొనిపోయారు.

**20. నిరుపయోగమైన దానిని తొలగించడం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

**జ. జాతీయం :** కలుపుదీయు

**సొంత వాక్యం :** పొలంలో పెరిగిన కలుపు మొక్కలను ఏరిపారేయాలి.

**21. రాజులు ప్రజాపాలకులుగా ఉన్నా వారి ఆజ్ఞ సుగ్రీవాజ్ఞలాంటిది. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**జ. జాతీయం :** సుగ్రీవాజ్ఞ.

**సందర్భం :** తిరుగులేని ఆజ్ఞ అని తెలియజేయు సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

**22. పిఱికికి దళవాయితనము బెట్టకు – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

**జ.** పిరికి వానికి సైన్యాధిపత్యాన్ని కట్టబెట్టకూడదు.

**23. మూడు తరములవరకు ధనము లేకుండా ఉంటారు – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.**

**అ) సంపద లేకుండెదరు తరములు మూడు దాక.**

**ఆ) మూడు తరాలుగా లేకుండెదరు ధనములేకున్నను.**

**ఇ) ధనము లేకుండెదరు మూడుతరములందు.**

**జ.** (ఇ) ధనము లేకుండెదరు మూడుతరములందు

**24. భావాలను వ్యక్తీకరించాలి. అవి గంభీరంగా ఉండాలి. నీతివంతంగా ఉండాలి. రేఖామాత్రంగా నా భావాలు ఇక్కడ పొందుపరచబడ్డాయి.**

**పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.**

**జ.** రేఖామాత్రంగా నా భావాలు ఇక్కడ పొందుపరచబడ్డాయి.

**25. కాళిదాసు కావ్యాలు రాశాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)**

**కాళిదాసు ............... కావ్యాలు రచింపబడినాయి.**

**జ.** చేత.

**26. "నాకు సినిమాలు చూడటం ఇష్టం లేదు" అని అమ్మ చెప్పింది. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

**జ.** తనకు సినిమాలు చూడడం ఇష్టంలేదని అమ్మ చెప్పింది.

**27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.**

**అ) నేను నీతికి ముఖ్యంగా ఉంటానని రాముడు అన్నాడు.**

**ఆ) తనకు నీతి ముఖ్యమని రాముడన్నాడు.**

**ఇ) నాకు నీతి ముఖ్యమని రాము అన్నాడు.**

**జ.** (ఆ) తనకు నీతి ముఖ్యమని రాముడన్నాడు.

**28.** **చిత్రగ్రీవం పైకి ఎగరడం నేర్చుకుంది. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).**

**చిత్రగ్రీవం పైకి ఎగరడం .................**

**జ.** చిత్రగ్రీవం పైకి ఎగరడం నేర్చుకోలేదు.

**29.** **కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.**

**తడిపి, తడపక, తడిపితే, తడుస్తూ**

**జ.** తడపక

**30.** **కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.**

**అ) పడి, లేచి – చేదర్థకాలు** **ఆ) నడుస్తూ, వెళ్తూ – శత్రర్థకాలు** **ఇ) వెళ్తే, చదివితే – అప్యర్థకాలు**

**జ.** (ఆ) నడుస్తూ, వెళ్తూ – శత్రర్థకాలు

**31.** **రామకృష్ణ పరమహంస వివేకానందలు గురుశిష్యులు – ఈ వాక్యం**

**అ) సంయుక్త వాక్యం** **ఆ) సంశ్లిష్ట వాక్యం** **ఇ) సామాన్య వాక్యం**

**జ.** (అ) సంయుక్త వాక్యం

**32.** **గురువులకు ఎదురు చెప్పవద్దు – ఈ వాక్యం**

**అ) అప్యర్థక వాక్యం** **ఆ) నిషేధార్థక వాక్యం** **ఇ) నిశ్చయాత్మక వాక్యం**

**జ.** (ఆ) నిషేధార్థక వాక్యం

**33.** **నేటి విద్యార్థులు బాగా చదవాలి – అనే విధ్యర్థక వాక్యాన్ని నిషేధార్థక వాక్యంగా మార్చి రాయండి.**

**జ.** నేటి విద్యార్థులు బాగా చదువవద్దు.

✦✦✦✦✦

**GUESS PAPER 6**

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – II

## FIRST LANGUAGE

**A.P.**

**Time : 2.45 Hours]** **[Max. Marks : 50**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అ. 'రాముడు ఉంటేచాలు అడవయినా అయోధ్యే' అనుకున్నారు.

ఆ. కాలినడకవస్తున్న శ్రీరాముణ్ణి చూసి ప్రజలు బావురుమన్నారు.

ఇ. లక్ష్మణుని లాగా తామందరూ రాముని వెంట వెళ్లాలనుకున్నారు.

ఈ. సీతారామలక్ష్మణులు దశరథుని దర్శించటానికి బయలుదేరారు.

**2. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

ఎప్పుడు తప్పులు వెదకెడు
అప్పురుషుని గొల్వ గూడదది యెట్లన్నన్
సప్పంబు పడగ నీడను
కప్పవసించిన విధంబు గదరా సుమతీ !

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

వ్యాపారస్తుడు సంఘటనను వివరించి చేతులు పట్టుకొని క్షమాపణ వేడుకున్నాడు. వెంటనే జేబులోంచి వేయి రూపాయల కట్టను తీసి రంగడికి ఇస్తూ తన వ్యాపారంలో భాగస్వామిగా చేర్చుకున్నాడు. రంగడు కృతజ్ఞతాసూచకంగా చేతులు జోడ్చి వ్యాపారస్తునికి నమస్కరించాడు.

ఇంటి గిర్వీ క్రింద చెల్లించవలసిన రూపాయలు వడ్డీతో సహా చెల్లిస్తూ ఇంటిని విడిపించుకున్నాడు. వెంటనే చెల్లెలికో సంబంధాన్ని కుదిర్చి పెళ్ళి వైభవంగా జరిపాడు. రంగడి జీవితరథం నవనవోన్మేషంతో కాంతిపుంజాలను విరజిమ్ముతూ సుఖమయమైన పథంలో ప్రయాణిస్తోంది. అందుకే నీతి, నిజాయితీ మనిషికి పెట్టని ఆభరణాలంటారు.

**ప్రశ్నలు :**

3. ఎవరు క్షమాపణ వేడుకున్నారు ?
4. వ్యాపారస్తుడు ఎవరిని వ్యాపారభాగస్వామిగా చేసుకున్నాడు ?
5. రంగడు ఎవరికి కృతజ్ఞతలు తెలిపాడు ?
6. చెల్లి పెళ్ళి ఎలా జరిపాడు ?

ఉ) ఈ క్రింది పేరా చదవండి. పట్టికలో ఇచ్చిన వాక్యాలకు సంబంధించిన పదాలతో పూరించండి. **(4 × 1 = 4 మా.)**

బడి పిల్లలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తెలుగు పద్యాలను నేర్పించాలి. పద్యాలు నేర్చుకుంటే పిల్లలు బుద్ధిమంతులవుతారు. బంగారు భవిష్యత్తును సృష్టించుకోవడానికి అవి దోహదపడ్తాయి. జ్ఞాపకశక్తిని, సృజనాత్మకతను, భాషా నైపుణ్యాన్ని పెంచే శక్తి పద్యానికున్నది. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, చదువుపట్ల ఆసక్తిని పెంచే పద్యం విద్యార్థుల పాలిటి కల్పతరువు వంటిది. పిల్లలు గొప్పవాళ్ళు కావాలని కోరుకోవడంలో తప్పులేదు కాని, అంతకు మించి బుద్ధిమంతులు కావాలని ఆశించడం ఆరోగ్యదాయకం. మన సాహిత్యంలో ఆణిముత్యాల వంటి పద్యాలకు కొదువలేదు. సూక్తులు, సామెతలు, పొడుపు కథలను కూడా పద్యాల ద్వారా నేర్చుకొని ధారణచేసే మహదవకాశం పద్యం కల్పిస్తుంది. అందుకే ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, పాలకులు, పిల్లలు తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించడం ఎంతో శ్రేయోదాయకమని అత్యధికులు అభిప్రాయపడుతున్నారు.

**వాక్యాలు :**

| క్రమ సంఖ్య | వాక్యాలు | సంబంధించిన పదాలు |
|---|---|---|
| 7. | పద్యాలు నేర్చుకుంటే పిల్లలు | ........................................ |
| 8. | విద్యార్థుల పాలిటి కల్పతరువు | ........................................ |
| 9. | మన సాహిత్యంలో ఇటువంటి పద్యాలకు కొదువలేదు. | ........................................ |
| 10. | పిల్లలు బుద్ధిమంతులు కావాలని ఆశించడం | ........................................ |

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. (5 × 2 = 10 మా.)**

11. వాలి పాత్ర స్వభావం రాయండి.
12. "గురువు అనుగ్రహిస్తే ఇవ్వలేనిది ఏమిటి ? శిష్యుడు పొందలేనిది ఏమిటి ?" ఈ వాక్యాల నుండి మీరేమి గ్రహించారు ?
13. రాయబార సందర్భంలో అంగదుని స్థానంలో మీరుంటే ఎలా వ్యవహరించేవారో రాయండి.
14. తాటకవధను వివరించండి.
15. "రామరావణ యుద్ధానికి రామరావణ యుద్ధమే సాటి" – దీన్ని గురించి వివరించండి.

**ఈ క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో జవాబు రాయండి. (1 × 4 = 4 మా.)**

16. రామాయణంలో చిత్రించబడిన కుటుంబ వ్యవస్థ గురించి రాయండి.

(లేదా)

అశోకవనంలో సీతాహనుమంతుల సంభాషణ ద్వారా మీరేమి గ్రహించారు ?

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి. (2 × 4 = 8 మా.)**

17. పేదలకు దానం చేయడం వలన మనం పొందే మేలును గురించి తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

క్రమశిక్షణ వల్లనే విద్యార్జన జరుగుతుందనే అంశాన్ని నీవు సమర్థిస్తావా ? కారణాలు రాయండి.

18. ఈ మధ్యకాలంలో సెల్‌ఫోన్ టవర్ల నుండి వచ్చే వేడిమికి కొన్ని పక్షిజాతులు అంతరించిపోతున్నాయి. అలాగే ఎండాకాలంలో తీవ్రమైన వేడికి తాళలేక, త్రాగడానికి నీరు అందక, మృత్యువాతపడుతున్నాయి. పక్షులు ఇందుకోసం తమను కాపాడడానికి తగిన చర్యలు చేపట్టమని తమ తోటకు వచ్చిన పిల్లలతో సంభాషించాయి అనుకోండి. ఆ పిల్లలకూ, పక్షులకూ మధ్య జరిగే సంభాషణను ఊహించి రాయండి.

(లేదా)

మీ పాఠశాలను దర్శించిన స్త్రీవాద రచయిత్రులతో ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నావళిని రూపొందించండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

19. కబంధ హస్తాలు - ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి. **(3 × 2 = 6 మా.)**

20. ముగింపు పలకడం - అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.

21. విద్యార్థులు విద్యాలయాల్లో పొద్దస్తమానం చదువుతున్నారు. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. ఏ పాపాత్ముని ముఖంబు వీక్షించితినో ? - ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.

23. చూపరులకు వేడుక అయ్యింది. - ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.
    అ) చూడ్కులకు వేడ్క మొనర్చె.
    ఆ) చూపరులకు విందు జేయాలి.
    ఇ) దృష్టికి కనువిందు చేయవలె.

24. స్త్రీలకు గుర్తింపు లేదు. వారిని గౌరవించాలి. సమాజం గౌరవించాలి. స్త్రీలు మాచేత చూడగలిగారు.
    పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.

25. ముఖ్యమంత్రి పేదలను ఆదుకున్నాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)
    ముఖ్యమంత్రి ........... పేదలు ఆదుకొనబడినారు.

26. "నాకు తిరుగు లేదు" అని సుగ్రీవుడు భావించాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
    అ) తాను చంద్రుడిని చూచానని బాలిక అంది.
    ఆ) నేను చంద్రుడిని దర్శించానని బాలిక అంది.
    ఇ) నేను మాత్రమే చంద్రుడిని చూడాలని బాలిక అంది.

28. విద్యార్థులు శ్రద్ధగా చదువుతున్నారు. ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది.
    విద్యార్థులు శ్రద్ధగా ................

29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.
    నడవక, నడిచి, నడిస్తే, నడిచినా

30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.
    అ) వెళ్తే, వ్రాస్తే - చేదర్థకాలు ఆ) వెళ్తూ, లేస్తూ - క్త్వార్థకాలు ఇ) వెళ్ళినా, వ్రాసినా - శత్రర్థకాలు

31. రవి బడికి వస్తాడో ? రాడో ? - ఈ వాక్యం
    అ) సందేహార్థక వాక్యం ఆ) నిశ్చయాత్మక వాక్యం ఇ) ప్రార్థనార్థక వాక్యం

32. తరగతిలో అల్లరి చేయవద్దు - ఈ వాక్యం
    అ) విధ్యర్థక వాక్యం ఆ) నిషేధార్థక వాక్యం ఇ) ప్రార్థనార్థక వాక్యం

33. సమయాన్ని వృథా చేయకండి - అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థక వాక్యంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 6 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. సంఘటనల ఆధారంగా వాక్యాలను వరుస క్రమంలో అమర్చడం.**

ఈ. సీతారామలక్ష్మణులు దశరథుని దర్శించటానికి బయలుదేరారు.

అ. కాలినడకకనవస్తున్న శ్రీరాముణ్ణి చూసి ప్రజలు బావురుమన్నారు.

ఇ. లక్ష్మణుని లాగా తామందరూ రాముని వెంట వెళ్లాలనుకున్నారు.

ఆ. 'రాముడు ఉంటేచాలు అడవయినా అయోధ్యే' అనుకున్నారు.

**2. అపరిచిత పద్యంపై భావం.**

**జ.** ఓ బుద్ధిమంతుడా ! ఎప్పుడు ఇతరులలోని తప్పులను వెతికే మానవుడిని ఎప్పుడూ సేవింపకూడదు. పాము పడగనీడలో పవళిస్తే ఎంత ప్రమాదమో అట్లే దుర్జనుని సేవించుట మిక్కిలి ప్రమాదకరం.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు.**

**3. ఎవరు క్షమాపణ వేడుకున్నాడు ?**

**జ.** వ్యాపారస్తుడు క్షమాపణ వేడుకున్నాడు.

**4. వ్యాపారస్తుడు ఎవరిని వ్యాపారభాగస్వామిగా చేసుకున్నాడు ?**

**జ.** వ్యాపారస్తుడు రంగడిని వ్యాపారభాగస్వామిగా చేసుకున్నాడు.

**5. రంగడు ఎవరికి కృతజ్ఞతలు తెలిపాడు ?**

**జ.** రంగడు వ్యాపారస్తునికి కృతజ్ఞతలు తెలిపాడు.

**6. చెల్లి పెళ్ళి ఎలా జరిపాడు ?**

**జ.** చెల్లి పెళ్ళి వైభవంగా జరిపాడు.

**లేఖపై ప్రశ్నలకు జవాబులు**

**జ.** 7. బుద్ధిమంతులవుతారు

8. పద్యం

9. ఆణిముత్యాల వంటి

10. ఆరోగ్యదాయకం

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘు సమాధాన ప్రశ్నలు :**

**11. వాలి పాత్ర స్వభావం రాయండి.**

**జ.** ఇతడు వానరరాజు, గొప్ప పరాక్రమవంతుడు. పెద్దపెద్ద బండరాళ్ళను కూడా అవలీలగా విసిరి వేయగల సమర్థుడు. దృఢమైన చెట్లను కూడా పీకిపారేయగల శక్తిసమర్థుడు. రావణుడిని సముద్రాల్లో ముంచి ముచ్చెమటలు పట్టించాడు. పరకాంతా వ్యామోహం కలవాడు. అదే ఇతని మరణానికి దారితీసింది. ధర్మాన్ని అభిమానించాడు. వాలి కోరికపై రాముడు అతని కుమారుడైన అంగదుడుని యువరాజుగా నియమించాడు.

**12. "గురువు అనుగ్రహిస్తే ఇవ్వలేనిది ఏమిటి ? శిష్యుడు పొందలేనిది ఏమిటి ?" ఈ వాక్యాల నుండి మీరేమి గ్రహించారు ?**

**జ.** 1) విశ్వామిత్రుడు యాగసంరక్షణ కోసం రామలక్ష్మణులను వెంట తీసుకెళ్తాడు.

2) శిష్యుడైన రామునిపై అనుగ్రహం కలిగి బల, అతిబల అనే విద్యలు ఉపదేశిస్తాడు. వాటివల్ల ఆకలి, అలసట, దప్పిక ఉండవు. రూపకాంతులు తగ్గవు.

3) రాముడు తాటకిని చంపిన తర్వాత రామలక్ష్మణులకు విశ్వామిత్రుడు ఎన్నో దివ్యాస్త్రాలు అనుగ్రహించాడు.

దీనినిబట్టి గురువు అనుగ్రహిస్తే ఇవ్వలేనిది, శిష్యుడు పొందలేనిది ఏమీ ఉండదని గ్రహించాను.

**13. రాయబార సందర్భంలో అంగదుని స్థానంలో మీరుంటే ఎలా వ్యవహరించేవారో రాయండి.**

**జ.** అంగదుడు రాయబారిగా రావణుని వద్దకు వెళ్ళాడు. రావణుని బెదిరించాడు. అదే సమయంలో నేను అంగదుని స్థానంలో ఉండినట్లయితే హనుమంతుని వలె ప్రవర్తించేవాడిని. లంకా నగరంలోని భవనాలను, సైన్యాగారాలను విధ్వంసం చేసేవాడిని. లంకను మరొకసారి దహించేవాడిని. రావణుని హృదయంలో తీవ్రమైన భయాన్ని కల్గించేవాడిని. వానర శక్తిని రావణునికి తెలియజెప్పేవాడిని.

**14. తాటకవధను వివరించండి.**

**జ.** తాటక ఒక యక్షిణి. పుట్టుకతోనే వేయి ఏనుగుల బలం కలది. ఆమెను ఎవరూ ఎదిరించలేరు. ఈమె కుమారుడు మారీచుడు. సిద్ధాశ్రమం చుట్టుప్రక్కల ఉన్న జనపదాలను వీరిద్దరూ అతలాకుతలం చేస్తున్నారు. అందుకే విశ్వామిత్రుని ఆజ్ఞపై రాముడు స్త్రీని ఎలా చంపాలనే సంశయం ఉన్నప్పటికి తాటకను సంహరించడానికి ఉద్యుక్తుడైనాడు.

ఆవేశంతో తాటక ముక్కు చెవులను లక్ష్మణుడు కోసివేశాడు. తాటక ఆవేశం రెండింతలవడంతో విశ్వామిత్రుడు రామునితో "అసుర సంధ్యా కాలంలో రాక్షసులు మహాబలాన్ని పొందుతారని ఈలోపే తాటకను చంపాలని" చెప్పడంతో రాముడు శబ్దభేధి విద్యను ప్రదర్శిస్తూ బాణప్రయోగం చేశాడు. క్షణ కాలంలో తాటక నేలపైబడి ప్రాణాలను వదిలింది.

**15. "రామరావణ యుద్ధానికి రామరావణ యుద్ధమే సాటి" – దీన్ని గురించి వివరించండి.**

**జ.** రావణుడు కపటోపాయంతో సీతను అపహరించుకుపోయి, లంకలో అశోకవనంలో బంధించాడు. రాముడు హనుమంతుని ద్వారా ఎట్టకేలకు సీత జాడ తెలుసుకొని వానరసైన్యాన్ని తోడుతీసుకొని లంకను ముట్టడించాడు.

శ్రీరాముడు ముందుగా సీతనప్పగించి ప్రాణాలు దక్కించుకోమని రావణునికి కబురంపాడు. రావణుడు తిరస్కరించాడు. వానరవీరుల చేతిలో రాక్షసవీరులు నిహతులౌతున్నారు. రావణుడు సుగ్రీవునిపై బాణాలేసాడు. లక్ష్మణుడు రావణుని ఎదుర్కొన్నాడు. రావణుని దెబ్బకు హనుమంతుడు, హనుమంతుని దెబ్బకు రావణుడు ఉలికిపడి సర్దుకున్నారు. రావణుడి 'శక్తి' ప్రయోగంచే లక్ష్మణుడు మూర్ఛపోయాడు. హనుమంతుడు రావణుని పిడికిళ్ళతో నొప్పించి శ్రీరాముని తన భుజాలపై ఎక్కించుకున్నాడు. శ్రీరాముడు రావణునితో యుద్ధం చేశాడు. రావణుని ధనుస్సు, కిరీటం పడగొట్టి అలసట తీర్చుకొని రమ్మని పంపేశాడు.

కుంభకర్ణుడు విజృంభించగా రాముడు అతణ్ణి అంతం చేశాడు. రావణుడు విభీషణునిపై బల్లెం ఎత్తాడు. లక్ష్మణుడు అడ్డుకున్నాడు. రాముడు రావణునిపై బాణాలు గుప్పించాడు. తట్టుకోలేక రావణుడు పరుగులు తీశాడు. ఇంద్రుడు మాతలితో రథాన్ని పంపాడు. రామరావణులు ఒకరికొకరు తీసిపోకుండా యుద్ధం చేశారు. రావణుని తలలు ఎన్నిసార్లు నరికినా మళ్ళీ మొలుస్తూ ఉండడంతో బ్రహ్మాస్త్రం ప్రయోగించి రాముడు రావణుని అంతమొందించాడు.

'ఈ రకంగా రామరావణుల యుద్ధానికి రామరావణుల యుద్ధమే సాటి' అని చెప్పవచ్చు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. రామాయణంలో చిత్రించబడిన కుటుంబ వ్యవస్థ గురించి రాయండి.**

**జ.** రామాయణంలో రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల అన్నదమ్ముల అనుబంధం ఆదర్శవంతం. రావణ, కుంభకర్ణ, విభీషణుల సోదర బంధాన్ని కూడా చక్కగా చెప్పడం జరిగింది. అలాగే సుగ్రీవునకు, వాలికి మధ్య గల అన్నదమ్ముల అనుబంధం కూడా రామాయణంలో ఉంది. వారిద్దరి మధ్య ఏర్పడిన వివాదాల కారణంగా వాలి తన ప్రాణాలను పోగొట్టు కున్నాడు.

ముఖ్యంగా రామలక్ష్మణుల అనుబంధం ఏనాటికీ విడదీయరానిదిగా ఉంటుంది. అరణ్యవాస సమయంలోను, యుద్ధంలోను లక్ష్మణుడు శ్రీరాముడిని అంటిపెట్టుకొని ఉన్నాడు. సదా సేవించాడు. లక్ష్మణుడు అన్న సేవలో తన సౌఖ్యాలను కూడా వదులుకున్నాడు. యుద్ధ సమయంలో లక్ష్మణుడు మూర్ఛపోతే శ్రీరాముడు తీవ్రంగా దుఃఖించాడు. అది రామలక్ష్మణుల అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా నిలిచింది.

రామలక్ష్మణుల అన్నదమ్ముల అనుబంధము వల్ల నేను ఎన్నో విషయాలను గ్రహించాను. ఎన్నో కష్టాలు, సుఖాలు వచ్చినా, నష్టాలు వచ్చినా అన్నదమ్ములు కలకాలం కలసి ఉండాలని గ్రహించాను. అన్నదమ్ముల అనుబంధం మానవీయతకు ప్రతిబింబంగా గ్రహించాను. ఆధునిక కాలంలో డబ్బుకోసం, భూమికోసం తగాదాలు పడుతూ, ఒకరినొకరు చంపుకుంటున్న అన్నదమ్ములకు రామలక్ష్మణుల సోదర ప్రేమ ఆదర్శంగా ఉంటుందని గ్రహించాను. ముఖ్యంగా పాఠశాల స్థాయిలో రామాయణ కథను అందరికి వినిపించాలని, దానిద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయని గ్రహించాను.

(లేదా)

**అశోకవనంలో సీతాహనుమంతుల సంభాషణ ద్వారా మీరేమి గ్రహించారు ?**

**జ.** లంకానగరం చేరిన హనుమంతుడు అశోకవనంలో శింశుపావృక్షం క్రింద కృశించి దీనావస్థలో ఉన్న స్త్రీని చూశాడు. ఆమె ధరించిన ఆభరణాలను చూచి సీతే అని ధృవపరచుకున్నాడు.

రాక్షస స్త్రీల బెదిరింపులతో భయపడిపోయి ఉన్న సీతాదేవిని పలకరించడానికి రామకథాగానమే సరైన మార్గమని నిశ్చయించుకొని, సీతాదేవికి వినపడేట్టు రామకథను వర్ణించాడు.

దీనిని బట్టి క్రొత్త వారితో పరిచయమేర్పరచుకోవడానికి వారికి సంబంధించిన మంచి విషయాలతో మాటలు ఆరంభించాలని తెలుసుకున్నాను.

దగ్గరగా వస్తున్న మారుతిని రావణునిగా భావించిన సీత మారుతి రామదూతే అయితే రాముని గురించి చెప్పమంది. దీనిని బట్టి క్రొత్తవారిని వెంటనే నమ్మరాదని, తగినంత నమ్మకమేర్పరచుకుని నమ్మాలని తెలుసుకున్నాను.

తన వీపు మీద కూర్చుంటే తక్షణమే రాముని సన్నిధికి చేరుస్తానని మారుతి అన్నా, సీత హనుమంతునితో వెళ్ళడానికి నిరాకరించింది. పరపురుషుని తాకనన్నది. శ్రీరాముడు రావణుని సంహరించి తనను తీసుకొని వెళ్ళడమే రాముని స్థాయికి తగిన పని అన్నది. దీనిని బట్టి సీత పాతివ్రత్యం, రామునిపై ఆమెకు గల నమ్మకం తెలుస్తోంది.

తన వెంట రావడం సీతకు అంగీకారం కాకపోతే, శ్రీరాముడు గుర్తించగల ఏదైనా ఆనవాలును తనకు ఇమ్మని అడిగాడు హనుమంతుడు. దీనిని బట్టి ఒక పనిని చేసేటప్పుడు, ఆ పనికి సంబంధించిన పూర్తి సమాచారం సంపాదించాలని తెలుసుకున్నాను.

సీత, హనుమంతుల సంభాషణను బట్టి సీత గొప్పదనం, హనుమంతుని పరాక్రమం, ఒక పనిని సమర్థంగా చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకున్నాను.

**సృజనాత్మక ప్రశ్నలు - జవాబులు :**

**17. పేదలకు దానం చేయడం వలన మనం పొందే మేలును గురించి తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.**

**జ.** అన్నవరం,
12-10-2019.

ప్రియమైన మిత్రునకు,

నీ మిత్రుడు వ్రాయునది నేను బాగా చదువుతున్నాను. నీవు కూడా బాగా చదువుతున్నావని ఆశిస్తున్నాను. ముఖ్యముగా వ్రాయునది. సమాజంలో ఎందరో పేదలు ఉన్నారు. వారంతా ఆకలిదప్పులతో అలమటిస్తూ ఉంటారు. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. ఎందరో మహనీయులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు పేదలకు అన్నదానం చేస్తుంటారు. వారి ముఖాల్లో ఆనందాన్ని చూస్తారు. పేదలకు దానం చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. మనిషిలో స్వార్థచింతన తొలగుతుంది. మానవీయ గుణాలు వృద్ధి పొందుతాయి. తోటివారిని ఆదుకున్నామనే భావన కలుగుతుంది. అందువల్ల మనమంతా తోటి సమాజానికి, పేదలకు దానం చేసే అలవాటును అలవరచుకోవాలని ఆశిస్తున్నాను. నా అభిప్రాయంతో నీవు ఏకీభవిస్తావని ఆశిస్తాను. పెద్దలందరికి నమస్కారాలు తెలుపగలవు.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు,
× × × ×.

**చిరునామా :**
× × × × × × × , 10వ తరగతి,
మాంటిసోరి ఉన్నత పాఠశాల, కొత్తపేట,
బ్రాడీపేట, గుంటూరు - 2.

(లేదా)

**క్రమశిక్షణ వల్లనే విద్యార్జన జరుగుతుందనే అంశాన్ని నీవు సమర్థిస్తావా ? కారణాలు రాయండి.**

**జ.** 'విద్య' అనగా జ్ఞానం, తెలివి అని అర్థం. విద్యను అర్థించువారు విద్యార్థులు. తల్లిదండ్రులు, గురువులు మొదలగు పెద్దల మాటలననుసరించి చక్కని నియమాలను పాటిస్తూ నడచుకోవడమే క్రమశిక్షణ. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ ప్రధానమైనది. అది లేని విద్యార్థి జీవితం తోక తెగిన గాలిపటం, చుక్కాని లేని నావ వంటిదగును.

క్రమశిక్షణ గల విద్యార్థుల వలన ఆ పాఠశాలకు మంచి పేరు వస్తుంది. అచ్చటి పరీక్షా ఫలితాలు బాగుంటాయి. క్రమశిక్షణ లేని తరగతిలో ఉపాధ్యాయుడెంత బోధించినా అతని శ్రమ బూడిదలో పోసిన పన్నీరు, అడవి గాచిన వెన్నెల అవుతుంది. బాలురు క్రమశిక్షణతో ఉన్నప్పుడే ఉపాధ్యాయుడు తన హృదయం విప్పి వారికి బోధించగలుగుతాడు. విద్యార్థులాతనికట్టి అవకాశం కల్పించాలి.

విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించడానికి ఈ మార్గాన్ని కొంతవరకు అనుసరించవచ్చును. తరగతిలో విద్యార్థుల సంఖ్యను తగ్గించాలి. పాఠ్య ప్రణాళికలో కూడా మార్పులు చేయాలి. విద్యార్థులలో ఆత్మగౌరవం, వినయం మున్నగు సద్భావాలను రేకెత్తించాలి. వారి సమస్యల్ని అర్థం చేసుకుని ప్రేమ భావంతో వారు తమకు వశులగునట్లు ఉపాధ్యాయులు చూడాలి. అధికారులు కూడా విద్యార్థులు ఆందోళనలకు దిగకముందే వారి సమస్యలకొక పరిష్కారమార్గాన్ని విద్యార్థుల సహకారంతోనే కనుగొనాలి. విద్యార్థులు తమ విద్యాభ్యాసకాలం మిక్కిలి పవిత్రమైందనీ, అది వ్యర్థమైతే జీవితమే వ్యర్థమౌతుందనీ భావించి తమ చదువులో నిమగ్నులు కావాలి.

క్రమశిక్షణ గల బాలలు భావిభారత పౌరులైననాడు దేశం అభివృద్ధిని సాధిస్తుంది. క్రమశిక్షణలేని దేశపౌరుల వలన దేశం అల్లకల్లోలమౌతుంది. విద్యార్థి దశలో N.C.C., Scout, Red Cross మొదలైన వానిలో శిక్షణనిచ్చుట వల్ల వారిలో క్రమశిక్షణ, దేశభక్తి కలుగుతాయి. అట్టి విద్యార్థులే భావిభారత కళ్యాణానికి పునాదిరాళ్లు. ఈ సందర్భంలో సి.నా.రె. మాటలను స్మరించుకోవాలి.

**18. ఈ మధ్యకాలంలో సెల్‌ఫోన్ టవర్ల నుండి వచ్చే వేడిమికి కొన్ని పక్షిజాతులు అంతరించిపోతున్నాయి. అలాగే ఎండాకాలంలో తీవ్రమైన వేడికి తాళలేక, త్రాగడానికి నీరు అందక, మృత్యువాతపడుతున్నాయి. పక్షులు ఇందుకోసం తమను కాపాడడానికి తగిన చర్యలు చేపట్టమని తమ తోటకు వచ్చిన పిల్లలతో సంభాషించాయి అనుకోండి. ఆ పిల్లలకూ, పక్షులకూ మధ్య జరిగే సంభాషణను ఊహించి రాయండి.**

**జ.** (ఉద్యానవనంలోకి రవి, రాము, లత, పద్మలు వచ్చారు. పక్షుల అందాలను, ఉద్యానవన అందాలను చూస్తున్నారు.)

**రవి** : ఏరా ! రాము ! చూచావా ! ఎన్ని రకాల పక్షులు ఉన్నాయో !

**రాము** : అవును రా ! పక్షులు చాలా అందంగా ఉన్నాయి. వీటికూతలు వినసొంపుగా ఉన్నాయి.

**పద్మ** : అవునర్రా ! పక్షులు చాలా బాగున్నాయి. ఇవి మూగజీవాలు. వీటిని మనం కాపాడాలి.

**లత** : అవును పద్మా ! వీటిని మనం కాపాడకపోతే చాలా ఇబ్బంది. భావితరాలకు వీటిని మనం అందించలేము.

**చిలుక** : పిల్లలూ ! ఒక్కసారి ఇటురండి. మీకైనా మాపై ఇంతటి ప్రేమ ఉన్నందుకు కృతజ్ఞతలు.

**పావురం** : పిల్లలూ ! మీ పెద్దలు మమ్ములను పట్టించుకోరు. కొందరు మమ్ములను వేటాడి చంపుతారు. మా పక్షుల మాంసాన్ని నిర్దయగా తింటారు.

**రాము** : అయ్యో ! అట్లాగా ! మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి ?

**చిలుక** : ఏమని, ఎన్నని చెప్పమంటావు ?

**పద్మ** : ఫరవాలేదు. చెప్పు, మా శక్తి కొలదిగా వాటిని పరిష్కరించే మార్గాలను చూస్తాం !

| | | |
|---|---|---|
| **పిట్ట** | : | పిల్లలూ ! ఈ మధ్యకాలంలో మానవుల్లో స్వార్థం పెరిగింది. తమ అవసరాలకోసం తోటిప్రాణులకు ఇబ్బందిని కలుగజేస్తున్నారు. |
| **లత** | : | ఎట్లా ! చెప్పు ! |
| **పిట్ట** | : | మానవులు ఈ మధ్యన నగరాల్లోను, పల్లెల్లోను పెద్దపెద్ద సెల్‌టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. |
| **రవి** | : | సరే ! వీటివల్ల మీకు నష్టం ఏమిటి ? |
| **చిలుక** | : | సెల్‌టవర్స్ నుండి వెలువడే ప్రమాదకరమైన తరంగాల వల్ల ఎన్నో పక్షులు అకాల మరణాన్ని పొందుతున్నాయి. మా బ్రతుకుల్లో నిప్పులు పోస్తున్నారు. |
| **రాము** | : | అలాగా ! ఇంకా ఏమున్నాయి ? |
| **పిట్ట** | : | మానవులు పర్యావరణాన్ని రక్షించడం లేదు, చెట్లను నరికేస్తున్నారు, వర్షాలు పడటం లేదు. తోటల్లో మాకు కనీసం త్రాగడానికి నీరు కూడా అందించడం లేదు. |
| **పద్మ** | : | పక్షుల్లారా ! మీ బాధలు వింటుంటే మాపై మాకే అసహ్యం కలుగుతుంది. |
| **లత** | : | మేము ఈ రోజు సెల్‌టవర్స్‌ను తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు విన్నవిస్తాం. |
| **రవి** | : | అంతేకాదు ఉద్యానవనాల్లో మంచినీటి గుంటలను ఏర్పాటు చేయమని నిర్వాహకులను కోరతాం. |
| **లత** | : | అంతటితో కాదు, మనమంతా మన ఇళ్ళపైన, ఇళ్ళముందు చిన్నచిన్న నీటిగుంటలను ఏర్పాటు చేద్దాం. పక్షుల దాహార్తిని తీరుద్దాం. |
| **రాము** | : | ఉదయం, సాయంత్రం కొన్ని ధాన్యపుగింజలను కూడా వేద్దాం. |
| **పక్షులు** | : | బాలలూ ! మీకైనా మాయందు కనికరం కలిగినందుకు సంతోషిస్తున్నాం. మీరు మమ్ములను కాపాడండి. మేమంతా మీకు కనువిందుచేస్తాం. |
| **పిల్లలు** | : | పక్షుల్లారా ! మరి ఇక వెళ్తాం ! మీ రక్షణకోసం చర్యలను చేపడతాం. భావితరాలకు మీ సంతానాన్ని కానుకగా అందిస్తాం ! |

**(లేదా)**

**మీ పాఠశాలను దర్శించిన స్త్రీవాద రచయిత్రులతో ఇంటర్వ్యూ చేయడానికి అవసరమైన ప్రశ్నావళిని రూపొందించండి.**

జ. **ప్రశ్నల జాబితా :**

- మీరు రచనలు ఏ విధంగా ప్రారంభించారు ?
- స్త్రీవాద రచయిత్రిగా మీరు సాధించిన విజయాలు ఏమిటి ?
- ప్రస్తుతం సమాజంలో స్త్రీలపై ఎక్కువ అత్యాచారాలు జరుగుతున్నాయికదా ! దీనికి కారణాలు ఏమిటి ?
- మేము కూడా రచయితలుగా, రచయిత్రులుగా కావాలని ఉంది ? దానికి మీ సలహా ఏమిటి ?
- సమాజంలో ఇప్పటికే మూఢాచారాలు, మూఢ నమ్మకాలు ఉన్నాయి కదా ! వాటిని రూపు మాపటానికి రచయిత్రిగా మీరు ఏం చేస్తున్నారు ?
- ప్రస్తుత విద్యా విధానం మీ దృష్టిలో ఎలా ఉంది ?
- 'దేశభాషలందు తెలుగులెస్స' అన్నారు కదా ! ప్రస్తుతం తెలుగుభాష పరిస్థితి ఎలా ఉందో చెప్పండి.
- స్త్రీవాద రచయిత్రి కావటానికి మీరు ఎవరిని ఆదర్శంగా తీసుకున్నారు ?
- 'స్త్రీలు విద్యావంతులు కావాలి' అన్న వీరేశలింగం పంతులు గారిని గురించి మీ అభిప్రాయం చెప్పండి.
- గృహిణిగా, రచయిత్రిగా మీకు శ్రమ అనిపించడం లేదా ?
- సామాజికంగా స్త్రీలు ఎదగాలంటే ఇంకేమైనా లోపాలున్నాయని భావిస్తున్నారా ?
- మీరు స్త్రీవాద రచయిత్రిగా స్త్రీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు ఏ విధమైన పరిష్కారాలు చెబుతారు ?

- స్త్రీవాద రచయిత్రుల వలన సమాజానికేమిటి ఉపయోగం ?
- మీ రచనల పేర్లు చెప్పండి. వాటిలోని విషయాలు కూడా సంక్షిప్తంగా చెప్పండి.
- మీ భర్తగారూ, పిల్లలూ మిమ్మల్ని స్త్రీవాద విషయంలో ప్రోత్సహిస్తారా ?
- మీరు మాకిచ్చే సందేశం చెప్పండి.
- మీకు నచ్చిన, మీరు మెచ్చిన స్త్రీవాద రచయిత్రులు ఎవరు ? ఎందుకు ?
- మీరు మగవారి రచనలు చదువుతారా ?

  చదవరా ?
- మీ వంటి రచయిత్రి మా పాఠశాలకు వచ్చి, మా సందేహాలు తీర్చినందుకు ధన్యవాదాలండీ. నమస్కారమండీ.

## III. భాషాంశాలు

**19. కబంధ హస్తాలు – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**

జ. **కబంధ హస్తాలు :** విడదీయుటకు వీలుకాని బంధం

**సొంతవాక్యం :** దేశం ఉగ్రవాద కబంధ హస్తాల్లో చిక్కుకోకుండా చూడాలి.

**20. ముగింపు పలకడం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

జ. **స్వస్తి పలకడం :** ముగింపు పలకడం

**సొంతవాక్యం :** నాయకులు తాముచేసిన వాగ్దానాలకు స్వస్తి పలికారు.

**21. విద్యార్థులు విద్యాలయాల్లో పొద్దస్తమానం చదువుతున్నారు. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

జ. **జాతీయం :** పొద్దస్తమానం

**సందర్భం :** నిరంతరం, ఎల్లవేళలా అని తెలుపు సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.

**22. ఏ పాపాత్ముని ముఖంబు వీక్షించితినో ? – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

జ. నేను ఏ పాపాత్ముని ముఖం చూశానో ?

**23. చూపరులకు వేడుక అయ్యింది. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.**

**అ) చూడ్కులకు వేడ్క మొనర్చె.**

**ఆ) చూపరులకు విందు జేయాలి.**

**ఇ) దృష్టికి కనువిందు చేయవలె.**

జ. అ) చూడ్కులకు వేడ్క మొనర్చె

**24. స్త్రీలకు గుర్తింపు లేదు. వారిని గౌరవించాలి. సమాజం గౌరవించాలి. స్త్రీలు మాచేత చూడగలిగారు. పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.**

జ. స్త్రీలు మాచేత చూడగలిగారు.

**25. ముఖ్యమంత్రి పేదలను ఆదుకున్నాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి) ముఖ్యమంత్రి ........... పేదలు ఆదుకొనబడినారు.**

జ. చేత

**26. "నాకు తిరుగు లేదు" అని సుగ్రీవుడు భావించాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

**జ.** తనకు తిరుగు లేదని సుగ్రీవుడన్నాడు.

**27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.**

**అ) తాను చంద్రుడిని చూచానని బాలిక అంది.**

**ఆ) నేను చంద్రుడిని దర్శించానని బాలిక అంది.**

**ఇ) నేను మాత్రమే చంద్రుడిని చూడాలని బాలిక అంది.**

**జ.** అ) తాను చంద్రుడిని చూచానని బాలిక అంది.

**28. విద్యార్థులు శ్రద్ధగా చదువుతున్నారు. ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది.**

**విద్యార్థులు శ్రద్ధగా ................**

**జ.** చదవడం లేదు.

**29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.**

**నడవక, నడిచి, నడిస్తే, నడిచినా**

**జ.** నడవక

**30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.**

**అ) వెళ్తే, వ్రాస్తే - చేదర్థకాలు** **ఆ) వెళ్తూ, లేస్తూ - క్త్వార్థకాలు** **ఇ) వెళ్ళినా, వ్రాసినా - శత్రర్థకాలు**

**జ.** అ) వెళ్తే, వ్రాస్తే - చేదర్థకాలు

**31. రవి బడికి వస్తాడో ? రాడో ? - ఈ వాక్యం**

**అ) సందేహార్థక వాక్యం** **ఆ) నిశ్చయాత్మక వాక్యం** **ఇ) ప్రార్థనార్థక వాక్యం**

**జ.** అ) సందేహార్థక వాక్యం

**32. తరగతిలో అల్లరి చేయవద్దు - ఈ వాక్యం**

**అ) విధ్యర్థక వాక్యం** **ఆ) నిషేధార్థక వాక్యం** **ఇ) ప్రార్థనార్థక వాక్యం**

**జ.** ఆ) నిషేధార్థక వాక్యం

**33. సమయాన్ని వృథా చేయకండి - అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థక వాక్యంగా మార్చి రాయండి.**

**జ.** దయచేసి సమయాన్ని వృథా చేయకండి.

✦✦✦✦✦

GUESS PAPER 7

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – II

## FIRST LANGUAGE

A.P.

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అ. దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.

ఆ. మిథిలలో అహల్యా గౌతముల పెద్దకుమారుడైన శతానందుడు రామదర్శనం చేసుకున్నాడు.

ఇ. ఇచ్చినమాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.

ఈ. నారదమహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు.

**2. ఈ కింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి.** **(4 × 1 = 4 మా.)**

సత్యసూక్తి ఘటించు, ధీజడిమ మాన్చు
గౌరవమొసంగు జనులకు కలుషమడచు
కీర్తి ప్రకటించు చిత్త విస్ఫూర్తి జేయు
సాధుసంగమంబు సకలార్థ సాధనంబు.

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

సాహితీ సృజనలో అంతర్జాతీయ కీర్తినందుకొన్న మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ కవిగా, రచయితగా, తత్వవేత్తగా, సంగీతజ్ఞుడిగా, చిత్రకారునిగా, బహుముఖ ప్రజ్ఞ గడించారు. ఈయన పేరు చెప్పగానే వెంటనే స్ఫురించేవి 'జనగణమన గీతం', గీతాంజలి. జనగణమన మన జాతీయగీతంగా పేరొందినది. బంగ్లాదేశ్ జాతీయగీతం కూడా వీరి లేఖిని నుండి వెలువడినవే. ఇలా రెండు జాతీయగీతాలనందించిన కవిగా, అపూర్వ చరిత్రను సృష్టించారు. శాంతినికేతన్ పేరున ఆదర్శ విద్యాలయాన్ని స్థాపించి గురుదేవుడుగా కీర్తింపబడ్డారు. 1913లో నోబెల్ బహుమతిని అందుకున్నారు.

**ప్రశ్నలు :**

3. రవీంద్రుని పేరు చెప్పగానే స్ఫురించే రచనలేవి ?
4. ఎవరి రచనలు ఏ దేశాలు జాతీయగీతాలుగా స్వీకరించాయి ?
5. రవీంద్రునికి ఖ్యాతినందించిన విద్యాలయమేది ?
6. పై గద్యమునుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ క్రింది లేఖ చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

ప్రియమైన మిత్రునకు,

ఉభయకుశలోపరి. నీ ఉత్తరం అందింది. అందులో నీ మిత్రునితో తగవు అని రాసావు. సహజంగా సహనవంతుడవైన నీవు కోపం ప్రదర్శించడం భావ్యం కాదు. మీ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోండి. గొడవ జరిగి చాలాకాలమైనా కోపం తగ్గలేదు అనడం తప్పు. 'తన కోపమే తన శత్రువు తన శాంతమే తనకు రక్ష' అన్న సూక్తి వినలేదా ! కోపం మనిషిని వివేకం కోల్పోయేలా చేస్తుంది. వివేకం కోల్పోయిన మనిషి తన స్థితినుండి భ్రష్టుడై అధోగతి పాలవుతాడని భగవద్గీత చెపుతోందికదా ! కోపం ప్రదర్శించిన దుర్యోధనుడు సమూలంగా నాశనమయ్యాడు. మహర్షియైనా వ్యాసుడు కోపంవల్లనేకదా కాశీని వదిలి వెళ్ళవలసి వచ్చింది. కాబట్టి కోపాన్ని తగ్గించుకొని రవితో స్నేహం కొనసాగించు. మీ ఇంట్లో అందరిని అడిగినట్లు చెప్పు.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు,
కుమారశర్మ.

**ప్రశ్నలు :**

7. ఉత్తరం ఎవరినుద్దేశించి రాసారు ?
8. అందులోని సూక్తి ఏది ?
9. ఇందులో కృష్ణ భగవానుని ప్రమేయం వచ్చిందా ?
10. దీనినను సరించి ఒక ప్రశ్న తయారుచేయండి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (22 మార్కులు)

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **(5 × 2 = 10 మా.)**

11. కైకేయి పాత్ర స్వభావాన్ని రాయండి.
12. 'సీతను రాముడికి అప్పగించడమే అన్నివిధాలా మంచిది' అని హితవు పలికిన విభీషణుని మాటలనుబట్టి మీరేమి గ్రహించారు ?
13. కైక వరాలకు దశరథుడు తలొగ్గాడు. చివరకు పుత్రశోకంతో మరణించాడు. కైక వరాలు కోరినప్పుడు దశరథుని స్థానంలో మీరుంటే ఏమి చేసేవారు ?
14. సీతారాములు ఎందుకు ఉపవాసదీక్షను చేపట్టారు ?
15. సీతను వెదకడానికి సుగ్రీవుడు తన వారిని ఎట్లు ఏర్పాట్లు చేశాడు ?

**ఈ క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో జవాబులు రాయండి.** **(1 × 4 = 4 మా.)**

16. రామాయణాన్ని చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విశ్లేషించండి.

(లేదా)

సీతాలక్ష్మణ సమేతుడై శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల పరిస్థితులు విశ్లేషించండి.

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి.** **(2 × 4 = 8 మా.)**

17. మీరు చూసిన పల్లెటూరులోని మనుషుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రునకు లేఖ రాయండి.

(లేదా)

నవసమాజంలో విద్యార్థుల పాత్ర అనే అంశం మీద వ్యాసం రాయండి.

18. గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రయోజనాలు, సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రం తయారుచేయండి.

(లేదా)

మీకు నచ్చిన ఒక దృశ్యాన్నిగాని, సన్నివేశాన్నిగాని వర్ణించండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

(3 × 2 = 6 మా.)

19. నీరుగారిపోవడం – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.
20. అసాధ్యమైనదానిని సాధించుట – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.
21. శ్రీకృష్ణదేవరాయలు తన భువన విజయంలో పండితులకు అగ్రతాంబూలం ఇచ్చారు. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** (12 × ½ = 6 మా.)

22. ప్రజలు పక్షులను రక్షింపవలె. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.
23. చిత్రగ్రీవం గగన విహారం చేసింది. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.
    అ) గగన విహారం చేసియుండె చిత్రగ్రీవము.
    ఆ) చిత్రగ్రీవంబు గగన విహారంబు చేసె.
    ఇ) చిత్రగ్రీవము గగనంలో విహారంబు చేయవలె.
24. ప్రభుత్వం మారింది ప్రభుత్వ బాధ్యతలు పెరిగాయి. సంస్కరణలు మొదలు పెట్టారు. ప్రభుత్వము చేత సంస్కరణలు ప్రవేశపెట్టబడినాయి.
    పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.
25. హనుమంతునిచే సముద్రం దాటబడింది. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)
    హనుమంతుని ............... సముద్ర దాటబడింది.
26. “నాకు విహారయాత్ర చేయాలంటే ఇష్టం” అని లత అనింది. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.
27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
    అ) తనకే ఫలం దక్కాలని భక్తుడు అనలేదు.
    ఆ) తనకు ఫలం దక్కలేదని భక్తుడన్నాడు.
    ఇ) నాకు ఫలం దక్కాలని భక్తుడు అన్నాడు.
28. ఆదివారం పాఠశాలకు సెలవు ఉంది. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).
    ఆదివారం పాఠశాలకు సెలవు ...............
29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.
    వచ్చి, చదివి, తినక, తింటే.
30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.
    అ) తెస్తే, తింటే – శత్రర్థకాలు ఆ) తిని, వెళ్ళి – క్త్వార్థకాలు ఇ) వచ్చినా, వెళ్ళినా – చేదర్థకాలు
31. ఆహా ! ఎంత బాగుందో ! – ఈ వాక్యం ?
    అ) అప్యర్థక వాక్యం ఆ) హేత్వర్థక వాక్యం ఇ) ఆశ్చర్యార్థక వాక్యం
32. రవి పాఠం చదువగలడు. – ఈ వాక్యం ?
    అ) సామర్థ్యార్థక వాక్యం ఆ) అప్యర్థక వాక్యం ఇ) హేత్వర్థక వాక్యం
33. అందరు పేదలకు సాయం చేయండి. – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థకంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 7 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుసక్రమంలో అమర్చడం :**

**జ.** అ. నారదమహర్షి ఒకనాడు మునిశ్రేష్ఠుడైన వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు.

ఆ. దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీద గుగ్గిలమైనాడు.

ఇ. మిథిలలో అహల్యా గౌతముల పెద్దకుమారుడైన శతానందుడు రామదర్శనం చేసుకున్నాడు.

ఈ. ఇచ్చినమాట ప్రకారం జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.

**2. అపరిచిత పద్యంపై భావం :**

**జ.** మంచి వారితో స్నేహం బుద్ధిమాంద్యాన్ని పోగొడుతుంది. సత్యవాక్యములనే పలుకునట్లు చేయును. మనస్సును నిర్మలం చేయును. దిక్కులందు కీర్తిని వ్యాపింపజేయును. అది సకల ప్రయోజనములను కలుగజేయును.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు :**

**3. రవీంద్రుని పేరు చెప్పగానే స్ఫురించే రచనలేవి ?**

**జ.** జనగణమన, గీతాంజలి.

**4. ఎవరి రచనలు ఏ దేశాలు జాతీయగీతాలుగా స్వీకరించాయి ?**

**జ.** రవీంద్రుని రచనలను భారతదేశం, బంగ్లాదేశ్‌లు జాతీయగీతాలుగా స్వీకరించాయి.

**5. రవీంద్రునికి ఖ్యాతినందించిన విద్యాలయమేది ?**

**జ.** శాంతినికేతనం.

**6. పై గద్యము ననుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి ?**

**జ.** రవీంద్రుడు ఏ సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్నారు ?

**కరపత్రంపై ప్రశ్నలకు జవాబులు :**

**7. ఉత్తరం ఎవరినుద్దేశించి రాసారు ?**

**జ.** ప్రియమిత్రుడు రవినుద్దేశించి.

**8. అందులోని సూక్తి ఏది ?**

**జ.** 'తన కోపమే తన శత్రువు తన శాంతమే తనకు రక్ష'

**9. ఇందులో కృష్ణ భగవానుని ప్రమేయం వచ్చిందా ?**

**జ.** వివేకం కోల్పోయిన వాని విషయం గూర్చి భగవద్గీత ప్రస్తావన ద్వారా.

**10. దీనినసుసరించి ఒక ప్రశ్న తయారుచేయండి.**

**జ.** ఈ ఉత్తరాన్ని రాసిందెవరు ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘుసమాధాన ప్రశ్నలు :**

**11. కైకేయి పాత్ర స్వభావాన్ని రాయండి.**

**జ.** ఈమె దశరథుని ముగ్గురి భార్యలలో మూడవ భార్య. పుత్రకామేష్టి యాగం తరువాత ఈమెకు భరతుడు జన్మించాడు. మంథర మాయమాటలకు లోనైంది. రాముని అరణ్యవాసానికి కారణమైంది. భరతుని ఆగ్రహానికి లోనైంది. దశరథుని మరణానికి పరోక్షంగా కారణభూతురాలైంది.

**12. 'సీతను రాముడికి అప్పగించడమే అన్నివిధాలా మంచిది' అని హితవు పలికిన విభీషణుని మాటలనుబట్టి మీరేమి గ్రహించారు ?**

**జ.** రావణుని సోదరుడు విభీషణుడు వివేకవంతుడు. సీతాపహరణం తప్పని చెప్పినవాడు. "శ్రీరాముడు మనకు ఏం అపకారం చేసాడు ? మన రాజే సీతను అపహరించుకు వచ్చాడు. దీనివల్ల పాపం కలిగి సంపదలు నశిస్తాయి. కనుక సీతను శ్రీరామునికి అప్పగించడమే న్యాయం. ఆయనతో యుద్ధం తగదు" అని ధర్మనిరతిని చాటుకున్నాడు. దీనినిబట్టి నిర్భయంగా తప్పును ఖండించే స్వభావం కలవాడు అని గ్రహించాను. అతని ధర్మనిష్ఠ వివేకశీలతలను గ్రహించాను.

**13. కైక వరాలకు దశరథుడు తలొగ్గాడు. చివరకు పుత్రశోకంతో మరణించాడు. కైక వరాలు కోరినప్పుడు దశరథుని స్థానంలో మీరుంటే ఏమి చేసేవారు ?**

**జ.** కైక రెండు వరాలను కోరింది. గత్యంతరం లేని దశరథుడు తలొగ్గాడు. రాముడిని వనవాసానికి పంపించడానికి అయిష్టంగా అంగీకరించాడు. కాని ఆ సమయంలో దశరథుని స్థానంలో నేను ఉన్నట్లయితే కైకకు నచ్చచెప్పి చూచేవాడిని. మంథర చెప్పిన చెప్పుడు మాటలను పట్టించుకోవద్దని చెప్పేవాడిని. భరతుడికి రాజ్యంలో తగిన గౌరవాన్ని కల్పిస్తానని ప్రతిజ్ఞ చేసి ఉండేవాడిని. పచ్చని సంసారంలో నిప్పులు పోయవద్దని ప్రాధేయపడేవాడిని.

**14. సీతారాములు ఎందుకు ఉపవాసదీక్షను చేపట్టారు ?**

**జ.** దశరథుడు శ్రీరాముని యువరాజుగా అభిషేకించాలని నిశ్చయించాడు. వశిష్ఠుడు మంత్రులను అధికారులను అన్ని ఏర్పాట్లను చేయమని ఆదేశించాడు. దశరథుడు పిలువగా శ్రీరాముడు వచ్చి తండ్రి కాళ్ళకు నమస్కరించాడు. దశరథుడు అతనిని బంగారు సింహాసనం మీద కూర్చోబెట్టి తన నిర్ణయం తెలిపాడు. శ్రీరాముడు తల్లిదండ్రుల ఆశీస్సులు అందుకొన్నాడు. వశిష్ఠుని ఆదేశం ప్రకారం పట్టాభిషేకానికి అనుకూలంగా సీతారాములు ఉపవాసదీక్ష చేపట్టారు.

**15. సీతను వెదకడానికి సుగ్రీవుడు తన వారిని ఎట్లు ఏర్పాట్లు చేశాడు ?**

**జ.** సీతను వెదకడానికి సుగ్రీవుడు తూర్పుదిక్కుకు వినతుని నాయకత్వంలో సేనను పంపాడు. దక్షిణ దిక్కుకు అంగదుని నాయకత్వంలో హనుమంతుడు, జాంబవంతుడు మొదలైన ప్రముఖులతో కూడిన సేనను పంపాడు. తన మేనమామయైన సుషేణుని నాయకత్వంలో పడమరకు, శతబలి నాయకత్వంలో ఉత్తరదిక్కుకు సేనను పంపాడు. ఆయా దిక్కులలోని ప్రదేశాల గురించి వారందరికీ వివరంగా తెలియ జెప్పాడు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. రామాయణాన్ని చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విశ్లేషించండి.**

**జ.** శ్రీమద్రామాయణం మనకు ఆదికావ్యం. ఈ మహాకావ్యం మానవ జాతిని జాగృతం చేసింది. రామాయణ కథ మానవ హృదయాల నుండి చెరగదు. రామాయణంలో తల్లిదండ్రుల అనురాగం, పుత్రుల అభిమానం, భార్యాభర్తల అనుబంధం, గురుభక్తి, శిష్యానురక్తి, స్నేహభావం, ధర్మబలం, జీవకారుణ్యం వంటి ఎన్నో జీవిత పార్శ్వాలు కనబడతాయి.

రామాయణాన్ని చదవడం అంటే, జీవితాన్ని చదవడమే. అది అందరికీ పఠనీయ గ్రంథం. మానవీయ విలువలతో కూడిన ధర్మాలను ఆచరిస్తే, మనిషి మనీషిగా ఎలా ఎదగగలడో రామాయణం నేర్పుతుంది. చిన్న చిన్న పాత్రల ద్వారా రామాయణం గొప్ప సందేశాన్ని అందించింది. రామాయణంలో వాల్మీకి మారీచునివంటి రాక్షసుని నోటి నుండి "రామో విగ్రహవాన్ ధర్మః – సత్య ధర్మ పరాక్రమః" అనే మాటలు పలికించాడు.

శ్రీరాముని వంటి ఆదర్శమూర్తి, రామాయణం వంటి మహాకావ్యం 'నభూతో నభవిష్యతి' అని నిరూపించబడింది. ఈ కావ్యం భావితరాలకు మార్గదర్శకంగా ఉంది. అందువల్ల రామాయణాన్ని తప్పక చదవాలి. కాబట్టి భారతదేశంలో ఏ విధంగా జీవించాలో రామాయణం మనకు బోధిస్తుందని చెప్పవచ్చు. రామాయణం 'రామునివలె నడుచుకో రావణునివలె నడువవద్దు' అనే ధర్మాన్ని భారతీయులకు అందిస్తుంది. అందువల్లనే రామాయణం మానవులందరికీ ఆదర్శగ్రంథం. పఠనీయ గ్రంథం.

**(లేదా)**

**సీతాలక్ష్మణ సమేతుడై శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల పరిస్థితులు విశ్లేషించండి.**

**జ.** ప్రపంచ సాహిత్యంలో ఆదికావ్యం రామాయణం. వాల్మీకి ఆదికవిగా పేరొందాడు. మానవ హృదయాల నుండి ఎప్పటికి చెరగని కథ రామాయణం. తల్లిదండ్రుల అనురాగం, పుత్రుల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం, భార్యభర్తల అన్యోన్య సంబంధం, గురుభక్తి, శిష్యానురక్తి మొ॥ ఎన్నో జీవిత పార్శ్వాలను రామాయణం ఈతరానికి అందిస్తుంది. రామాయణాన్ని చదవడమంటే జీవితాన్ని చదవడమే. రామాయణం కేవలం పారాయణ గ్రంథం కాదు ఆచరణ ప్రధానం కూడా. ఉత్తమ ధర్మాలను ఆచరిస్తే మనిషి మనీషిగా ఎలా ఎదగగలడో నేర్పుతుంది. మనిషి ఉన్నంతకాలం రామాయణం ఉంటుంది. ఏతరం వారికైనా సంస్కరణ ధర్మాచరణలను అందిస్తూ నిరంతరం స్ఫూర్తిని కలిగిస్తూనే ఉంటుంది. సకల గుణాభిరాముడైన శ్రీరాముడు తమకు ప్రభువు కావాలని ప్రజల కోరిక. రామునికి యువరాజు పట్టాభిషేకానికి సకల ప్రయత్నాలు చేసాడు దశరథుడు. ఈ వార్త మంథరకు తెలిసి కళ్ళలో నిప్పులు పోసుకుంది. ఈ వార్తను కైకకు చేరవేసింది. రాముడు రాజైతే నీవు నీ కొడుకు దాస్యం చేయాలి. భరతుడికి రాజ్యం, రాముడు వనవాసం చేసేలా దశరథుని వరాలు కోరమని దుర్బోధ చేసింది. శ్రీరామ పట్టాభిషేక వార్త చెప్పడానికి వచ్చిన దశరథుని ఈ వరాలు అడిగింది. హతాసుడయ్యాడు. ఆమెను ప్రార్థించినా కరగలేదు.

శ్రీరామునికి కబురు పంపారు. రాముడు దశరథుని విచారానికి కారణం అడిగి తెలుసుకుని తండ్రిమాటననుసరించి అరణ్యవాసానికి సిద్ధమయ్యాడు. తల్లిదండ్రులనొప్పించి అరణ్యానికి బయలుదేరగా లక్ష్మణుడు, సీత తాము కూడా బయలుదేరారు. ఈ విధంగా నారచీరలు ధరించి సీతాలక్ష్మణ సహితుడై శ్రీరాముడు వనవాసానికి బయలుదేరాడు.

**సృజనాత్మకత ప్రశ్నలు :**

**17. మీరు చూసిన పల్లెటూరులోని మనుషుల మధ్య సంబంధాలు, అక్కడి ప్రకృతి దృశ్యాలను వర్ణిస్తూ మీ మిత్రునకు లేఖ రాయండి.**

**జ.**

వీరవాసరం,
10.9.2019.

ప్రియమైన మిత్రునకు,

నీ మిత్రుడు వ్రాయునది. నేను క్షేమము. మీరంతా క్షేమంగా ఉండాలని అనుకుంటున్నాను. ముఖ్యముగా వ్రాయునది. మా గ్రామం చాలా అందంగా ఉంటుంది. ఇక్కడి ప్రకృతి అందాలు అందరినీ అలరిస్తాయి. మా గ్రామం కోనసీమ ప్రాంతంలో ఉంది. ఎక్కడ చూచినా పచ్చని పంటపొలాలు, పొలాలగట్ల వెంబడి కొబ్బరిచెట్లు, మధ్యమధ్యలో తాటిచెట్లు, అందమైన రోడ్లు, వాటికి ఇరువైపులా అందమైన చెట్లు ఉంటాయి. మా గ్రామంలో అందమైన ఉద్యానవనం, గ్రంథాలయం కూడా ఉంది. మా గ్రామంలోనే ప్రముఖ తెలుగుకవి చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు జన్మించారు. మా గ్రామంలో ప్రజలందరు ఆత్మీయతానుబంధాలతో జీవిస్తారు. కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారు. గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యాన్ని పొందుతారు. ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మా గ్రామానికి నీవు దసరా సెలవుల్లో ఒకసారి రావలసిందిగా కోరుతున్నాను. గ్రామసీమల ఆతిథ్యం ఎలా ఉంటుందో మీ పట్టణవాసులకు తెలుస్తుంది. పెద్దలందరికీ నమస్కారాలు తెలుపు.

ఇట్లు,
నీ మిత్రుడు,
× × × × ×.

**చిరునామా :**
× × × ×,
10వ తరగతి,
గాంధీజీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల,
కొత్తపేట, విజయవాడ,
కృష్ణా జిల్లా – 520001.

(లేదా)

**నవసమాజంలో విద్యార్థుల పాత్ర అనే అంశం మీద వ్యాసం రాయండి.**

**జ.** విద్యను అర్థించువారు విద్యార్థులు. సంఘమునకు చేయు సేవ సంఘసేవ. విద్యార్థులు బాల్యము నుండే సంఘమునకు సేవచేయు అలవాటును కలిగియుండవలెను. నేటి విద్యార్థులే రేపటి పౌరులు. కనుక సంఘసేవ పట్ల ఆసక్తి గల విద్యార్థులు భవిష్యత్తులో ప్రజానాయకులై దేశమును అన్ని రంగములలోనూ అభివృద్ధిలోనికి తీసుకుని రాగలరు.

**సంఘసేవలో విద్యార్థుల విధులు – పాత్ర :** విద్యార్థులలో సేవాభావమును అభివృద్ధి చేయుటకై పాఠశాలలో స్కౌట్స్ మరియు గైడ్స్, ఎన్.సి.సి. వంటి పథకములు ప్రవేశపెట్టబడినవి. ఇవేకాక కళాశాలలయందు జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) అను దానిని ప్రవేశపెట్టారు. వీటిలో ఉత్సాహవంతులు అయిన విద్యార్థులు సభ్యులుగా చేరవచ్చును. ఆ విద్యార్థుల్ని సేవా పథకంలో పాల్గొనచేయుటకు ఒక ఉపాధ్యాయుడు నాయకత్వము వహించును.

విద్యార్థులు అనేక విధాలుగా సంఘసేవ చేస్తూ జాతీయాభ్యుదయానికి సహకరించవచ్చును. తామున్న ప్రాంతములోను, మురికివాడలకును పోయి అక్కడివారికి పరిశుభ్రత యొక్క అవసరమును వివరించి అందరూ శుభ్రముగా ఉండునట్లు చూడవచ్చును. చదువురాని వయోజనులకు విద్య నేర్పవచ్చును. పట్టణాలలో రహదారి నిబంధనలను తప్పకుండా ఉండునట్లు చేయుటలో పోలీసువారికి విద్యార్థులు సహకరించవచ్చును. ఉత్సవాలు, సభలు జరుగునపుడు విద్యార్థులు స్వచ్ఛంద సేవకులుగా పాల్గొని అచ్చటి జనులకు అవసరమైన సేవలు చేయవచ్చును.

**ముగింపు :** ఈ విధంగా విద్యార్థులు బాల్యం నుండి తమ యింటిలో అమ్మ నాన్నలకు వారు చేయు పనిలో సహకరించడంతో పాటు సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొనుట వలన మంచి పనులు చేయుచున్నాము అన్న తృప్తి వారికి కలుగుతుంది. దేశానికి సేవ చేసినట్లు అవుతుంది.

**18. గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రయోజనాలు, సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రం తయారుచేయండి.**

**జ.**

**చదవండి – విజ్ఞానం పొందండి.**

సమాజంలో గ్రంథాలయాల పాత్ర సమున్నతంగా ఉంది. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. పరిశోధనలకు నిలయాలు. విద్యార్థుల బుద్ధివికాసానికి సోపానాలు. తరతరాల భారతీయ సంస్కృతికి, సాహితీ రసాస్వాదనానికి దేవాలయాలు.

మనం గ్రంథాలయాలకు వెళ్ళాలి. విజ్ఞాన గ్రంథాలను చదవాలి. గ్రంథాలయాల్లో విస్తృత పఠనం, మౌనపఠనం అలవడుతుంది. మనం ఈ గ్రంథాలయాలను రక్షించాలి. పతనం చెందుతున్న మన గ్రంథాలయాలను ఆదుకోవాలి. మనవంతు కృషిచేయాలి.

ఇట్లు

గ్రంథాలయ సంరక్షణ కమిటి,

కావలి.

(లేదా)

**మీకు నచ్చిన ఒక దృశ్యాన్నిగాని, సన్నివేశాన్నిగాని వర్ణించండి.**

**జ.** మా తరగతి విద్యార్థులం 20 మంది కలిసి గత ఆదివారం హైదరాబాదు నగరాన్ని దర్శించడానికి వెళ్ళాం. భాగ్యనగరం అందాలు మమ్మల్నెంతగానో ఆనందపరిచాయి. హైదరాబాదు నగరం విభిన్న సంస్కృతుల, మతాల, భాషల కలయిక కేంద్రం. భాగ్యనగరాన్ని 'మినీ ఇండియా'గా చెప్పవచ్చు.

మొట్టమొదటగా మేము చార్మినార్‌ను సందర్శించాము. ఎత్తైన 4 స్తంభాలు, వాటి నిర్మాణం మాకెంతో నచ్చింది. తర్వాత జంతుప్రదర్శనశాలకు వెళ్ళాం. అక్కడి పచ్చటిచెట్లు, రంగురంగుల పక్షులు, రకరకాల జంతువులు, చిన్నచిన్న ప్రాణులు, కీటకాలు మమ్మల్ని అబ్బురపరిచాయి. సాలార్‌జంగ్ మ్యూజియం పూర్వపు చరిత్రకు అద్దం పట్టినట్లుగా ఉంది. ప్రాచీనకాలపు శిల్పాలు, వస్తువులు, ఆకృతులు, ఆయుధాలను మేము అందులో చూశాం.

తెల్లని పాలరాతితో కట్టబడిన బిర్లామందిర్ మమ్మల్ని ముగ్ధుల్ని చేసింది. ప్లానెటేరియం మాకు అంతరిక్షపు రహస్యాన్ని తెలిపింది. ఇంకా టాంక్‌బండ్, బుద్ధుని విగ్రహం, ఎన్.టి.ఆర్. పార్క్ మొదలగు ప్రాంతాల్లోని అందమైన దృశ్యాలను చూసి సంతోషంతో మా ఊరికి తిరిగిచేరుకున్నాం.

**III. భాషాంశాలు**

**19. నీరుగారిపోవడం – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**

**జ.** **నీరుగారిపోవడం :** నీరసించిపోవడం

**సొంతవాక్యం :** పోటీ పరీక్షల్లో అపజయం కలుగడంతో కొందరు నీరుగారిపోవడం గమనిస్తాము.

**20. అసాధ్యమైనదానిని సాధించుట – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం. ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

**జ.** **జాతీయం :** భగీరథ ప్రయత్నం.

**సొంతవాక్యం :** దేశంలో ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి ప్రధాని భగీరథ ప్రయత్నం చేస్తున్నారు.

**21. శ్రీకృష్ణదేవరాయలు తన భువన విజయంలో పండితులకు అగ్రతాంబూలం ఇచ్చారు. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**జ.** **జాతీయం :** అగ్రతాంబూలం

**సందర్భం :** ముందుగా గౌరవించడం అనే సందర్భంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు.

**22. ప్రజలు పక్షులను రక్షింపవలె. – ఈ వ్యాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

**జ.** ప్రజలు పక్షులను రక్షించాలి.

**23. చిత్రగ్రీవం గగన విహారం చేసింది. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.**

**అ) గగన విహారం చేసియుండె చిత్రగ్రీవము.**

**ఆ) చిత్రగ్రీవంబు గగన విహారంబు చేసె.**

**ఇ) చిత్రగ్రీవము గగనంలో విహారంబు చేయవలె.**

**జ.** (ఆ) చిత్రగ్రీవంబు గగన విహారంబు చేసె.

**24. ప్రభుత్వం మారింది. ప్రభుత్వ బాధ్యతలు పెరిగాయి. సంస్కరణలు మొదలు పెట్టారు. ప్రభుత్వము చేత సంస్కరణలు ప్రవేశపెట్టబడినాయి.**

**పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.**

**జ.** ప్రభుత్వముచేత సంస్కరణలు ప్రవేశపెట్టబడినాయి.

**25. హనుమంతునిచే సముద్రం దాటబడింది. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)**

**హనుమంతుని .............. సముద్రం దాటబడింది.**

**జ.** చేత

**26. "నాకు విహారయాత్ర చేయాలంటే ఇష్టం" అని లత అనింది. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

**జ.** తనకు విహారయాత్ర చేయాలంటే ఇష్టమని లత అనింది.

**27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.**

**అ) తనకే ఫలం దక్కాలని భక్తుడు అనలేదు.**

**ఆ) తనకు ఫలం దక్కలేదని భక్తుడన్నాడు.**

**ఇ) నాకు ఫలం దక్కాలని భక్తుడు అన్నాడు.**

**జ.** (ఆ) తనకు ఫలం దక్కలేదని భక్తుడన్నాడు.

**28. ఆదివారం పాఠశాలకు సెలవు ఉంది. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).**

**జ.** ఆదివారం పాఠశాలకు సెలవు కాదు.

**29.** **కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.**

**వచ్చి, చదివి, తినక, తింటే**

**జ.** తినక

**30.** **కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.**

**అ) తెస్తే, తింటే – శత్రర్థకాలు**　**ఆ) తిని, వెళ్ళి – క్త్వార్థకాలు**　**ఇ) వచ్చినా, వెళ్ళినా – చేదర్థకాలు**

**జ.** (ఆ) తిని, వెళ్ళి – క్త్వార్థకాలు

**31.** **ఆహా ! ఎంత బాగుందో ! – ఇది ఏ రకమైన వాక్యం ?**

**అ) అప్యర్థక వాక్యం**　**ఆ) హేత్వర్థక వాక్యం**　**ఇ) ఆశ్చర్యార్థక వాక్యం**

**జ.** (ఇ) ఆశ్చర్యార్థక వాక్యం

**32.** **రవి పాఠం చదువగలడు. – ఇది ఏ రకమైన వాక్యం ?**

**అ) సామర్థ్యార్థక వాక్యం**　**ఆ) అప్యర్థక వాక్యం**　**ఇ) హేత్వర్థక వాక్యం**

**జ.** (అ) సామర్థ్యార్థక వాక్యం

**33.** **అందరు పేదలకు సాయం చేయండి. – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థకంగా మార్చి రాయండి.**

**జ.** దయచేసి అందరు పేదలకు సాయం చేయండి.

✦✦✦✦✦

GUESS PAPER 8

# S.S.C. PUBLIC EXAMINATION

సంగ్రహణాత్మక మదింపు

# TELUGU ✲ PAPER – II

## FIRST LANGUAGE

A.P.

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అ. దశరథునికి రాముడిని యువరాజుగా పట్టాభి షేకం చేయాలని కోరిక.

ఆ. గుహుని ద్వారా గంగాతీరాన్ని దాటారు.

ఇ. సీతా లక్ష్మణులు కూడా రామునితో పాటే అడవులకు బయలుదేరారు.

ఈ. కైకేయి రాముడిని వనవాసం చేయమని కోరింది.

**2. కింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అనువుగాని చోట నధికుల మనరాదు
కొంచమైన నదియు ఁగొదువ గాదు
కొండ యద్దమందు గొంచమై యుండదా !
విశ్వదాభిరామ వినురవేమ !

**క్రింది పేరా చదివి ప్రశ్నలకు తగు జవాబులిమ్ము.** **(4 × 1 = 4 మా.)**

కావేరీ డెల్టా శిఖరానికి 18 మైళ్ళ ఎగువన ఈ నది రెండు పాయలయింది. ఉత్తరముఖంగా వెళ్ళిన పాయను 'కానిరూన్' అని దక్షిణపాయను 'కావేరి' అని పిలుస్తారు. 20 మైళ్ళు ప్రవహించిన తరువాత ఈ కాలిరూన్ శాఖ తిరిగి కావేరీ శాఖలో కలిసిపోతుంది. దీని మూలంగా కాలిరూన్ శాఖ విడిపోయిన స్థలం నుండి మరల కలిసిన చోటుకు మధ్య 'శ్రీరంగ'మనే ద్వీపమేర్పడింది. కాలిరూన్ పాయ తల్లి కావేరి పాయకంటె పల్లపు ప్రదేశంలో ఉన్నందున కావేరి పాయలోకి నీరు తక్కువ వస్తుంది. కాని ఈ నీటినే పంట కాలువలలోనికి మళ్ళించి వ్యవసాయానికి ఉపయోగించాలి.

**ప్రశ్నలు :**

3. 'శ్రీరంగ'మనే ద్వీపము ఎక్కడ ఏర్పడింది ?
4. ఏ నీటిని పంటపొలాలకు వినియోగిస్తున్నారు ?
5. ఈ నది ..................... దగ్గర రెండు పాయలయింది.
6. నదీ జలాలను సంరక్షించాలంటే ఏమి చేయాలి ?

**ఈ క్రింది కరపత్రం చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

**సంభాషణ :**

| | | |
|---|---|---|
| **పావురం** | : | అసలు అడవులు నాశనం చేయడం వల్లనే వర్షాలు కురవడం లేదు. పంటలు పండటం లేదు. ఎటుచూసినా కరవు. తిండికి, నీటికి అన్నిటికీ కరవే ! |
| **చిలుక** | : | ఎక్కడ చూసినా కరవే కాదు కాలుష్యం – కాలుష్యం. |
| **పావురం** | : | జనం పెరగడం వల్లనే ఈ కాలుష్యం, కరవూ అన్నీ వస్తున్నాయి. కరవు, కాలుష్యం వల్లనే రోగాలు ఎక్కువ అయ్యాయి. |
| **నక్క** | : | మనకు చేసిన ద్రోహానికి శిక్ష అనుభవిస్తున్నారు. |
| **మనిషి** | : | అలా అనకూడదు. మంచిది కాదు. ప్రకృతిని, అడవులను సంరక్షించుకోవాలి. అది అందరి బాధ్యత. |

**ప్రశ్నలు :**

7. వర్షాలు ఎందుకు కురవడం లేదు ?
8. కరవు రాకుండా ఉండాలంటే ఏం చెయ్యాలి ?
9. పావురము అభిప్రాయంతో ఏకీభవిస్తున్నావా ?
10. తగిన శీర్షికను నిర్ణయించండి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **(5 × 2 = 10 మా.)**

11. విభీషణుడి పాత్ర స్వభావాన్ని వివరించండి.
12. 'రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది' అన్న మంథర మాటలనుబట్టి నీవేమి గ్రహిస్తావు ?
13. శూర్పణఖ రావణుని సీత అందాన్ని చెప్పి అతని పతనానికిదారులు వేసింది. శూర్పణఖ స్థానంలో మీరుంటే రావణునికి ఏమి చెప్పియుండేవారు ?
14. హనుమంతుడు లంకిణిని ఎలా అంతమొందించాడు ?
15. శ్రీరాముని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని వివరించండి.

**క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో జవాబులు రాయండి.** **(1 × 4 = 4 మా.)**

16. సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.

(లేదా)

రామాయణంలో నీకు నచ్చిన పాత్ర ఏది ? ఎందుకో తెల్పండి.

**క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి.** **(2 × 4 = 8 మా.)**

17. చూడాకర్ణుడికి, వీణాకర్ణుడికి మధ్య జరిగిన అంశాన్ని సంభాషణ రూపంలోకి రాయండి.

(లేదా)

మీరు సందర్శించిన పర్యాటక ప్రదేశాన్ని వర్ణిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

18. మీ పాఠశాలను సందర్శించడానికి వచ్చిన గ్రామాధికారిని ఇంటర్వ్యూ చేయడానికి తగిన ప్రశ్నావళిని రూపొందించండి.

(లేదా)

భిక్ష, రక్ష, పరీక్ష, సమీక్ష, వివక్ష మొదలగు పదాలను ఉపయోగిస్తూ కవిత రాయండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

(3 × 2 = 6 మా.)

19. అగ్రతాంబూలం – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.
20. నిలయస్థానం, ప్రధానస్థానం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం. ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.
21. బందరులో జరిగిన వివాహ వేడుక కనులపండుగగా ఉంది. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** (12 × ½ = 6 మా.)

22. అంతట చెట్లు పెంచవలె. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.
23. ఆశ్రమంలో సకల సదుపాయాలు ఉన్నాయి. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.
    అ) ఆశ్రమంలో సకల సదుపాయాలు కల్పించవలె.
    ఆ) ఆశ్రమంబున కల్పించుకొనాలి అన్ని సదుపాయాలు.
    ఇ) ఆశ్రమంబునందు సకల సదుపాయంబులు గలవు.
24. సంస్కృత సాహిత్యం ప్రాచీనమైనది. ఎందరో మహాకవులు ఉన్నారు. వారు సాహిత్యసేవ చేశారు. కవీశ్వరుల చేత సాహిత్యం సుసంపన్నం చేయబడింది.
    పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.
25. ఆయన కష్టాలు భరించారు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)
    ఆయన ................ కష్టాలు భరించబడినాయి.
26. "నాకు ఏ వ్యసనాలు లేవు" అని రచయిత అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.
27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
    అ) నాకు ఆహారం కావాలని చెల్లెలు పలికింది.
    ఆ) తనకు ఆహారం కావాలని చెల్లెలు పలికింది.
    ఇ) ఆమె తనకు ఆహారం అవసరం లేదని చెల్లెలు చెప్పింది.
28. పిల్లలు శ్రద్ధగా పని చేస్తున్నారు. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).
    పిల్లలు శ్రద్ధగా పని ....................
29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.
    విని, చదవక, చదివి, వెళ్తూ
30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.
    అ) వచ్చి, తెచ్చి – క్త్వార్థకాలు ఆ) వస్తే, తెస్తే – శత్రర్థకాలు ఇ) వస్తూ, తెస్తూ – చేదర్థకాలు
31. మీరు ఆటలు ఆడవచ్చు. – ఇది ఏ రకమైన వాక్యం ?
    అ) విధ్యర్థక వాక్యం ఆ) అనుమత్యర్థక వాక్యం ఇ) ప్రార్థనార్థక వాక్యం
32. రవి పాఠం చదువగలడు. – ఇది ఏ రకమైన వాక్యం ?
    అ) తద్ధర్మార్థక వాక్యం ఆ) ప్రార్థనార్థక వాక్యం ఇ) విధ్యర్థక వాక్యం
33. అందరు దైవాన్ని ప్రార్థించండి. – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థకంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 8 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుసక్రమంలో అమర్చడం :**

అ. దశరథునికి రాముడిని యువరాజుగా పట్టాభిషేకం చేయాలని కోరిక.

ఈ. కైకేయి రాముడిని వనవాసం చేయమని కోరింది.

ఇ. సీతా లక్ష్మణులు కూడా రామునితో పాటే అడవులకు బయలుదేరారు.

ఆ. గుహుని ద్వారా గంగాతీరాన్ని దాటారు.

**2. అపరిచిత పద్యంపై భావం :**

**జ.** ఓ వేమా ! తగనిచోట గొప్పవారమని చెప్పుకోరాదు. తగ్గియుండటం వల్ల తక్కువదనమేమీ కాదు. అద్దంలో కొండ చిన్నదిగా కనిపించునుగదా !.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు :**

**3. 'శ్రీరంగ'మనే ద్వీపము ఎక్కడ ఏర్పడింది ?**

**జ.** 'శ్రీరంగ'మనే ద్వీపము కాలిరూన్ శాఖ విడిపోయిన స్థలం నుండి మరల కలిసిన చోటుకు మధ్య ఏర్పడింది.

**4. ఏ నీటిని పంటపొలాలకు వినియోగిస్తున్నారు ?**

**జ.** కావేరీ పాయలోని నీటిని పంటపొలాలకు వినియోగిస్తున్నారు.

**5. ఈ నది ..................... దగ్గర రెండు పాయలయింది.**

**జ.** కావేరీ డెల్టా శిఖరానికి 18 మైళ్ళ ఎగువ.

**6. నదీ జలాలను సంరక్షించాలంటే ఏమి చేయాలి ?**

**జ.** నదీజలాలను సంరక్షించాలంటే వీలున్న చోట్ల చిన్నచిన్న ఆనకట్టలను, చెక్‌డ్యాములను నిర్మించాలి.

**కరపత్రంపై ప్రశ్నలకు జవాబులు :**

**7. వర్షాలు ఎందుకు కురవడం లేదు ?**

**జ.** అడవులను నాశనం చేయడం వల్ల వర్షాలు కురవడం లేదు.

**8. కరవు రాకుండా ఉండాలంటే ఏం చెయ్యాలి ?**

**జ.** జనాభా నియంత్రణ వల్లనే కరవు రాదు.

**9. పావురము అభిప్రాయంతో ఏకీభవిస్తున్నావా ?**

**జ.** పావురము అభిప్రాయంతో ఏకీభవిస్తాను.

**10. తగిన శీర్షికను నిర్ణయించండి.**

**జ.** ప్రకృతి వనరుల పరిరక్షణ.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘుసమాధాన ప్రశ్నలు :**

**11. విభీషణుడి పాత్ర స్వభావాన్ని వివరించండి.**

**జ.** రామాయణంలో విభీషణుని పాత్ర అపూర్వమైనది. ఇతడు రావణుని సోదరుడు. సేవాపరాయణుడు, ధర్మతత్పరుడు. ఎవరు తప్పు చేసినా వారిని నిలదీసే స్వభావం గలవాడు. అధర్మ పరాయణుడైన రావణుని ఎదిరించిన మహావీరుడు. శ్రీరాముడిని శరణుజొచ్చాడు. ధర్మంవైపు నిలిచి శాశ్వతమైన కీర్తిని పొందాడు.

**12. 'రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది' అన్న మంథర మాటలనుబట్టి నీవేమి గ్రహిస్తావు ?**

**జ.** రాముడు ప్రజారంజకుడు. రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది. ఇది మంథరకు నచ్చలేదు. తన దురాలోచనను కైకకు చెప్పింది. కైక మనసులో లేని దురాలోచనను రేకెత్తించింది. దీనివల్ల ఎప్పుడు చెప్పుడుమాటలు వినకూడదని, దానివల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని గ్రహించాను.

మంథర దుర్బుద్ధి వల్ల, చెప్పుడు మాటల వల్ల ఎన్నో అనర్థాలు కలిగాయి. మనం ఎప్పుడు చెప్పుడు మాటలను వినకూడదని గ్రహించాను. చెప్పుడు మాటలను వినడం వల్ల జీవితంలో ఎన్నో అనర్థాలు కలుగుతాయని గ్రహించాను.

**13. శూర్పణఖ రావణుని సీత అందాన్ని చెప్పి అతని పతనానికిదారులు వేసింది. శూర్పణఖ స్థానంలో మీరుంటే రావణునికి ఏమి చెప్పియుండేవారు ?**

**జ.** రావణుని చెల్లెలైన శూర్పణఖ రావణుని సమీపించి తనకు జరిగిన అవమానాన్ని తెలియజెప్పింది. సీత అందచందాలను తెలిపింది. సీతపై వ్యామోహాన్ని కల్గించింది. అతని పతనానికి మార్గం వేసింది. ఆ సమయంలో శూర్పణఖ స్థానంలో నేను ఉన్నట్లయితే ఆ విధంగా ప్రవర్తించి ఉండేవాడిని కాదు. రాముని బలపరాక్రమాలను చెప్పియుండేవాడిని. శ్రీరాముని సఖ్యం చేసి అజేయుడిగా ఉండమని సూచించేవాడిని. అనర్థాలను రాకుండా నివారించేవాడిని.

**14. హనుమంతుడు లంకిణిని ఎలా అంతమొందించాడు ?**

**జ.** హనుమంతుడు సముద్రం దాటి లంకలో ప్రవేశించాడు. లంకిణి అతనిని చూసింది. ఎందుకొచ్చావని గద్దించింది. లంకానగరం అందచందాలు చూడడానికి వచ్చానన్నాడు హనుమంతుడు. లంకిణి భయంకరంగా అరుస్తూ తన అరచేతితో హనుమంతుడిని బలంగా కొట్టింది. హనుమంతుడు ఎడమచేతితో లంకిణిపై చిన్నదెబ్బ వేశాడు. కాని ఆ మాత్రం దానికే లంకిణి కూలబడి పోయింది. హనుమంతుడు లంకలో ప్రవేశించాడు.

**15. శ్రీరాముని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని వివరించండి.**

**జ.** శ్రీరాముడి బాణాల తాకిడికి రావణుడి తలలు నేలరాలుతున్నాయి. కానీ చిత్రంగా మళ్ళీ మొలుస్తున్నాయి. ఆకాశానికి ఆకాశం, సముద్రునికి సముద్రమే సమానమైనట్లు రామరావణ యుద్ధానికి రామరావణ యుద్ధమే సమానమన్నట్లు యుద్ధం జరిగింది. బ్రహ్మాస్త్ర ప్రయోగంతో రావణుని చంపవలసిందిగా మాతలి సూచించాడు. శ్రీరాముడు బ్రహ్మాస్త్ర ప్రయోగంతో రావణుణ్ణి అంతమొందించాడు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.**

**జ.** మారీచుణ్ణి చంపి, శ్రీరాముడు వెనుక వస్తుండగా లక్ష్మణుడు కనబడ్డాడు. రామలక్ష్మణులు ఆశ్రమానికి వెళ్ళి, సీతను వెదికారు. వనమంతా వెదికారు. సీత జాడ కనబడలేదు.

సీతను వెతుకుతూ వెళుతుంటే దారిలో రామలక్ష్మణులకు రక్తంలో తడిసిన జటాయువు కనిపించాడు. రావణుడు సీతను అపహరించాడనీ, రావణుడే తనను దెబ్బతీశాడనీ, జటాయువు వారికి చెప్పి మరణించాడు. రాముడు జటాయువుకు అంత్యక్రియలు చేశాడు.

రామలక్ష్మణులు "క్రౌంచారణ్యం" చేరుకున్నారు. అక్కడ వారికి కబంధుడనే రాక్షసుడు కనబడ్డాడు. 'కబంధుడు' రామలక్ష్మణులను చేతులతో పట్టుకున్నాడు. వాడు రామలక్ష్మణుల్ని తినడానికి నోరు తెరచాడు. వారు కబంధుని భుజాలు నరికి పారవేశారు. కబంధుడు కుప్పకూలాడు. శాపంవల్ల తనకు వికృతరూపం వచ్చిందని కబంధుడు వారికి చెప్పాడు.

రామలక్ష్మణులు రావణుని గురించి కబంధుణ్ణి అడిగారు. కబంధుడు తన శరీరాన్ని దహిస్తే తనకు దివ్యజ్ఞానం వస్తుందనీ, అప్పుడు రావణుడి గురించి చెప్పగలననీ చెప్పాడు. రామలక్ష్మణులు కబంధుడి శరీరానికి అగ్నిసంస్కారం చేశారు. కబంధుడు దివ్యదేహంతో వచ్చి, సీతాదేవి దొరికే ఉపాయాన్ని చెప్పాడు. సుగ్రీవుడితో స్నేహం చేయమన్నాడు. కబంధుడు సూచించిన మార్గంలో రామలక్ష్మణులు ప్రయాణించారు.

ఆ దారిలో శబరి ఆశ్రమానికి వెళ్ళారు. శబరి రాముడికి పండ్లు పెట్టింది. శ్రీరాముని అనుమతి పొంది శబరి తన శరీరాన్ని అగ్నికి ఆహుతిచేసి ఊర్ధ్వలోకాలకు వెళ్ళింది. రామలక్ష్మణులు ఈ విధంగా పంపా సరస్సుకు చేరారు.

**(లేదా)**

**రామాయణంలో నీకు నచ్చిన పాత్ర ఏది ? ఎందుకో తెల్పండి.**

**జ.** రామాయణంలో నాకు నచ్చిన పాత్ర ఆంజనేయుడు. ఆంజనేయునికి హనుమంతుడు, అంజనీపుత్రుడు, వాయునందనుడు, మారుతి, పవనకుమారుడు అని పేర్లు. హనుమ పుట్టుకతోనే మహాబలశాలి. గొప్ప శూరుడు. పసితనంలోనే పండు అనుకొని సూర్యుణ్ణి మింగేయడానికి ఆకాశానికి ఎగిరినవాడు.

ఆంజనేయుడు స్వామి భక్తి పరాయణుడు. తన యజమానికి ఎంతో నమ్మకంగా సేవ చేసే వ్యక్తి అని అర్థం. అతను సుగ్రీవునికి నమ్మిన బంటు, తర్వాత శ్రీరామునికి పరమభక్తుడయ్యాడు. తన మాటల నేర్పుతో రామలక్ష్మణులకు సుగ్రీవునితో మైత్రి కుదిర్చాడు. అంతటి వాక్చతురుడు హనుమంతుడు. వేదవేదాంగాలలో గొప్ప పండితుడైనా ఎప్పుడూ వినయంగానే ఉంటాడు. సీతను వెతకడానికి సమర్థుడిగా అందరిచేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అందుకే రాముడు అతనికి తన ముద్రికను ఇచ్చాడు.

వానరవీరుల ప్రేరణతో మహాసముద్రాన్ని దాటాడు. వెళ్ళిన పని సాధించుకొని వస్తానని ఆత్మవిశ్వాసం చాటాడు. సముద్రంలో మైనాకుడు ఆతిథ్యానికి ఆహ్వానించినా విశ్రాంతి తీసుకోని కార్యదక్షుడు. సింహిక అనే రాక్షసిని చంపిన వీరుడు. సీత జాడ దొరకక ఆత్మహత్యకు ప్రయత్నించి కూడా విచక్షణతో ప్రాణాలు నిలుపుకున్న తెలివిగలవాడు. లంకలో అణువణువూ వెదకి సీతమ్మను గుర్తించిన కార్యశూరుడు. సీతను చూసి రమ్మంటే ఆ పనితోపాటు లంకను కూడా కాల్చివచ్చిన హనుమంతుడు సమయానుకూలంగా ఎట్లా ప్రవర్తించాలో తెలిసిన మహనీయుడు.

**సృజనాత్మకత ప్రశ్నలు – జవాబులు :**

**17. చూడాకర్ణుడికి, వీణాకర్ణుడికి మధ్య జరిగిన అంశాన్ని సంభాషణ రూపంలోకి రాయండి.**

**జ.** **చూడాకర్ణుడు** : మిత్రమా ! బాగున్నావా ! ఎంత కాలానికి వచ్చావు ?

**వీణాకర్ణుడు** : మిత్రమా ! నిన్ను చూడాలనే కోరికతో వచ్చాను. రాత్రికి మనమిద్దరం చక్కగా మన జ్ఞాపకాలను చెప్పుకుందాం !

**చూడాకర్ణుడు** : సరే ! అట్లే ! భోజనం చేసి పడుకుందాం ! రా !
(ఇద్దరు పడుకుంటారు. చూడాకర్ణుడు గిలక కర్రతో నేలమీద కొట్టుతుంటాడు)

**వీణాకర్ణుడు** : మిత్రమా ! నేను చాలా దూరం నుండి వచ్చాను. నీతో ఎంతో సరదాగా మాట్లాడుతున్నాను. నీవు మాత్రం పరధ్యానంగా ఉన్నావు. ఎందుకు చిలకకొయ్యపై ఉన్న పాత్రను చూచి మాటిమాటికీ నేలను కర్రతో కొడుతున్నావు ?

**చూడాకర్ణుడు** : మిత్రమా ! ఏమని చెప్పేది ? ఒక ఎలుక ప్రతిరోజూ నేను దాచుకున్న భిక్షాపాత్రపై ఎగిరి అందులోని పదార్థాన్ని తింటుంది. దానిని నివారించడానికి ఇలా చేస్తున్నాను.

**వీణాకర్ణుడు** : మిత్రమా ! ఎక్కడి ఎలుక ? ఎక్కడ చిలకకొయ్య ? చిన్న జంతువు అంత ఎత్తునకు ఎగురుటకు ఏదైనా కారణం ఉండి ఉంటుంది. ఒక్కసారి ఆలోచించు.

**చూడాకర్ణుడు** : మిత్రమా ! నిజమే ! అయితే ఈ గునపంతో దాని రంధ్రాన్ని త్రవ్వుతాను. దాంతో దాని పీడ తొలగుతుంది. (త్రవ్విన తరువాత)“మిత్రమా ! చూచావా ! ఇదిగో ఎలుక దాచిన ధనం. దీన్ని మనం తీసుకుందాం” అన్నింటికి ధనమే మూలము కదా !

**వీణాకర్ణుడు** : మిత్రమా ! సరే ! అలాగే చెయ్యి !

**(లేదా)**

**మీరు సందర్శించిన పర్యాటక ప్రదేశాన్ని వర్ణిస్తూ మిత్రునికి లేఖ రాయండి.**

మచిలీపట్నం,
ది. 20.6.2019

**జ.** ప్రియమైన మిత్రునకు,

నేను క్షేమంగా ఉన్నాను. మీరంతా క్షేమమని తలుస్తాను. నేను ఇటీవల ఆగ్రా వెళ్ళివచ్చాను. అక్కడి విశేషాలు నీకు వివరిస్తాను. ఆగ్రాలో ముఖ్యంగా చూడదగ్గది తాజ్‌మహల్. షాజహాన్ దంపతుల పవిత్ర ప్రణయానికి శాశ్వత చిహ్నమే

తాజ్‌మహల్. దాన్ని చూసి నేను పొందిన ఆనందం అంతా ఇంతా కాదు. ఇది ఒక ఎత్తైన వేదిక మీద ఉన్న చలువరాతి కట్టడం. దానికి నాలుగువైపులా నాలుగు చంద్రకాంత శిలా స్తంభాలున్నాయి. ప్రధాన భవనం లోపల గోడలు మణులతో చెక్కబడి ఉన్నాయి. యమునా నదీతీరంలో ఉన్న ఆ తాజ్‌మహల్ సౌందర్యం చూసి ఆనందించవలసిందే గాని చెప్పడానికి వీలుకాదు. అందుకే ప్రపంచంలోని ఏడు వింతలలో తాజ్‌మహల్ కూడా చోటు చేసుకుందని చెప్పవచ్చు. నీవు కూడా అవకాశం దొరికినప్పుడు తాజ్‌మహల్ తప్పక చూడవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
నీ ప్రియ మిత్రుడు,
× × × × ×.

**చిరునామా :**
× × × × × ×,
10వ తరగతి,
క్రాంతి హైస్కూల్,
నూజివీడు, కృష్ణాజిల్లా.

**18. మీ పాఠశాలను సందర్శించడానికి వచ్చిన గ్రామాధికారిని ఇంటర్వ్యూ చేయడానికి తగిన ప్రశ్నావళిని రూపొందించండి.**

**జ.** మా పాఠశాలను సందర్శించడానికి వచ్చిన గ్రామాధికారిని ఇంటర్వ్యూ చేయడానికి మేము ఈ క్రింది ప్రశ్నలను రూపొందించుకున్నాము.

1) గ్రామసమస్యల సత్వర పరిష్కారాలకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తారా ?
2) గ్రామంలో మొక్కలు నాటడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు ?
3) గ్రామంలోని మురికివాడల సమస్యలను ఎలా పరిష్కరిస్తారు ?
4) రక్షిత మంచినీటి సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలు ఏవి ?
5) రహదారుల విస్తరణకు తీసుకుంటున్న పనులు ఎంతవరకు వచ్చాయి ?
6) బలహీనవర్గాల ప్రజల రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి ?
7) గ్రామంలో మతసామరస్యాన్ని ఎలా కాపాడుకోవాలి ?
8) గ్రామంలోని జన్మభూమి పనుల పురోగతి ఎంతవరకు వచ్చింది ?

**(లేదా)**

**భిక్ష, రక్ష, పరీక్ష, సమీక్ష, వివక్ష మొదలగు పదాలను ఉపయోగిస్తూ కవిత రాయండి.**

**జ.** సకల శుభదాయక కల్పవల్లీ
జనులందరికీ జ్ఞాన భిక్ష ప్రసాదించు
నీ కృపారస దృష్టే జనులందరికీ రక్ష
అదే మాకందరికి జీవన రక్ష.
జీవన పోరాట పరీక్షలెన్నో ఉన్నాయి
పరీక్షలన్నింటిలో నీ రక్షతో గెలవాలి మేము
నవ సమాజంలో ఎన్నో వివక్షలు
కక్షలేని రహదారులు లేవెక్కడ
నిరక్షరాస్యులైన నిర్భాగ్యులెందరో

వారందరినీ చూడుము నిష్పక్షపాతంగా
సమీక్షలు లేని ప్రభుత్వ పథకాలెన్నో
దూరమవుతున్నాయి నిర్భాగ్యులకు
నాగరిక సమాజంలో ఎన్నో వివక్షలు
కనిపించని మానవ నైతిక సంబంధాలు
తల్లీ ! ఇక రక్షించు ! నీవైనా !
మా కందరికీ పంచిపెట్టు జ్ఞానభిక్ష !

## III. భాషాంశాలు

**19. అగ్రతాంబూలం – ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**

**జ. జాతీయం : అగ్రతాంబూలం :** ముందుగా గౌరవించడం

**సొంతవాక్యం :** శ్రీకృష్ణదేవరాయలు పండితులకు అగ్రతాంబూలం ఇచ్చాడు.

**20. నిలయస్థానం, ప్రధానస్థానం – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం. ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

**జ. జాతీయం : ఆలవాలం :** నిలయస్థానం : ప్రధానస్థానం

**సొంతవాక్యం :** అమరావతి శిల్పకళా సంపదకు ఆలవాలంగా నిలిచింది.

**21. బందరులో జరిగిన వివాహ వేదుక కనులపండుగగా ఉంది. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**జ. జాతీయం :** కనులపండుగ

**సందర్భం :** కనులకు ఇంపుగా ఉంది అనే సందర్భంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు.

**22. అంతట చెట్లు పెంచవలె. – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

**జ.** అంతట చెట్లను పెంచాలి.

**23. ఆశ్రమంలో సకల సదుపాయాలు ఉన్నాయి. – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.**

**అ) ఆశ్రమంలో సకల సదుపాయాలు కల్పించవలె.**

**ఆ) ఆశ్రమంబున కల్పించుకొనాలి అన్ని సదుపాయాలు.**

**ఇ) ఆశ్రమంబునందు సకల సదుపాయంబులు గలవు.**

**జ.** ఇ) ఆశ్రమంబునందు సకల సదుపాయంబులు గలవు.

**24. సంస్కృత సాహిత్యం ప్రాచీనమైనది. ఎందరో మహాకవులు ఉన్నారు. వారు సాహిత్యసేవ చేశారు. కవీశ్వరుల చేత సాహిత్యం సుసంపన్నం చేయబడింది.**

**పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.**

**జ.** కవీశ్వరులచేత సాహిత్యం సుసంపన్నం చేయబడింది.

**25. ఆయన కష్టాలు భరించారు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)**

**ఆయన ........................ కష్టాలు భరించబడినాయి.**

**జ.** ఆయన చేత కష్టాలు భరించబడినాయి.

**26. "నాకు ఏ వ్యసనాలు లేవు" అని రచయిత అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

**జ.** తనకు ఏ వ్యసనాలు లేవని రచయిత అన్నాడు.

**27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.**

**అ) నాకు ఆహారం కావాలని చెల్లెలు పలికింది.**

**ఆ) తనకు ఆహారం కావాలని చెల్లెలు పలికింది.**

**ఇ) ఆమె తనకు ఆహారం అవసరం లేదని చెల్లెలు చెప్పింది.**

**జ.** తనకు ఆహారం కావాలని చెల్లెలు పలికింది.

**28. పిల్లలు శ్రద్ధగా పని చేస్తున్నారు. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).**

**జ.** పిల్లలు శ్రద్ధగా పని చేయడంలేదు.

**29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.**

**విని, చదవక, చదివి, వెళ్తూ**

**జ.** చదవక

**30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.**

**అ) వచ్చి, తెచ్చి – క్త్వార్థకాలు    ఆ) వస్తే, తెస్తే – శత్రర్థకాలు    ఇ) వస్తూ, తెస్తూ – చేదర్థకాలు**

**జ.** వచ్చి, తెచ్చి – క్త్వార్థకాలు

**31. మీరు ఆటలు ఆడవచ్చు. – ఇది ఏ రకమైన వాక్యం ?**

**అ) విధ్యర్థక వాక్యం    ఆ) అనుమత్యర్థక వాక్యం    ఇ) ప్రార్థనార్థక వాక్యం**

**జ.** (ఆ) అనుమత్యర్థక వాక్యం

**32. రవి పాఠం చదువగలడు. – ఇది ఏ రకమైన వాక్యం ?**

**అ) తద్ధర్మార్థక వాక్యం    ఆ) ప్రార్థనార్థక వాక్యం    ఇ) విధ్యర్థక వాక్యం**

**జ.** (అ) తద్ధర్మార్థక వాక్యం

**33. అందరు దైవాన్ని ప్రార్థించండి. – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థకంగా మార్చి రాయండి.**

**జ.** దయచేసి అందరు ప్రార్థించండి.

✦ ✦ ✦ ✦ ✦

GUESS PAPER 9

# S.S.C. PUBLIC EXAMINATION
సంగ్రహణాత్మక మదింపు
# TELUGU ✲ PAPER – II
FIRST LANGUAGE

A.P.

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **(4 × 1 = 4 మా.)**

అ. సీతాదేవి అడ్డు తొలగించుకోవాలని ఆమెపై దాడికి దిగింది.

ఆ. ఇంతలో 'శూర్పణఖ' అనే రాక్షసి అక్కడికి వచ్చింది.

ఇ. ఆలస్యం చేయకుండా శూర్పణఖను విరూపిని చేయమన్నాడు శ్రీరాముడు.

ఈ. శ్రీరాముని సౌందర్యానికి ముగ్ధురాలైంది.

**2. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి.** **(1 × 4 = 4 మా.)**

తను లోకము గొనియాడగ
విని యుబ్బడు సజ్జనుండు వెండియుఁ గడు మే
లొనరించుఁ గీడొకించుక
యును దన దెసఁ దోఁపనీక యుడుపుచు వచ్చున్.

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(4 × 1 = 4 మా.)**

తెలుగు సాహిత్యంలోని పంచకావ్యాల్లో మనుచరిత్రను మొట్టమొదట లెక్కపెడతారు. ఆంధ్ర ప్రబంధ కవులలో ప్రథమ పూజ అల్లసాని పెద్దన గారికే చేస్తారు. ఆదికవులు, కవిబ్రహ్మలు, ప్రబంధ పరమేశ్వరులు, కవి సార్వభౌములు మొదలైన ఆజానుబాహులు ఎందరున్నా, మన సాహితీ రంగంలో ఒక జానెడు ఎత్తుగా కనిపించే జాణ ఆంధ్రకవితా పితామహుడు బిరుదాంకితులు అల్లసాని పెద్దనగారే.

**ప్రశ్నలు :**

3. పంచకావ్యాల్లో మొట్టమొదటి కావ్యం ఏది ?
4. పై పేరాలోని కవుల బిరుదులేవి ?
5. ప్రబంధ కవులలో ప్రథమ పూజ ఎవరికి చేస్తారు ?
6. 'ఆజానుబాహుడు' అంటే ఏమిటి ?

ఈ క్రింది లేఖ చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **(4 × 1 = 4 మా.)**

<u>మిత్రునికి లేఖ</u>

చెరుకూరు,
× × × ×.

మిత్రుడు జస్వంత్‌కు,

ఉభయ కుశలోపరి. నీవు రాసిన లేఖ చేరింది. మనం నైతిక విలువలు పాటించాలని రాశావు. సంతోషం. ముఖ్యంగా పేదవారికి, మనకు ఉన్నంతలో దానం చెయ్యాలి. మన తరగతిలోని పేదవారికి పుస్తకాలు, పెన్నులు దానం చెయ్యాలని రాశావు. నీవు చెప్పిన విషయం బాగుంది. నాకు నచ్చినది కూడా ఇదే. వైద్యసహాయం కోసం డబ్బులు అడిగే వారికి తప్పక ఇవ్వాలి.

పేదలకు దానం చేస్తే మరుసటి జన్మలో మనకు భగవంతుడు మరింత ఇస్తాడు. పేదల ముఖాల్లో ఆనందం కనబడేలా చేస్తే, మన జీవితాలు సుఖసంతోషాలకు నిలయం అవుతాయి. నేను నాకు ఉన్నంతలో పేదలకు దానధర్మాలు చేస్తున్నాను.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు,
సాయిశ్రీ ప్రసాదు.

**ప్రశ్నలు :**

7. ఇద్దరూ క్షేమమనే మాట పై లేఖలో ఏముంది ?
8. మనం ఏం పాటించాలి అని లేఖలో ఉంది ?
9. ఏ సమయంలో డబ్బులు అడిగేవారికి తప్పక ఇవ్వాలి ?
10. భగవంతుడు మెచ్చాలంటే ఏమి చేయాలి ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మార్కులు)**

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. (5 × 2 = 10 మా.)**

11. సీతాదేవి పాత్ర స్వభావాన్ని సంక్షిప్తంగా రాయండి.
12. "అన్నా ఈ పాదుకల మీదనే రాజ్యపాలనా భారాన్ని ఉంచుతాను. 14వ సంవత్సరం కాగానే, నీ దర్శనం కాకుంటే, అగ్ని ప్రవేశం చేస్తాను" అని భరతుడు రామునితో చెప్పిన మాటలను బట్టి, నీవేమి తెలుసుకున్నావు ?
13. 'శ్రీరామరక్ష' జాతీయాన్ని వివరించండి.
14. 'అగస్త్యభ్రాత' అనే పేరు గూర్చి వివరించండి.
15. "క్రూరులైన దుష్టులతో పరిహాసం పనికిరాదు" ఈ మాట ఎవరు ఎవరితో అన్నారు ?

**ఈ క్రింది ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో జవాబు రాయండి. (1 × 4 = 4 మా.)**

16. శ్రీరామ పట్టాభిషేకాన్ని ప్రజలు ఎందుకు సమర్థించారు ? విశ్లేషించండి.

(లేదా)

రాముడు తొలిసారిగా తాటక అనే స్త్రీని సంహరించడాన్ని ఎలా సమర్థించగలవు ?

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి. (2 × 4 = 8 మా.)**

17. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ వారిని గౌరవించాలని తెలుపుతూ ఒక కరపత్రం తయారుచేయండి.

(లేదా)

వెన్నెల పాఠం ఆధారంగా ఎఱ్ఱన రచనా శైలిని వివరిస్తూ మీ తండ్రికి లేఖ రాయండి.

18. మీ పాఠశాల వార్షికోత్సవానికి ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వచ్చారు. వారిని ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితా రాయండి.

(లేదా)

మీరు దర్శించిన ఏదేని పర్యాటక క్షేత్రం గురించి వర్ణిస్తూ రాయండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

19. 'చిదంబర రహస్యం' – ఈ జాతీయం వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి. (3 × 2 = 6 మా.)
20. 'అభివృద్ధిలోకి దూసుకెళ్ళడం' – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.
21. గురువులు చెప్పిన మాటలతో అజ్ఞానము తొలగి నాకు కనువిప్పు కలిగింది. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తామో రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** (12 × ½ = 6 మా.)

22. "సజ్జన సహవాసం జగతికి మేలు చేకూర్చు" – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.
23. కళల్లో నిష్ణాతులు కావాలి – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.
    అ) కళలయందు నిష్ణాతులు కావలెను.
    ఆ) కళలందు నిష్ణాతులు కావలెను.
    ఇ) కళలయందు నిష్ణాతులు కావాలి.
24. తలపాదాల మీద ఆనించబడింది. ఎర్రన భారతాన్ని ఆంధ్రీకరించాడు. తాత పిల్లలకు నీతికథలు చెప్పాడు. స్త్రీల చేత వంటలు వండించారు. పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.
25. "రైతులు పంటలు పండించారు". ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)
    రైతుల ............ పంటలు పండించబడినవి.
26. "వరికుప్ప చేలో నీరు పడ్డది, నీవు రావాలి." అని రచయితతో కోటయ్య అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.
27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.
    అ) వఅదైన చేను దున్నవద్దు అని కవి అన్నాడు.
    ఆ) వఅదైన చేను దున్నవద్దని కవి అన్నాడు.
    ఇ) వద్దు చేను దున్నడం వఅదలో అని కవి అన్నాడు.
28. ప్రతి పనికి లాభం ఉంటుంది. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).
    ప్రతి పనికి లాభం ...............
29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.
    కని, విడిచి, వచ్చి, చూడక
30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.
    అ) కష్టపడితే – చేదర్థకం ఆ) గెంతుతూ – అప్యర్థకం ఇ) తిని – శత్రర్థకం
31. 'నేను తప్పక వస్తాను' – ఈ వాక్యం
    అ) నిశ్చయార్థక వాక్యం ఆ) విధ్యర్థక వాక్యం ఇ) ప్రశ్నార్థక వాక్యం
32. "విందుకు వెళ్ళాము గాని రుచిగా లేదు" – ఈ వాక్యం
    అ) సంశ్లిష్ట వాక్యం ఆ) సంయుక్త వాక్యం ఇ) కర్మణి వాక్యం
33. "గోపాల్ చెట్టు ఎక్కగలడు" అనే సామర్థ్యార్థక వాక్యాన్ని ప్రశ్నార్థక వాక్యంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 9 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుసక్రమంలో అమర్చడం :**

**జ.** ఆ. ఇంతలో 'శూర్పణఖ' అనే రాక్షసి అక్కడికి వచ్చింది.
ఈ. శ్రీరాముని సౌందర్యానికి ముగ్ధురాలైంది.
అ. సీతాదేవి అడ్డు తొలగించుకోవాలని ఆమెపై దాడికి దిగింది.
ఇ. ఆలస్యం చేయకుండా శూర్పణఖను విరూపిని చేయమన్నాడు శ్రీరాముడు.

**2. అపరిచిత పద్యంపై భావం :**

**జ.** లోకం తనను పొగిడితే పొంగిపోని స్వభావం సజ్జనుడిది. అంతేకాక, సజ్జనుడు లోకానికి మేలు చేస్తాడే గాని, తన వల్ల ఏ మాత్రం హాని కలుగకుండా చూసుకుంటాడు. సజ్జన స్వభావం ఎంత గొప్పదో కవి ఈ పద్యం ద్వారా చాలా చక్కగా తెలిపారు.

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు :**

**3. పంచకావ్యాల్లో మొట్టమొదటి కావ్యం ఏది ?**

**జ.** మనుచరిత్ర.

**4. పై పేరాలోని కవుల బిరుదులేవి ?**

**జ.** ఆదికవి, కవిబ్రహ్మ, ప్రబంధ పరమేశ్వరుడు, కవిసార్వభౌముడు, ఆంధ్రకవితా పితామహుడు.

**5. ప్రబంధ కవులలో ప్రథమ పూజ ఎవరికి చేస్తారు ?**

**జ.** అల్లసాని పెద్దనకు.

**6. 'ఆజానుబాహుడు' అంటే ఏమిటి ?**

**జ.** ఆజానుబాహుడు అంటే మోకాళ్ళ వరకు బాహువులు (చేతులు) కలవాడని అర్థం. ఇక్కడ 'పెద్దకవులు' అనే అర్థంలో ఉపయోగించబడినది.

**కరపత్రంపై ప్రశ్నలకు జవాబులు :**

**7. ఇద్దరూ క్షేమమనే మాట పై లేఖలో ఏముంది ?**

**జ.** ఉభయ కుశలోపరి.

**8. మనం ఏం పాటించాలి అని లేఖలో ఉంది ?**

**జ.** నైతిక విలువలు.

**9. ఏ సమయంలో డబ్బులు అడిగేవారికి తప్పక ఇవ్వాలి ?**

**జ.** వైద్య సహాయం కోసం.

**10. భగవంతుడు మెచ్చాలంటే ఏమి చేయాలి ?**

**జ.** పేదలకు దానం చేయాలి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘుసమాధాన ప్రశ్నలు :**

**11. సీతాదేవి పాత్ర స్వభావాన్ని సంక్షిప్తంగా రాయండి.**

**జ.** సీతాదేవి మహాపతివ్రత. శ్రీరామచంద్రుని భార్య. ఈమె రామునితో అడవులకు వెళ్ళడానికే నిశ్చయించుకుంది. రాముడు లేకుండా స్వర్గసుఖాలు లభించినా తాను ఇష్టపడననీ, భర్తను అనుసరించడమే భార్యకు ధర్మమనీ, శుభప్రదమని చెప్పింది. అనసూయాదేవి సీత పాతివ్రత్యాన్ని మెచ్చుకొని దివ్య వస్త్రాభరణాలను ఇచ్చింది.

రావణుడు లంకలో ఈమెకు తన వైభవాన్ని చూపించి, తనను కనికరించమని ఈమె కాళ్ళపై పడ్డాడు. కాని మహాసాధ్వియైన సీత, రావణుడిని తిరస్కరించింది. తనవీపు మీద కూర్చుంటే సీతను రాముని దగ్గరికి తీసుకొని వెడతానని హనుమంతుడు చెప్పినా, ఈమె పరపురుషుని తాకనని చెప్పింది. రాముని నమ్మకం కోసం సీత అగ్నిప్రవేశంచేసి, తన పవిత్రతను నిరూపించింది. అగ్ని దేవుడు స్వయంగా సీతను తీసుకువచ్చి, సీత గొప్పదనాన్ని అందరిముందు వెల్లడించాడు. సీత మహాపతివ్రత. శ్రీరాముని ఇల్లాలు.

**12. "అన్నా ఈ పాదుకల మీదనే రాజ్యపాలనా భారాన్ని ఉంచుతాను. 14వ సంవత్సరం కాగానే, నీ దర్శనం కాకుంటే, అగ్ని ప్రవేశం చేస్తాను" అని భరతుడు రామునితో చెప్పిన మాటలను బట్టి, నీవేమి తెలుసుకున్నావు ?**

**జ.** భరతుడు గొప్ప సోదర భక్తుడు. అతడు తనకు రాజ్యం లభించినా కాదని, అన్నపాదుకలకే పట్టాభిషేకం చేసి, అన్నకు సేవకునిగా తాను రాజ్యం పాలించాడు. అన్నగారు 14 సంవత్సరాల తర్వాత తనకు మాట ఇచ్చిన ప్రకారం అయోధ్యకు తిరిగి రాకపోతే, అగ్నిలో దూకి ప్రాణాలు వదలడానికి భరతుడు సిద్ధమైనాడని గ్రహించాను.

తల్లి తనకు రాజ్యం ఇప్పించినా కాదని, అన్న రామునిపై భక్తి గౌరవాలు చూపించిన గొప్ప సోదర భక్తుడు, సోదర వాత్సల్యం కలవాడు, భరతుడని నేను గ్రహించాను.

**13. 'శ్రీరామరక్ష' జాతీయాన్ని వివరించండి.**

**జ.** 'శ్రీరమరక్ష' అంటే పరిరక్షించగలిగినది, సర్వరక్షకం అని అర్థం.

శ్రీరాముడు సత్పురుషుల బాటలో నడిచేవాడు. ఆయన ధర్మమే ఆయనకు రక్ష. ఆయన చేసిన తల్లిదండ్రుల సేవ, ఆయన సత్యబలం ఆయనకు రక్ష. అటువంటి శ్రీరాముడు లోకానికి రక్ష.

**14. 'అగస్త్యభ్రాత' అనే పేరు గూర్చి వివరించండి.**

**జ.** పేరు ప్రఖ్యాతులు లేనివాడు కాబట్టి అన్నగారిని బట్టి వ్యవహరింపబడేవాడు అనే సందర్భంలో ఉపయోగిస్తారు. అన్న గొప్పవాడు, తమ్ముడు పేరులేనివాడని భావము.

**15. "క్రూరులైన దుష్టులతో పరిహాసం పనికిరాదు" ఈ మాట ఎవరు ఎవరితో అన్నారు ?**

**జ.** పంచవటిలో శూర్పణఖ విషయంలో శ్రీరాముడు లక్ష్మణునితో అన్నాడు. ఆమె రావణుడి చెల్లెలు. శ్రీరాముడి సైందర్యానికి ముగ్ధురాలైంది. తనను చేపట్టమంది. తమకు అడ్డుగా ఉన్న సీతాలక్ష్మణులను చంపి తింటానన్నది. శ్రీరాముడు పరిహాసంగా లక్ష్మణుని వద్దకు వెళ్లమన్నాడు. లక్ష్మణుడు కూడా పరిహాసం చేశాడు. సీతపై దాడికి దిగింది.

అప్పుడు క్రూరులైన దుష్టులతో పరిహాసం పనికిరాదు. శూర్పణఖను విరూపిని చేయమని లక్షణుని రాముడు ఆజ్ఞాపించాడు. లక్ష్మణుడు తన అన్న ఆజ్ఞను అమలుపరిచాడు.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. శ్రీరామ పట్టాభిషేకాన్ని ప్రజలు ఎందుకు సమర్థించారు ? విశ్లేషించండి.**

**జ.** శ్రీరాముడు సకల గుణాభిరాముడు. శ్రీరాముడు సద్గుణాల రాశి.రాముడు రూపంలోనూ, గుణంలోనూ గొప్పవాడు. రాముడు మహావీరుడు. రాముడు మృదువుగా మాట్లాడతాడు. శరణు అన్నవారిని రాముడు కాపాడతాడు.

శ్రీరాముడు కోపమూ, గర్వమూ లేనివాడు. సత్యమును పలికేవాడు. పరుల సంపదను ఆశించనివాడు. దీనులను ఆదుకొనేవాడు. కాలాన్ని వృథా చేయకుండా జ్ఞానులతో, సజ్జనులతో వివిధ విషయాలను చర్చించేవాడు. శ్రీరాముడు వినయము కలవాడు.

శ్రీరాముడు తల్లిదండ్రులపట్ల, గురువులపట్ల నిశ్చలభక్తి కలవాడు. రాముడు సోమరితనం, ఏమరుపాటు లేనివాడు. అన్ని కళలలోనూ ఆరితేరినవాడు. అసూయ, మాత్సర్యం లేనివాడు. ప్రజలపట్ల వాత్సల్యం కలవాడు.

శ్రీరాముడు ఇన్ని మంచి గుణాలు కలవాడు కాబట్టి తల్లిదండ్రులతోపాటు, ప్రజలు కూడా శ్రీరామ పట్టాభిషేకాన్ని సమర్థించారు.

**(లేదా)**

**రాముడు తొలిసారిగా తాటక అనే స్త్రీని సంహరించడాన్ని ఎలా సమర్థించగలవు ?**

**జ.** తాటక ఒక యక్షిణి. ఆమె వేయి ఏనుగుల బలం కలది. తాటక, ఆమె కుమారుడు మారీచుడు కలసి మలద, కరూశ జనపదాలను విధ్వంసం చేశారు. ధుష్టురాలు తాటకను వధించమని విశ్వామిత్రుడు రామునికి చెప్పాడు. రాముడు కొంచెంసేపు మాట్లాడలేదు.

అప్పుడు విశ్వామిత్రుడు "స్త్రీని చంపడం ఎలా అని, నీకు అనుమానం వద్దు. అధర్మపరురాలయిన తాటకను చంపితే దోషం రాదు" అని రాముడికి కర్తవ్యం ఉపదేశించాడు.

విశ్వామిత్రుడు చెప్పినట్లు చేయమని దశరథుడు రాముడికి వచ్చేటప్పుడు చెప్పాడు. తండ్రిగారి ఆజ్ఞ రామునకు శిరోధార్యము. అలాగే గురువుగారయిన విశ్వామిత్రుడి ఆజ్ఞను పాటించడం శిష్యుడిగా రాముడి కర్తవ్యం. అందువల్లనే తాటక స్త్రీ అయినప్పటికీ, తండ్రి, గురువుల ఆజ్ఞలను శిరసావహించి, రాముడు తాటకను చంపాడు. అందులో తప్పు లేదు.

**సృజనాత్మకత ప్రశ్నలు - జవాబులు :**

**17. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ వారిని గౌరవించాలని తెలుపుతూ ఒక కరపత్రం తయారుచేయండి.**

**జ.** **'స్త్రీలపై అత్యాచారాలను అరికట్టండి'**

సోదరులారా! మీకు ఒక విన్నపం. ఈ రోజుల్లో మనం చూస్తున్నాం. పేపరు తెరిస్తే, టివి పెడితే, ఎక్కడో ఒకచోట మన కన్నతల్లులకు, మనకు పాలిచ్చి పెంచిన స్త్రీ మూర్తులకు అవమానం జరిగిందని వార్త చూస్తాం. మనం మానవులం. రాక్షసులం కాదు.

పసిపాపలపై అత్యాచారాలు, వృద్ధ స్త్రీలపై అత్యాచారాలు, తోటివిద్యార్థినులపై, పొరుగున ఉన్న ఇల్లాలిపై అత్యాచారాలు, జరుగుతున్నాయి. వెంటనే ఈ అత్యాచారాలను అరికట్టండి.

దేవతలవంటి స్త్రీల పై అత్యాచారం చేయడం, రాక్షసత్వం. స్త్రీలందరూ నీకు కన్నతల్లుల వంటివారు, అక్కచెల్లెళ్ళవంటి వారు. స్త్రీలను గౌరవించాలి, పూజించాలి.

నిర్భయ చట్టం వచ్చింది. జాగ్రత్త. స్త్రీలను అగౌరవ పరిస్తే, నడిరోడ్డుపైననే మిమ్మల్ని కాల్చి చంపుతారు. చట్టం పదును ఎక్కింది. జాగ్రత్త.

స్త్రీమూర్తులను పవిత్రభావంతో చూడండి. వారిని గౌరవించండి. వారికి సాయపడండి. అన్యాయం మీ కంట పడితే ఉగ్రనరసింహునిలా విజృంభించండి.

మీరు తోటి స్త్రీలను గౌరవిస్తే, దుర్గాదేవికి లక్ష కుంకుమపూజ చేసినట్లే. లలితాసహస్రం పారాయణం చేసినట్లే. గుర్తుంచుకోండి. స్త్రీలు భారత భాగ్యకల్పలతలు.

**(లేదా)**

**వెన్నెల పాఠం ఆధారంగా ఎఱ్ఱన రచనా శైలిని వివరిస్తూ మీ తండ్రికి లేఖ రాయండి.**

**జ.**

విశాఖపట్టణము,
ది.× × × × × ×.

ప్రియమైన నాన్నగార్కి,

నమస్కారములు, ఉభయకుశలోపరి. అమ్మకు నమస్కారాలు చెప్పండి. ఈ మధ్య మాకు ఎఱ్ఱన కవి రచించిన నృసింహపురాణంలోని వెన్నెల పాఠాన్ని చెప్పారు. వెన్నెల పాఠంలో అద్భుతమైన వర్ణనలు ఉన్నాయి. ఈ పద్యాలలో ఎఱ్ఱాప్రెగ్గడ కవి, సంధ్యాకాలాన్ని, చంద్రోదయాన్ని బాగా వర్ణించాడు. మీకు కవిత్వం అంటే ఇష్టమని ఇది రాస్తున్నా.

సూర్యుడిని చూసిన కళ్లతో పరపురుషులను చూడ్డానికి ఇష్టపడని పద్మిని, కళ్ళు మూసుకుందని పద్మము, సాయంత్రం వేళ ముడుచుకోవడాన్ని చక్కగా ఎఱ్ఱన వర్ణించాడు.

మరో పద్యంలో ఆకాశాన్ని రంగస్థలంతో పోల్చాడు. కాలాన్ని నాటకంలో సూత్రధారిగా చెప్పాడు. దిక్పాలకులను నాటక ప్రేక్షకులుగా వర్ణించాడు. సంధ్యాకాలంలోని ఆకాశాన్ని తోపురంగు నాటకం తెరగా వర్ణించాడు.

ఎఱ్ఱన గారి వర్ణన శైలి అద్భుతము. అందుకే ఎఱ్ఱన గారిని 'ప్రబంధ పరమేశ్వరుడు' అంటారు. వర్ణనలు చేయడంలో ఎఱ్ఱన కవికి సాటి మరి లేరని నా నమ్మకం. మీరు కూడా చదవండి. లేఖ రాయండి. ఉంటా.

ఇట్లు
మీ ప్రియపుత్రుడు,
రంగనాథ్.

**చిరునామా :**
కె. శ్రీనివాసరావుగారు, ఇంటినెంబరు 3. 216,
గాంధీనగర్, శ్రీకాకుళం,
ఆంధ్రప్రదేశ్.

**18. మీ పాఠశాల వార్షికోత్సవానికి ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వచ్చారు. వారిని ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితా రాయండి.**

**జ.** స్త్రీవాద రచయిత్రిని అడిగే ప్రశ్నల జాబితా :

1) అమ్మా! మీరు రచించిన స్త్రీవాద రచనల వివరాలు చెప్పండి.
2) మీకు నచ్చిన స్త్రీవాద రచయిత్రి ఎవరు?
3) స్త్రీవాద రచనల వలన, స్త్రీలలో వచ్చిన మార్పు ఏమిటి?
4) రామాయణ భారతాలలోని సీతాద్రౌపదుల పాత్రలు స్త్రీల ప్రాధాన్యాన్ని తెలపడం లేదా?
5) స్త్రీవాద కవిత్వం స్త్రీల పట్ల జరిగే అత్యాచారాలను ఎలా అరికడుతుంది ?
6) 'స్త్రీవాదకవిత' స్త్రీలను తమకు తామే కించపరచుకోటల్లేదా ?
7) స్త్రీల అభ్యున్నతికి మీరిచ్చే సలహాలేమిటి?
8) స్త్రీలు వంట వండడం తప్పని మీరనుకుంటున్నారా ?

**(లేదా)**

**మీరు దర్శించిన ఏదేని పర్యాటక క్షేత్రం గురించి వర్ణిస్తూ రాయండి.**

**జ.** విశాఖపట్టణం, దానిపరిసరాల్లో ఉన్న క్షేత్రాలను గురించి తెలిసికొందాము. వైశాఖి అనే గ్రామదేవత పేరున ఆ నగరానికి విశాఖపట్టణం అనే పేరు వచ్చిందట. కొందరు విశాఖుని దేవాలయం ఉంది కాబట్టి విశాఖపట్టణం అనే పేరు వచ్చిందంటున్నారు.

విశాఖపట్టణం బంగాళాఖాతం సముద్రతీరంలో ఉంది. అక్కడ కెరటాలు తీరాన్ని తాకే దృశ్యం చూచితీరాలి. ఇక్కడి కొండలు హఠాత్తుగా నీళ్ళలో నుండి పైకి లేచి వచ్చినట్లు ఉంటాయి.

విశాఖలో ఓడరేవు సహజ సిద్ధంగా ఏర్పడింది. విశాఖపట్టణంలోని డాల్ఫిన్ నోస్ కొండలు, చేపలు పట్టే మరపడవలు, యాత్రికుల కోలాహలం, రామకృష్ణా బీచ్ అద్భుతంగా ఉంటాయి. ఉదయం చూస్తే సూర్యుడు సముద్రం నుండి ఉదయిస్తున్నట్లు ఉంటాడు. ఇక్కడ పెద్ద లైట్‌హౌస్, ఓడరేవు, హిందుస్థాన్ షిప్‌యార్డు, నూనెశుద్ధి కర్మాగారం చూడదగ్గ ప్రదేశాలు.

ఓడరేవు వైపు చూస్తున్నట్లుగా ఉన్న మూడుకొండలలో ఒకదానిపై క్రైస్తవ దేవాలయం మరొకదానిపై హిందూ దేవాలయం, మరొకదానిపై మసీదు ఉన్నాయి.

విశాఖకు దగ్గరగా ప్రసిద్ధమైన సింహాచల క్షేత్రం ఉంది. సముద్రతీరంలో కైలాసగిరి ఉంది. కైలాసగిరిపై శివలింగం వెలసిందని అంటారు. ఇది గొప్ప పర్యాటక కేంద్రం.

## III. భాషాంశాలు

**19. 'చిదంబర రహస్యం' – ఈ జాతీయం వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**

**జ.** **అర్థం :** శూన్యంగా కనిపించునది అని తెలియజేయు సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.

**సొంతవాక్యం :**ప్రపంచ నేతలందరికీ శాంతి ఇష్టమైన 'యుద్ధాలు ఎందుకు జరుగుతాయి' అనేది **చిదంబర రహస్యం.**

**20. 'అభివృద్ధిలోకి దూసుకెళ్ళడం' – అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

**జ.** 'మిన్నందుకోవడం' అనే జాతీయాన్ని ఉపయోగిస్తాము.

**వాక్యప్రయోగం :** మిన్నందుకొనే స్థాయిలో రాష్ట్రాన్ని ముందుకు నడపాల్సిన బాధ్యత పాలకులదే కాదు, ప్రజలది కూడా.

**21. గురువులు చెప్పిన మాటలతో అజ్ఞానము తొలగి నాకు కనువిప్పు కలిగింది. ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తామో రాయండి.**

**జ.** ఈ వాక్యంలో 'కనువిప్పు' అన్నది జాతీయం

**వివరణ :** తెలివి తెచ్చుకొను లేదా జ్ఞానోదయం అనే అర్థంలో 'కనువిప్పు' అనే జాతీయాన్ని ప్రయోగిస్తాము.

**22. "సజ్జన సహవాసం జగతికి మేలు చేకూర్చు" – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

**జ.** సజ్జన సహవాసంతో జగతికి మేలు కలుగుతుంది.

**23.** కళల్లో నిష్ణాతులు కావాలి – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.

అ) కళలయందు నిష్ణాతులు కావలెను. ఆ) కళలందు నిష్ణాతులు కావలెను. ఇ) కళలయందు నిష్ణాతులు కావాలి.

**జ.** (అ) కళలయందు నిష్ణాతులు కావలెను.

**24.** తలపాదాల మీద ఆనించబడింది. ఎర్రన భారతాన్ని ఆంధ్రీకరించాడు. తాత పిల్లలకు నీతికథలు చెప్పాడు. స్త్రీల చేత వంటలు వండించారు. పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.

**జ.** తలపాదాల మీద ఆనించబడింది.

**25.** "రైతులు పంటలు పండించారు". ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)

రైతుల ............ పంటలు పండించబడినవి.

**జ.** రైతుల చేత పంటలు పండించబడినవి.

**26.** "వరికుప్ప చేలో నీరు పడ్డది, నీవు రావాలి." అని రచయితతో కోటయ్య అన్నాడు. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

**జ.** వరికుప్ప చేలో నీరు పడ్డదని, రచయితను రమ్మని కోటయ్య రచయితతో అన్నాడు.

**27.** ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.

అ) వఱదైన చేను దున్నవద్దు అని కవి అన్నాడు.

ఆ) వఱదైన చేను దున్నవద్దని కవి అన్నాడు.

ఇ) వద్దు చేను దున్నడం వఱదలో అని కవి అన్నాడు.

**జ.** (ఆ) వఱదైన చేను దున్నవద్దని కవి అన్నాడు.

**28.** ప్రతి పనికి లాభం ఉంటుంది. (ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది).

ప్రతి పనికి లాభం ................

**జ.** ప్రతి పనికి లాభం ఉండదు.

**29.** కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

కని, విడిచి, వచ్చి, చూడక

**జ.** చూడక

**30.** కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.

అ) కష్టపడితే – చేదర్థకం     ఆ) గెంతుతూ – అప్యర్థకం     ఇ) తిని – శత్రర్థకం

**జ.** అ) కష్టపడితే – చేదర్థకం

**31.** 'నేను తప్పక వస్తాను' – ఈ వాక్యం

అ) నిశ్చయార్థక వాక్యం     ఆ) విధ్యర్థక వాక్యం     ఇ) ప్రశ్నార్థక వాక్యం

**జ.** అ) నిశ్చయార్థక వాక్యం

**32.** "విందుకు వెళ్ళాము గాని రుచిగా లేదు" – ఈ వాక్యం

అ) సంశ్లిష్ట వాక్యం     ఆ) సంయుక్త వాక్యం     ఇ) కర్మణి వాక్యం

**జ.** ఆ) సంయుక్త వాక్యం

**33.** "గోపాల్ చెట్టు ఎక్కగలడు" అనే సామర్థ్యార్థక వాక్యాన్ని ప్రశ్నార్థక వాక్యంగా మార్చి రాయండి.

**జ.** గోపాల్ ! చెట్టు ఎక్కగలవా ?

✦ ✦ ✦ ✦ ✦

GUESS PAPER 10

# S.S.C. PUBLIC EXAMINATION
## సంగ్రహణాత్మక మదింపు
# TELUGU ✲ PAPER – II
## FIRST LANGUAGE

A.P.

Time : 2.45 Hours] [Max. Marks : 50

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి 2.30 ని॥ల సమయం ఉంటుంది.
2. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
3. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

**1. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి. (4 × 1 = 4 మా.)**

అ. స్త్రీల పట్ల కోపం ప్రదర్శించకూడదని శాంతించాడు లక్ష్మణుడు.
ఆ. సీతాన్వేషణ కార్యభారాన్ని సుగ్రీవుడికి గుర్తు చేశాడు హనుమంతుడు.
ఇ. లక్ష్మణుణ్ణి పిలిచి సుగ్రీవుడి వద్దకు వెళ్ళమన్నాడు శ్రీరాముడు.
ఈ. సుగ్రీవుడు రాజభోగాలలో ఓలలాడుతున్నాడు.

**2. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, అర్థవంతంగా భావం రాయండి. (1 × 4 = 4 మా.)**

సద్గోష్ఠి సిరియు నొసగును
సద్గోష్ఠియె కీర్తిఁబెంచు; సంతుష్టియు నా
సద్గోష్ఠియె యొనగూర్చును;
సద్గోష్ఠియె పాపములను చఱచు కుమారా !

**ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (4 × 1 = 4 మా.)**

విద్య వినయమును ఇచ్చును. వినయము వలన యోగ్యత లేదా అర్హతను పొందవచ్చు. యోగ్యత లేదా అర్హత వల్ల ధనమును పొందవచ్చు. సంపద వల్ల ధర్మము పొందుతాము. ధర్మము వల్ల సుఖాన్ని, ఆనందాన్ని పొందవచ్చు.

**ప్రశ్నలు :**

3. విద్య వలన మనం దేనిని పొందాలి ?
4. అర్హత వల్ల దేన్ని పొందవచ్చు ?
5. ధర్మం దేనినిస్తుంది ?
6. పై పేరాకు 'శీర్షిక' పెట్టండి.

**ఈ క్రింది వార్తను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. (4 × 1 = 4 మా.)**

**ఈనాడు వసుంధర** **శివకామిని – నవరూపిణి** **సోమవారం, 30 సెప్టెంబరు 2019**

అమ్మంటే ...... ప్రేమ, ఆప్యాయత, అనురాగం, మమకారం. అమ్మంటే .... మార్గదర్శి, కార్యదక్షురాలు, శిక్షకురాలు. అమ్మంటే మందలింపు, అదిలింపు, దారితప్పిన వారికి బెదిరింపు. జగత్తంతటికీ తల్లి అయిన జగదాంబ తత్త్వం ఇదే. మనలో నిలిచి ఉండి, నడిపించేది ఆ అమ్మే. పరతత్త్వానికి ప్రతీకగా నిలిచే అపరాజిత పూజకు సమయం ఆసన్నమైంది. ఆమెను తెలుసుకుందాం .... మనసారా కొలుచుకుందాం.....

ప్రశ్నలు :

7. జగత్తుకు తల్లి అనే అర్థాన్నిచ్చే పదం పై వార్తలో గుర్తించండి.
8. 'మార్గదర్శి' అంటే ఏమిటి ?
9. దారి తప్పిన వారికి అమ్మ మాటే ..... ?
10. అమ్మ సహజ గుణాలేమిటి ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (22 మార్కులు)

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **(5 × 2 = 10 మా.)**

11. విభీషణుడి పాత్ర స్వభావం రాయండి.
12. "రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది" అన్న మంథర మాటలను బట్టి నీవేమి గ్రహించావు ?
13. "అమ్మా ! నీవు చెప్పినట్లే చేస్తా" అని కైకతో రాముడు పలికిన సన్నివేశాన్ని బట్టి నీవేమి గ్రహిస్తావు ?
14. 'నన్ను అపహరించి నీ చావును నీవే కొని తెచ్చుకోకు' అని సీత, రావణుని హెచ్చరించిన మాటలను బట్టి, నీవేమి గ్రహించావు ?
15. 'చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు' జాతీయాన్ని వివరించండి.

**ఈ క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో జవాబులు రాయండి.** **(1 × 4 = 4 మా.)**

16. అంగద రాయబారాన్ని వివరించండి.

(లేదా)

రాముడు పితృవాక్య పరిపాలకుడంటారు కదా ! మరి రామాయణంలో రాముని పితృభక్తిని వివరిస్తూ రామాయణంలో ఇంకా ఎవరు పితృభక్తిని ప్రదర్శించారో వివరించండి.

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి.** **(2 × 4 = 8 మా.)**

17. వ్యవసాయ ప్రాధాన్యతను వివరిస్తూ కరపత్రం తయారుచేయండి.

(లేదా)

'మహిళలను గౌరవించడం మన ధర్మం' అంటూ మిత్రునికి లేఖ రాయండి.

18. 'ప్రగతికి మూలం నిరంతర కృషి' అని తెలియజేసే నినాదాలు రాయండి.

(లేదా)

'అనాథ బాలలకు చేయూతనందిస్తే ఎంతటి స్థాయికైనా ఎదగగలరు' దీనిపై వ్యాసం రాయండి.

## III. భాషాంశాలు (12 మార్కులు)

19. 'కన్నుల పండువు' – దీని అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి. **(3 × 2 = 6 మా.)**
20. 'రుచికరమైన వంట' అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.
21. దీపావళి పండుగనాడు కొత్తబట్టలు వేసుకొని, పిండివంటలు చేసుకొని ఇంటిల్లిపాది వేడుకలు చేసుకుంటారు. ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** **(12 × ½ = 6 మా.)**

22. "అందుఁ జూడా కర్ణుడను పరివ్రాజకుడు గలడు." – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.
23. 'లోభం మోహాన్ని పుట్టిస్తుంది' – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.

అ) లోభాద్మోహ ముత్పాద్యతి.

ఆ) లోభము మోహమును బుట్టించును.

ఇ) లోభముతో మోహంబును బుట్టును.

24. సుమతి సూర్యోదయం ఆపింది. బౌద్ధమత గ్రంథాలకు ఈ విషయం తెలుసు. సూర్యోదయం సుమతిచేత ఆపబడింది. ఈ విషయం బౌద్ధమత గ్రంథాల వల్ల తెలిసింది.

పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.

25. "రేఖా మాత్రంగా నా భావాలు ఇక్కడ పొందుపరచాను" ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)

రేఖా మాత్రంగా నా భావాలు ఇక్కడ పొందు ........................

26. "నేటి సినిమాలు నేను చూడలేకపోతున్నాను" అని అమ్మతో అన్నాను. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.

అ) సుందరకాండ చదువమని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

ఆ) "తనను సుందరకాండ చదువమ"ని ఉపాధ్యాయుడు చెప్పాడు.

ఇ) సుందరకాండ చదువుము అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

28. ఇవన్నీ నాకు అద్భుతమనిపిస్తాయి. ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది.

ఇవన్నీ నాకు అద్భుత ..............

29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

తెలిసి, తెలియక, చూసి, వస్తే.

30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.

అ) తిని, కడిగి – క్త్వార్థకం ఆ) చూస్తే, వచ్చుచు – శత్రర్థకం ఇ) పడితే, విరిగి – చేదర్థకం

31. ఆ ఎత్తు మీద అతను కూర్చున్నాడా ?– ఈ వాక్యం

అ) ప్రశ్నార్థక వాక్యం ఆ) సామర్థ్యార్థక వాక్యం ఇ) ఆశ్చర్యార్థక వాక్యం

32. చదువులు పూర్తయి ఉద్యోగాలకు దేవుళ్ళాట మొదలయింది. – ఈ వాక్యం

అ) సంయుక్త వాక్యం ఆ) సంశ్లిష్ట వాక్యం ఇ) విధ్యర్థక వాక్యం

33. "గురువులకు ఎదురు చెప్పవద్దు" – అనే నిషేధార్థక వాక్యాన్ని ప్రశ్నార్థక వాక్యంగా మార్చి రాయండి.

# GUESS PAPER – 10 ✦ Answers

## I. అవగాహన - ప్రతిస్పందన

**1. వాక్యాలను సంఘటనల ఆధారంగా వరుసక్రమంలో అమర్చడం :**

**జ.** అ. సీతాన్వేషణ కార్యభారాన్ని సుగ్రీవుడికి గుర్తు చేశాడు హనుమంతుడు.

ఇ. లక్ష్మణుణ్ణి పిలిచి సుగ్రీవుడి వద్దకు వెళ్ళమన్నాడు శ్రీరాముడు.

ఈ. సుగ్రీవుడు రాజభోగాలలో ఓలలాడుతున్నాడు.

ఆ. స్త్రీల పట్ల కోపం ప్రదర్శించకూడదని శాంతించాడు లక్ష్మణుడు.

**2. అపరిచిత పద్యంపై భావం :**

**జ.** సద్గోష్ఠి సంపదనిస్తుంది. కీర్తిని పెంచేది సద్గోష్ఠి, పాపాలను పోగొట్టేది సద్గోష్ఠి. ఇలా సద్గోష్ఠి ప్రయోజనాలను కందంలో అందంగా కుమార శతకం ద్వారా ఫక్కి అప్పల నర్సయ్య వివరించారు..

**అపరిచిత గద్యంపై ప్రశ్నలకు జవాబులు :**

**3. విద్య వలన మనం దేనిని పొందాలి ?**

**జ.** వినయం

**4. అర్హత వల్ల దేన్ని పొందవచ్చు ?**

**జ.** ధనం

**5. ధర్మం దేనినిస్తుంది ?**

**జ.** సుఖం, ఆనందం.

**6. పై పేరాకు 'శీర్షిక' పెట్టండి.**

**జ.** 'విద్యా కల్పవల్లి.'

**కరపత్రంపై ప్రశ్నలకు జవాబులు :**

**7. జగత్తుకు తల్లి అనే అర్థాన్నిచ్చే పదం పై వార్తలో గుర్తించండి.**

**జ.** జగదాంబ.

**8. 'మార్గదర్శి' అంటే ఏమిటి ?**

**జ.** మార్గమును తెల్పినది / తెల్పినవాడు

**9. దారి తప్పిన వారికి అమ్మ మాటే ..... ?**

**జ.** బెదిరింపు

**10. అమ్మ సహజ గుణాలేమిటి ?**

**జ.** ప్రేమ, ఆప్యాయత, అనురాగం, మమకారం.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**లఘుసమాధాన ప్రశ్నలు :**

**11. విభీషణుడి పాత్ర స్వభావం రాయండి.**

**జ.** రావణుని తమ్ముడు విభీషణుడు. అతను ధర్మాత్ముడు. అన్నగారి అరాచకాలను ఖండించేవాడు. భక్తుడు. శ్రీరాముని పక్షం చేరాడు. రావణ మరణానికి కొంత కారకుడయ్యాడు.

**12. "రాముడు రాజైతే కౌసల్య రాజమాత అవుతుంది" అన్న మంథర మాటలను బట్టి నీవేమి గ్రహించావు?**

**జ.** మంథర మాటలను బట్టి రాముడు రాజవ్వడం ఆమెకు ఇష్టం లేదు. కౌసల్య రాజమాత కావడం అస్సలు ఇష్టం లేదు. భరతుడు రాజవ్వాలి, కైక రాజమాత కావాలి. తాను అంతఃపురదాసి కావాలని మంథర దురాలోచన అని తెలుస్తుంది.

**13. "అమ్మా ! నీవు చెప్పినట్లే చేస్తా" అని కైకతో రాముడు పలికిన సన్నివేశాన్ని బట్టి నీవేమి గ్రహిస్తావు ?**

**జ.** రామునికి రాజ్యకాంక్ష లేదని, తండ్రి ఆజ్ఞను పాటించడం కన్న గొప్ప ధర్మం మరొకటి లేదని, రాముడు భావించేవాడనీ నేను గ్రహించాను.

రామునకు తల్లుల మాటపై పెద్ద గౌరవం అనీ, రామునికి తల్లులందరూ సమానమేననీ, వారిమాటను రాముడు బాగా గౌరవించేవాడని గ్రహించాను. అందుకే తనకు సవతి తల్లియైన కైక చెప్పగానే, తండ్రి స్వయంగా చెప్పకపోయినా, పినతల్లి కైక మాటను తండ్రి మాటగానే గౌరవించి రాముడు అడవికి ప్రయాణమయ్యాడు.

రాముడు మాతా పితృభక్తుడనీ, వారి మాటలను జవదాటడనీ, రాజ్యకాంక్ష లేనివాడనీ పై మాటను బట్టి గ్రహించాను.

**14. 'నన్ను అపహరించి నీ చావును నీవే కొని తెచ్చుకోకు' అని సీత, రావణుని హెచ్చరించిన మాటలను బట్టి, నీవేమి గ్రహించావు ?**

**జ.** రావణుడు సన్యాసి వేషంతో సీతవద్దకు వచ్చి, తనను భర్తగా స్వీకరిస్తే, గొప్ప భోగభాగ్యాలు అనుభవించవచ్చునని సీతకు ఆశచూపాడు.

రావణుని మాటలకు, సీత మండిపడింది. సీత మహా పతివ్రత. రావణుడు సీతను అపహరించి తీసుకొని వెడితే, అతడు తన చావును తాను కోరి తెచ్చుకున్నట్లే అని, సీత నిజాన్ని చెప్పిందని గ్రహించాను. రావణుడు సీతాపహరణం చేయకపోతే అతనికి మరణమే లేదని గ్రహించాను.

సీత మాటలను బట్టి ఆమె మహా ధైర్యం కలదనీ, నిర్భయంగా రావణుని వంటి రాక్షసుణ్ణి తిరస్కరించే మాట్లాడగలదనీ, సత్యమూ హితమూ ఆమె బోధించిదనీ, నేను అర్థం చేసుకున్నాను.

**15. 'చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు' జాతీయాన్ని వివరించండి.**

**జ.** మొండి వాని దగ్గర ఎంత వాదించినా ప్రయోజనం లేదని పై వాక్యానికి అర్థం. సీతను అపహరించి తీసుకొని వచ్చిన రావణుని చూసి విభీషణుడు 'అన్నా ! అనవసరంగా కోపించడం మంచిదికాదు. అది ధర్మానికి ఆటంకమౌతుంది. సుఖాలను దూరం చేస్తుందని హితవు పలికాడు. విభీషణుని ఈ హితబోధ, చెవిటివాని ముందు శంఖం ఊదినట్లయింది.

**వ్యాసరూప సమాధాన ప్రశ్నలు :**

**16. అంగద రాయబారాన్ని వివరించండి.**

**జ.** అంగదుడు వాలి కుమారుడు. మహాశక్తిమంతుడు. రావణుడితో యుద్ధానికి దిగేముందు, రాముడు రావణుని దగ్గరకు అంగదుని రాయబారిగా పంపాడు. అంగదుడు రావణుడి దగ్గరకు వెళ్ళి, సీతను రామునికి అప్పగించకపోతే, శ్రీరాముడి చేతిలో రావణుడి మరణం తథ్యమనీ, లంకకు విభీషణుడు రాజు కాగలడనీ, రావణుడిని హెచ్చరించాడు.

దానితో రావణుని సభ అంతా అట్టుడికిపోయింది. నలుగురు రాక్షసులు అంగదుడి మీద విరుచుకుపడ్డారు. అంగదుడు ఆ రాక్షసులను తన చంకలో ఇరికించుకొని, మేడపైకి ఎగిరాడు. అంగదుడు మేడపై నుండి ఆ రాక్షసులను నేలపైకి విసిరాడు.

తరువాత అంగదుడు సింహనాదం చేసి, ఆకాశమార్గంలో శ్రీరాముడిని చేరాడు. ఈ విధంగా శ్రీరాముడు రావణుని భావాన్ని గ్రహించాడు. ఇక రావణుడితో యుద్ధం చేయక తప్పదని రాముడు నిశ్చయించాడు.

**(లేదా)**

**రాముడు పితృవాక్య పరిపాలకుడంటారు కదా ! మరి రామాయణంలో రాముని పితృభక్తిని వివరిస్తూ రామాయణంలో ఇంకా ఎవరు పితృభక్తిని ప్రదర్శించారో వివరించండి.**

**జ.** మానవ జీవన మూలాలకు రామాయణం మణిదర్పణం. పితృభక్తి పరాయణులందరికీ పవిత్ర గ్రంథం. రామాయణమున పితృభక్తి పరాయణులుగా శ్రవణ కుమారుడు, శ్రీరాముడు, ఇంద్రజిత్తులను చెప్పవచ్చు. రామాయణం అంటే రాముని' మార్గము.

మానవ జీవితాలను సంస్కరించే కావ్యం రామాయణం. రాముడు తన తండ్రిని సత్య ప్రతిజ్ఞునిగా నిలబెట్టడం కోసం 14 ఏండ్లు వనవాసానికి వెళ్ళాడు. లోకంలో అమ్మానాన్నల పట్ల పిల్లలు ఎలా ప్రవర్తించాలో, ఎలా సేవలందించాలో అనే విషయంలో రాముని ఆదర్శంగా గ్రహించవచ్చు. దశరథుని మరణానంతరం రాముని రాజ్యాన్నేలమని నాస్తికవాదంతో జాబాలి మున్నగువారు మాట్లాడిన సందర్భంలో శ్రీరాముడు తండ్రికి ఇచ్చిన మాట శిరోధార్యమని చెప్పి, తండ్రి పట్ల అపారమైన భక్తిని ప్రదర్శిస్తాడు.

అంధులైన తల్లిదండ్రుల కోసం పరితపించి, ప్రాణాలు పోగొట్టుకొనే సమయంలో కూడా తల్లిదండ్రుల దాహం తీర్చుటయే కర్తవ్యమని భావించిన పితృభక్తి పరాయణుడు శ్రవణ కుమారుడు. రాక్షసజాతిలో జన్మించిన ఇంద్రజిత్తు కూడా ఈ కోవలోనే చేరతాడు.

సృజనాత్మకత ప్రశ్నలు :

**17. వ్యవసాయ ప్రాధాన్యతను వివరిస్తూ కరపత్రం తయారుచేయండి.**

జ.

**వ్యవసాయం మన జీవనాధారం**

ఆంధ్రులారా ! సోదరులారా !

కల్లాకపటం తెలియని పల్లెటూరి జనాల్లారా !

కంప్యూటరు విద్య నేర్చిన పట్నవాసపు నిరుద్యోగులారా !

రండి ! వ్యవసాయం చేద్దాం ! పట్టెడన్నం పదిమందికీ పెడదాం !

ఉద్యోగం చేస్తే ఎవరికో సలాం చేస్తూ బతకాలి. మన బంగారు భూమిని మనమే సాగు చేసుకొంటూ ఏడాదికి మూడు పంటలు పండిద్దాం. ఆకలి మంటలను ఆర్పేద్దాం. కరవు కాటకాలను తరిమేద్దాం. ఆత్మాభిమానంతో జీవిద్దాం. ఎవ్వరికీ తల వంచకుండా బతుకుదాం. ఆంధ్రమాతను భారతదేశపు ధాన్యాగారంగా మారుద్దాం. మన తాత ముత్తాతల దారికి ఆధునికత జోడించి అద్భుతాలు సాధిద్దాం.

భూసారానికి మన తెలివి జతచేసి కలిమిని సృష్టిద్దాం. జై కిసాన్.

ఇట్లు
భూమి పుత్రులు.

**(లేదా)**

**'మహిళలను గౌరవించడం మన ధర్మం' అంటూ మిత్రునికి లేఖ రాయండి.**

జ.

ఒంగోలు,
ది. × × × ×.

ప్రియమైన స్నేహితుడు రాజుకు,

నీ స్నేహితుడు ప్రసాద్ వ్రాయు లేఖ.

నేను క్షేమంగానే ఉన్నాను. అక్కడ మన మిత్రులంతా క్షేమంగా ఉన్నట్లు తలచెదను.

స్త్రీలను గౌరవించడం మన భారతీయ ధర్మం కదా ! మొన్న ఒక రోడ్‌సైడు రోమియో ఒక అమ్మాయిని ఏడిపిస్తుంటే చూశాను.

స్త్రీలు ఆనందించిన చోట దేవతలు ఉంటారు. సిరిసంపదలు వృద్ధి చెందుతాయి. మన అమ్మ, అక్క, చెల్లి ఉపాధ్యాయురాలు కూడా స్త్రీయే, స్త్రీలను గౌరవించలేని సమాజం అనాగరిక సమాజం. అందుకే స్త్రీలను గౌరవించాలి.

స్త్రీలను హేళన చేయడం, దూషించడం తప్పు. నా ఎదురుగా ఇటువంటి పనులు చేస్తే పోలీసు కంప్లైంటు ఇస్తాను అని చెప్పాను. దానితో వాడు పరారైపోయాడు.

ఉంటాను మరి. మీ అమ్మగారికి, నాన్నగారికి నా నమస్కారాలని చెప్పు. మన స్నేహితులందరినీ అడిగినట్లు చెప్పు.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు,
ప్రసాద్.

**చిరునామా :**
జి. రాజు, 10వ తరగతి,
బాలుర ఉన్నత పాఠశాల,
నరసరావుపేట,
గుంటూరు జిల్లా.

**18. 'ప్రగతికి మూలం నిరంతర కృషి' అని తెలియజేసే నినాదాలు రాయండి.**

| | | |
|---|---|---|
| జ. మానవుడి అభ్యుదయం | – | మనిషి చేతిలోనే ఉంది |
| నిరంతర పరిశోధనయే | – | నిజకఖ్యాణానికి పట్టాభిషేకం |

| | | |
|---|---|---|
| శాస్త్ర ప్రయోగశాలలే | - | మానవుడి విజయసోపాన మందిరాలు |
| గోళ్ళు కొరుకుతూ కూర్చోకు | - | నీ అభివృద్ధికి నిరంతరం పాటుపడు |
| బద్ధకం, మాంద్యం | - | మనిషి అభివృద్ధికి వైరుధ్యం |
| ఈనాటి నీ కృషియే | - | రేపటి నీ విజయానికి సోపానం |
| కృషితో నాస్తి దుర్భిక్షం | - | కృషియే నీ భావి సౌభాగ్యం |
| బద్ధకుడు, సోమరి | - | దేశ ప్రగతికి విరోధి |
| కృషి చేస్తే మనుషులు | - | ఋషులు అవుతారు |
| కష్టపడి పనిచేస్తే | - | కడుపునిండా కూడు లభిస్తుంది |
| ఆనాటి మానవుని కృషే | - | నేటి నీ వైజ్ఞానిక సౌఖ్యం |

**(లేదా)**

**'అనాథ బాలలకు చేయూతనందిస్తే ఎంతటి స్థాయికైనా ఎదగగలరు' దీనిపై వ్యాసం రాయండి.**

**'అనాథబాలలు – చేయూతో'**

జ. తల్లిదండ్రులు లేని పిల్లలను అనాథా బాలలు అంటారు. అలాగే తల్లిదండ్రులకు డబ్బులేక, చదువు సంధ్యలు చదువుకోకుండా వీధి బాలలుగా తిరిగే దిక్కులేని పిల్లలు ఉంటారు. కొందరు పిల్లలు తల్లిదండ్రులపై కోపగించుకొని పారిపోయి రోడ్లపై బిచ్చం ఎత్తుకుంటూ, రైళ్ళల్లో చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ అనాథలుగా తిరుగుతారు. ఇలాంటి అనాథలకు రక్షణ కల్పించి వారు చదువుకోవడానికి ఆశ్రయం కల్పిస్తేవారు కూడా మంచిగా పెరిగి అభివృద్ధిలోకి వస్తారు. ఆ గోరంత దీపాలను కొండంత దీపాలుగా చేయడానికి సంఘంలోని సంపన్నులూ, దాతలూ, అనాథ శరణాలయాలవారూ, ప్రభుత్వమూ సహాయం చేయాలి.

ఈనాడు దేశంలో ఎన్నో అనాథ శరణాలయాలు ఉన్నాయి. వారు ప్రజల నుండి చందాలు వసూలు చేసి అనాథ బాలబాలికలకు ఆశ్రయం కల్పించి, వారిని పెద్దవారిని చేసి వారికి పెళ్ళిళ్ళు చేయిస్తున్నారు. ఇటువంటి అనాథ శరణాలయాలకు డబ్బు కలవారు విరివిగా విరాళాలు ఇవ్వాలి. అనాథ బాలబాలికలకు తోడుగా నిలవాలి.

డబ్బు కలవారు, దాతలు, ఉదారహృదయం కలవారు తమ సంపాదనలో కొంతభాగం అనాథలకు కేటాయించాలి. అలా ఇచ్చి అనాథలను పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పించాలి. అలా చేస్తే వారు పెద్దవారై ఎంతో ఉన్నత స్థానాన్ని తప్పక పొందుతారు. అటువంటి అనాథలు పెద్దవారై డాక్టర్లుగా, ప్రజాపరిపాలకులుగా, ఇంజనీర్లుగా తయారవుతారు. ప్రభుత్వం కూడా అనాథ శరణాలయాలను స్థాపించి, అనాథ బాలబాలికలకు చేయూతను అందివ్వాలి. అప్పుడే ఆ గోరంత దీపాలు పెద్దవై, కొండంత వెలుగును ఇస్తాయి. అనాథ బాలబాలికలకు సాయంచేస్తే దేవుడు కూడా సంతోషించి వారికి మోక్షాన్ని, సంపదలను, సౌఖ్యాన్ని ఇస్తాడు.

## III. భాషాంశాలు

**19. 'కన్నుల పండువు' – దీని అర్థాన్ని వివరించి, సొంతవాక్య ప్రయోగం చెయ్యండి.**

జ. **అర్థం :** కంటికి ఆనందముగా ఉండడం అని అర్థము. అందమైన దృశ్యము అని భావము.

**సొంతవాక్యం :** నా మిత్రుడు గీసిన తైలవర్ణ చిత్రము, **కన్నులపండువు**గా ఉంది.

**20. 'రుచికరమైన వంట' అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తాం ? ఆ జాతీయంతో సొంతవాక్యాన్ని రాయండి.**

జ. 'నలభీమపాకం' అనే జాతీయాన్ని ఉపయోగిస్తాం.

**సొంతవాక్యం : నలభీమపాకాలు** నేర్పడానికి నేడు ఎన్నో కళాశాలలు ఉన్నాయి.

**21. దీపావళి పండుగనాడు కొత్తబట్టలు వేసుకొని, పిండివంటలు చేసుకొని ఇంటిల్లిపాది వేడుకలు చేసుకుంటారు. ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

జ. **జాతీయం :** ఇంటిల్లీపాది.

ఇంట్లోని వారందరు అని తెలియచేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**22. "అందుఁ జూడా కర్ణుడను పరివ్రాజకుడు గలడు." – ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.**

జ. అక్కడ చూడాకర్ణుడు అనే సన్యాసి ఉన్నాడు.

**23. 'లోభం మోహాన్ని పుట్టిస్తుంది' – ఈ వాక్యానికి సరైన ప్రాచీన వచనమేదో గుర్తించి రాయండి.**

**అ) లోభాద్మోహ ముత్పాద్యతి. ఆ) లోభము మోహమును బుట్టించును. ఇ) లోభముతో మోహంబును బుట్టును.**

జ. (ఆ) లోభము మోహమును బుట్టించును

**24. సుమతి సూర్యోదయం ఆపింది. బౌద్ధమత గ్రంథాలకు ఈ విషయం తెలుసు. సూర్యోదయం సుమతిచేత ఆపబడింది. ఈ విషయం బౌద్ధమత గ్రంథాల వల్ల తెలిసింది.**

**పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.**

జ. సూర్యోదయం సుమతిచే ఆపబడింది.

**25. "రేఖా మాత్రంగా నా భావాలు ఇక్కడ పొందుపరచాను" ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి)**

**రేఖా మాత్రంగా నా భావాలు ఇక్కడ పొందు ........................**

జ. రేఖా మాత్రంగా నా భావాలు ఇక్కడ పొందుపరచబడినవి.

**26. "నేటి సినిమాలు నేను చూడలేకపోతున్నాను" అని అమ్మతో అన్నాను. ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

జ. నేటి సినిమాలు తాను చూడలేకపోతున్నాని అమ్మతో అన్నాడు.

**27. ఈ క్రిందివాటిలో సరైన పరోక్ష కథన వాక్యాన్ని గుర్తించండి.**

**అ) సుందరకాండ చదువమని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.**

**ఆ) "తనను సుందరకాండ చదువమ"ని ఉపాధ్యాయుడు చెప్పాడు.**

**ఇ) సుందరకాండ చదువుము అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.**

జ. (అ) సుందరకాండ చదువమని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.

**28. ఇవన్నీ నాకు అద్భుతమనిపిస్తాయి. ఈ వాక్యం వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది.**

**ఇవన్నీ నాకు అద్భుత ..............**

జ. ఇవన్నీ నాకు అద్భుతమనిపించవు.

**29. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.**

**తెలిసి, తెలియక, చూసి, వస్తే.**

జ. తెలియక.

**30. కింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.**

**అ) తిని, కడిగి – క్త్వార్థకం ఆ) చూస్తే, వచ్చుచు – శత్రర్థకం ఇ) పడితే, విరిగి – చేదర్థకం**

జ. (అ) తిని, కడిగి – క్త్వార్థకం

**31. ఆ ఎత్తు మీద అతను కూర్చున్నాడా ?– ఈ వాక్యం**

**అ) ప్రశ్నార్థక వాక్యం ఆ) సామర్థ్యార్థక వాక్యం ఇ) ఆశ్చర్యార్థక వాక్యం**

జ. (అ) ప్రశ్నార్థక వాక్యం

**32. చదువులు పూర్తయి ఉద్యోగాలకు దేవుళ్ళాట మొదలయింది. – ఈ వాక్యం**

**అ) సంయుక్త వాక్యం ఆ) సంశ్లిష్ట వాక్యం ఇ) విధ్యర్థక వాక్యం**

జ. (ఆ) సంశ్లిష్ట వాక్యం

**33. "గురువులకు ఎదురు చెప్పవద్దు" – అనే నిషేధార్థక వాక్యాన్ని ప్రశ్నార్థక వాక్యంగా మార్చి రాయండి.**

జ. గురువులకు ఎదురు చెప్పవచ్చా ?

✦✦✦✦✦